అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 25-10-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 296 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



డీఏలపై నేడే నిర్ణయం

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం

- చైర్మెన్‌గా భట్టి, సభ్యులుగా శ్రీధర్‌బాబు, పొన్నం
- దీపావళి తర్వాత తొలి సమావేశం
- ఆర్థికేతర సమస్యలు వెంటనే పరిష్కారం
- ఆర్థికపరమైనవి మార్చి తర్వాతే
- నేడు సీఎస్‌తో 317 జీవో నివేదికపై చర్చ
- ఆర్థిక పరిస్థితి బాగాలేదు...ప్రభుత్వానికి సహకరించండి : ఉద్యోగ జేఏసీ నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎం సానుకూలంగా స్పందించారు : జగదీశ్వర్

వివరాలు 15లో



అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్

రూ.2,245 కోట్లతో 57 కిలోమీటర్ల మేర ఏర్పాటు

- ఐదేండ్లలో ప్రాజెక్టు పూర్తి: కేంద్ర మంత్రివర్గం ఆమోదం

వివరాలు 15లో

పీఏసీ విచారణకు సెబీ చీఫ్ డుమ్మా..

మరో రోజుకు వాయిదా



న్యూఢిల్లీ : పరస్పర విరుద్ధ ప్రయోజనాల ఆరోపణలు ఎదుర్కొంటున్న సెబీ చైర్‌పర్సన్ మాధబి పూరి బచ్ పార్లమెంటరీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) విచారణకు డుమ్మా కొట్టారు. గురువారం జరగాల్సిన ఈ విచారణకు కొన్ని గంటల ముందు తాను రాలేకపోతున్నానని పీఏసీకి సమాచారం ఇచ్చారు. వ్యక్తిగత అత్యవసర పనుల ... 15లో

కార్పొరేట్ల గుప్పెట్లోకి మూసీ?

ప్రాజెక్ట్ వెనుక రియల్ కోణమంటున్న ప్రతిపక్షాలు



- కొట్టిపారేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- అనుమానాలపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చకు సిద్ధమంటున్న సీఎం
- ఆకాశహర్మ్యాలు, టూరిజం దిశగా ఆలోచనలు
- పీపీపీ భాగస్వామ్యం వైపు సర్కార్ మొగ్గు
- రూ.141 కోట్లతో ఐదు కంపెనీలకు బాధ్యత
- 18 నెలల్లో డీపీఆర్, ఐదున్నరేండ్లలో ప్రాజెక్ట్ పూర్తి

మూసీ కన్నీళ్లు పార్ట్-3

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మూసీ ప్రాజెక్ట్ వెనుక రియల్ ఎస్టేట్, టూరిజం కోణముందని విపక్షాలు అనుమానమూ, ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నదీ తీరంలోని రివర్‌బెడ్ వరకు ఉన్న నిర్మాణాలను తొలగిస్తే సరిపోతుందనే వాదనను ముందుకుతెస్తున్నాయి. పునరుజ్జీవం పేరిట రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తున్నాయి. 2 వేలా 400 కిలోమీటర్ల పొడవున్న గంగానది ప్రక్షాళన కోసం కేంద్ర ప్రభుత్వం రూ.40 వేల కోట్లు ఖర్చు చేసిందనీ, 55 కిలోమీటర్ల పొడవున్న మూసీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తోందని విమర్శలు గుప్పిస్తున్నాయి. డీపీఆర్ సేవల కోసం రూ.141 కోట్లతో ఒప్పందం చేసుకున్న మీన్‌హార్ట్, కష్మన్ అండ్ వేక్‌ఫీల్డ్ తదితర సంస్థలకే పీపీపీ ప్రాతిపదికన ప్రాజెక్టును అప్పగించేందుకు అంతర్గతంగా ఒప్పందం కుదిరిందని ఆరోపిస్తున్నాయి. అయితే ఈ వాదనను సీఎం రేవంత్‌రెడ్డి కొట్టి పారేస్తున్నారు. మూసీపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేస్తామనీ, ప్రతిపక్షాలు సలహాలిస్తే స్వీకరిస్తామని ఇటీవల నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సీఎం స్పష్టం చేసిన విషయం విధితమే. అధికార, ప్రతిపక్షాల వాదనలు ఎలా ఉన్నా ప్రాజెక్ట్ పేరిట పెద్దమొత్తంలో ఇండ్ల తొలగింపు 3లో

మూసీ ప్రాజెక్ట్ పేరుతో ఇండ్లను తొలగిస్తే ఊరుకోం



మూసీ ప్రాజెక్ట్ పేరుతో నదీ పరివాహక ప్రాంతంలో ఉండే పేదల ఇండ్లను తొలగిస్తే ఊరుకునేది లేదు. మూసీ ప్రక్షాళనకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి. ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్యం (పీపీపీ)మోడల్‌లో మూసీని అభివృద్ధి చేసే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి చెప్తున్నారు. దీని అర్థం మూసీ నదిని ప్రయివేట్ పరం చేయడమే. ఇది అంగీకారం కాదు. గుజరాత్ సబర్మతి నది రివర్ ఫ్రంట్ అభివృద్ధి పేరుతో 75 శాతం భూములు కార్పొరేట్ కంపెనీలకే కట్టబెట్టారు. మూసీ నది పరివాహక ప్రాంతమంతా గ్రోత్ కారిడార్‌గా మారబోతుందంటున్నారు. ఇండ్లు కోల్పోతున్న పేదలకు గ్రోత్ కారిడార్‌లో భాగస్వామ్యం ఇస్తారా? అక్కడ నిర్మించే బహుళ అంతస్తుల భవనాల్లో పేదలకు చోటు కల్పిస్తారా? సర్కార్ సమాధానం చెప్పాలి.

ఎం.శ్రీనివాస్, హైదరాబాద్ సిటీ సెంట్రల్ సెక్రెటరీ, సీపీఐ(ఎం)

సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

రూ.358 కోట్లు విడుదల

- గతేడాది కన్నా రూ. 50 కోట్లు అధికం
- ఒక్కో కార్మికునికి రూ.93,750
- నేడు వారి ఖాతాల్లో జమ : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

వివరాలు 6లో

వామపక్షాలపై నమస్తే తెలంగాణ పత్రిక అక్కసు

క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా వార్తలు

- అవగాహన లేని రాతలను సీపీఐ(ఎం) ఖండిస్తోంది : పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ- భువనగిరి

క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే.. వామపక్షాలపై అక్కసుతో నమస్తే తెలంగాణ దినపత్రిక అసంబద్ధమైన వార్తను ప్రచురించడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రామన్నపేటలో అంబుజా సిమెంట్ పరిశ్రమ స్థాపనను వ్యతిరేకించి ప్రజలను సమీకరించడంలో.. చైతన్యపరచడంలో సీపీఐ(ఎం) ప్రారంభం నుంచి అగ్రగామిగా ఉందని పేర్కొన్నారు. సీపీఐ(ఎం) అన్ని రాజకీయ పార్టీలనూ సమీకరించి పర్యావరణ వేదిక ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. వందలాది మందితో నెలరోజుల పాటు సదస్సులు నిర్వహించి విస్తృత ప్రచారం నిర్వహించిందని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణను 100శాతం ప్రజలు వ్యతిరేకించేలా.. పరిశ్రమ వల్ల నష్టాలను వివరించిందన్నారు. మిగతా రాజకీయ పక్షాలను కలుపుకొని సీపీఐ(ఎం) చేసిన పోరాటం ప్రజలందరికీ ... 3లో



కమ్యూనిస్టులపై తప్పుడు రాతలు సరికాదు

సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నిబద్ధతతో పోరాడుతున్నది మేమే.. ... 3లో

సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో 'నమస్తే తెలంగాణ' దిన పత్రిక ప్రతుల దహనం

వికలాంగులకు అండగా ఎన్‌పీఆర్‌డీ

వారి హక్కుల సాధనలో కీలకపాత్ర

నేటి నుంచి ఆ సంఘం రాష్ట్ర మహాసభలు

హైదరాబాద్‌లోని ఎస్వీకేలో రెండ్రోజుల పాటు నిర్వహణ

విద్యా, ఉపాధి, కనీస అవసరాల కల్పనపై ఫోకస్

శారీరకంగా వికలాంగులం కావొచ్చుగానీ మానసికంగా దృఢంగా ఉన్న తమకు రాజకీయ, విద్యా, ఉపాధి రంగాల్లో మెరుగైన అవకాశాలు కల్పించాలని కొట్లాడుతున్నారు. తమనూ మనుషులు గా గుర్తించాలని భుజం భుజం కలిపి కదులుతున్నారు. నేటికీ 49.5 శాతం మంది వికలాంగులు పథకాలకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది? పాలకులకు ఎందుకింత చిన్నచూపు? అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. వారి పోరాటాలకు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) 'ఆసరా'గా నిలుస్తున్నది. పెద్దన్నపాత్ర పోషిస్తూ వికలాంగులను ఉద్యమబాట పట్టించడంలోనూ, హక్కులను కాపాడుకోవడంలోనూ, డిమాండ్లను నెరవేర్చుకోవడంలోనూ ఆ సంఘం పోరాట కృషి మరువలేనిది. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఈ సర్కారైనా వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలనీ, అండగా నిలబడాలని ఎన్‌పీఆర్‌డీ కోరుతున్నది. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ నాలుగో రాష్ట్ర మహాసభలు హైదరాబాద్‌లో శుక్ర, శనివారాల్లో జరుగనున్న నేపథ్యంలో రాష్ట్రంలో వికలాంగుల ప్రధాన సమస్యలు, ఆ సంఘం చేసిన పోరాటాలపై నవతెలంగాణ కథనం.

వివరాలు 3లో

రైతుల కోసం జైలుకెళ్లడానికి సిద్ధం

హామీలు విస్మరించిన కాంగ్రెస్‌పై ఎన్ని కేసులు పెట్టాలి



- గుజరాత్‌లో మాదిరి పత్తి ధర ఇక్కడెందుకు ఇవ్వరు?
- కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేయాలి : మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఆదిలాబాద్‌లో 'రైతుల కోసం- రామన్నల పోరుబాట' సభ

వివరాలు 6లో

మీడియా వాచ్

శ్రామిక్

కక్కిందీ వారే! దాన్ని ఆబగా జుర్రిందీ వారే! కనీస నైతిక, పాత్రికేయ ప్రమాణాలు వదిలేసిన ఒక నాటి 'హిజ్‌మాస్టర్స్ వాయిస్, బధిరాంధతకు నిదర్శనం, నిన్నటి వారి బ్యానర్ స్టోరీ! నువ్వు దంచు, నేను పక్కలెగరేస్తానన్నదట ఒక అమ్మ. అక్టోబర్ 23న అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై ప్రజాభిప్రాయ సేకరణకు నోటిఫికేషన్ వెలువడగానే సెప్టెంబర్ మధ్యలో చర్చాగోష్టి నిర్వహించింది సీపీఐ(ఎం). దాన్లోనే 'పర్యావరణ పరిరక్షణ వేదిక' పురుడుపోసుకుంది. దానికి కన్వీనర్ జె పెంటయ్య సీపీఐ(ఎం)కు చెందిన వారే. స్థానిక ఎంపీటీసీ ఎండి రెహాన్ కో కన్వీనర్. ఈయన కాంగ్రెస్ పార్టీ వారు. అక్టోబర్16న ఆ ప్రాంతంలో సదస్సు జరిపింది సీపీఐ(ఎం). అన్ని పార్టీలను ఒకే వేదికపైకి తెచ్చింది. బీఆర్ఎస్‌లా ఉలిపికట్ట పాత్ర పోషించలేదు.

'పత్రికొక్కటి చాలు పదివేల సైన్యంబు' అని తలపోసేరోజులు కావివి. 'పత్రికొక్కటి చాలు వేన వేల అబద్ధపు అశుద్ధాలు వండి వార్చడానికనే రోజుల్లో ఉన్నాం. ఓడలు బళ్లైన విషయం ఆపార్టీకి ఎక్కిన కైపు దిగకపోవడం వల్ల అర్థం కాక పోయుండొచ్చు. కాని ' హిజ్ మాస్టర్స్ వాయిస్'కు అన్ని మండలాల్లో విలేకర్ల నెట్‌వర్క్ ఉన్నది కాదా! అధినేత ముసుగేసుకుని ఫాంహౌస్‌కే పరిమితమైనా మిగిలిన చిల్లర దేవుళ్ళందర్నీ నెత్తిన పెట్టుకు మోస్తున్న పత్రికలో పోలీసుల ముందు మోహరించిన వారు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శితో సహా అనేకులున్న విషయం కనపడలేదా? లారీల ముందు నిలిచిన ఫ్రంట్‌లైన్ వారియర్స్ వారు. మెళ్లో కండువాలుంటే తప్ప గుర్తింపులేనోళ్ళు కాదు వారు. ఆ ప్రాంత జనానికి చిర పరిచయస్తులు. వారికి జంధ్యాలెందుకు? ఎర్ర కండువాలెందుకు? అంతకు ముందు సదస్సు నిర్ణయం అందరి జండాలు, ఎజెండాలు పక్కన బెట్టి అదానీ ఫ్యాక్టరీని వ్యతిరేకించడమే అందరి లక్ష్యమన్న నిర్ణయానికి కట్టుబడే సీపీఐ(ఎం) వ్యవహరించింది.

తాతాచార్యుల వారికి, పీర్ల పండుగకు ముడేయగల, మహత్తర శక్తిశీలురు బహుశా 'హిజ్‌హాస్టర్స్ వాయిస్' నిండా ఉండుంటారు. 'నిండా'కు సారీ! దీర్ఘదర్శులు, పాప్ర కాలాజ్ఞులు బహుశా ముందు జారుకోగా, చివరికి అండా అడుగన మిగిలిపోయిన 'దీర్ఘసూత్రు'ని లాంటి కబోధి పక్షులకు పైన చెప్పి విషయాలు కనపడవు... అలాంటి వారికి జర్నలిస్టు మౌలిక సూత్రాలు చెప్పాల్సి రావడం మా దౌర్భాగ్యం. వార్తలోనుండే ముఖ్య విషయాలను 'లీడ్'గా తీసుకోవడం కద్దు. యజమాని సేవలో పులకించాలనుకునే 'డెస్క్ వీరుల'కు కనీసం వాళ్ళ స్టాఫర్లు, మండల విలేకర్లు పంపిన వార్తలను క్రోడీకరించాలన్న ఇంగిత జ్ఞానం అడుగంటిపోవడం ఈ రాష్ట్ర ప్రారబ్దం .

ఒక పత్రికగా ఆ ఉద్యమకారులు ఆలోచించని విషయాలపై దృష్టి సారించి ఉంటే బాగుండేది. వాస్తవానికి మీడియా బాధ్యత కూడా అదే కదా! కోదాడ నుండి మిర్యాలగూడ వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అనేక సిమెంటు ఫ్యాక్టరీలున్నాయి. ఆ పొరుగునున్న కృష్ణా, గుంటూరు జిల్లాలతో కలిపి డజనుల కొద్దీ సిమెంటు ఫ్యాక్టరీలున్నాయి. కారణం కృష్ణానది. మరి రామన్నపేటలో ఏ నది ఉంది? ఎక్కడ్నించి నీరు తీసుకుంటుంది అంబుజా సిమెంట్? రోజుకి ఆరు లక్షల లీటర్ల నీరు కావాలట! రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల్లో ప్రవహించే ధర్మారెడ్డిపల్లి కాలువ ఇపుడీ ప్రాజెక్ట్ సైట్‌లో ... 15లో



హామీల అమలు కోసం ఉద్యమాలు

వచ్చే నెల నుంచే కార్యాచరణ

- ఐద్వా మహాసభల్లో నిర్ణయం
- రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి
- కోశాధికారిగా మాచర్ల భారతి
- విలేకర్ల సమావేశంలో ఐద్వా నేతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని మహిళలకు రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) డిమాండ్ చేసింది. ఆయా హామీలను నెరవేర్చకపోతే వచ్చే నెల నుంచే కార్యాచరణ చేపడతామని హెచ్చరించింది. ఈ నెల 21నుంచి 23 వరకు కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన ఆ సంఘం మహాసభలు జయప్రదమయ్యాయి. 70మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. ఐద్వా రాష్ట్ర నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆర్ అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి తిరిగి ... 3లో

కాళేశ్వరం ఆలోచన అప్పటి సీఎందే

సమీక్షకు పిలిచేవరకు మాకు తెలియదు

- ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాలతోనే డీపీఆర్ మార్పులు : క్రాస్ ఎగ్జామినేషన్‌లో మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై కమిషన్ ఆగ్రహం

వివరాలు 6లో



జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరించండి

ప్రధానితో సీఎం ఒమర్ అబ్దుల్లా భేటీ

న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు. జమ్మూకాశ్మీర్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఢిల్లీలో పర్యటించిన నేషనల్ కాన్ఫరెన్స్ నేత ... 15లో

హైడ్రాతో పేదల ఇండ్లు కూల్చితే ఊరుకోం

తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక ద్వారా ఉద్యమాలు ఉధృతం



ఎర్రజెండాలన్నీ ఏకం కావాలి: సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-నేలకొండపల్లి

కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో అప్పుడే తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని, హైడ్రా పేరుతో పేదలు కట్టుకున్న ఇండ్లను ఎటువంటి నోటీసులూ ఇవ్వకుండా బలవంతంగా ... 15లో

నాడీ వ్యవస్థలా చెరువులకు నాలా వ్యవస్థ

చెరువుల అనుసంధానంతోనే వరదల కట్టడి

- హైడ్రా చర్యలపట్ల హర్షం వ్యక్తం చేసిన డా.మన్సీబాల్ భార్గవ

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు, నాలాలను పరిరక్షించడంతోపాటు ఆక్రమణలు, భూ కబ్జాలను అరికట్టేందుకు హైడ్రా తీసుకుంటున్న చర్యల పట్ల వాటర్-ఉమెన్ రైట్స్ యాక్టివిస్టు డా.మన్సీబాల్ భార్గవ హర్షం వ్యక్తం చేశారు. చెరువులు, నాలాల పరిరక్షణతోపాటు వాటికి పునరుజ్జీవం కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, లేక్‌మ్యాన్స్, జలవనరుల అభివృద్ధికి సంబంధించిన పలువురు పరిశోధకులు, నిపుణులతో హైడ్రా ప్రత్యేకంగా సమావేశమైంది. గురువారం హైడ్రా కార్యాలయంలో కమిషనర్ ఐజీ ఏవీ రంగనాథ్ ఆధ్వర్యంలో వాటార్-ఉమెన్ రైట్స్ యాక్టవిస్టు డా.మన్సీబాల్ భార్గవతో చెరువుల ప్రస్తుత పరిస్థితితోపాటు పలు అంశాలపై చర్చించారు. నగరంలో చెరువులు, వాటికి పునరుజ్జీవం కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలను కమిషనర్ వివరించారు. చెరువుల పునరుద్ధరణ తోనే నగరానికి వరదముప్పు తప్పుతుందని డా.మన్సీబాల్ భార్గవ అభిప్రాయపడ్డారు. శరీరానికి నాడీ వ్యవస్థ ఎంత ముఖ్యమో, చెరువులకు నాలా వ్యవస్థ అంతే అవసరమన్నారు.



నాలాలు సరిగా ఉంటేనే వరద నీరు సాఫీగా చెరువుకు చేరుతుందని, అనుసంధానం ఉన్నప్పుడే ఒక దాని తర్వాత మరో చెరువు నిండుతుందని చెప్పారు. ఆ గొలుసు తెగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఎక్కడైనా ఆటంకాలు ఏర్పడితే వాటిని పునరుద్ధరించాలని సూచించారు. భారీ వర్షాలు కురవడంతో బెంగళూరు లోని చాలా ప్రాంతాలు జలమయం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు హైదరాబాద్ నగరంలో రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువుల అనుసంధానం, గొలుసుకట్టు చెరువుల అభివృద్ధి, నాలా వ్యవస్థ సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు కాలువలు జీవనాడులని, వాటిని ముందుగా పరిరక్షించుకుంటూ, ఆ కాలువల నుంచి మంచి నీరు వచ్చేలా చూస్తే, చెరువుల కాలుష్యం తగ్గుతుందని సూచించారు. కాంక్రీట్ కట్టడాలు కాకుండా సహజసిద్ధంగా చెరువులను పునరుద్ధరించినప్పుడే వాటిలో జీవకళ ఉంటుందని, ఆ నీరు జీవరాసులకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఇలా తక్కువ ఖర్చుతో చెరువులకు పునరుజ్జీవం సాధ్యమౌతుందని, ఆ విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నెలలో కురవాల్సిన వర్షం ఒక్క రోజులో, ఒక్క రోజులో కురిసే వర్షం ఒక గంటలో పడి నగర జీవనాన్ని అతలాకుతలం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

వరద నీటి కాలువలు ఎలా ఉండాలనే అంశంపై లోతైన చర్చ జరగాలన్నారు. వరద నీరు చెరువుకు చేరాలని, చెరువులు నిండితే ఆ నీరు నదుల్లో కలవాలని, అలా కాకుండా ఆటంకాలు ఏర్పడితే నివాసాలు నీట మునుగుతాయని అన్నారు. చెరువుల్లో ఆక్రమణల తొలగింపు అనేది నగరం ముంపునకు గురి కాకుండా చేసే శస్త్ర చికిత్స లాంటిదని అభిప్రాయపడ్డారు.

గాదరి కిషోర్ తీవ్ర పరిణామాలు తప్పవు

- ఎమ్మెల్యే మందు సామేల్ హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌ను హెచ్చరించారు. గురువారం హైదరాబాద్‌లోని సీఎల్పీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గాదరి కిషోర్ ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలనీ, లేకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. గాదరి కిషోర్‌కు ఇచ్చిన డాక్టరేట్‌పై, అయన అక్రమ ఇసుక దందాపై విచారణ జరిపిస్తామన్నారు. మూసీపై మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్, హరీశ్‌రావుకు లేదని స్పష్టం చేశారు.

మలేషియాలో నర్సరీలను పరిశీలించిన రాష్ట్ర బృందం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మలేషియా పర్యటనలో భాగంగా ఎఫ్‌జీవీ కంపెనీ సీడ్ గార్డెను, నర్సరీలను, అధునాతన సాంకేతిక పద్ధతులతో నడుస్తున్న విత్తన కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ కంపెనీ ప్రతినిధులతో గురువారం సమావేశమయ్యారు. ఆ కంపెనీ నుంచి ఇప్పటికే సీడ్లింగ్ తెప్పించామని తుమ్మల చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ గార్డెన్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

రిఫైనరీ కర్మాగారాన్ని సందర్శించారు. అక్కడ తయారు చేసే వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. రిఫైనింగ్ సమయములో కంపెనీ తీసుకొనే జాగ్రత్తలు, వివిధ ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా గల డిమాండ్ గురించి అడిగి తెలుసుకున్నారు.

రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడమే కేటీఆర్ పని

- అన్నదాతలకు అన్యాయం చేసిందే బీఆర్ఎస్
- రైతులు ఆయన ఆటల్ని సాగనివ్వరు : మంత్రి డాక్టర్ సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవడమే మాజీ మంత్రి కేటీఆర్ పని అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) విమర్శించారు. అధికారం కోల్పో యామన్న దుగ్ధతో ఇష్టమొచ్చినట్టు దూషణలకు దిగితే సహించేది లేదనీ, తగిన రీతిలో సమాధానం చెబుతా మని హెచ్చరించారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. సీఎం కుర్చీని అవమానపరిచేలా మాట్లా డటాన్ని తప్పుబట్టారు. గురువారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అన్నదాతలను వంచించి ఇప్పుడు కేటీఆర్ ఖూనీ రాగాలు తీస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం రైతుల కోసం ఏకకాలంలో రూ. రెండు లక్షల వరకు పంట రుణ మాఫీకి పూనుకుందని తెలిపారు. ఇప్పటి వరకు రూ. 18 వేల కోట్లను మాఫీ చేసి 23 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసిందని గుర్తు చేశారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలు తెరవక, తాలు తరుగు పేరుతో క్వింటాకు మిల్లర్లు పది కిలోలు కోత విధించినా నోరు మెదపని కేటీఆర్ ఇప్పుడు నోరు పారేసుకోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పంటల భీమా పథకం లేని ఏకైక రాష్ట్రంగా తెలంగాణను మార్చిన బీఆర్ఎస్ నేతలకు రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని తెలిపారు. ధరణి పేరుతో రైతులను, కౌలు రైతులను దగా చేసిన మిమ్మల్ని క్షమించరని పేర్కొన్నారు. వాస్తవ సాగుదారులకే ప్రయోజనం చేకూర్చే విధంగా తమ ప్రభుత్వం పంట బోనస్ పథకాన్ని అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్‌ను ప్రకటించిన తమ ప్రభు త్వం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7248 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు సిద్ధ పడిందనీ, ఇప్పటికే 2539 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్ల ప్రక్రియను చేపట్టిందని వివరించారు. ఎంత ఉప్పు తింటే అంత దూప అన్నట్టు బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డ గోలుగా చేసిన రూ. 7 లక్షల కోట్ల అప్పులు రాష్ట్రానికి భారంగా మారాయని పేర్కొన్నారు. ఆ అప్పులకు కిస్తీలు, వడ్డీలు చెల్లించుకుంటూ రైతులకిచ్చిన హామీలను నిలబెటు కుంటున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

సోషల్ మీడియా మంచి, చెడులకు సాధనంగా మారింది

- కమిటీ సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సోషల్ మీడియా అన్నీ రాజకీయ పార్టీలకు కీలకంగా మారిందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పారు. మంచిగా ప్రచారం చేయాలన్న, చెడుగా ప్రచారం చేయాలన్న ఇది ఒక సాధనంగా మారిపోయిందని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో సోషల్ మీడియా సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అసత్య ప్రచారం చేయడం ద్వారా 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్ సోషల్ మీడియాకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కమీషన్ల కోసం ప్రాజెక్టులు కట్టి కోట్ల రూపాయలను దోచుకుని ఆడబ్బును సోషల్ మీడియాపై ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా కష్టాన్ని గుర్తించి వారికి మంచి పదవులు వచ్చేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ సోషల్ మీడియా డిజిటల్ ప్లాట్ ఫారమ్స్ చైర్‌పర్సన్ సుప్రియ శ్రీనేట్, కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, విపిన్ యాదవ్, ప్రొఫెసర్ నాగేశ్వర్, చైర్మెన్ మన్నె సతీష్‌కుమార్ తదితరులు మాట్లాడారు.

INCON ENGINEERS LIMITED
B-6/3, I.D.A., UPPAL, HYDERABAD-500039.
CIN : L74210TG1970PLC001319
ప్రకటన
[illegible]
సదరు నోటీసు స్టాక్ ఎక్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్: www.bseindia.com, www.cse-india.com, www.incon.in నందు అందుబాటులో ఉంటుంది.
For INCON ENGINEERS LTD., సం/- శ్రీధర్ చౌదరి మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్ తేది: 24-10-2024

నవతెలంగాణ క్లాసిఫైడ్స్
SAREES
[illegible] Ph. 7396099834
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "నవతెలంగాణ" పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తెలంగాణ ప్రభుత్వం
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
EE-Div16/EE/Divn.16//(SBZ)/GHMC
నిట్ నెం. 28/Cir-16/Engg-Div-16/SBZ/GHMC/2024 తేది : 24-10-2024
పని యొక్క పేరు : అంబర్‌పేట సర్కిల్-16లో సివిల్ వర్క్స్, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి., టెండర్ మొత్తం రూ.56.65 లక్షలు, క్ర.సం. 1 నుండి 5, ప్రారంభ తేది : 25-10-2024 సా.3:00 గం. నుంచి., బిడ్ స్వీకరణకు చివరి తేది& సమయం : 02/11/2024 సా.3:00 గం., శ్రీ [illegible], ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్-16, అంబర్‌పేట, సికింద్రాబాద్ జోన్, జిహెచ్ఎంసి., సెల్ : 6309920591/8790374055. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరునామా : డివి-16, [illegible], జిహెచ్ఎంసి [illegible], గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR R.O.No.5810-PP/CL/ADVT/1/2024-25, Dt:24.10.2024 సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, [illegible]

ARYA COLLEGE OF PHARMACY
(Approved by PCI – New Delhi and Affiliated to O.U.)
Kandi (V & M), Sangareddy (Dist.,) Telangana State
www.aryacop.ac.in Ph: 8978133933/8978433933
Spot and Management (B-CATEGORY) seats are available for M.Pharmacy for the year 2024-25

Specialization	Spot and Management SPOT – No. of Seats	B-CATEGORY- No. of Seats	Date of Counseling
Pharmaceutics	Available (02)	Available (03)	For Spot 30-10-2024
Pharmaceutical Analysis	Nil	Available (03)	For B-Cat 02-11-2024

B-CATEGORY: Students who passed B.Pharmacy Course should visit the web site www.tsche.nic.in for eligibility criteria.

ఫారం నెం.యుఆర్‌సి - 2
కంపెనీల చట్టం, 2013లోని ఛాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించిన నోటీసు ఇవ్వవలసిన ప్రకటన (కంపెనీస్ (రిజిస్టర్ చేయుటకు అధికారం ఇవ్వబడిన) రూల్స్, 2014 లోని సెక్షన్ 374 (బి) మరియు రూల్ 4(1)నకు అనుగుణంగా)
1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా కంపెనీల చట్టం, 2013 లోని ఛాప్టర్ XXI లోని పార్ట్ I క్రింద పరిమిత వాటాదారుల ద్వార కంపెనీగా సమోదుకాబడుతున్న M/S మహాలక్ష్మి కెమికల్స్ కు సంబంధించి రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఏ), ప్లాట్ నెం.6,7,8, సెక్టార్ 5, ఐఎంటి మానేసర్, జిల్లా గుర్గామ్, హర్యానా-122050 [illegible]
[illegible]
1) [illegible] 2) [illegible]

ENGINEERING STAFF COLLEGE OF INDIA
Gachi Bowli, Hyderabad – 500 032
ESCI IEI
SHORT TENDER NOTICE
Sealed tenders are invited from registered Contractors for the following works of Convention Centre in its campus:
1. Providing RCC base pedestals for Genarators 2 No's at Electrical Sub Station yard area in ESCI-Campus, Gachibowli, Hyderabad
2. Construction of Kerb walls with plastering works besides newly laid CC Roads in Convention Centre in the premises of ESCI, Gachibowli, Hyderabad.
3. Painting to CRS Toe walls besides main roads of ESCI campus in front of road faces Gachibowli, Hyderabad
4. Carrying out cement raised pointing and external painting to open exhibition alorund and Convention protection walls etc. in the premises of ESCI, Gachibowli, Hyderabad
5. Fencing protection to proposed Diesel and Generator Room & laying CC bed Concrete below proposed pavers Blocks at open exhibition area in Convention Centre in the premises of ESCI, Gachibowli, Hyderabad.

Last Date to Submit Tenders is 29.10.2024 @ 03.00 PM
For more details visit our website : **www.escihyd.org**
Place: Hyderabad Sd/-
Date: 21-10-2024 Director, ESCI

DAVID MEMORIAL COLLEGE OF EDUCATION FOR WOMEN (B.Ed)
Yacharam Village & Mandal, R.R. Dist. 501509,
Ph: 040-27016340/9503, 9848670306
(Christian Protestant Minority Institution, Approved by NCTE & Affiliated to O.U.)
B.Ed SPOT ADMISSION NOTIFICATION 2024-25
Inviting candidates who have secured above 50% in qualifying exam (40% for reserved category) and qualified in Ed.CET 2024 to attend Institutional counseling for spot admission on **30 OCTOBER,2024 at 9:30 AM** at the college address mentioned above. The following **not reported candidates** are requested to report by 29 OCTOBER,2024 after which their admission will be treated as cancelled.

S No	RANK	HALL TICKET NUMBER	NAME OF THE STUDENT	METHODOLOGY	ALLOTTED CATEGORY
01	13772	2426010084	PATIL MALLIKA	Bio.Science	REG_SC_OU_FEMALE
02	21446	2415108183	TEJAVATH ASHWINI	Bio. Science	REG_ST_OU_FEMALE
03	21507	2415406060	KURVA MANEESHA	Bio. Science	REG_BCB_OU_FEMALE
04	21948	2415403009	NERALLA MEGHANA	Bio. Science	REG_BCA_OU_FEMALE
05	26992	2415902010	BANOTH KUMARI	Phy. Science	REG_BCB_OU_FEMALE
06	21541	2415113196	CILVERU SREELEKHA	Social Science	REG_BCB_OU_FEMALE
07	26596	2415706001	ANGOTHU SRAVANI	Social Science	REG_ST_OU_FEMALE
08	27784	2416601064	LAVUDIYA SARASWATHI	Social Science	REG_BCD_OU_FEMALE

Sd/- PRINCIPAL

Chola చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ ఆఫీసు: చోళ క్రెస్ట్", సి54 & 55, సూపర్ బి-4, తిరువికా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీసు: ఇ2 నెం.1-8-384/385, గౌర గ్రాండ్, 3వ అంతస్తు, ఎస్.పి.రోడ్, రసూల్‌పుర, సికింద్రాబాద్-500003
రూల్ (8(1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
తేది: 25-10-2024 ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

సవరణ
[illegible]

[illegible]
బహిరంగ ప్రకటన
[illegible]
తేది: 24-10-2024 ప్రదేశం: హైదరాబాద్

విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ఆజామాబాద్, హైదరాబాద్ - 500 020.
Phone: 91-40-27688000; Fax:91-40-27615336;
CIN: L29150TG1930PLC000576, Email:investors@vstind.com, website: www.vsthyd.com
30 సెప్టెంబర్ 2024 తో ముగిసిన మూడు నెలలు మరియు అర్థ సంవత్సర కాలానికి ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు యొక్క సారాంశము
(₹ లక్షలలో)

క్ర. సం.	వివరములు	ముగిసిన ప్రస్తుత 3 నెలల కాలానికి 30-09-2024 (ఆడిట్ చేయని గణాంకాలు)	సంవత్సర ప్రారంభం నుండి ముగిసిన ప్రస్తుత కాలానికి 30-09-2024 (ఆడిట్ చేయని గణాంకాలు)	సంబంధిత ముగిసిన 3 నెలల కాలానికి 30-09-2023 (ఆడిట్ చేయని గణాంకాలు)
1ఎ	కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం	46104	88490	45225
1బి	ఇతర ఆదాయం	801	1709	2928
	మొత్తం ఆదాయం	46905	90199	48153
2	కాలానికి నికర లాభం (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు)	6468	13696	9912
3	కాలానికి నికర లాభం పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	6468	13696	9912
4	కాలానికి నికర లాభం పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	4756	10114	7595
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది]	4770	10161	7540
6	ఈక్విటీ వాటా మూలధనం (సూచన 2 చూడుడు)	16986	16986	1544
7	ఇతర ఈక్విటీ			
8	ప్రతి వాటా ఆర్జనలు (ఇపిఎస్) (ఒక్కొక్కటి ₹ 10/-) (వార్షికం కానిది) సూచన 2 చూడుడు			
	ఎ) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ ఐటంలకు ముందు	2.80	5.95	4.47
	బి) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ ఐటంల తరువాత	2.80	5.95	4.47

సూచన :
1. పైన తెలిపిన ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్ఛేంజీలతో దాఖలు చేసిన 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు అర్థ సంవత్సర కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు అర్థ సంవత్సర కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్‌లు (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.vsthyd.com) లలో అందుబాటులో ఉన్నవి.
2. 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసిక కాలం నందు కంపెనీ 15,44,19,200 సాధారణ వాటాలను బోనస్ రూపంలో కొత్తగా 10 ఈక్విటీ వాటాలను ప్రస్తుతమున్న ప్రతి ఒక్క వాటా కల్గిన వాటాదారులకు రూ.10/- విలువను జారీ చేసి మరియు మూలధనంగా చెల్లించబడినది. తదనుగుణంగా ప్రతి వాటా రాబడులు (ఇపిఎస్) అన్ని కాలంల కొరకు తిరిగి సవరించబడినది.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ అవసరాలు) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్స్ 33 ప్రకారం పైన పేర్కొన్న ఫలితాలు సంస్థాగత ఆడిటర్లచే పరిమిత సమీక్ష చేపట్టబడినవి, వారు దానిపై ఎటువంటి ఆక్షేపణలు లేని నివేదికను జారీ చేసినారు.

విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు సం/- ఆదిత్య దేవ్ గుప్తా మేనేజింగ్ డైరెక్టర్ DIN : 07849104
స్థలం : హైదరాబాద్ తేది : 24 అక్టోబర్, 2024

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
[illegible]
ప్రదేశం: తెలంగాణ తేది: 25-10-2024 సం/- అధీకృత అధికారి, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

చెరకు రైతుల హక్కులకు భంగకరం

రాష్ట్రాల అధికారాలకూ విఘాతం | చక్కెర ముసాయిదా ఆర్డర్‌పై ఏఐఎస్‌ఎఫ్‌ఎఫ్ ఆగ్రహం | దానిని ఉపసంహరించుకోవాలని డిమాండ్

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చక్కెర ముసాయిదా (నియంత్రణ) ఆర్డర్‌ను ఉపసంహరించుకోవాలని అఖిల భారత చెరకు రైతుల సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ఎఫ్) డిమాండ్ చేసింది. చక్కెర ఉత్పత్తి ప్రక్రియలో సాంకేతిక పరి జ్ఞానాన్ని మెరుగుపరచడానికి, పరిశ్రమలో ఇతర మార్పుల కోసం దీనిని రూపొందించామని ప్రభుత్వం తెలిపింది. అయితే ఆగస్ట్ 22న ప్రచురించిన ఈ ముసాయిదాను ఏఐఎస్ఎఫ్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించింది. గత ఆర్డర్‌లో చెరకు రైతుల ప్రయోజనాల కోసం కొన్ని నిబంధనలు చేర్చారని, ముసాయిదాలో వాటిని సైతం తొలగిం చారని విమర్శించింది. తీవ్ర సంక్షోభంలో ఉన్న చెరకు రైతులను కాపాడేందుకు ముసాయిదా ఆర్డర్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది.

అదనపు ధరలేదే?



న్యూఢిల్లీ : కేంద్రం గత కొన్ని సంవత్సరాలలో రికవరీ రేటును 8.5 శాతం నుంచి 10 శాతానికి పెంచింది. ఇది చెరకు రైతులపై ప్రతికూల ప్రభావం చూపింది. 1966వ సంవత్సరపు ఆర్డర్ ప్రకారం చక్కెర మిల్లులు పొందే లాభాల నుంచి రైతులకు అదనపు ధర లభించేది. దానిని ఇప్పటికే తొలగించారు. ఓ వైపు పెట్టుబడి వ్యయం పెరుగుతుంటే మరోవైపు ప్రతికూల వాతావరణ పరిస్థితులు చెరకు రైతును నష్టాలలో ముంచేస్తున్నాయి. ఇలాంటి తరుణంలో రైతులకు అనుకూల నిబంధనలు రూపొందించా ల్సింది పోయి కేంద్రం వాటిని తొలగిస్తోందని ఏఐఎస్ఎఫ్ఎఫ్ ఆరోపించింది. 'చక్కెర మిల్లులు పెద్దఎత్తున లాభాలు దండుకుంటున్నాయి. వాటి నుండి రైతులకు అదనపు ధర చెల్లించాలన్న నిబంధనను కూడా కేంద్ర ప్రభుత్వం తొలగించింది. అంతేకాక రైతుల ప్రయోజనాలను పరిరక్షించే స్టేట్ అడ్వయిజరీ ప్రైస్ (ఎస్ఏపీ)ని ప్రకటించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలకు అవకాశం లేకుండా చేసింది' అని ఏఐఎస్ఎఫ్ఎఫ్ అధ్యక్షుడు డి.రవీంద్రన్ తెలిపారు.

అభిప్రాయ సేకరణ ఇలాగేనా?

'వినియోగ వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆహార, ప్రజా పంపిణీ విభాగం ముసాయిదా ఆర్డర్‌పై వ్యాఖ్యలు, సూచనలు ఆహ్వానించింది. అయితే చక్కెర మిల్లుల సంఘాలు, మిల్లుల సీఎండీలు, ఎండీలు, సీఈఓల సూచనలు మాత్రమే కేంద్రం స్వీకరించింది. అత్యంత దురదృష్టకరమైన విషయమేమంటే చెరకు పండించే రైతులను పరిగణనలోకి తీసుకోలేదు. కనీసం వారి అభిప్రాయాన్ని నమోదు చేయలేదు' అని రవీంద్రన్ విమర్శించారు.

ముసాయిదా ఏం చెబుతోంది?

ముసాయిదా ఆర్డర్ ప్రకారం... చక్కెరను, ఇథనాల్ వంటి దాని ఉప ఉత్పత్తులను విక్రయించడానికి మిల్లులు కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధన రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వారు చక్కెర మిల్లుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఏఐఎస్ఎఫ్ఎఫ్ ఓ తీర్మానంలో వివరించింది. బ్యాంకులలో తనఖా పెట్టిన చక్కెరను విక్రయించాలంటే చక్కెర మిల్లులు తప్పనిసరిగా అనుమతి పొందాల్సి ఉంటుంది. ఓ పద్ధతి ప్రకారం ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి, అనుమతి పొందిన తర్వాత చక్కెర నిల్వలను విక్రయించడానికి చాలా సమయం అవసరమవుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చెరకును కొనుగోలు చేసిన 14 రోజులలో రైతులకు మిల్లులు సొమ్ము చెల్లించాల్సి ఉంటుంది. అయితే ముసాయిదా ఆర్డర్‌లో పొందుపరిచిన నిబంధనలను చూస్తుంటే ఇది అసాధ్యమని అర్థమవుతోంది.

చెల్లింపుల్లో తీవ్ర జాప్యం

చెరకు సరఫరాదారులకు ఎప్పుడు డబ్బు చెల్లించాలో నిర్ణయించుకునే అధికారం ముసాయిదా ఆర్డర్ ప్రకారం మిల్లులకు లభిస్తుంది. చెరకును విక్రయించిన 14 రోజులలో రైతులకు సొమ్ము చెల్లించాలని ప్రస్తుత ఆర్డర్‌లో ఉన్నప్పటికీ అది సరిగా అమలుకు నోచుకోవడం లేదు. చెల్లింపులలో తీవ్ర జాప్యం ఏర్పడుతోంది. మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా ముసాయిదా ఆర్డర్‌లోని నిబంధన దేశంలోని ఐదు కోట్ల మంది రైతుల ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని రవీంద్రన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిపాదిత ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించి కేంద్రానికి విశేషాధికారాలు కట్టబెడుతోందని, ఇది సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని ఏఐఎస్ఎఫ్ఎఫ్ విమర్శించింది. చెరకు రైతుల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రస్తుతానికి ముసాయిదా ఆర్డర్ అమలును నిలిపివేయాలని కేంద్రాన్ని కోరింది.

హామీల అమలు కోసం ఉద్యమాలు

ఎన్నికయ్యారు. మొత్తం రాష్ట్ర కమిటీలో 19మందిని ఆఫీసు బేరర్లుగా ఎన్నుకున్నారనీ, మరో ఇద్దరికి తర్వాత చోటు కల్పిస్తామని అరుణజ్యోతి, మల్లు లక్ష్మి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని ఐలమ్మ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు ఈ వివరాలను వెల్లడించారు. ఐద్వా జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పీకె శ్రీమతి, మరియం ధావలె, జాతీయ నేత ఎస్ పుణ్యవతి దిశానిర్దేశంలో మహాసభలు అత్యంత క్రమశిక్షణాయుతంగా జరిగాయని తెలిపారు. ఈ మహాసభలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. వాటి నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. మహాసభలు ఇచ్చిన స్ఫూర్తితో మహిళా వ్యతిరేక విధానాలపై మరింత సమరశీలంగా పోరాడుతామని చెప్పారు.

నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలను అనుసరించిందనీ, అవే విధానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తే మహిళా పోరాటాలు తప్పవని అరుణజ్యోతి, మల్లు లక్ష్మి హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మహిళల ఓట్ల కోసం అనేక వాగ్దానాలు చేశారనీ, వాటి అమలు కోసం నవంబర్, డిసెంబర్‌లో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అర్హత కలిగిన వారందరికీ రేషన్‌కార్డులివ్వాలనీ, ఆహార భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

రోజురోజుకు నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరో పక్క చేతినిండా పని దొరకటం లేదని చెప్పారు. దొరికినా శ్రమకు తగ్గ వేతనం ఇవ్వటం లేదన్నారు. ఆదాయానికి, ఖర్చుకి తీవ్ర వ్యత్యాసం ఏర్పడిందని వివరించారు. ఆర్థిక అసమానతల మూలంగా అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలు కూడా సక్రమంగా అర్హులందరికీ అందటం లేదని తెలిపారు. మహిళలందరికీ వడ్డీలేని రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. అలాగే పింఛన్లు ఇవ్వాలనీ, ఉచిత బస్సు ప్రయాణానికి అవసరానికి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.

ఐద్వా రాష్ట్ర నూతన కమిటీ

అధ్యక్షురాలుగా..ఆర్ అరుణజ్యోతి

ప్రధాన కార్యదర్శిగా మల్లు లక్ష్మి

కోశాధికారిగా మాచర్ల భారతి

ఉపాధ్యక్షులు టి జ్యోతి, ఎస్ రత్నమాల, శశికళ, మందడపు జ్యోతి, పాలడుగు ప్రభావతి, వై వరలక్ష్మి, మద్దెల వినోత, ఏ మహేశ్వరి, ఎ శారద

సహాయ కార్యదర్శులుగా కెఎన్ ఆశాలత, బుగ్గవీటి సరళ, నాగలక్ష్మి, బండి పద్మ, బట్టుపల్లి అనురాధ, ఎండీ షబానా, గీతారాణి

గౌరవాధ్యక్షురాలుగా బత్తుల హైమావతి ఎంపికయ్యారు. మరో ఇద్దరు ఆఫీసు బేరర్లను తర్వాత ఎన్నుకుంటారు.







నామినేషన్ల పర్వం షురూ..

జార్ఖండ్‌లో సీఎం సోరెన్, మహారాష్ట్రలో ఆదిత్య థాక్రే నామినేషన్లు దాఖలు

న్యూఢిల్లీ : జార్ఖండ్, మహారాష్ట్రలో నామినేషన్ల పర్వం షురూ అయ్యింది. జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ బర్హైత్ నియోజకవర్గం నుంచి జేఎంఎం అభ్యర్థిగా సాహిబ్‌గంజ్ జిల్లాలో గురువారం తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. గిరిదిహ్ జిల్లాలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. అనంతరం గండే అసెంబ్లీ నియోజకవర్గానికి జేఎంఎం అభ్యర్థిగా హేమంత్ సోరెన్ సతీమణి, ఎమ్మెల్యే కల్పనా సోరెన్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. మహారాష్ట్ర ఎన్నికల రాజకీయం హీటెక్కుతోంది. దీంతో అధికారపార్టీ మహాయుతి లుకలుకలతో సతమతమవుతోంది. మరోవైపు ముంబయిలోని వర్లీ నియోజకవర్గం నుంచి మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) అధికారిక అభ్యర్థి, శివసేన (యూబీటీ) నాయకుడు ఆదిత్య థాక్రే తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పార్టీ చీఫ్ ఉద్ధవ్ థాక్రే, భార్య రష్మీ థాక్రే ఆయన వెంట ఉన్నారు.

కమ్యూనిస్టులపై తప్పుడు రాతలు సరికాదు

సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నది మేమే..

సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో 'నమస్తే తెలంగాణ' దిన పత్రిక ప్రతుల దహనం

నవతెలంగాణ-రామన్నపేట

ఏమాత్రం పరిశీలన చేయకుండా ఊహాజనితంగా 'నమస్తే తెలంగాణ' దినపత్రిక కమ్యూనిస్టులపై తప్పుడు రాతలు రాయడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రామన్నపేటలో ఆదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వ్యతిరేకంగా క్షేత్రస్థాయిలో నికరంగా పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని చెప్పారు. లెఫ్ట్ పార్టీలు పోరాటం చేయటం లేదని, వారి కార్యాచరణలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఊసే లేదంటూ.. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా నమస్తే తెలంగాణ పత్రికలో వార్త ప్రచురించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సీపీఐ నాయకులు ఊట్కూరి కృష్ణ, సీపీఐ(ఎం) నాయకులు కందుల హనుమంతు, కల్లూరి నగేష్, బావాండ్లపల్లి బాలరాజు, ఊట్కూరి భాగవంతం, నాగటి ఉపేందర్, గొరిగే సోములు, మునికుంట్ల లెనిన్, శానాగొండ వెంకటేశ్వర్లు, బావాండ్లపల్లి సత్యం, పులి బిక్షం, పండగ రాజమల్లు, గుండాల బిక్షం, శానాగొండ రాము, దేవయ్య పాల్గొన్నారు.

వామపక్షాలపై నమస్తే తెలంగాణ పత్రిక అక్కసు

(మొదటిపేజీ తరువాయి)

తెలుసని పేర్కొన్నారు.. కాలుష్యకారక సిమెంటు పరిశ్రమ విషయంలో సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, డీఎస్పీతోపాటు రైతు, సామాజిక, యువజన, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ, వాణిజ్య, వ్యాపార వర్గాలతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులందర్నీ కలుపుకొని సమిష్టి కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. తమ జెండాలను పక్కకు పెట్టి.. పర్యావరణ వేదిక ఏర్పాటు చేసుకొని ప్రజల ఎజెండా అయిన అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేయకుండా పోరాటాలు చేశామని తెలిపారు. పర్యావరణ వేదికకు కన్వీనర్‌గా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు జిల్లేల పెంటయ్య, కో కన్వీనర్‌గా కాంగ్రెస్ నాయకులు రహేస్ ఉన్నారని పేర్కొన్నారు. సిమెంటు పరిశ్రమ కాలుష్యం.. ప్రజల, పశుపక్షాదుల ఇబ్బందులు, పర్యావరణంపై సమిష్టి ఆలోచనలతో సిమెంటు పరిశ్రమను వ్యతిరేకిస్తూ ముందుకు పోయామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో సీపీఐ(ఎం) కార్యకర్తలు తెగువతో పోరాడిన విషయం ఏమాత్రం తెలుసుకోకుండా.. క్షేత్రస్థాయిలో అవగాహన లేకుండా వార్తలు రాయడం నమస్తే తెలంగాణకే చెల్లిందన్నారు. నమస్తే తెలంగాణ దినపత్రిక పిచ్చి రాతలు, పొంతన లేని వ్యాఖ్యలతో వక్రీకరణ చేస్తూ వార్తలు ప్రచురిస్తే ప్రజలు క్షమించరని పేర్కొన్నారు. ప్రజా అభిప్రాయ సేకరణలో భాగంగా సీపీఐ(ఎం) నాయకులు తమ వాణిని వినిపించారని తెలిపారు. ఆ పత్రిక రాష్ట్ర బృందం రామన్నపేట మండల కేంద్రానికి వచ్చి వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లి తమ అభిప్రాయం చెప్పిన వారిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని పేర్కొన్నారు. నెల రోజులుగా నిర్వహిస్తున్న పరిశ్రమ కాలుష్య వ్యతిరేక ఉద్యమంలో మూడ్రోజులు మాత్రమే అదీ తూతూ మంత్రంగా కనబడి తన స్థాయిని దిగజార్చుకున్నారని అన్నారు. ఇతర పక్షాలపై ఆయన అనుచిత వ్యాఖ్యలను సీపీఐ(ఎం) ఖండిస్తున్నదని పేర్కొన్నారు.

ఎన్నికల గుర్తుపై అజిత్‌కు సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ : ఎన్నికల చిహ్నమైన 'గడియారం'పై ఎన్సీపీ సీనియర్ నేత శరద్ పవార్ దాఖలు చేసిన పిటిషన్‌ను పురస్కరించుకొని సుప్రీంకోర్టు గురువారం మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఇతరులకు నోటీసులు జారీ చేసింది. ఎన్సీపీ ఎన్నికల గుర్తు న్యాయస్థానం పరిధిలో ఉన్నదని తెలుపుతూ పబ్లిక్ నోటీస్ జారీ చేయాల్సిందిగా తాను మార్చి 19, ఏప్రిల్ 24 తేదీలలో ఇచ్చిన ఆదేశాలపై తాజా అండర్‌టేకింగ్ ఇవ్వాలని అజిత్ పవార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ కోర్టు ఆదేశాలను పట్టించుకోవడం లేదని శరద్ పవార్ తన పిటిషన్‌లో తెలిపారు.

వికలాంగులకు అండగా ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణలో 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభాలో 2.1 శాతం మంది అంగవైకల్యం కలిగిన వారున్నారు. 2014లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 10,46,820 మంది వికలాంగులున్నారు. అయితే, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రోపికల్ మెడిసిన్ సర్వే ప్రకారం 43.02 లక్షల మంది(12.2 శాతం) వికలాంగులున్నారని అంచనా. కాగా, రాష్ట్రంలో 12 శాతం మంది వికలాంగులకే వైద్య పునరావాస సేవలు, 8 శాతం మందికే సహాయ పరికరాల సేవలు అందుతున్నాయి. అదే సమయంలో కేవలం 10శాతం మందే సంక్షేమ పథకాలకు నోచుకుంటున్నారు. ప్రత్యేక విద్యాసేవలు పొందుతున్న వారు ఐదు శాతం మందే ఉన్నారు. వికలాంగుల్లో వందలో ఐదు మంది మాత్రమే వృత్తి శిక్షణ పొందుతున్నారు. దీనిని బట్టే విద్య, వైద్యం, సంక్షేమ పథకాలు పొందటం, ఉపాధి అవకాశాలను దక్కించుకోవడంలో వికలాంగులు వివక్షకు గురవుతున్నారని సుస్పష్టంగా అర్థమవుతున్నది. 2016 ఆర్‌పీడీ చట్టం ద్వారా 21 రకాల వైకల్యాల వారికి ధ్రువీకరణ పత్రాలను జారీ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతున్నది. ప్రతినెలా సదరం క్యాంపులు పెడుతున్నప్పటికీ స్లాట్లు తక్కువగా ఉండటంతో వికలాంగులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.



కేంద్ర పథకాలకు నిధులలేమి

వికలాంగుల సంక్షేమం కోసం అమలవుతున్న పథకాల విషయంలో మోడీ సర్కారు వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నది. 2024-25 కేంద్ర బడ్జెట్‌లో రూ. 1225.25 కోట్లనే కేటాయించింది. 'దీన్‌దయాల్ వికలాంగుల పునరావాస పథకాల'ను కేంద్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించినా ఆ పథకాల అమలులో 'దయ' కనిపించడం లేదు. 2016 ఆర్‌పీడబ్ల్యూడీ, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్టు, రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వంటి కీలక చట్టాల అమలు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. 95 శాతం ప్రభుత్వ కార్యాలయాల్లో వికలాంగులు వెళ్లడానికి అనుకూలంగా ర్యాంపులు లేని పరిస్థితి. పారాక్రీడాకారులకు ప్రోత్సాహకం కరువైంది. అయినా, పట్టుదలతో పారాఒలింపిక్స్‌లో అత్యధిక పతకాలను తీసుకొచ్చి పారాక్రీడాకారులు దేశ గౌరవాన్ని ఇనుమడింపజేశారు. సకలాంగులైన క్రీడాకారులకు ఒక పాలసీ, పారా క్రీడాకారులకు ఒక పాలసీ అమలుపై దేశవ్యాప్తంగా సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.

ఉద్యోగ నియామకాల్లో..రోస్టర్‌లోనూ వివక్షే

బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ, ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో నాలుగు శాతం అమలు చేసే విషయంలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నది. ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగులకు రోస్టర్ 10 శాతం సవరించాలనే డిమాండ్ నిరుద్యోగుల్లో తీవ్రంగా ఉంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ఆసరా పింఛన్లను కుదించేందుకు ఆదాయ పరిమితి కోసం గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 17ను ఈ ప్రభుత్వం యధావిధిగా అమలు చేస్తున్నది.

అందరికీ దక్కని 'ఆసరా'

సమగ్ర కుటుంబ సర్వే లెక్కల ప్రకారం చూసినా ఇంకా ఐదు లక్షల మంది వికలాంగులు పింఛన్లను అందుకోలేకపోతున్నారు. ఇప్పటిదాకా రాష్ట్రంలో 5,14,422 మందికే పింఛన్లు దక్కుతున్నాయి. 3 లక్షల మంది వికలాంగులు పింఛన్ల కోసం దరఖాస్తులు పెట్టుకుని సర్కారు 'ఆసరా' కోసం ఎదురుచూస్తున్నారు. తాము అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు దాటినా నేటికీ దాని ఊసేలేదు. పింఛన్ కూడా ప్రతినెలా సమయానికి అందని పరిస్థితి నెలకొంది.

ఎన్‌పీఆర్‌డీ సాధించిన విజయాలు

వికలాంగులకు పింఛన్‌ను రూ.3016 నుంచి రూ.4016కి పెంపు చేయించుకోవడంలో ఎన్‌పీఆర్‌డీ విజయం సాధించింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం రిజర్వేషన్ అమలు కోసం పోరాడి ఆ వాటా వికలాంగులకు దక్కడంలో ఆ సంఘం కృషి ఎంతో ఉన్నది. గృహలక్ష్మి పథకంలోనూ ఆ ఐదు శాతం కొనసాగింపునకు రాష్ట్ర సర్కారు హామీ ఇచ్చేలా ఒప్పించింది. వికలాంగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అలుపెరుగని పోరాటం చేసింది. అంతిమంగా విజయం సాధించింది. స్వయం ఉపాధి రుణాలను షరతులు లేకుండా ఇవ్వాలని, పెండింగ్ రుణాలు విడుదల చేయాలని పట్టువదలకుండా పోరాడింది. అంతిమంగా లక్ష్యాన్ని సాధించింది.

తీవ్ర వైకల్యమున్న బాధితులకు ప్రత్యేక అలవెన్స్ కోసం పోరాడి లబ్దిదారుల గుర్తింపు కోసం జీవో సాధించడంలో ఎన్‌పీఆర్‌డీ పోరాట పటిమ మరువలేనిది. 21 రకాల వైకల్యాల సర్టిఫికెట్లు ఇవ్వాలనీ, సామూహిక ప్రాంతాలలో ర్యాంపులు నిర్మించాలని పోరాటాలు చేస్తోంది. వికలాంగులపై జరుగుతున్న దాడులు, వేధింపులపై నిరంతరం పనిచేస్తూ వారి హక్కుల కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నికరంగా పోరాడుతున్నది ఎన్‌పీఆర్‌డీనే.

ఎస్వీకేలో నేడు, రేపు రాష్ట్ర మహాసభలు

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈ నెల 25, 26 తేదీల్లో హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగను న్నాయి. 25న ప్రారంభ సభ నిర్వహించనున్నారు. ఈ మహాసభలో వికలాంగుల హక్కులు, సంక్షేమం కోసం పలు తీర్మానాలు చేయనున్నట్టు ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్, ప్రధాన కార్యదర్శి ఎం.అడివయ్య తెలిపారు. భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామని వెల్లడించారు. 33 జిల్లాల నుంచి 350 మంది ప్రతినిధులు ఈ సభకు హాజరుకానున్నారనీ, ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని తెలిపారు.

కార్పొరేట్ల గుప్పెట్లోకి మూసీ?

మూసీ కన్నీళ్లు పార్ట్-3

(మొదటిపేజీ తరువాయి)

తరువాత అందుబాటులోకి రానున్న రెండు వేల ఎకరాల భూమిని ఏం చేస్తారనే దానిపై ప్రజల్లో అనేక అనుమానాలున్నాయి. రూ.12 వేల ఇండ్లను కూల్చేసి, లక్ష మందిని నిరాశ్రయులను చేసే ప్రాజెక్ట్ అవసరమా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఆ స్థలంలో ఆకాశహర్మ్యాలను, సుందర నందన వనాలను పీపీపీ పద్ధతిలో నిర్మించి రియల్, టూరిజానికి తెరతీయనుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే నిజమైతే చారిత్రక మూసీ నదీ ప్రయివేటు పరం కానుంది.

2వేల ఎకరాల భూమిని ఏం చేస్తారు?

హైదరాబాద్ నగరంలో 55 కిలోమీటర్ల పరిధిలో మూసీ నదీకిరువైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌లోని ఇండ్లను తొలగించడం ద్వారా దాదాపు 2 వేల ఎకరాల భూమి అందుబాటులోకి రానుంది. మూసీ పునరుజ్జీవం పేరిట చేపట్టిన ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసే పని మీన్‌హార్ట్, కుష్‌మన్ అండ్ వేక్‌ఫీల్డ్, జోహా, రియో మొదలగు ఐదు సంస్థలకు ప్రభుత్వం అప్పగించింది. ఆ మేరకు ఆయా సంస్థలు నది పునరుజ్జీవంతో పాటు అవసరమయ్యే నిధుల అంచనా, సేకరణ లాంటి ప్రణాళికలతో 18 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వానికి డిటేయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్(డీపీఆర్) అందించనున్నాయి.

ఆ తర్వాత ఐదున్నర ఏండ్లలో ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తామని సర్కార్ అంటోంది. డీపీఆర్ లేకుండా ఇండ్లను ఎలా తొలగిస్తారు? చేపట్టే ప్రాజెక్ట్‌పై స్పష్టత లేకుండా పని ఎలా మొదలు పెడుతారు? ఇవన్ని శేష ప్రశ్నలే? ప్రభుత్వం ప్రాథమికంగా ఒక నిర్ణయం తీసుకున్న తర్వాతే ఈ విధమైన చర్యలకు పాల్పడుతున్నదనే వాదన కూడా ఉంది. డీపీఆర్ దక్కించుకున్న కంపెనీలకు నిర్మాణ, రియల్ ఎస్టేట్, ఆర్కిటెక్, నిధుల సేకరణ, బ్యాంకు రుణాలు ఇప్పించడంలో అపార అనుభవం ఉంది. మూసీకి ఇరువైపులా బఫర్‌జోన్ వరకు నిర్మాణాలు ఉండొద్దని చెబుతున్న ప్రభుత్వం, రియల్, టూరిజం పేరిట తిరిగి అదే పని చేస్తే అంగీకారమేనా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధిలో పేదలు, మధ్య తరగతి ప్రజలు ఉండేందుకు గత్యంతరం లేక కట్టుకున్న చిన్న చిన్న ఇండ్లు చట్ట వ్యతిరేకమైనప్పుడు, సర్కార్ చేసే నిర్మాణాలు చట్ట వ్యతిరేకం కావా? ఈ సందేహాలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరముంది.

ఇండ్లను తొలగించకుండా పునరుజ్జీవం సాధ్యం కాదా?

బఫర్‌జోన్ పరిధిలో ఇండ్లను తొలగించకుండా మూసీ పునరుజ్జీవం సాధ్యం కాదా? అనే ప్రశ్నకు సర్కార్ వద్ద సరైన సమాధానం లేదు.

గత వంద సంవత్సరాల మూసీ చరిత్రలో ఎన్నడూ ఎఫ్‌టీఎల్ పరిధి దాటి నీరు రాలేదని నిపుణులు అంటున్నారు. అలాంటప్పుడు వాటి పరిధిలోని ఇండ్లను తొలగిస్తే సరిపోతుందనే వాదనను తెరపైకి తెస్తున్నారు. నదీ తీర ప్రాంతంలో దాదాపు 12 వేలకు పైగా రసాయన, తోళ్ల, ఇతర కాలుష్య కారక పరిశ్రమలున్నాయి. వీటి నుంచి వెలువడే పారిశ్రామిక వ్యర్థాలు, కలుషిత జలాలు మూసీలో కలుస్తు న్నాయి. దీంతో నది మురికి కూపంగా మారిపోయింది. నదీ కాలుష్యాన్ని తగ్గించేందుకు కాలుష్య పరిశ్రమలను ఇతర ప్రాంతాలకు తరలించడం, తప్పని సరిగా ఎస్టీపీలు ఏర్పాటు చేయడం, కాలుష్య జలాలు మూసీలోకి రాకుండా చర్యలు చేపట్టడం, ఎఫ్‌టీఎల్ వరకు నిర్మాణాలను నివారించడం తదితర చర్యల ద్వారా పునరుజ్జీవం సాధ్యమేనంటున్నారు.

అయితే ఈ దిశగా చర్యలు చేపట్టకుండా బఫర్ జోన్ పరిధి వరకు ఇండ్లను తొలగించాలనే ఆలోచనతో సర్కార్ ఉండటం అనేక అనుమానాలకు తావిస్తోంది.

ప్రక్షాళనకు గతంలోనే ప్రయత్నాలు

మూసీ నది ప్రక్షాళన కోసం గతంలో ఎన్నో ప్రయత్నాలు జరిగాయి. చివరి నిజాం హయాంలోనే మూసీ సుందరీకరణకు బీజం పడింది. అప్పట్లో ఆయన నిర్మించిన 14 పార్కులు కాలక్రమంలో ఆక్రమణలకు గురయ్యాయి. 1997లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బాపూఘాట్ నుంచి నాగోలు వరకు నందనవనం పేరుతో మూసీ అభివృద్ధి పనులు చేపట్టింది. నిర్వాసితులైన వెయ్యికిపైగా కుటుంబాలకు కర్మాన్‌ఘాట్ సమీపంలో నందనవనం పేరుతో కాలనీ నిర్మించి ఇచ్చింది. చాదర్‌ఘాట్ ప్రాంతంలో కాంక్రీట్ చానెల్ కూడా పూర్తిచేసింది. పర్యావరణవేత్తల అభ్యంతరాలతో ఈ ప్రాజెక్టు 2001లో ఆగిపోయింది. ఆ తర్వాత 2005లో 'సేవ్ మూసీ' పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్ట్ ముందుకు కదలలేదు. ఈ కాలంలో కేటాయించిన రూ. 330 కోట్ల నిధులతో నాలుగు ఎస్టీపీలు మాత్రమే అందుబాటులోకి వచ్చాయి. 2017లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది. రెండు వైపులా కలిపి మొత్తం 115 కిలోమీటర్ల పరీవాహక ప్రాంతంలో పార్కులు, వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, సమాంతర రహదారులు, ఇతర వినోద కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. వీటికోసం రూ.16వేల 635 కోట్లతో అంచనాలు రూపొందించింది. రూ.6 కోట్లు వ్యయంతో నాగోలు, హైకోర్టు, చాదర్‌ఘాట్ ప్రాంతాల్లో వాకింగ్ ట్రాకులు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసింది. తాజాగా కాంగ్రెస్ సర్కార్ మూసీ పునరుజ్జీవం పేరుతో ప్రక్షాళనకు పూనుకుంది.

నవతెలంగాణ

నేనెప్పుడు నా విద్యార్థులకు బోధించను. వారు నేర్చుకునే వాతావరణాన్ని కల్పించడానికి మాత్రమే ప్రయత్నిస్తాను- ఆల్బర్ట్ ఐన్‌స్టయిన్

శుక్రవారం 25 అక్టోబరు 2024
www.navatelangana.com

సంపాదకీయం

రష్యా ఒంటరి కాదు-'బ్రిక్స్' సందేశం

ఉడుత ఊపులకు భయపడేది లేదు, ఆంక్షలు విధించినా మరొకటి చేసినా రష్యా ఒంటరి కాదు అన్నదే రష్యాలోని కజాన్ పట్టణంలో జరిగిన పదహారవ వార్షిక " బ్రిక్స్‌ప్లస్ " శిఖరాగ్ర సభ సందేశం. ప్రపంచాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకోవాలని చూస్తున్న అమెరికా, దాని అనుంగు దేశాలకు సున్నితంగా చేసిన ఒక హెచ్చరిక ఇది. అయితే నిర్దిష్టంగా సాధించిందేమిటి? అని అడిగేవారికి అరగ్లాసు నిండిన ఉదాహరణ మాత్రమే చెప్పగలం. ప్రభుత్వాల మధ్య సహకారం, వివిధ అంశాలపై ఉమ్మడి అవగాహన సాధన వంటి వాటిపై కేంద్రీకరణతో ప్రారం భమైన ఈ కూటమి ఇంకా బాల్యదశలోనే ఉంది. అమెరికా డాలరు ఆధిపత్యం నుంచి బయటపడటంతో పాటు అనేక అంశాల మీద సానుకూల వైఖరితో ముందుకు పోతున్న కారణంగానే ఈ కూటమిలో చేరేందుకు అనేక దేశాలు ముందుకొస్తున్నాయి. ముప్పు ఊహిస్తున్నవారు బుసలు కొడుతున్నారు.

> ఏ ఒక్కదేశం పేరు ఈ ప్రకటనలో ప్రస్తావించకపోటాన్ని అవకాశంగా తీసుకుని ఉక్రెయిన్ యుద్ధం మీద కూటమి ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, ఇది తమ విజయమే అని ఉక్రెయిన్ చెప్పుకుంది. అదే అయితే సైనిక చర్య జరుపుతున్న రష్యాను కూడా బ్రిక్స్ తప్పు పట్టలేదు. ఈ వివాదంలో ఈ కూటమిలోని రెండు పెద్ద దేశాలైన చైనా, భారత్‌లు తటస్థంగా ఉన్నాయి, ఇదే సమయంలో పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను ఈ రెండు దేశాలు గతంకంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే.

స్థాపకదేశాలైన బ్రెజిల్, రష్యా ఇండియా, చైనా తరువాత చేరిన దక్షిణ కొరియాలతో పాటు ఇరాన్, ఈజిప్టు, ఇథియోపియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ తొలిసారిగా సభ్యత్వహోదాతో హాజరు కాగా మరికొన్ని కొత్త దేశాలు కజాన్ సభకు హాజరయ్యాయి. గతం లోనే ఆహ్వానం అందుకున్న సౌదీ అరేబియా, అర్జెంటీనాలతో పాటు కొత్తగా ఆసక్తి చూపుతున్న లేదా దర ఖాస్తు చేసుకున్న అజర్‌బైజాన్, బెలారస్, టర్కీ, మంగోలియా వంటి రెండు డజన్ల దేశాలకు పుతిన్ ఆహ్వానం పంపాడు. రానున్న రోజుల్లో లాంఛనాలు పూర్తి చేసుకొని అవి చేతులు కలపబోతున్నాయి.



ప్రపంచ భూవిస్తీర్ణంలో 30, జనాభాలో 45శాతం ఉన్న దేశాలు ఈ కూటమిలో ఉండగా జీడీపీలో 27శాతం, 5.2లక్షల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం కలిగిన ఈ కూటమి దేశాలను చిన్నవైనా పెద్ద దేశాలైనా విస్మరించజాలవు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్, బ్రిక్స్ కంటింజెంట్ రిజర్వు అరేంజ్‌మెంట్, బ్రిక్స్ గణాంకాల ఉమ్మడి ప్రచురణ వంటి చొరవలతో ఇటీవలి కాలంలో వివిధ అంశాలలో ధనిక దేశాల జీ7 కూటమికి ఇవి సవాలు విసురుతున్నాయి. దీనర్థం, అమెరికా నాయ కత్వంలోనికి కూటమి దేశాల మాదిరి ప్రపంచంలో దేశాలు, ప్రాంతాల మధ్య తంపులు పెట్టడం, ఆక్రమించటం, దురాక్రమణదారులకు మద్దతు వంటి దుర్మార్గాలకు బ్రిక్స్ లేదా బ్రిక్స్ ప్లస్ మద్దతునిస్తుందని కాదు. అభివృద్ధిలో పోటీపడతుంది. తానాషాహీ నహీ చెలేగీ అని హెచ్చరిస్తాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు చట్టవిరుద్ధమైన బెదిరింపు చర్యలు, ఆంక్షలు చెల్లవని, అవి ఐరాస లక్ష్యాలు, నిరంతర వృద్ధి, పర్యావరణ ఒప్పందాలకు విరుద్ధమని కజాన్ ప్రకటన హెచ్చరించింది.

పలుచోట్ల హింసాకాండ, సాయుధ వివాదాలు పెరగటం పట్ల ఆందోళన వెల్లడించింది. ఏ ఒక్కదేశం పేరు ఈ ప్రకటనలో ప్రస్తావించకపోటాన్ని అవకాశంగా తీసుకుని ఉక్రెయిన్ యుద్ధం మీద కూటమి ఏకాభిప్రాయానికి రాలేకపోయిందని, ఇది తమ విజయమే అని ఉక్రెయిన్ చెప్పుకుంది. అదే అయితే సైనిక చర్య జరుపుతున్న రష్యాను కూడా బ్రిక్స్ తప్పు పట్టలేదు. ఈ వివాదంలో ఈ కూటమిలోని రెండు పెద్ద దేశాలైన చైనా, భారత్‌లు తట స్థంగా ఉన్నాయి, ఇదే సమయంలో పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను ఈ రెండు దేశాలు గతంకంటే ఎక్కువగా కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సభ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతం, దక్షిణ లెబనాన్‌లో నెలకొన్న పరిస్థితి మీద తీవ్ర ఆందోళన వెల్లడిం చింది. ప్రత్యేకించి సామూహిక మారణకాండ జరుపుతున్న గాజా, పశ్చిమగట్టు ప్రాంతాలలో ఇజ్రాయిల్ చర్యలను నిలిపి వేయాలని డిమాండ్ చేసింది. ఉగ్రవాదంతో సహా ముఖ్యమైన సమస్యలన్నింటి పట్ల బ్రిక్స్ సభ తన వైఖరిని తెలిపింది.

పశ్చిమదేశాలు ఏర్పాటుచేసిన సంస్థలు కలవరపడుతున్న సమయంలో బ్రిక్స్ కూటమి కొత్త ఊపిరి పోసు కుంటున్నది. రష్యాను దెబ్బతీసేందుకు ఉక్రెయిన్ శాంతిసభల పేరుతో చేసిన ప్రయత్నం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే మాదిరిగా ఉంది తప్ప మరో అడుగు ముందుకు పడటం లేదు. తక్షణమే డాలరుకు ప్రత్నామాయంగా మరో కరెన్సీని బ్రిక్స్ ముందుకు తీసుకురాలేకపోయినా, ముందుగా తమ కరెన్సీలను పటిష్టపరచుకొనే పనిలో నిమగ్నమైంది. అంతర్జాతీయ బ్యాంకింగ్, విత్తద్రవ్య చట్టాలు మొదలైన వాటి మీద కసరత్తు జరుపుతున్నది. వందల ఏండ్లపాటు ప్రపంచ సంపదలను కొల్లగొట్టి తెగబలిసి ఇంకా కావాలంటున్న సామ్రాజ్యవాద-ధనిక దేశాలు తమ ఆధిపత్యాన్ని అంతతేలికగా వదులుకోవు. అయితే గడ్డిపోచలు ఒకటైతే గజాన్ని కూడా బంధిస్తాయన్నట్లుగా తగిన సమయం రావాలి.

నియంతల యుద్ధవేట ఇంకానా?

యుద్ధాలు ఉన్నంతవరకు మానవాళికి నిజమైన విముక్తి ఉండదు. అయితే నియంతలు ఉన్నంతవరకు యుద్ధాలు పుట్టుకొస్తూనే ఉంటాయి. నియంతల యుద్ధోన్మాదానికి ముకుతాడు వేయాలంటే ప్రపంచ శాంతి ఉద్యమాలు తప్ప మరో మార్గం లేదు.

"శాంతి - సమభావం - సమిష్టిక్షేమం" ఆధునిక యుగధర్మాలుగా మహాకవి శ్రీశ్రీ అభివర్ణించాడు. ఎవరు ఏ ఖండంలో, ఏ పదవిలో, ఏవృత్తిలో జీవిస్తు న్నా విశ్వమానవ కళ్యాణంకై నిత్యం పాటుపడవల సిందేనన్న జీవన సత్యాన్ని మనం మరువరాదు.

సామ్రాజ్యవాదం తన ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకే యుద్ధోన్మాదాన్ని నెత్తిన ఎత్తుకుంటు న్నది. యుద్ధ వేటను కొనసాగిస్తున్నది. మున్ముందు ఈ యుద్ధవేట మరింతగా వెర్రితలలు వేయవచ్చు. ముఖ్యంగా అమెరికన్ సామ్రాజ్యవాదం ఫాసిస్టు శక్తులను ఎగదోస్తూ ప్రపంచ యుద్ధానికి కాలుదువ్వుతున్న విషయాన్ని మనం గమనించాలి. యుద్ధ మేఘాలు కారు మబ్బుల్లా మధ్య ప్రాచ్యంలోనే గాక ఇతరాత్రా దట్టంగా అలముకుంటున్నాయి.

1991లో సోషలిస్టు సోవియట్ యూనియన్ పతనమయ్యాక సామ్రాజ్యవాదం పొగరుబోతుతనంతో ఇక ఏకధృవ ప్రపంచం అంటూ ముందుకొచ్చింది.

ప్రపంచీకరణ, ప్రయివేటీకరణ, సరళీకరణ విధానాల అమలుకు తిరుగులేకుండా పోయింది. ఫలితంగా అంతులేని అవినీతి, పూడ్చలేని ఆర్థిక అగాధాలు, సహజ వనరుల విశృంఖల దోపిడీ, గుట్టలుగా పేరుకుపోతున్న పేదరికం, పర్యావరణ కాలుష్యం, అసంఖ్యాక ఆకలిచావులు, ఆత్మహత్యలు,



బడుగుదేశాల దివాళా మనం నిత్యం చూస్తున్నాం, అనుభవిస్తున్నాం.

అంతేకాదు ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, లిబియా వంటి దేశాలపై యుద్ధదాడులు జరిగాయి. బడుగుదేశాలపై బాంబుల వర్షం కురిపిస్తూ ఆ దేశాధినేతలను లొంగ దీసుకోవడం సామ్రాజ్యవాదానికి పరిపాటై పోయింది. ఆ సామ్రాజ్యవాద కార్పోరేట్ శక్తులు ఓ దుర్మార్గ సిద్ధాంతాన్ని అమలు పరుస్తున్నాయి. వంచు లేక తుంచు (బెండ్ ఆర్ బ్రేక్) పద్ధతిలో ఆ చిన్న దేశాల నేతలను లొంగతీసు కుంటున్నాయి. లేదా అంతం చేస్తున్నాయి.

సోవియట్ రష్యాను విచ్ఛిన్నం చేయడమేగాక, ఆ రష్యాలోని పలు చిన్నచిన్న దేశాలను నాటో కూటమిలో చేర్చుకుని రష్యాకు పక్కలో బల్లెంలా తయారైంది అమెరికా. నాటో కూటమికి అమెరికా నాయకత్వం వహించడం ఎల్లెడలా తెలిసిన విషయమే. అందులో భాగమే రష్యా- ఉక్రెయిన్ యుద్ధం.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలై రెండున్న రేండ్లు కావస్తున్నది. రష్యా రెండు లక్షల సైన్యం కోల్పోయిందని, మరో నాలుగు లక్షల సైన్యం గాయపడిందని ఇటీవల మీడియా చెప్తున్నది. ఉక్రెయిన్‌కు చెందిన 110 డ్రోన్‌లను రష్యా కూల్చివేసిందని, అయినా యుద్ధం మొదలైన తొలినాళ్ల జోరు ఇప్పుడు లేదని తెలిపింది.

ఎఫ్-16 యుద్ధ విమానాలు ఉక్రెయిన్‌కు అందిస్తే ప్రపంచ యుద్ధానికి దారి తీయవచ్చని అమెరికా ఓ పక్క ప్రపంచానికి చెప్తూనే మరోపక్క ఆ యుద్ధ విమానాల సరఫరాకు తెరదీసింది. అంటే యుద్ధానికి ఎవరు కాలు దువ్వు తున్నారో అందరికీ అర్థమవుతూనే ఉన్నది.

ఇదిలా ఉండగా అమెరికా అండదండలతోనే ఇజ్రాయిల్ గత ఏడాదిగా గాజా పాలస్తీనియులపై యుద్ధదాడి కొనసాగిస్తూనే ఉన్నది. ఎడతెరిపి లేకుండా బాంబుల వర్షం కురిపిస్తూనే ఉన్నది. సైనికులతో పాటు సాధారణ పౌ రులు సైతం ఇప్పటి వరకు 43 వేలమంది నేలకొరిగారు. లక్షల మందికి పైగా క్షతగాత్రులయ్యారు. వీరిలో స్త్రీలు - పిల్లలు అధికం. వీరంతా యుద్ధ బాధితులే తప్ప యుద్ధాన్ని కోరుకోని వారు. మరి ఈ పాపమెవ్వరిది? నియంతలది కాదా? సరిహద్దుల్లోని సైనికుల్నే కాకుండా సాధారణ పౌరుల్ని లక్ష్యంగా చేసుకుని దాడులు జరపడాన్ని ఐక్యరాజ్య సమితితో సహా యావత్ ప్రపంచం ఖండిస్తున్నా ఆ సామ్రాజ్యవాద నియంతలు లెక్కచేయడంలేదు. శరణార్థుల శిబిరాలు, ఆస్పత్రులు, పాఠశాలలు, జనవాసాలపై బాంబులు వేయడం ఏ రకమైన యుద్ధనీతి? అని ప్రశ్నిస్తున్నా... సిగ్గుపడటం లేదు.

బానిసయుగం కన్నా ఈ యుద్ధక్రౌర్యం మరింత వికృతంగా తయారైంది. యుద్ధోన్మాద విషం నియం తల దేహాలనిండా పాకిపోయింది. ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించాలంటే ఇంతకన్నా వేరు మార్గం సామ్రాజ్య వాదులకు కన్పించడం లేదు. దీనికి విరుగుడు ఎక్కడి కక్కడ శాంతి ఉద్యమాలను పాదుకొల్పడమే ఏకైక మార్గం. పాఠశాల నుండి విశ్వశాంతి పాఠాలు నేర్పాలి. జాగుచేయకుండా శాంతి - సామరస్య భావాలను ఉగ్గుపాలతో రంగరించి పోయాలి. మొక్కల్ని నాటుతూ ప్రకృతిని, పర్యావర ణాన్ని ఎలా కాపాడుకుంటామో విశ్వశాంతి బీజాలను నాటుకుంటూ నియంతల యుద్ధవేటకు చరమగీతం పాడాలి.

- శైలి, 9959745723

దేశాన్ని పట్టి పీడిస్తున్న దుష్టశక్తి మనువాదమే



డాక్టర్ దేవరాజు మహారాజు

ప్రపంచ సాహిత్యంలో ఎక్కడా లేని గమ్మత్తులు, చిత్రవిచిత్రాలు కేవలం అంటే కేవలం భారత దేశంలో వైదిక మతగ్రంథాల్లో అపభ్రంశ సృజనాత్మక రచనల్లో మాత్రమే ఉంటాయి. దేశంలోని అధిక సంఖ్యాకులైన బహుజనులు కూడా ఆ ప్రభావంలో పడి, మెదళ్లు పనిచేయని స్థితిలోకి, జడత్వంలోకి దిగజారిపోయారు. ఉదాహరణకు వైదిక రచనల్లోని విషయాలు ఒకసారి గమనించండి- సముద్రం మనిషిలా మాట్లాడుతుంది. భూమిలోపల ఇనుపపెట్టెలో శిశువు బతికి ఉంటుంది. పాయసం తింటే పిల్లలు పుడతారు. జటాయువు అనే పక్షి మాట్లాడుతుంది, పైగా యుద్ధం చేస్తుంది. కోతులు వారధి కడతాయి. కొందరికి మూడు తలలు, మరి కొందరికి పదితలలు ఉంటాయి. జీవశాస్త్రానికీ పోనీ కనీసం ఇంగిత జ్ఞానానికి కూడా అందని విషయాలుంటాయి. రాక్షసులు, దెయ్యాలు, పిశాచాలు ఉండటం, అవి మనుషుల్ని చంపి, పీక్కుతినడం..వంటివన్నీ విచిత్ర కథనాలే కదా? ఆధునిక వైజ్ఞానిక పరిజ్ఞానం లేని రోజుల్లో ఇవన్నీ మన పూర్వీకులు ఎవరెవరో రాశారు. అవి కాదు ప్రమాదం! అవన్నీ నిజమని వాటిని పూర్తిగా నమ్ముతూ బతికే ఈ ఇరవై ఒకటవ శతాబ్దపు మనుషుల గురించి మనం ఆందోళన పడాల్సి వస్తోంది- ఇది చాలా ప్రమాదం!! ఆవు పేడ తిని, ఆవు మూత్రం తాగే పవిత్రభూమిగా ఈ దేశాన్ని మార్చేసిన తర్వాత, అసలు ఎప్పటికైనా ఇది ఇక స్పృహలోకి వస్తుందా?

మనువాద ప్రభావంలో పూర్తిగా పడిపోయిన ఈదేశ ప్రధానే పరిపాలన, అభివృద్ధి, విద్య, ఉద్యోగాల విషయం మరిచిపోయి, తనే స్వయంగా దేవాలయాల ప్రారంభోత్సవాలు చేస్తూ, ప్రపంచ పురోహితుడిగా దేశాలు తిరుగుతున్నాడు. సముద్రంలోకి దిగి, శ్రీకృష్ణుడి ద్వారక సందర్శించి వచ్చానని, తన జన్మ ధన్యమైందని ప్రకటించు కున్నాడు. చదువూ, వివేకం లేని వారిని ఎన్నుకుని అధికారమిచ్చి అక్కడ కూచోబెడితే జరిగేది ఇంతకన్నా ఎక్కువ ఏముంటుంది? దేశ ప్రజలు విజ్ఞత కోల్పోయి మూర్ఖశిఖామణులను ఎన్నుకుంటూ- అలాంటివారికి భజన చేస్తూ ఉంటే దేశం ఏమైనా జపాన్‌లా ముందుకుపోతుందా? దక్షిణ కొరియాద, కెనడా, ఆస్ట్రేలియాల వలె విద్యారంగంలో ఏమైనా ముందు నిలుస్తుందా? మూర్ఖుల బలాన్ని తక్కువగా అంచనా వేయకుడదు. కానీ మన వివేకానికి పదును పెడితే, దాన్ని ఎదుర్కొని అదుపు చేయగలం. మనం ఇక్కడే ఈ దేశ పౌరులుగా ఉన్నాం కాబట్టి, మనవంతు కృషి మనం చేస్తూనే ఉండాలి. మొట్టమొదటి ప్రపంచానికి భౌతికవాదం గురించి చెప్పిన ఈదేశ ఔన్నత్యాన్ని పునరు ద్ధరించుకోవాలి. అభిరుచి ఉన్నవారు దేవీ ప్రసాద్ ఛటోపాధ్యాయ పుస్తకాలు చదవాలి.

మనువాదం ఈనాటిది కాదు. అది వేల ఏండ్లుగా ఈ సమాజంలో వేళ్లూనుకుని ఉంది. గతంలోకి వెళ్లి విషయాల్ని విశ్లేషించుకోవాలి. బహుజనుల దృష్టి తమపై పడకుండా బ్రాహ్మణార్యులు అబద్దాలు ప్రచారం చేశారు. మొదటవారికి విద్యను దూరం చేశారు. తాము చెప్పిందే బహుజనులు వింటూ బానిసల్లా పడి ఉండాలని అను కున్నారు. మొఘలుల్ని, ఆంగ్లేయుల్ని దుర్మార్గులుగా చిత్రించారు. తాముర్గాసిందే శాశ్వతంగా నిలిచిపోవాలని అను కున్నారు. ఆపని ఇప్పటికీ నేటి మనువాద పాలకులు కొనసాగిస్తున్నారు. చరిత్ర గ్రంథాల్ని తిరగరాయించి, పాఠకుల విద్యార్థులకు తమ కట్టు కథలు నేర్పించాలని ప్రయత్నిస్తున్నారు. ఇక్కడ కొన్ని విషయాల గూర్చి తీవ్రంగా ఆలోచిస్తే విషయం ఇట్టే తేట తెల్లమవుతుంది.

నాటి బ్రిటీషువారికి మన నల్లవాళ్ల పట్ల చులకన భావం ఉండేదన్నది-ఒప్పుకుందాం! మన దేశసంపద దోచుకుపోయారన్నది-ఒప్పుకుందాం! తమ పాలనపై తిరుగుబాటు జరిగితే అమానుషంగా అణచివేశారన్నది- ఒప్పుకుందాం! కానీ, వారి కాలంలో ఈదేశ ప్రజలకు ఉపయోగపడే కొన్ని సంస్కరణలు చేశారన్నది కూడా ఒప్పు కోవాల్సిందే-వేల ఏండ్లుగా కొనసాగుతున్న బ్రాహ్మణిజ ఆధిపత్యాన్ని దెబ్బతీసే విధంగా 'సతీ సహగమనం' రద్దుచేశారు. విద్య- ప్రజలందరికీ అందాలన్నారు. విద్య- అంటే మత గ్రంథాలు, పురాణాలు వల్లె వేయడం కాదని



లోకజ్ఞానాన్ని పెంచే లెక్కలు, సైన్సు, చరిత్ర, భూగోళం, సామాజికశాస్త్రం వంటివనీ వాటిని బోధనాంశాలుగా చేశారు. ఫలితంగానే పూలే దంపతులు, సాహుమహరాజ్, పెరియార్, అంబేద్కర్ వంటి మహనీయులు నాటి భారతీయ సమాజం నుండి తయారయ్యారు. శూద్రులు, పంచములు, ఆదివాసీలు చదువుకుని చైతన్యవంతులు కాగలిగారు. 1895లోనే భాస్కర్‌రావు జాదవ్ అనే ఒక శూద్రుడు కలెక్టర్ కాగలిగాడంటే విద్యారంగంలో ఆంగ్లేయులు తెచ్చిన సంస్కరణలే కారణం! అందువల్ల లోతుగా ఆలోచిస్తే-అధిక సంఖ్యాకులైన ఈ దేశ మూలవాసులకు నిజమైన శత్రు వులు ఆంగ్లేయులన్నది కొంతవరకే-కానీ, చాలా వరకు వేలఏండ్ల నాడు యురేషియా నుండి వలస వచ్చిన ఆర్యులే- అసలు శత్రువులు! ఈదేశ మూలవాసుల్ని విభజించి, బానిసలుగా మార్చినవారు యురేషియన్ బ్రాహ్మణులే! అయితే, తమ ఆధిపత్యం కొనసాగడానికి దేశంలోని హిందువుల్ని, ముస్లింలని విడగొట్టడానికి పూనుకుంది మాత్రం బ్రిటీషువారేనన్నది-స్పష్టం!

అందువల్ల స్వాతంత్ర్య పోరాటమంటే బ్రిటీష్‌వారిని వెళ్లగొట్టడానికి చేసిన పోరాటం ఒక్కటే కాదు. ఈ దేశంలో అంతర్గతంగా మరొక పోరాటం కూడా జరిగింది. అది యూరోపియన్ బ్రాహ్మణుల బానిసత్వం నుండి విము క్తులుగా కావడానికి ఈ దేశ బహుజనులు చేసిన స్వాతంత్ర్య పోరాటం. బ్రిటీష్‌వారితో జరిపిన పోరాటం 1947లో ముగిసింది. అన్నిరంగాల్లో మనువాదులతో జరుపుతున్న పోరు ఇంకా కొనసాగుతూనే ఉంది. అంతరాలు తొలగి పోయి, మనుషులంతా ఒక్కటేనని అందరూ సమ్మతించే దాకా అది కొనసాగుతూనే ఉంటుంది. ఈ రెండు పోరా టాలను కలగాపులగం చేసి, కొందరు ఈనాటికీ అబద్దాలు ప్రచారం చేస్తుంటారు. ఏది నమ్మాలి? ఏది నమ్మగూడదు? అని సందిగ్ధంలో ఉన్నవారు ఈ కింది విషయాలు తప్పకుండా ఆలోచించాలి.

1.బ్రిటీష్ వారు అధికారంలోకి వచ్చాక వర్ణవ్యవస్థను తయారు చేశారా? వారు రాక ముందు నుండే అది ఈ దేశంలో ఉందా?

2.కుల వ్యవస్థ బ్రిటీషు వారు ఏర్పరచి దేశ ప్రజల్ని విభజించారా? లేక వారు రాక ముందు నుండే దేశంలో ఉందా?

3.అస్పృశ్యతను బ్రిటీష్ వారు ఏర్పరచి పాటించారా లేక వారు రాక ముందు నుండే అది ఈ దేశంలో ఉందా?

4.అస్పృశ్యుల మెడలకు ముందు ముంత వెనకవైపు నడుముకు చీపురు కట్టించింది మొఘలులా? బ్రిటీష్‌వారా? యురేషియన్ బ్రాహ్మణార్యులా?

5.అస్పృశ్యులు కండ్లకు, చేతులకు, నల్లటి తాళ్లు కట్టుకోవాలన్న నిబంధన ఎవరిదీ?

6.శూద్రులకు, పంచములకు, ఆదివాసీలకు విద్యాహక్కు, సంపద హక్కు, మానవ హక్కులు దూరం చేసింది యురేషియన్ బ్రాహ్మణులు, మనువాదులు కాదా? బ్రిటీషు వారు వచ్చిన తరువాత కదా పైవాటిని రద్దు చేస్తూ చట్టాలు తెచ్చారు?

7.బ్రిటిష్ వారు భారతీయుల్ని బానిసలుగా చూసింది నిజమే, అయినా బానిసల మధ్య హెచ్చుతగ్గుల్ని వారు ప్రోత్సహించలేదు. దానివల్ల దళితులకు, ఆదివాసీలకు, శూద్రులకు, మహిళలకు కొంత మేలు జరిగింది.

ఇవి ఒకనాటి పరిస్థితులు అనుకుందాం! మరి ఇంత అవగాహన పెరిగి, 21వ శతాబ్దంలోకి వచ్చిన తర్వాత కూడా, మన దేశ పాలకుల ఆలోచనలు పెరగలేదు. ఆచరణలో మార్పులేదు. మనువాదమే-రూపం మార్చుకుంటూ నిత్యజీవితంలో వికృతంగా దర్శనమిస్తోంది. మరీ ముఖ్యంగా కేంద్రంలో ఆరెస్సెస్, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మనువాదం దేశంలో కొత్తబలం పుంజుకుంది. తమ ఆలోచనల్ని ఆమోదించని వారిని నిర్దాక్షిణ్యంగా చంపే యడం, జైలు పాలు చేయడం లేదా అనేక రకాలుగా హింసించడం సర్వసాధారణమై పోయింది. ఆవు పేడతిని, ఆవు మూత్రంలో మునిగిన దేశపాలకులు ఇప్పట్లో తేరుకునేట్లు లేరు. తమను, తమ హక్కుల్ని, రాజ్యాంగాన్ని కాపాడు కోవడానికి, ప్రజలు ఉవ్వెత్తున ఉద్యమించాల్సి ఉంది. లేకపోతే, మనుస్మృతిని అమలుచేసి, వేల ఏండ్లనాటి అసమా నతల సమాజం స్థాపించాలని ఈ మనువాద పాలకులు కలలు కంటున్నారు.

నిత్య జీవితంలో మనువాదం అడుగడుగునా ఎలా కనిపిస్తోందో చూడండి. రాజస్థాన్‌లోని బీజేపీ ప్రభుత్వం అన్ని

> నిత్య జీవితంలో మనువాదం అడుగడుగునా ఎలా కనిపిస్తోందో చూడండి. రాజస్థాన్‌లోని బీజేపీ ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో సరస్వతిమాత విగ్రహాన్ని ప్రతిష్టించడం తప్పనిసరి చేసింది. పాఠశాలల్లో సరస్వతి విగ్రహం లేదా ఫొటో లేకుంటే, ఆ పాఠశాల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకుంటామని, డ్రెస్‌కోడ్ కూడా పాఠశాలల్లో తప్పక అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే కదా మనువాదానికి కొనసాగింపు? ఊహాకల్పిత పాత్ర అయిన ఓ దేవత ఫొటో పాఠశాలల్లో అత్యవసరమా? ఆ రంగంలో కృషిచేసిన మహాత్మాపూలే దంపతుల ఫొటోలు పెట్టించండి. అర్థవంతంగా ఉంటుంది. 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో వరదలు వచ్చినపుడు కొందరు ప్రాణాలకు తెగించి వరద బాధితులను రక్షిస్తుంటే- చినజియ్యర్ బృందం కృష్ణానది ఉధృతి తగ్గడానికి ఒడ్డున కూర్చుని పూజచేసి నదికి చీర, రవిక-సారె సమర్పించారు. ఇదే మనువాదానికి కొనసాగింపు. ఇలాంటి నాటకాల ప్రభావంలో సామాన్యజనం పడకుండా అప్రమత్తంగా ఉండాలి.

పాఠశాలల్లో సరస్వతిమాత విగ్రహాన్ని ప్రతిష్టించడం తప్పనిసరి చేసింది. పాఠశాలల్లో సరస్వతి విగ్రహం లేదా ఫొటో లేకుంటే, ఆ పాఠశాల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకుంటామని, డ్రెస్‌కోడ్ కూడా పాఠశాలల్లో తప్పక అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే కదా మనువాదానికి కొనసాగింపు? ఊహాకల్పిత పాత్ర అయిన ఓ దేవత ఫొటో పాఠశాలల్లో అత్యవసరమా? ఆ రంగంలో కృషిచేసిన మహాత్మాపూలే దంపతుల ఫొటోలు పెట్టించండి. అర్థవంతంగా ఉంటుంది. 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో వరదలు వచ్చినపుడు కొందరు ప్రాణాలకు తెగించి వరద బాధితులను రక్షిస్తుంటే- చినజియ్యర్ బృందం కృష్ణానది ఉధృతి తగ్గడానికి ఒడ్డున కూర్చుని పూజచేసి నదికి చీర, రవిక- సారె సమర్పించారు. ఇదే మనువాదానికి కొనసాగింపు. ఇలాంటి నాటకాల ప్రభావంలో సామాన్యజనం పడకుండా అప్రమత్తంగా ఉండాలి. సారెలకు, పూజలకు ఏ ప్రభావం ఉండదని నిరూపణ అయ్యింది కదా? జియ్యరు సారె, ప్రవాహంలో కొట్టుకుపోయింది. కృష్ణానది ఉధృతి తగ్గలేదు. మరి ఎందుకు కొందరు ఇలాంటి పనులు చేస్తుం టారూ? అంటే మానసిక బలహీనులయిన వారిని తమవైపు తిప్పుకోవడానికి! తమ అస్తిత్వం కాపాడుకోవడానికి!! అంతే, అసలు విషయమే మంటే - మీరు ఏ దేవుడికైనా ఏవిధంగానైనా, ఎంతమందైనా పూజలు చేయండి. నిప్పుతో చేసినా, నిప్పులేకుండా చేసినా, ఆవునెయ్యితో చేసినా, నూనెతో చేసినా, నిశ్శబ్దంగా చేసినా, శబ్దాలతో చేసినా- ఎలా చేసినా, మీమీ ప్రార్థనల వల్ల భౌతిక ప్రపంచంలో ఏ మార్పూ రాదు. ప్రజలు ఈ విషయం గట్టిగా నమ్మితే తమకు పుట్టగతులుండవని మనువాదులు తంటాలు పడుతుంటారు.

"మనిషి దీపమైనా కావాలి. అద్దమైనా కావాలి. ఒకటి వెలుగునిస్తుంది. మరొకటి ఆ వెలుగును ప్రతిబింబి స్తుంది. ప్రతిమనిషీ దీపం కాలేకపోవచ్చు. కానీ, అద్దం కాగలరు. తనకు తెలిసిన జ్ఞానాన్ని మరొకరికి పంచడమే జీవితం!"-అన్నాడు అరిస్టాటిల్...ప్రస్తుత మనదేశ నాయకులు ఇలాంటి విషయాలు ఎప్పటికైనా అర్థం చేసుకోగలరా? మనువాదాన్ని వదిలేయగలరా?

- కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి)

దాన ధర్మాలకు ధనం ఎక్కడిది?

పార్ట్-2



రంగనాయకమ్మ

పరిశ్రమలకు 'ఎక్కువ డబ్బు' ఎలా వస్తుందో తెలుసుకోవడం, ప్రపంచంలో ప్రారంభమైంది. మార్క్సు రచనల వల్ల, కొత్త సత్య సిద్ధాంతం పుట్టుకొచ్చింది.

టాటాలకు వున్నది ఒక్క పరిశ్రమే కాదు సుమా! అనేక డజన్ల పరిశ్రమలలో ఒకటి స్టీల్ ఫ్యాక్టరీ. దానికి కిందటి యాడాది 2 లక్షల 30 వేల కోట్లు 'నికర లాభం' వచ్చిందని ఒక వార్త! 'నికర' అంటే, అన్ని ఖర్చులూ పోగా, మిగిలినది అని. 'ఖర్చులు' అంటే, ఏవేవో చూశాం కదా? (1) కొత్త సరుకు కోసం కావలిసిన సాధనాల్ని కొన్న ఖర్చు. (2) కొత్త సరుకు కోసం కొత్త శ్రమలు చేయవలిసిన శ్రామికులకు ఇచ్చే జీతాల ఖర్చు.

'కొత్త సరుకు' కోసం వచ్చివున్న 'సాధనాల్ని' వుపయోగిస్తూ, కొత్త సరుకుని తయారు చేసే శ్రామికులు శ్రమలు చేస్తే, కొత్త సరుకు తయారవు తుంది.

ఇక అప్పుడు దాన్ని అమ్మాలి! దానికి 'అమ్మే ధర'ని నిర్ణయించాలి! పరిశ్రమదారుడిదే ఆ హక్కు. జరిగిన 2 ఖర్చులతోనే కొత్త సరుకు ధరని నిర్ణయమైతే, హక్కు సంగతి సమస్య కాదు.


అమ్మేధరని నిర్ణయించడానికి సాధనాల ఖర్చు యథాతథంగానే చేరుతుంది. ఇది అత్యవసరం! ఈ ఖర్చు సవ్యంగా వెనక్కి వస్తేనే, కొత్త సరుకుకి అమ్మకం జరిగాక పునరుత్పత్తి జరగడానికి అభ్యంతరం వుండదు. సాధనాల ఖర్చు లెక్క తప్పదు.

రెండో ఖర్చు కూడా సరుకుని అమ్మే ధరలోకి చేరాలి!

2 ఖర్చులూ కలిసి 'పెట్టుబడి' అవుతాయి! పారిశ్రామికవేత్త పెట్టే పెట్టుబడి ఇదే!

అయితే, 'జీతాల్ని' కలపడంలో, సరుకు తయారీ పనిలో, ఏ పనిలోనూ వేలు పెట్టని పరిశ్రమదారుడి జీతాన్నీ కలుపుతారు మరి! ఒక పరిశ్రమదారుడైన రతన్ టాటాకి-అంటే, కొత్త సరుకు కోసం అవసరమైన ఏ పనీ చెయ్యని పరిశ్రమదారుడైన వ్యక్తికి - యాడాదికి జీతం, '3వందల కోట్లు' అని పత్రికల వార్త! 12 నెలలకి 300 కోట్ల జీతం! ఈ జీతం ఎందుకూ? పరిశ్రమ యజమాని కదా, అందుకూ! ('గీక్స్ ఫర్ గీక్స్' అనే వెబ్ సైట్ ప్రకారం రతన్ టాటా జీతం యాడాదికి 820 కోట్లు!)

'కొత్త సరుకు'ని అమ్మే ధర కోసం జీతాలన్నిటినీ కలపడంలో, పరిశ్రమ ఉద్యోగులైన డైరెక్టర్లూ, పైస్థాయి మేనేజర్లూ వంటి వారి పెద్ద జీతాలూ, పరిశ్రమదారుడి భారీ జీతమూ వంటివి అన్నీ, జీతాల 2వ ఖర్చుగానే కలుస్తాయి!



అంతే కాదు, సాధనాల కోసమూ, మొత్తం జీతాల కోసమూ పెట్టే డబ్బు, అంతా కలిసి 'పెట్టుబడి' అవుతుందని పరిశ్రమ లెక్క కదా? ఆ పెట్టుబడికి, ప్రారంభంనించీ, ధరతో అమ్మడం జరిగే వరకూ 'వడ్డీ' రావాలి!

ఇంకా, అంతే కాదు, 'పరిశ్రమ' అనేది, పరిశ్రమదారుడి స్వంత పనిస్తలం మీద వున్నా ఆ స్తలానికి కౌలు (అద్దె) కూడా రావాలి! ఆ స్తలాన్ని ఇతర్లకి అద్దెకి ఇస్తే కౌలు రాదా? అందుకే, స్వంత స్తలానికి కూడా కౌలు!

ఇంకా అంతే కాదు. పరిశ్రమకి ఏమీ రావొద్దా? దానికి 'లాభం' రావాలి!

కౌలూ, వడ్డీ, లాభం, అనే 3 విషయాల్నీ కలిపి, 'లాభం' అనే ఒకే మాటతో అనవచ్చు! అంటే, 'లాభం' అనే మాటలో వున్న 3 విషయాల్నీ, వాళ్ళు "మా ఆదాయాలు, మా హక్కులు!" అంటారు. (మార్క్సు సిద్ధాంతం ప్రకారం, ఇవి శ్రమ దోపిడీ ఆదాయాలు!)

ఈ రకంగా, కొత్త సరుకుని అమ్మే ధర, (1) సాధనాల ఖర్చు. (2) యజమానుల అబద్ధపు జీతాల తో కలిసి, శ్రామికుల నిజమైన జీతాల ఖర్చూ. (3) కౌలూ, వడ్డీ, లాభం అనే 3 దోపిడీ ఆదాయాలూ-ఇవన్నీ కలిసి ఏర్పడేదే సరుకు ధర!

కొత్త సరుకు ఆ పెట్టుబడిదారీ ధరతోనే అమ్మకం అవుతుంది! ఎందుకంటే, ఇదే మరి సత్యం! రహస్య సత్యం! అమ్మకం ధరకి అవసర మైనంతగా, కొత్త సరుకు తయారీ కోసం శ్రామికులు చేసిన శ్రమల వల్లనే ఆ ధర ఏర్పడిందనేది అసలు నిజం!

ఒక సరుకు తయారవడానికి ఎంత శ్రమ జరగడం అవసరమో, అంత శ్రమా జరగకపోతే, సరుకు తయారీ పూర్తి అవుతుందా? ఒక చొక్కాని కుట్టే శ్రమ మధ్యలో ఆగిపోతే, చొక్కా తయారవు తుందా? ఏ సరుకు తయారీ అయినా అలాగే మధ్యలోనే ఆగిపోదా? సరుకు తయారీకి తగినన్ని సాధనాలు వున్నాయా, లేదా అనేది అవసరం అయినట్టే, తగినంత 'మొత్తం శ్రమ' జరగడం కూడా అవసరమే! సరుకు తయారీకి కావలసిన శ్రమ అంతా, శ్రామికుల ద్వారానే జరిగిందన్న మాట! సరుకు తయారీలో, పరిశ్రమదారుడి జీతాల లెక్క గానీ, పరిశ్రమ డైరెక్టర్లూ, మేనేజర్లూ వంటి పైస్థాయి ఉద్యోగుల జీతాల మొత్తం లెక్కలు గానీ, సరుకు ధర నిర్ణయంలోకి చేరవు! చేరదగ్గవి కావు! చేరదగ్గవి వుంటే, అంతవరకే చేరతాయి!

ఇదంతా శ్రామికులకు తెలీదు. వారికి జీతాల్లో 2 రూపాయిలు పెంచితే సంతృప్తీ, సంతోషాలూనూ!

'అమ్మే ధర'ని తను తప్పుగా ఏర్పర్చుతున్నట్టు పరిశ్రమదారుడికి తెలుసా? మరీ ప్రారంభంలో, వాళ్ళ తప్పు వాళ్ళకి తెలియదేమోగానీ, రతన్ టాటాకీ, మరో టాటాకీ, తెలియదనే అర్థానికి రాగలమా? రాకూడదు! ఎంత ధర పెడితే, అంత ధరతోటీ సరుకుకి అమ్మకం జరిగి, ఆ లెక్కకంతటికీ డబ్బు వస్తోంది కదా? అదే, పరిశ్రమదారుడు తన లెక్క సరైనదని నమ్మడానికి ఆధారం!

ఒక 10 గంటల పనిదినంలో జరిగే, 3

10 గంటల పనిదినం వివరాలు!

1వ భాగం	2వ భాగం	3వ భాగం
శ్రమ సాధనాల విలువ	శ్రామికుల కొత్త శ్రమ విలువ	శ్రామికుల పాత కొత్త శ్రమలో జీతం కాని అదనపు శ్రమ విలువ. ఇదే లాభం!

విషయాల గురించీ ఇప్పుడు ఒక బొమ్మని చూడండి.

ధరలోకి చేరేది సాధనాల ఖర్చు, శ్రామికుల జీతాల ఖర్చూ అంతే! లాభం సంగతి ఏమిటి? లాభం శ్రమ దోపిడీయే! శ్రామికుల అదనపు శ్రమ విలువ అది.

ఇది, ఒక పనిదినం సంగతి కాదు. నిత్యం! నిత్యం! అనునిత్యం! వారాలూ, నెలలూ, సంవత్స రాలూ! పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో, నిత్యం జరిగేది ఇదే!

ఒక్క పనిదినంలో వచ్చే లాభం కొన్ని వేలు కావచ్చు. నెల్లాళ్ళలో వచ్చేది, 1 లక్ష కావచ్చు. సంవత్సరంలో?- ఒక కోటి! 10, 20, 30 సంవత్సరాల్లో? శతకోటి అవదా? వెయ్యి అయినా, శతకోటి అయినా, అంతకాలం డ్యూటీలతో రాత్రింబవళ్ళూ శ్రమలు చేసిన శ్రామికుల, అదనపు శ్రమ విలువ అది! లాభం అనేది శ్రమ దోపిడీ!

శ్రామికుడి శ్రమ మొత్తానికి వున్న విలువని శ్రామికుడికి ఇవ్వకుండా, పనిదినం లో కొన్ని గంటల శ్రమ విలువని యజమాని 'లాభం' పేరుతో స్వాధీనం చేసుకోవడం యజమాని హక్కా? అది, 'శ్రమ విలువ' లో భాగాన్ని దోచడం కాదా?

శ్రామికుల శ్రమలతోనే సరుకులు తయారవ ుతాయి! ఇది నిజం. ఆ శ్రమ విలువలో కొంత భాగమే, తక్కువ గంటల శ్రమ విలువే రావడం అయితే, ఆ మనిషి, పని దినంలో, ఎక్కువ గంటలు పనిచెయ్యడం ఎందుకు? 10 గంటల పనిదినంలో చేసిన 10 గంటల శ్రమనించీ, 5 గంటల శ్రమ విలువని మాత్రమే, ఆ మనిషికి జీతంగా వస్తే, ఆ 5 గంటల శ్రమ విలువతోనే ఆ వ్యక్తి జీవించగలుగుతాడు కదా? ఇక 10 గంటల శ్రమ చెయ్యవలిసిన బాధ్యత ఆ వ్యక్తికి ఎందుకు?

శ్రామికుల శ్రమ, పని దినంలో మొదటి గంట నించీ సాధనాల్ని వాడుకోవడంతో ప్రారంభమై, పని దినం అంతా, చిట్టచివరిదాకా, 10 గంటలో, 12 గంటలో, 18 గంటలో, ఎన్ని గంటలైనా, జరుగు తుంది!

అదే, స్టీలు ఫ్యాక్టరీ అయితే, అక్కడ జరగ వలిసిన పనులు, అగ్నిలో కాలడమే! (టాటా స్టీల్ ఫ్యాక్టరీలలో, కొలిముల దగ్గర 1160 డిగ్రీల వేడి వుంటుందనీ, ఒరిస్సాలో వున్న ఫ్యాక్టరీలో 2023 జూన్ లో, కొలిమి దగ్గర ఒక ఆవిరి పైపు పేలి, 19 మంది తీవ్రంగా గాయపడ్డారనీ, వారిలో ఒక కార్మికుడు చనిపో యాడని అప్పటి పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ వార్తలు, గూగుల్ లోకి వెళ్ళి వెతికితే దొరికాయి. ఈ వార్త 2023 ది. కానీ, అంతకు 10 ఏళ్ళ ముందు, 2013లో, ఒరిస్సాలోనే టాటా స్టీల్ ఫ్యాక్టరీలోనే జరిగిన ఇంకో పేలుడులో, కాంట్రాక్టు కార్మికులు 15మంది దాకా తీవ్రంగా గాయపడ్డరనే వార్త కూడా కనిపించింది. చూడండి, దానశీలురైన టాటాల ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ కార్మికులు!)

(ఇంకావుంది)



నాలుగేండ్ల కనిష్టానికి భారత కంపెనీల ఆదాయం

క్రిసిల్ అంచనా

న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత కంపెనీల రెవెన్యూ వృద్ధి 5-7 శాతానికి పరిమితం కావొచ్చని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. ఇది నాలుగేండ్ల కనిష్టమని పేర్కొంది. నిర్మాణ రంగంలో నెలకొన్న స్తబ్దతనే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. మొత్తం భారత కంపెనీల రెవెన్యూలో నిర్మాణ రంగం 20 శాతం వాటా కలిగి ఉంటుందని తెలిపింది. ఈ రంగానికి సంబంధించిన అనుబంధ పెట్టుబడుల్లోనూ ఒత్తిడి నెలకొందని క్రిసిల్ పేర్కొంది. 435 కంపెనీలను ఖాతాలను విశ్లేషించి ఈ రిపోర్ట్‌ను రూపొందించినట్టు పేర్కొంది. విద్యుత్, స్టీల్, సిమెంట్, ముడి సరుకుల డిమాండ్‌లో స్తబ్దత చోటు చేసుకుందని విశ్లేషించింది. ఇంతక్రితం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 8.3 శాతం వృద్ధి చోటు చేసుకుందని వెల్లడించింది.

తగ్గిన ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లాభాలు

బెంగళూరు : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2) లో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ నికర లాభాలు 23 శాతం తగ్గి రూ.233 కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.328 కోట్ల లాభాలు సాధించింది. గడిచిన క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 9.5 వాతం పెరిగి రూ.944 కోట్లుగా చోటు చేసుకుంది. బ్యాంక్ స్థూల రుణ పుస్తకం 14 శాతం పెరిగి రూ.30,344 కోట్లకు చేరింది. స్థూల నిరర్థకా స్తులు 2.5 శాతంగా, నికర ఎన్‌పీఏలు 0.6 శాతంగా నమోదయ్యాయి. గడిచిన త్రైమాసికంలో మొండి బాకీలకు చెందిన రూ.140 కోట్ల రుణాలను రద్దు చేసింది.

బిజినెస్

భారత మార్కెట్లోకి బిస్‌సెల్ బ్రాండ్

న్యూఢిల్లీ : ఫ్లోర్‌కేర్ ఉత్పత్తుల అంతర్జాతీయ దిగ్గజం బిస్‌సెల్ భారత మార్కెట్లోకి ప్రవేశించినట్టు ప్రకటించింది. అమెరికాకు చెందిన ఈ కంపెనీ 148 ఏండ్లుగా క్లీనింగ్ సొల్యూషన్స్‌లో ఉంది. భారత్‌లో సమగ్ర పంపిణీ, సపోర్టు సేవలను అందించడానికి బిస్‌సెల్‌తో తాము భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ కవిటాక్ తెలిపింది.

స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ధర పెంచేసింది

జోమాటో బాటలో పెంపు



న్యూఢిల్లీ : జొమాటో బాటలోనే స్విగ్గీ కూడా తన ప్లాట్‌ఫామ్ ధరను పెంచింది. ప్రతి ఆర్డర్‌పైనా రూ.10 చొప్పున వసూలు చేయాలని నిర్ణయించింది. ఇంతక్రితం ఇది రూ.7గా ఉంది. పెంచిన ధరలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయని స్పష్టం అవుతోంది. హైదరాబాద్‌లోని ఆర్డర్లపై రూ.10కి పెంచినట్టు బిల్లింగ్‌లో చేర్చింది.



డాబర్ మెస్వాక్‌కు ప్రచారకర్తగా నాగార్జున

హైదరాబాద్ : సైన్స్ ఆధారిత అయుర్వేద కంపెనీ డాబర్ ఇండియా తన డాబర్ మెస్వాక్ టూత్‌పేస్ట్ బ్రాండ్ అంబాసీడర్‌గా హీరో నాగార్జున అక్కినేనిని నియమించుకున్నట్టు ఆ కంపెనీ తెలిపింది. ఈ టూత్‌పేస్ట్‌తో 70 పైగా లాభాలు ఉన్నాయని పేర్కొంది. నాగార్జునతో ప్రచారం దక్షిణాదిలో తమ బ్రాండ్‌ను బలోపేతం చేసుకోవడానికి దోహదం చేయనుందని డాబర్ ఇండియా ప్రతినిధి అభిషేక్ జుగ్రన్ పేర్కొన్నారు.

హైదరాబాద్ నివాస అమ్మకాల్లో 13 శాతం వృద్ధి

నైట్ ఫ్రాంక్ వెల్లడి

హైదరాబాద్ : ప్రస్తుత ఏడాదిలో సెప్టెంబర్ ముగింపు నాటికి హైదరాబాద్ నివాస అమ్మకాల్లో పెరుగుదల నమోదయ్యిందని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సంస్థ నైట్‌ఫ్రాంక్ ఇండియా తెలిపింది. ఈ తొమ్మిది మాసాల్లో 13 శాతం వృద్ధితో 59,000 నివాస అమ్మకాలు జరిగాయని వెల్లడించింది. వీటి విలువ పరంగా 34 శాతం వృద్ధితో రూ.36,461 కోట్ల అమ్మకాలు చోటు చేసుకున్నాయని పేర్కొంది. కాగా.. గడిచిన సెప్టెంబర్ నెలలో మాత్రం 18 శాతం తగ్గి రూ.2,820 కోట్ల అమ్మకాలుగా.. రిజిస్ట్రేషన్ల పరంగా 22 శాతం కోల్పోయి 4,903 యూనిట్లకు పరిమితమయ్యాయి.

ఖర్చులు బారెడు.. వేతనం చారెడా..

జీవో 60 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలి

బీపీపీ(హెచ్ఎండీఏ) కాంట్రాక్టు హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు జె.కుమార్ స్వామి



నవతెలంగాణ - బంజారాహిల్స్

ఖర్చులు బారెడు వేతనం చారెడా..? బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు పరిధిలోని హౌస్ కీపింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని బీపీపీ(హెచ్ఎండీఏ) కాంట్రాక్టు హౌస్ కీపింగ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు జె.కుమార్ స్వామి డిమాండ్ చేశారు. బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు పరిధిలోని హౌస్ కీపింగ్ కార్మికులు హైదరాబాద్ నగరంలోని బీపీపీ హెచ్ఎండీఏకు చెందిన పార్కు వద్ద గురువారం ఆందోళన నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుమారస్వామి మాట్లాడుతూ.. బుద్ధ పూర్ణిమ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న తాత్కాలిక పారిశుధ్య కార్మికులకు గత సంవత్సరం ఫిబ్రవరి నుంచి వేతనాలను తగ్గించి ఇస్తున్నారని తెలిపారు. అంతకు ముందు జీవో 60 ప్రకారం రూ.15,600/- వేతనం ఇచ్చి.. ప్రస్తుతం రూ.9,700/- మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిన్నర కాలంగా అధికారుల చుట్టూ తిరిగి వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేదన్నారు. వెంటనే సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. సుమారు 14 రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు, సమ్మె చేయనున్నట్టు తెలిపారు.కార్యదర్శులు సుమిత్రి, లక్ష్మీదేవి మాట్లాడుతూ.. జీవో నెంబర్ 60 ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు రూ.15,600 వేతనం ఇవ్వాలని, 2023 ఫిబ్రవరి నుంచి తగ్గించిన వేతనాన్ని ఏరియర్స్ రూపంలో చూపాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, పండుగ సెలవులు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సెక్రటరీ సత్యనారాయణ, సావిత్రి, ఎస్.పరశురాం, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

రూ.83 వేల కోట్లతో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ప్రాజెక్టులు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రూ.83 వేల కోట్లతో మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులు, 15 ఫైనల్ లొకేషన్ సర్వే పనులు చేపట్టినట్టు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. గురువారం దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల ఎంపీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో 40 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఎంపిక చేసి రూ.2,635 కోట్లతో పునరాభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో 141 మిలియన్ టన్నుల సరుకును లోడ్ చేయడం ద్వారా రికార్డు స్థాయిలో రూ.13,620 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని పేర్కొన్నారు. అదేవిధంగా, జోన్ ప్రయాణీకుల విభాగం నుండి ఇప్పటివరకు అత్యధికంగా రూ. 5,,731 కోట్ల ఆదాయాన్ని, అత్యధికంగా రూ. 20,339 కోట్ల ఒరిజినేటింగ్ ఆదాయాన్ని ఆర్జించిందని ఆయన తెలియజేశారు. జోన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో సెప్టెంబర్ చివరినాటికి 67 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ. 6,610 కోట్ల ఆదాయాన్ని సాధించిందని తెలిపారు. రాష్ట్రంలో గత పదేండ్లలో 67 కొత్త రైలు సర్వీసులు ప్రవేశపెట్టడంతో పాటు 268 రోడ్ అండర్ బ్రిడ్జీలు, 40 రోడ్ ఓవర్ బ్రిడ్జీలు నిర్మించినట్టు తెలిపారు. 29 స్టేషన్లలో 64 లిఫ్టులు, 8 స్టేషన్లలో 27 ఎస్కలేటర్లు అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు కె.ఆర్.సురేష్ రెడ్డి, ఆదిలాబాద్ లోక్‌సభ సభ్యులు గోడాం నగేష్, ఖమ్మం లోక్‌సభ సభ్యులు ఆర్.రఘురామ్ రెడ్డి మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ పోరిక, మహబూబ్‌నగర్ ఎంపీ డి.కె.అరుణ , మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాధవనేని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, బీదర్ ఎంపీ సాగర్ ఈశ్వర్ ఖండ్రే , కలబురగి ఎంపీ రాధాకృష్ణ దొడ్డమణి పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై సబ్ కమిటీని అంగీకరించం

టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించకుండా, కాలయాపన కోసం వేసిన కమిటీని ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) రాష్ట్ర అధ్యక్షులు ఎండి ఫసియుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యాద నాయక్ ప్రభుత్వానికి స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటితో కలిపి 17.28 శాతం రావాల్సి ఉందని అన్నారు, 2023 జులై 1 నుంచి రావాల్సిన పీఆర్సీని వెంటనే ప్రకటించి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు న్యాయంగా రావలసిన అన్ని రకాల బిల్లులు నెలల తరబడి ఈ కుబేర్‌లలో మూలుగుతున్నాయనీ, వాటిని వెంటనే ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలనీ, ఈ కుబేర్ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 317ను రద్దు చేయాలనీ, ఉద్యోగులు కోరుకున్న విధంగా బదిలీలు చేయాలనీ, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలనీ, కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశాలన్నింటిపై స్పందించకపోతే రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మిక, ప్రజాసంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జీహెచ్ఎం, ఎస్ఏ ఖాళీలను భర్తీ చేయాలి

విద్యాశాఖ సంచాలకులకు బీటీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో గతనెల వరకు ఉద్యోగ విరమణ ద్వారా ఖాళీ అయిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల (జీహెచ్ఎం) పోస్టులను జోన్ల వారీగా భర్తీ చేయాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ (బీటీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య కలిసి వినతి పత్రం సమర్పించారు. ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) పోస్టులను ఎస్జీటీల ద్వారా పదోన్నతి కల్పించి సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని కోరారు. గతంలో మిగిలిపోయిన భాషాపండితులు, పీఈటీలకు అప్‌గ్రేడేషన్‌తో సంబంధం లేని పోస్టులకు ఎస్జీటీలకు పదోన్నతులు కల్పించి విద్యావ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. 1977, జులై 30న జారీ చేసిన జీవోనెంబర్ 342 ద్వారా బీపీఈడీ ఆన్‌డ్యూటీ సౌకర్యంతో చదువుకుని అర్హతగల 30 మంది ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయులకు ఎస్సీ జాతీయ కమిషన్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచనల మేరకు వారికి పదోన్నతులు కల్పించాలని తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

AVN INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
Accredited by NAAC & NBA
An Autonomous Institute, Affiliated to JNTU Hyderabad.
Koheda Road, Ibrahimpatnam (M), R.R.Dist, T.S. 501510
Ph: 9248011441/2/6/8, Website: www.avniet.ac.in

TG-PGECET-2024 – M.TECH - SPOT ADMISSION NOTIFICATION

Few seats are available in:
STRUCTURAL ENGG - 5, VLSI & EMBEDDED SYSTEMS - 5, COMPUTER SCIENCE AND ENGINEERING -02, ADVANCED MANUFACTURING SYSTEMS - 13

Interested candidates are requested to attend Spot Admissions on **30-10-2024** before 4 pm with all original certificates and fee at college campus. Above seats will be filled as per Spot admission guidelines given by Convenor TGPGCET-2024.
Sd/- CHAIRMAN
AVN Group of Institutions

AURORA'S DESIGN ACADEMY (AUDC)
Bandlaguda, Hyderabad-50005
(Shifted to Permanent Location from Banjara Hills)

M.ARCH SPOT ADMISSION NOTIFICATION

Available Seats : **Urban Design - 7, Interior Design - 11**

Interested candidates who have qualified in **M.Arch / ETA / PGECET 2024** can apply either in person or through mail on or before **31-10-2024** by 2 pm.

Not reported candidates admission will be treated as cancelled if they fail to report one day before the institution spot admission date.

Not reported candidates list allotted by Convenor TGPGECET will be placed at the college website **www.ada.edu.in**

Spot admission will be held on 31-10-2024

M: 91001 99999 / 91000 00656 / 9885252888
ada.info.edu@gmail.com | www.ada.edu.in

Note: Seats will be alloted as per the guidelines of JNAFAU

AURORA'S SCIENTIFIC & TECHNOLOGICAL INSTITUTE

M.TECH SPOT ADMISSION NOTIFICATION

COLLEGE LOCATION	CODE	AI
Aushapur, Ghatkesar	AURG1	7

Qualified candidates in GATE/TGPGECET-2024 can submit filled in application at **above mentioned college** or at **Aurora Consortium, Chikkadpally, Hyderabad-20**, on or before **31-10-2024** by 2 pm. Spot admission will be held on **31-10-2024.**

Not reported candidates admission will be treated as cancelled if they fail to report one day before the institution spot admission date.

Not reported candidates list allotted by Convenor TGPGECET will be placed at the college website **www.asti.edu.in**

Note:Seats will be alloted as per the guidelines of TGPGECET-'24/TGCHE

Contact : 9100000049 / 9100000499

PRINCETON COLLEGE OF PHARMACY
(Approved by PCI-New Delhi, Affiliated with JNTUH and Accredited by NAAC)
Chowdariguda (V), Ghatkesar (M), Medchal-Malkajgiri (D)-500088
email:princeton.pharmacy@gmail.com / Cont:9959289089 / Website:pcop.org.in

M.PHARMACY SPOT ADMISSIONS 2024-25

The following candidates who took admission in our college through Convenor, TGPGECET-2024 and have not reported/cancelled for admission in the college.

HTNO	NAME OF THE STUDENT	RANK	CATEGORY	ALLOTTED CATEGORY	BRANCH
9405180019	AKSHITHA BANGARI	5073	BC-A	REG_BCA_OU_FEMALE	PHARMACEUTICAL ANALYSIS
2400131	MATHANGI SRIVARDHAN	102	SC	REG_SC_OU_GEN	REGULATORY AFFAIRS

The above mentioned candidate seats are cancelled if they fail to report one day before the spot admissions and seats will be call for spot admissions.
Eligible candidates can attend for the spot admission along with all the original certificates at the college premises on **31.10.2024**. Admissions will be made as per the guidelines issued by **Convenor, TGPGECET-2024**
Sd/-Principal

ANNEXURE-1
TG Edcet-2024 ADMISSIONS
DETAILS OF INSTITUTIONAL SPOT ADMISSIONS
NAME OF THE COLLEGE: **ST. ALPHONSAS COLLEGE OF EDUCATION,**
H-19 MADHURA NAGAR, HYDERABAD -38, PH: 8121555903, 9866477000
COLLEGE CODE: **ALPH-1639**

I. DETAILS OF VACANCIES IN THE COLLEGE: 9+4=13
II. DETAILS OF DROPOUTS/CANCELLATIONS MADE BY THE COLLEGE

S.N	RANK	HT.NO	NAME	METHOD	CAT	DETAILS OF ALLOTMENT
1	2392	2415107089	MANAKALI VAMSHI KUMAR	BIOLOGY	SC	REG_SC_UNR_GEN
2	8276	2425308122	RADAPAKA HEPSHIBA RANI	BIOLOGY	SC	REG_SC_OU_GEN
3	16707	2415706155	BHUKYA KALYANI	BIOLOGY	ST	REG_ST_OU_GEN
4	11941	2425105565	ALLAKONDA GOUTHAM	MATHS	BCD	REG_BCD_OU_GEN
5	15977	2425701098	PONAKANTI SOUJANYA	MATHS	SC	REG_ST_OU_GEN
6	12673	2425407002	BUSA KISHOR	PHYSICS	BCB	REG_BCB_OU_GEN
7	12733	2425704077	CHIDUMULA SANDHYA	PHYSICS	BCD	REG_BCA_OU_GEN
8	17643	2425111294	UPPULA NAMITHA	SOCIAL	SC	REG_SC_UNR_GEN
9	21251	2426801715	VADDEPALLI RAJAPRASUNA	SOCIAL	SC	REG_SC_OU_GEN

Date of reporting spot admissions: 30.10.2024. Total No. of Vacancies Methodology wise: 09 MATHS: 2, SOCIAL: 2, BIOLOGY-3, PHYSICS:2. NUMBER OF SEATS NOT ALLOTTED: 4

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
CIN: L70109TG1995PLC019116
రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.లు 306& 307, 1-8-271 నుండి 273, ఆశోక భూపాల్ చాంబర్స్, ఎస్.పి.రోడ్, హైదరాబాద్-500 003, తెలంగాణ.
కార్పొరేట్ ఆఫీస్: టిసిఐ హౌస్, 69 ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టార్-32, గురుగ్రామ్-122001, హర్యానా. టెలి: +91 124 2381603-06
E-mail : secretarial@tcil.com,Website: www.tcil.com

TCI
LEADERS IN LOGISTICS

30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన కాలవ్యవధి		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన కాలవ్యవధి		ముగిసిన సంవత్సరం
	30-09-24	30-06-24	30-09-23	30-09-24	30-09-23	31-03-24	30-09-24	30-06-24	30-09-23	30-09-24	30-09-23	31-03-24
	(ఆడిట్‌చేయనవి)					(ఆడిట్‌చేసినవి)	(ఆడిట్‌చేయనవి)					(ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	10,120	9,839	9,114	19,959	17,984	37,116	11,314	10,560	10,048	21,874	19,631	40,700
కాలవ్యవధిలో నికరలాభం/(నష్టం) (పన్ను,మినహాయింపుగల ఐటంలకు ముందు)	927	1,153	751	2,080	1,674	3,577	940	815	772	1,755	1,534	3,146
కూడిక: జెవి అండ్ అసోసియేట్స్‌లో నికర లాభం/(నష్టం)లో షేర్	-	-	-	-	-	-	242	211	202	453	376	759
కాలవ్యవధి కొరకు నికర లాభం పన్నుకుముందు మినహాయింపుగల ఐటంల తరువాత	927	1,153	751	2,080	1,674	3,526	1,182	1,026	974	2,208	1,910	3,881
కాలవ్యవధి కొరకు నికర లాభం పన్ను తరువాత	825	1,047	664	1,872	1,492	3,225	1,073	916	878	1,989	1,710	3,545
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	817	1,032	654	1,849	1,469	3,190	1,065	901	868	1,966	1,687	3,510
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 2/-)	153	156	155	153	155	155	153	156	155	153	155	155
బ్యాలెన్స్ షీట్ ప్రకారం ఇతర ఈక్విటీ	-	-	-	18,131	16,961	18,312	-	-	-	19,802	18,437	19,883
వాటా ఒక్కింటికి రాబడి-ఈపిఎస్ (వార్షికం కానిది)-రూ.లలో												
వాటా ఒక్కింటికి రాబడి	10.61	13.49	8.56	24.07	19.23	41.53	13.68	11.70	11.21	25.39	21.82	45.18
డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రాబడి	10.58	13.46	8.53	24.01	19.16	41.41	13.65	11.67	11.17	25.33	21.74	45.06
సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతా				61	335	421				61	335	421

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేసిన ముగిసిన త్రైమాసికం/సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు: (www.bseindia.com మరియు www.nseindia.com) పై మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.tcil.com) పై అందుబాటులో ఉంటాయి.
2) 30 సెప్టెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం& అర్ధ సంవత్సరానికి పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు 24 అక్టోబర్, 2024న నిర్వహించిన సమావేశంలో ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తరువాత 24 అక్టోబర్, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద ఈ ఆర్థిక ఫలితాలపై పరిమిత సమీక్షను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తరపున
For Transport Corporation of India Ltd.
వినీత్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: ముంబయి
తేది: 24 అక్టోబర్, 2024

గౌరవనీయ నేషనల్ లా ట్రిబ్యునల్ బెంచ్, హైదరాబాద్ సమక్షంలో
సి.పి.(ఐబి) నెం. 132/9/హెచ్‌డిబి/2024
ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016 విషయంలో
మరియు
ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016., ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (అప్లికేషన్ టు అడ్జ్యూడికేటింగ్ అథారిటీ) రూల్స్, 2016 యొక్క రూల్ 6తో చదవగల విషయంలో
మధ్య
ప్రుడెన్షియల్ సుగర్ కార్పొరేషన్ లిమిటెడ్
...... ఆపరేషనల్ క్రెడిటర్
వర్సెస్
నేటివ్స్ సుగర్ ప్రైవేట్ లిమిటెడ్
.... కార్పొరేట్ డెటర్

ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (అప్లికేషన్ టు అడ్జ్యూడికేటింగ్ అథార్టీ) రూల్స్, 2016 యొక్క రూల్ 6తో చదవగల, ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్, 2016 యొక్క సెక్షన్ 9 క్రింద కంపెనీ పిటిషన్ ఐబి/132/9/2024., ప్రుడెన్షియల్ సుగర్ కార్పొరేషన్ లిమిటెడ్ చేత గౌరవనీయ నేషనల్ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ముందు సమర్పించబడినది. 03.10.2024న విచారణ ఉన్నది., కార్పొరేట్ రుణగ్రహీత, అనగా నేటివ్స్ సుగర్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U15421TG2014PTC093249) దాని యొక్క రిజిస్టర్డ్ ఆఫీసు : 3వ అంతస్తు, ప్లాట్ నెం.22, సర్వే నెం.90/1, ట్రెండ్జ్ ఎటర్నిటీ, గ్రీన్‌ల్యాండ్ కాలనీ, గచ్చిబౌలి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500032 వద్ద ఉన్నది., హాజరు కాలేదని గౌరవనీయ ట్రిబ్యునల్ చేత నోటీసు చేయబడినది మరియు ఆ తర్వాత గౌరవనీయ ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్., విచారణ యొక్క నోటీసును ప్రచురించాలని ఆదేశించినది. అందువల్ల, ఇక్కడ తెలియజేయునది ఏమనగా, గౌరవనీయ నేషనల్ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ముందు కంపెనీ పిటిషన్ ఐబి/132/9/2024పై విచారణ 07.01.2025కి వాయిదా వేయబడింది.

సం./-
తేది : 25.10.2024,
ప్రదేశం : హైదరాబాద్.
వై. సూర్యనారాయణ,
అప్లికెంట్‌దారుల కొరకు కౌన్సెల్.

BRINDAVAN INSTITUTE OF TEACHER EDUCATION ESTD 2007
Approved by NCTE, Affiliated to Osmania University
Sheriguda (V) Ibrahimpatnam (M) Greater Hyderabad-501510
Ph: 8801099946, 8686888686

TG-Ed.CET-2024 SPOT ADMISSION NOTIFICATION

Candidates allotted by the Convener of TG-Ed.ECET-2024 were scheduled to report to the college by 17th October 2024. But the following candidates listed below have not yet been reported. The vacant seats will be filled as per the Spot guidelines. Interested candidates can come for spot admissions on 30th October 2024 with relevant documents along with Tuition fee at college campus.

S.No.	H.T.No.	Rank	Name of the Student	Category	Sex	Allotted Category
BIOLOGICAL SCIENCES						
1	2425101472	12870	DARSHANALA SAI SHARANYA	SC	F	REG_SC_OU_FEMALE
2	2415701289	15282	DOMALA INDHU	SC	F	REG_SC_UNR_GEN
3	2425112026	15670	MANDRA JOSHNA	SC	F	REG_SC_OU_GEN
4	2415302583	20745	DYANAMONI THIRUPATHAMMA	BC-D	F	REG_BCB_OU_FEMALE
MATHEMATICS						
1	2415301702	13878	ROKKAM AKHILA REDDY	OC	F	REG_BCD_OU_GEN
SOCIAL STUDIES						
1	2425303034	13265	MORUPOJU PAVAN KUMAR	BC-B	M	REG_OPEN_UNR_GEN
2	2425101514	18034	SHAHEEN BEGUM	OC	F	REG_BCA_OU_FEMALE
3	2425111243	21019	KOLLA RENUKA	SC	F	REG_SC_OU_GEN
4	2415303066	24287	BARRE MAHESH	BC-B	M	REG_BCA_OU_GEN
5	2415308064	26764	PARANDA SWATHI	SC	F	REG_BCB_OU_GEN
PHYSICAL SCIENCES						
1	2415406072	26121	GUNI JYOTHI	SC	F	REG_ST_OU_GEN

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(పూర్వం క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
IDFC FIRST Bank
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డ్ ఆఫీస్: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031. TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం 4 (రూల్ 8 (1)) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా దిగువ సంతకందారైన **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (పూర్వం క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3 ద్వారా సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. ఫస్ట్ ఎస్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, 2. విజయకుమార్ కుంచె, 3. కుంచె నిఖిల్‌కుమార్, 19.12.2022** వరకు నోటీస్‌లో పేర్కొన్న మొత్తం **రూ.82,51,197.54/-** (రూపాయలు ఎనభై రెండు లక్షల, యాభై ఒక్క వేల, ఒక వంద తొంభై ఏడు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే)డిమాండ్ నోటీస్ అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించాల్సిందిగా కోరుతూ తేది **19.12.2022** న డిమాండ్ నోటీస్ జారీ చేయడమైనది.
రుణగ్రహీతలు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, దిగువ పేర్కొన్న సంతకందారు ,సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002 యాక్ట్‌లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)లోని చదవదగిన రూల్ 8 ప్రకారం సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని **21 అక్టోబర్, 2024న లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు.
ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు మరియు ఒకవేళ లావాదేవీలను నిర్వహించదలచినట్లయితే **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (పూర్వం క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)** వారికి మొత్తం **రూ.82,51,197.54/-** (**రూపాయలు ఎనభై రెండు లక్షల, యాభై ఒక్క వేల, ఒక వంద తొంభై ఏడు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే**) మరియు తదుపరి వడ్డీ చెల్లించడానికి లోబడి ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలమేరకు తగిన సమయంలో సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు రుణగ్రహీత శ్రద్ధ వహించవలసిందిగా ఆహ్వానిస్తున్నాం.

స్థిరాస్తుల యొక్క వివరణ

ఫ్లాట్ నెం.301 యొక్క మొత్తం మరియు భాగం, మూడో అంతస్తులో, మున్సిపల్ నెం.8-2-699/1/301 కలిగియున్న ఇల్లు, (పిటిఐ నెం.1100838871), విస్తీర్ణం : 1802 చ.అడుగులు. "కె.ఆర్. టవర్స్"గా తెలిసిన బిల్డింగ్, కామన్ ఏరియా మరియు 120 చ.అడుగుల ఒక కారు పార్కింగ్ స్థలంతో కలిపి, నెం.8-2-699/1 ప్రాంగణంలో, రోడ్ నెం.12 వద్ద ఉన్నది, బంజారాహిల్స్, హైదరాబాద్, టి.ఎస్., మరియు సరిహద్దులు:-**తూర్పు:** కారిడార్ & ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై**దక్షిణం:** కారిడార్, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.302 యొక్క భాగం వెండర్స్‌కు చెందినది.

తేది: 21-10-2024,
ప్రదేశం: తెలంగాణ
సం./-
అధీకృత అధికారి, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (పూర్వం క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమైనది)
రుణ ఖాతా నెం : 10040181290 & 38454481

గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్,
హైదరాబాద్ వద్ద వారి సమక్షంలో
సిఏ(సిఏఏ) నెం. 24/230/హెచ్‌డిబి/2024
తో సంబంధించి
సిపి(సిఏఏ) నెం. 31/230/హెచ్‌డిబి/2024
కంపెనీల చట్టం, 2013 విషయంలో
మరియు
మహ గణపతి మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("విలీనమవుతున్న కంపెనీ 1" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1")
మరియు
మహశ్రీ మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("విలీనమవుతున్న కంపెనీ 2" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2")
మరియు
సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("విలీనమవుతున్న కంపెనీ 3" (లేదా) "ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3")
మరియు
ఎస్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
("విలీనం చేసుకుంటున్న కంపెనీ" (లేదా) "ట్రాన్స్‌ఫరీ కంపెనీ")
మరియు
వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతల విషయంలో

మహ గణపతి మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
తన నమోదిత కార్యాలయం ఎస్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఏ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన అధీకృత సంతకందారు **శ్రీ ఏసు దాస్ చింతమనేని**చే ప్రాతినిధ్యం వహించబడుతున్నది
...1వ పిటిషనర్/ విలీనమవుతున్న కంపెనీ 1 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1
మరియు
మహశ్రీ మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
తన నమోదిత కార్యాలయం ఎస్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఏ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన అధీకృత సంతకందారు **శ్రీ జి. వెంకటేశ్వరరావు**చే ప్రాతినిధ్యం వహించబడుతున్నది
...2వ పిటిషనర్/ విలీన కంపెనీ 2 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2
సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్
తన నమోదిత కార్యాలయం ఎస్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఏ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన డైరెక్టర్ **శ్రీ శేషు కుమార్ గొర్రెని**చే ప్రాతినిధ్యం వహించబడుతున్నది
...3వ పిటిషనర్/ విలీనమవుతున్న కంపెనీ 3 (లేదా) ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3
ఎస్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్
తన నమోదిత కార్యాలయం ఎస్ఎస్ఎల్ ఐకాన్, 8-2-684/2/ఏ, ప్లాట్ నెం. 1 నుంచి 4, 4వ అంతస్తు, రోడ్డు నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034, ఇండియా వద్ద కలిగి ఉండి తన డైరెక్టర్ **శ్రీమతి ఆషా ప్రియ మండవ** చే ప్రాతినిధ్యం వహించబడుతున్నది
...4వ పిటిషనర్/ విలీనం చేసుకుంటున్న కంపెనీ (లేదా) ట్రాన్స్‌ఫరీ కంపెనీ

పిటిషన్ యొక్క ప్రకటన

ఎస్ఎస్ఎల్ కాటన్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనం చేసుకుంటున్న కంపెనీ/ ట్రాన్స్‌ఫరీ కంపెనీ) తో మహ గణపతి మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 1/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 1) మరియు మహశ్రీ మాన్యుఫ్యాక్చరర్స్ & ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 2 / ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 2) మరియు సూపర్ సైబర్‌టెక్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ (విలీనమవుతున్న కంపెనీ 3/ ట్రాన్స్‌ఫరర్ కంపెనీ 3) (అన్ని కలిపి "పిటిషనర్ కంపెనీలు"గా పిలువబడతాయి) మరియు వారి సంబంధిత వాటాదారులు మరియు రుణదాతల యొక్క విలీన పథకం మంజూరు కొరకు కంపెనీల చట్టం 2013 యొక్క సెక్షన్ 230 నుంచి 232 కంపెనీల చట్టం, 2013 యొక్క ఇతర వర్తించు నిబంధనల క్రింద ఉమ్మడి కంపెనీ పిటిషన్ పిటిషనర్ల కంపెనీచే 20 సెప్టెంబర్ 2024న సమర్పించబడినది మరియు 27 సెప్టెంబర్ 2024న అనుమతించబడినది మరియు సదరు పిటిషన్‌ను 06 డిసెంబర్, 2024న గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వద్ద వారి సమక్షంలో విచారణకు నిర్ణయించబడినది.
సదరు పిటిషన్‌కు మద్దతు తెలుపుటకు / వ్యతిరేకించుటకు ఆసక్తి గల ఏ వ్యక్తి అయినా అతని / ఆమె ఉద్దేశ్యం యొక్క ప్రకటన అతని /ఆమె చే సంతకం చేయబడి అతని / ఆమె న్యాయవాదిచే సంతకం చేయబడి అతని / ఆమె పేరు మరియు చిరునామాతో పిటిషన్ యొక్క విచారణకు నిర్ణయించిన తేదీకి కనీసం రెండు రోజులు ముందు పిటిషనర్ల యొక్క న్యాయవాదికి చేరునట్లుగా పిటిషన్ యొక్క న్యాయవాదికి చేరునట్లుగా పంపవలెను. ఒకవేళ అతని / ఆమె పిటిషన్‌ను వ్యతిరేకించుచున్న యెడల వ్యతిరేకించుటకు గల ఆధారాలు లేదా అతని / ఆమె అఫిడవిట్ యొక్క ప్రతిని ఆ ప్రకటనతో జతపర్చవలెను. పిటిషన్ యొక్క ప్రతి కావలసిన ఏ వ్యక్తి అయినా అందుకు నిర్దేశించిన ఛార్జీల యొక్క చెల్లింపుపై ఈ దిగువ సంతకందారు నుంచి పొందవచ్చును.

శ్రీ వి.వి. రాజు
పిటిషనర్ల కొరకు న్యాయవాది,
చిరునామా: నెం.106, ధనుంజయ టవర్స్, రోడ్డు నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, ఫోన్: 9849120947, ఇ-మెయిల్: officevbraj@gmail.com
తేది : 22-10-2024
ప్రదేశం: హైదరాబాద్

వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

- సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గురువారం ఆయన లేఖ రాశారు. 12 విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు అధ్యాపకులు 25 ఏండ్ల నుంచి పనిచేస్తున్నారని తెలిపారు. విశ్వవిద్యాలయాల్లో చదివే విద్యార్థులకు బోధిస్తున్నారని పేర్కొన్నారు. వర్సిటీలకు న్యాక్ ఏ+ తదితర గ్రేడ్ తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని వివరించారు. వర్సిటీ పరిపాలన పదవుల్లో కీలక భూమిక నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 12 వర్సిటీల్లో 1,445 మంది కాంట్రాక్టు అధ్యాపకులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వారికి క్రమబద్ధీకరణ అయ్యేందుకు అన్ని అర్హతలూ ఉన్నాయని వివరించారు. ప్రభుత్వ పరిధిలోనే వేతనాలను చెల్లిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో కాంట్రాక్టు అధ్యాపకులను ఏ విధంగా క్రమబద్ధీకరణ చేశారో, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను కూడా అదే పద్ధతిలో రెగ్యులరైజ్ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వారికి యూజీసీ ఏడో వేతన సిఫారసుల ప్రకారం మూలవేతనం, డీఏ, హెచ్ఆర్ఏతోపాటు మూడు శాతం ఇంక్రిమెంట్ చెల్లించాలని కోరారు.

చిట్ ఫండ్ ఆదాయంపై 5శాతం జీఎస్టీ తగ్గించాలి

- భట్టికి తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ చిట్ ఫండ్స్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చిట్ ఫండ్ సంస్థల రుసుములు, ఆదాయంపై ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని ఐదు శాతానికి తగ్గించేలా ప్రయత్నం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ చిట్‌ఫండ్స్ నేతలు విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రజాభవన్‌లో ఫెడరేషన్ నాయకులు ఆయన్ను కలిసి వినతి పత్రం అందించారు.. 18 శాతం జీఎస్టీ వసూలు మూలంగా చిట్ ఫండ్ సంస్థలు కనుమరుగై ప్రయివేటు సంస్థలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా మోసాలు పెరిగిపోవడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం సమకూరడం లేదని తెలిపారు. ఈ అంశంలో చిట్‌ఫండ్ ఫెడరేషన్‌తో సహకరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. రానున్న కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తాలని కోరారు. ఇప్పటికే తమ ఫెడరేషన్ ఈ అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు విజ్ఞప్తి చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. డిప్యూటీ సీఎంను కలిసిన వారిలో ఫెడరేషన్ చైర్మెన్ పి.రాజాజీ, అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ జనరల్ ఎల్.సుమన్, కోశాధికారి రమేష్ తదితరులు ఉన్నారు

తల్లిదండ్రులకు తెలియకుండా బిడ్డ అమ్మకం


- దురాఘతానికి ఒడిగట్టిన నానమ్మ, మేనత్త..!
- కుమార్తె జాడ తెలియక తండ్రి ఆత్మహత్య
- తల్లి, గ్రామస్తుల ఫిర్యాదుతో వెలుగులోకి..

నవతెలంగాణ-నాంపల్లి

కొడుక్కు తెలియకుండా అతని బిడ్డను తల్లి, సోదరి విక్రయించిన ఘటన సంచలనం సృష్టించింది. ఇదిలా ఉండగా.. తన బిడ్డ భర్త దగ్గర ఉన్నాడని భార్య భావించగా.. కుమార్తె జాడ తెలియక తండ్రి మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న భార్య గ్రామానికొచ్చి గ్రామస్తులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకొచ్చింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలోని గట్ల మల్లేపల్లి గ్రామంలో గురువారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి..

గట్లమల్లేపల్లి గ్రామానికి చెందిన మలిగిరెడ్డి సైదిరెడ్డి(34) తొమ్మిదేండ్ల కిందట దీపికను కులాంతర వివాహం చేసుకున్నాడు. వీరికి మొదటి సంతానంగా పాప పుట్టి చనిపోయింది. రెండో సంతానంలో పాప వర్షిక పుట్టింది. తర్వాత దీపికకు ఆరోగ్యం బాగాలేకపోవడంతో హైదరాబాద్‌లోని తన తల్లి వద్ద ఉంటోంది. ఈ క్రమంలో సైదిరెడ్డి తల్లి, చెల్లెలు దీపిక వద్దకు వెళ్లి మానసికంగా హింసించి.. వారి కుమార్తె వర్షిక(3)ను తీసుకొచ్చారు. తల్లిదండ్రులకు తెలియకుండా.. గుట్టుచప్పుడు కాకుండా నానమ్మ, మేనత్త కలిసి బాలికను రూ.5 లక్షలకు విక్రయించారు. సైదిరెడ్డి తన కుమార్తె కోసం కుటుంబ సభ్యులు, బంధువుల వద్ద ఆరా తీసినా తగిన సమాచారం లభించకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. మానసికంగా కుంగిపోయి చివరకు ఈనెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. దాంతో గ్రామస్తులు సైదిరెడ్డి తల్లిని నిలదీశారు. తన మనుమరాలు చనిపోయిందని.. వేరే వారికి దత్తత ఇచ్చినట్టు రకరకాలుగా చెప్పింది. బాలిక వర్షికను తీసుకొచ్చే వరకు తండ్రి దహన సంస్కారాలు జరగనిచ్చేది లేదని గ్రామస్తులు స్పష్టం చేశారు. భర్త సైదిరెడ్డి మృతి వార్త తెలియడంతోపాటు కుమార్తె భర్త దగ్గర లేదన్న విషయం తెలుసుకున్న దీపిక వెంటనే గట్లమల్లేపల్లికి వచ్చింది. అనంతరం గ్రామానికి చెందిన మల్లెపల్లి రజిత, గ్రామస్తులతో కలిసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బుధవారం సాయంత్రం ఫిర్యాదు చేసింది. పోలీసులు గ్రామానికి చేరుకుని పరిశీలించారు. సైదిరెడ్డి మృతదేహాన్ని గురువారం దేవరకొండ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉంది.

లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన ముగ్గురు అధికారులు



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పీఆర్ ఈఈ దిలీప్ కుమార్, అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శోభారాణిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం తాడిచెర్ల గ్రామానికి చెందిన సదానందం అనే కాంట్రాక్టర్‌కు పంచాయతీరాజ్‌కు సంబంధించి చేసిన పనులకు రూ.4 లక్షలు రావాల్సి ఉంది. వాటికోసం సదరు అధికారులు ముగ్గురు కలిసి రూ.20,000 లంచం డిమాండ్ చేశారు. దాంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలో గురువారం సాయంత్రం ఈ దాడులను నిర్వహించారు.

కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులుగా ఎంపీలు మల్లు రవి, కడియం కావ్య

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర స్కిల్ డెవలప్ మెంట్ శాఖ సంప్రదింపులు కమిటీ సభ్యులుగా ఎంపీలు మల్లు రవి, కడియం కావ్యను కేంద్రం నియమించింది. ఆ కమిటీకి చైర్మెన్‌గా కేంద్ర మంత్రి జయంత్ చౌదరి వ్యవహరిస్తారు. లోక్ సభ నుంచి ఏడుగురు, రాజ్యసభ నుంచి ఏడుగురు, ఇద్దరు ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి మొత్తం 16 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది.

మహిళా సమాఖ్య భూ కొను 'గోల్‌మాల్'

దళారుల జోక్యంతో దారిమళ్లిన రూ.1.50 కోట్లు

ఆడిట్‌లో బహిర్గతం.. అధికారుల పాత్ర

- జనగామ కలెక్టర్‌కు సభ్యుల ఫిర్యాదు



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

జనగామ జిల్లా మహిళా సమాఖ్య జిల్లా కార్యాలయం కోసం కొనుగోలు చేసిన భూమి వ్యవహారంలో నిధులు భారీగా చేతులు మారినట్టు తెలిసింది. వ్యవసాయానికి పనికిరాని భూమిని రూ.2.35 కోట్లతో కొనుగోలు చేయడంపై ఆరోపణలు వస్తున్నాయి. పట్టణ పేదరిక నిర్మూలన పథకం(ఎస్ఈఆర్పీ) నుంచి ఇచ్చే సామాజిక అభివృద్ధి నిధులు (సోషల్ డెవలప్‌మెంట్ ఫండ్) తోపాటు ధాన్యం కొనుగోలు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 10 శాతం తదితర నిధులను భూ దందాకు వినియోగించినట్టు సమాచారం. వాస్తవంగా ఈ నిధులను గ్రామ సమాఖ్య సభ్యులకు, మండల సమాఖ్య సభ్యుల ఆర్థికాభివృద్ధికి వినియోగించాల్సి ఉంది. ఇందుకు భిన్నంగా సమావేశం లో చర్చ పెట్టకుండా, ఎలాంటి తీర్మానమూ చేయకుండా నిర్ణయం తీసుకోవడం వెనుక సమాఖ్య బాధ్యులతోపాటు డీపీఎం, పలువురు దళారుల ప్రమేయం ఉందని ప్రచారం జరుగుతోంది.

జనగామ మండలం వెంకిర్యాల గ్రామంలో నాలుగెకరాల భూమిని జనగామ జిల్లా మహిళా సమాఖ్య భవనం కోసం కొనుగోలు చేశారు. ఈ భూ కొనుగోలులో రూ.1.50 కోట్లు పక్కదారి పట్టాయని ఆరోపిస్తూ పలువురు మహిళా సమాఖ్య సభ్యులు జనగామ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారం తాజాగా ఆడిట్‌లో వెలుగు చూసింది. ఎలాంటి తీర్మానం చేయకుండానే భూ కొనుగోలు చేసినట్టు తేలడంతో దీనిపై ఆడిటర్లు రూపొందించిన నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నట్టు సమాచారం. ఎకరానికి రూ.58.75 లక్షల ధరతో నాలుగెకరాలను కొనుగోలు చేశారు. ఎందుకు పనికిరాని బీడు భూమిని ఇంత భారీ ధరకు కొనుగోలు చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. కాగా, ఈ భూమి కొనుగోలులో సమాఖ్య సభ్యుల అనుమతి తీసుకోకపోవడంతో పాటు, సమాఖ్యలో తీర్మానం చేయకుండానే నిర్ణయం తీసుకొని భూమిని కొనుగోలు చేశారనే ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారితోపాటు డీపీఎం, మరో ఉన్నతాధికారి వ్యవహారశైలిపై పలువురు సందేహాలు వ్యక్తం చేశారు.

భూదందాపై కలెక్టర్‌కు ఫిర్యాదు


'జనగామ చాకలి ఐలమ్మ జిల్లా మహిళా సమాఖ్య' భూమి అక్రమ కొనుగోలులో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాకు ఫిర్యాదు చేశారు. వెంకిర్యాల గ్రామంలో సర్వేనెంబర్ 233/సి1/1/12/2, 233/సి1/2/2లోని నాలుగు ఎకరాల బీడు భూమిని కేవలం మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి, డీపీఎం సమ్మక్కతో కలిసి ఎవరికీ చెప్పకుండా సమావేశ తీర్మానం లేకుండానే నియమనిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ సంఘాలు, మండల సమాఖ్యల సభ్యుల వాటాధనం, జెండర్ నిధితోపాటు గ్రామస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చిన ఆదాయంలో 10 శాతం వాటా రూపంలో వచ్చిన నిధులు జిల్లా సమాఖ్యలో నిల్వ ఉంటాయి. గ్రామ, మండలస్థాయి సమాఖ్య సభ్యులకు సాయం కోసం ఉంచిన నిధులను సైతం భూ కొనుగోలుకు అక్రమంగా వినియోగించారని ఆరోపించారు. ఈ అక్రమ భూ వ్యవహారంపై విచారణ చేయించి బాధ్యులపై చర్యలు తీసుకొని దారి మళ్లిన నిధులను రికవరీ చేయాలని సభ్యులు తమ ఫిర్యాదులో కలెక్టర్‌ను కోరారు. అంతేకాదు, ఈ భూ దందాలో అధికారుల పాత్ర ఉన్నట్టు ఆరోపణలున్నాయి. నియమ, నిబంధనల ప్రకారం జిల్లా మహిళా సమాఖ్య సమావేశంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉండగా, ఇందుకు భిన్నంగా నిర్ణయం తీసుకొని బీడు భూమికి అధిక ధరను చెల్లించి నాలుగెకరాల భూమిని కొనుగోలు చేయడం విమర్శలకు తావిచ్చింది. కాగా, ఈ భూదందా వ్యవహారంపై వివరణ కోరడానికి, ఇందులో ఎవరెవరి పాత్ర ఉందో తెలుసుకోవడానికి 'నవతెలంగాణ' జనగామ డీఆర్‌డీఓ వసంతను గురువారం సాయంత్రం కలిసేందుకు ప్రయత్నించగా, స్పందించలేదు.

రైతుల కోసం జైలుకెళ్లడానికి సిద్ధం

హామీలు విస్మరించిన కాంగ్రెస్‌పై ఎన్ని కేసులు పెట్టాలి

- గుజరాత్‌లో మాదిరి పత్తి ధర ఇక్కడెందుకు ఇవ్వరు?
- వరికి బోనస్ ఇవ్వకుంటే కల్లాల దగ్గరికెళ్లి నిలదీస్తాం
- కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేయాలి : మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఆదిలాబాద్‌లో 'రైతుల కోసం-రామన్నల పోరుబాట' సభ





నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

"కాంగ్రెస్ ప్రభుత్వ హామీలపై నిలదీస్తే కేసులు పెడుతున్నారు.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అన్నీ చేస్తామని అనేక హామీలు ఇచ్చి రైతులు, ప్రజలను మోసం చేశారు.. ఇలా చేసిన కాంగ్రెస్ నాయకులపై ఎన్ని కేసులు పెట్టాలి..? రైతులు, ప్రజల తరపున పోరాడుతాం.. వారి కోసం జైలుకెళ్లేందుకైనా సిద్ధంగా ఉన్నా" అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను గ్రహిస్తున్న ప్రజలు.. తిరగబడి ఆ పార్టీ నాయకులను ఉరికించి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఆదిలాబాద్‌లో గురువారం నిర్వహించిన 'రైతుల కోసం- రామన్నల పోరుబాట" బహిరంగ సభకు మాజీ మంత్రి, పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అధ్యక్షత వహించగా.. కేటీఆర్ ప్రసంగించారు. ఇక్కడ కాంగ్రెస్ చేస్తున్న మోసాలను మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం చేయాలన్నారు. ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ కట్టించిన ఇండ్లనే కూలగొడు తున్నారని, ఇదేంటని ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు, పేదలపై కేసులు పెడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాహుల్ గాంధీ అదానీని చోర్ అంటే.. ఇక్కడ ఆ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం దోస్త్ అంటున్నారని.. ఈ విషయంపై రాహుల్‌గాంధీ ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు.

బీజేపీలో మోసగాళ్లు ఉన్నారన్నారు. గుజరాత్‌లో పత్తి క్వింటాల్‌కు రూ.8800 ధర ఇవ్వగా.. అంతకంటే మేలు రకం పత్తి పండించే తెలంగాణలో మాత్రం క్వింటాల్‌కు రూ.7521 ఇస్తున్నారని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లో సిమెంట్ పరిశ్రమను తెరిపిస్తామని ఆ పార్టీ ప్రజాప్రతినిధులు హామీలిచ్చి విస్మరించారని విమర్శించారు. మోడీ చెప్పిన రూ.15లక్షలు, రేవంత్‌రెడ్డి చెప్పిన రూ.15వేలు రాలేదన్నారు. వరి పంటకు రూ.500 బోనస్ మాట వట్టి బోగస్‌గా మారిందని.. బోనస్ ఇవ్వకంటే కల్లాల వద్దకు వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. పోలీసులు, న్యాయం ధర్మం ప్రకారం వ్యవహరించాలని సూచించారు.

లేదంటే రాబోయేది తమ ప్రభుత్వమేనని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఆదిలాబాద్ పోరుబాట చూపిందని, రుణమాఫీ, రైతు భరోసాపై విస్తృతంగా పోరాటాలు చేస్తామని చెప్పారు. మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ.. హామీలు అమలు చేస్తామని దేవుళ్ల మీద ప్రమాణాలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పారని విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు అనిల్‌జాదవ్, కోవ లక్ష్మీ, కల్వకుంట్ల సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ జోగు ప్రేమేందర్, ప్రభుత్వ మాజీ విప్ బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, మాజీ జెడ్పీ చైర్మెన్లు రాథోడ్ జనార్ధన్, లోలం శ్యాంసుందర్ పాల్గొన్నారు.

కాళేశ్వరం ఆలోచన అప్పటి సీఎందే

- సమీక్షకు పిలిచేవరకు మాకు తెలియదు
- ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాలతోనే డీపీఆర్ మార్పులు
- క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై కమిషన్ ఆగ్రహం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు ఆలోచన అప్పటి సీఎందేనని, ఉన్నతస్థాయి సమీక్షకు పిలిచేవరకు మాకూ ఎలాంటి సమాచారం తెలియదని మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు వ్యాఖ్యానించారు. 2016లో సీఎం ఆదేశాలతో నిర్ణయం జరిగిందని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు రిటైరైన ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు హాజరై విచారణ కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్ వారిని విచారించారు. ఆనకట్టల నిర్మాణం, నాణ్యత, నిబంధనలు, నిర్వహణకు సంబంధించి రెండో రోజూ సాగిన క్రాస్ ఎగ్జామినేషన్ సందర్భంగా చైర్మెన్ అడిగిన పలు ప్రశ్నలకు మాజీ ఈఎన్సీ సమాధానమిచ్చారు. గతంలోనూ వెంకటేశ్వర్లును జస్టిస్ ఘోష్ విచారించిన సంగతి తెలిసిందే. గురువారం మరోసారి క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. కాగా ఆయనపై కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. నిజాలు, ఫైళ్ల ఆధారంగా సమాధానాలు చెప్పాలంటూ వ్యాఖ్యానించింది. కమిషన్ ముందు నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. కాళేశ్వరం డీపీఆర్‌పై నిర్ణయం ఎప్పుడు, ఎవరు తీసుకున్నారనీ, సీడబ్ల్యూసీ ఆమోదం తర్వాతే డీపీఆర్ మార్పులు జరిగాయా? అని కమిషన్ అడిగింది. దానికి వెంకటేశ్వర్లు అవునని సమాధానమివ్వగా, మార్పులు ఎవరు చేశారని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఉన్నతస్థాయి కమిటీ ఆదేశాలతో మార్పులు జరిగినట్టు వివరించారు. మూడు ఆనకట్టల నిర్మాణ స్థలాన్ని వ్యాప్కోస్ సూచించిందని చెప్పారు. ప్రభుత్వం, అధికారుల ప్రమేయం లేకుండానే వ్యాప్కోస్ ఎలా సూచిస్తుందని కమిషన్ ప్రశ్నించడం గమనార్హం.

ఇందుకు ఈఎన్సీ సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. పొంతనలేని సమాధానాల నేపథ్యంలో వెంకటేశ్వర్లుపై విచారణ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదిలావుండగా తొలిరోజు నీటిపారుదల శాఖ ఆపరేషన్, మెయింటెనెన్స్ ఈఎన్సీ బి నాగేంద్రరావును కమిషన్ విచారించింది. ఏడో బ్లాక్‌లో లీకేజీలను నిర్మాణ సంస్థ గుర్తించింది కదా, కాంట్రాక్టర్లు, రామగుండం ఈఎన్సీ మధ్య ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగాయనీ, ఆ సమాచారం ఓఅండ్ఎంకు చెప్పలేదని వ్యాఖ్యానించారు. బ్యారేజీల లోపలిభాగంలో నీటిని తొలగిస్తేనే నిర్వహణ పనులు చేయడానికి వీలుంటుందనే విషయాన్ని బ్యారేజీల బాధ్యులకు ఎందుకు చెప్పలేదనీ కమిషన్ నాగేంద్రరావును ప్రశ్నించింది. వీడియో కాన్ఫరెన్స్‌లో నోటిమాటగా చెప్పానని ఈఎన్సీ బదులివ్వగా, లిఖితపూర్వకంగా సమాచారం పంపాలి కదా అని కమిషన్ పేర్కొంది. నాగేంద్రరావును దాదాపు మూడు గంటలపాటు వందకుపైగా ప్రశ్నలను సంధించింది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తికాకుండానే ధృవీకరణ పత్రం ఇచ్చేశారని కమిషన్‌కు ఈఎన్సీ వివరించారు. బ్యారేజీ దెబ్బతినడానికి ఎగువ, దిగువ ప్రాంతాల్లో ర్యాఫ్ట్ కింద ఇసుక కదలడం కారణం కావొచ్చా అని కమిషన్ ప్రశ్నించగా, ఈఎన్సీ అవునంటూ సమాధానం చెప్పారు.

సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్

రూ.358 కోట్లు విడుదల

- ఒక్కో కార్మికునికి రూ.93,750
- నేడు వారి ఖాతాల్లో జమ : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దీపావళి బోనస్‌గా పిలవబడే పీఎల్ఆర్ఎస్(ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ రూ.358 కోట్లను సింగరేణి కార్మికుల ఖాతాల్లో శుక్రవారం జమచేయనున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. దానికి సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్‌ను ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సింగరేణిపై సమీక్ష నిర్వహించారు. గతేడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషమని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్‌ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. దీపావళి బోనస్ కింద ఒక్కో కార్మికుడు రూ.93,750 అందుకోనున్నారనీ, దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుందని తెలిపారు. బోనస్ డబ్బులను దుబారా చేయకుండా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలనీ, కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని కార్మికులకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ విజ్ఞప్తి చేశారు.

గతేడాది కన్నా రూ. 50 కోట్లు అధికం

దీపావళి బోనస్‌తో కలిపి కార్మికులకు రూ.1250 కోట్ల చెల్లింపులు

ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద రూ.796 కోట్లను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున రూ. లక్షా 90 వేలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కో కార్మికునికి రూ. 25 వేల చొప్పున మరో రూ. 90 కోట్లను చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,450 లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్లను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు రూ. మూడు లక్షల వరకు అందుకున్నారు.

అసెంబ్లీని సందర్శించిన జర్మనీ ఎంపీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జర్మనీ-ఇండియన్ పార్లమెంటరీ ఫ్రెండ్ షిప్‌లో భాగంగా జర్మనీ దేశంలోని రెనిలాండ్ రాష్ట్ర ఎంపీల బృందం తెలంగాణ అసెంబ్లీని సందర్శించింది. రెనిలాండ్ రాష్ట్ర పార్లమెంట్ స్పీకర్ హెన్రిక్ హేరింగ్ నాయకత్వంలోని ఎనిమిది మంది సభ్యుల బృందానికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, తోట లక్ష్మీకాంతారావు, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్. వి నరసింహా చార్యులు తదితరులు స్వాగతం పలికారు. అసెంబ్లీకి సంబంధించిన పలు అంశాలను వారికి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు మంచి అవకాశాలు ఉన్నాయనీ, ప్రభుత్వం తరుపున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. తదితరులు ఉన్నారు.

పేదల ఇండ్లు కూల్చడాన్ని వ్యతిరేకిస్తున్నాం

- నేటి ఇందిరాపార్కు ధర్నాను జయప్రదం చేయండి : కేంద్ర మంత్రి బండి సంజయ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మూసీ పునరుజ్జీవం పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్ల కూల్చివేయడాన్ని తమ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని మూసీ బాధితులను కోరారు. గురువారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత పాలకులు చేసిన దాదాపు రూ.6 లక్షల కోట్ల పైచిలుకు అప్పులకు 10 నెలల్లోనే రూ.60 వేల కోట్లు వడ్డీల రూపంలో చెల్లిస్తూ ప్రజాధనాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వృథా చేస్తున్నదని విమర్శించారు. అప్పులకు వడ్డీలే కట్టలేని ఈ పరిస్థితుల్లో మూసీ సుందరీకరణ అవసరమా? అని ప్రశ్నించారు. గత పాలకులు లక్ష కోట్ల రూపాయలకుపైగా అప్పు చేసి కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ పాలకులు 'మూసీ పునరుజ్జీవం' పేరుతో మరో లక్షన్నర కోట్లు అప్పు చేసి ఏటీఎం మాదిరిగా వాడుకోవాలని చూస్తుండటం బాధాకరమని పేర్కొన్నారు. ఈ అప్పుల భారమంతా వివిధ రకాల పన్నుల రూపంలో ప్రజలపై పడుతున్నదని వాపోయారు. నాబార్డ్ ఇచ్చిన "ఆల్ ఇండియా రూరల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ సర్వే" నివేదిక ప్రకారం దేశంలోనే అత్యధికంగా అప్పుల్లో ఉన్నది తెలంగాణ ప్రజలేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్కో కుటుంబంపై సగటున రూ.1,29,599 అప్పుందనీ, జాతీయ సగటు కంటే రూ.40 వేలు ఎక్కువని వివరించారు. రాష్ట్రంలో దాదాపు 92 శాతం కుటుంబాలు అప్పుల్లోనే ఉన్నాయని తెలిపారు.

తాగిన మైకంలో చిన్నారి విక్రయం

- ఆ తర్వాత.. అపహరించిందంటూ కేసు..
- తల్లి చెంతకు చేర్చిన పోలీసులు
- ఆలస్యంగా వెలుగులోకి



ఐదుగురు సంతానం.. భిక్షాటనతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్న భార్యాభర్తలు.. చివరి సంతానమైన ఆడ బిడ్డను విక్రయించాలని నిర్ణయించుకున్నారు. ఓ మహిళతో కలిసి భార్యాభర్తలు మద్యం తాగి.. అదే మత్తులో బిడ్డను ఆమెకు అమ్మేశారు. స్టాంప్ పేపర్‌పైనా రాసిచ్చారు. మరుసటి రోజు.. తమ బిడ్డను సదరు మహిళ అపహరించిందంటూ చిన్నారి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం గమనార్హం. విచారణ చేపట్టిన పోలీసులు చిన్నారిని తల్లి చెంతకు చేర్చారు. ఈ ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో గురువారం వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం..

నవతెలంగాణ - వేములవాడ

ఎల్లారెడ్డిపేటకు చెందిన శ్యామల-రవీందర్ దంపతులు కొంతకాలంగా వేములవాడలో నివాసముంటూ రాజన్న ఆలయ పరిసరాల్లో భిక్షాటన చేస్తూ జీవిస్తున్నారు. ఆ దంపతులకు ఐదుగురు సంతానం. అందులో చిన్న పాప మేఘన(10నెలలు)ను విక్రయించాలని భార్యాభర్తలు నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని గతంలో తమకు పరిచయం ఉన్న జగిత్యాల జిల్లా గోవింద్‌పల్లెకు చెందిన లక్ష్మికి ఫోన్ చేసి చెప్పారు. దీంతో మంగళవారం వేములవాడకు వచ్చిన లక్ష్మీతో కలిసి శ్యామల-రవీందర్ తిప్పాపురంలో మద్యం తాగారు. చిన్నారి మేఘనను రూ.90వేలకు లక్ష్మికి విక్రయించారు. స్టాంప్ పేపర్‌పైనా రాయించి ఇచ్చారు. సీన్ కట్ చేస్తే.. గురువారం తన పాపను లక్ష్మి అపహరించిందంటూ శ్యామల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టగా అసలు విషయం బయటపడింది. చిన్నారిని లక్ష్మి నుంచి స్వాధీనం చేసుకుని తల్లి శ్యామలకు అప్పజెప్పి, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ వీరప్రసాద్ తెలిపారు.

సీపీఎస్‌ను రద్దు చేయాల్సిందే

- సీఎం రేవంత్‌రెడ్డికి స్థితప్రజ్ఞ విజ్ఞప్తి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నయా పైసా ఖర్చు లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేయాల్సిందేనని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ (టీఎస్‌సీపీఎస్‌ఈయూ) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ కలిసి విజ్ఞప్తి చేశారు. గత రెండు దశాబ్దాలుగా సామాజిక భద్రత లోపిస్తున్న, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక భారంగా మారనున్న సీపీఎస్ విధానం పట్ల ఆయన సవివరంగా వివరించారు. ఇటీవల కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉద్యోగుల భవితకు భద్రత చేకూర్చాయని గుర్తు చేశారు. రాజస్థాన్‌లో వెయ్యికిపైగా రిటైర్ అయిన సీపీఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ విధానాన్ని తీసుకుంటున్నారని తెలిపారు. పాత పెన్షన్‌తో రాష్ట్రానికి ఆర్థిక భారం లేదని పేర్కొన్నారు. ఇప్పటివరకు సీపీఎస్ ఉద్యోగులు తమ ఎన్‌పీఎస్ ట్రస్ట్‌లో ఉన్న పెన్షన్ నిధి రాష్ట్రానికి వస్తుందనీ, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తే ఎల్బీ స్టేడియంలో రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలతో ధన్యవాదాలు తెలియజేస్తామని తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి దక్షిణ భారతదేశంలో మొదటి రాష్ట్రం తెలంగాణ కావాలని ఉద్యోగ కుటుంబాలు ఎదురు చేస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలి

- అమెరికా కంపెనీ ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రితో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కాంట్రాక్టు పనులను చేపట్టిన అమెరికా కంపెనీ రాబిన్స్ సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈసందర్భంగా టన్నెల్ పనులపై అధికారులు, కంపెనీ ప్రతినిధులతో సమీక్ష చేశారు. టన్నెల్ పనులను వేగంగా పూర్తి చేయాలని మంత్రి చెప్పారు. రూ. 4686 కోట్లతో చేపట్టిన ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన యంత్రాలను సమకూర్చుని రెండు వైపులా పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. 2026 డిసెంబరుకల్లా టన్నెల్ పని పూర్తి కావాలని ఆదేశించారు.

కమిటీలతో సమస్యలు సాగదీసే ప్రయత్నం

- సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం సమస్యలను సాగదీయడం కోసమేనని సీపీఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘం అభిప్రాయపడింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఉద్యోగులంతా ఆశించారని తెలిపారు. కానీ మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడం వల్ల ఇప్పట్లో సమస్యలు పరిష్కారం కాబోవనే పరిస్థితి కనిపిస్తున్నదని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో సీపీఎస్‌ను రద్దు చేస్తామనీ, ఓపీఎస్‌ను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. కాలయాపన చేయకుండా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.


ఉపాధ్యాయ జేఏసీ ఏర్పడాలి

- పీఆర్టీయూ తెలంగాణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ జేఏసీ ఏర్పడాలని పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగ జేఏసీ సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన చర్చల్లో సమస్యలకు ఎలాంటి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ సంఘాలన్నీ కలిసి జేఏసీగా ఏర్పడాలని కోరారు.

గ్రేడ్ 2 ల్యాబ్ టెక్నీషియన్లకు పదోన్నతులెప్పుడు?



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

డైరెక్టర్ ఆఫ్ హెల్త్ పరిధిలో పనిచేస్తున్న గ్రేడ్ 2ల్యాబ్ టెక్నీషియన్ల పదోన్నతుల విషయంలో తీవ్ర జాప్యం నెలకొన్నది. గత మూడు సంవత్సరాల నుంచి గ్రేడ్ వన్ ల్యాబ్ టెక్నీషియన్స్ ప్రమోషన్లు ఇవ్వకపోవడంతో ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ల్యాబ్ టెక్నీషియన్ క్యాడర్లో అతి తక్కువగా పదోన్నతులున్నాయి. అయితే వీటిపై కోర్టులో కేసులుండటంతో గతంలో పదోన్నతుల ప్రక్రియను చేపట్టలేదు. అయితే కోర్టు నుంచి స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ ప్రమోషన్లను చేపట్టడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్యారోగ్యశాఖలో ఇతర క్యాడర్లలో పని చేస్తున్న వారికి పదోన్నతు లు కల్పిస్తున్నా.. ల్యాబ్ టెక్నీషియన్ ప్రమోషన్ల విషయంలోనే అధికారులు తాత్సారం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మరోవైపు డీఎంఈ పరిధిలో 42 డైటీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిలోనూ ఉన్నతాధికారులు ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టకపోవడం గమనార్హం. డీఎంఈ పరిధిలోనే 27 బయో కెమిస్ట్ పోస్టులు ఖాళీగా ఉన్నా నాలుగేండ్ల నుంచి ఈ ప్రమోషన్లు కూడా ఆగిపోయినట్టు తెలుస్తున్నది. ఈ బయో కెమిస్టు రోగ నిర్ధారణ కోసం వాడే రీజెంట్స్ నాణ్యతను పరీక్షించాల్సిన కీలకమైన విధిని నిర్వహించాల్సి ఉంటుంది. క్వాలిటీ కంట్రోల్ చెక్ లేకుండానే ఫలితాలిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటివల్ల రోగనిర్ధారణ పరీక్షల్లో నాణ్యత లోపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. డీఎంఈ పరిధిలో 44 లైబ్రేరియన్, 22 అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటికీ ప్రమోషన్లు ఆగిపోవడంతో లైబ్రరీల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. ఇప్పటికైనా ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

పూరి-సాగర్ ఐలాండ్ మధ్య తీరం దాటనున్న దానా

ఒడిశా, బెంగాల్‌ల్లో భారీ వర్షాలు

- 15గంటల పాటు మూతపడిన కోల్‌కతా ఎయిర్‌పోర్ట్
- పెద్ద సంఖ్యలో రైళ్ళు రద్దు
- ఒడిశాలో 10 లక్షల మంది, బెంగాల్‌లో లక్ష మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు



పూరి, కోల్‌కతా : వాయువ్య బంగాళాఖాతంలో శక్తివంతమైన తీవ్ర తుపానుగా మారిన 'దానా' గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఉదయంలోపు తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. పూరి-సాగర్ ఐలాండ్ మధ్య తీరం దాటే అవకాశం వుందని భావిస్తున్నారు. ప్రస్తుతం తుపాను ఉత్తర వాయువ్య దిశగా గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతోంది. ఈ ప్రభావంతో గురువారం అర్ధరాత్రి, శుక్రవారం గంటకు 100 నుంచి 110కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ ప్రాంత జిల్లాలైన పుర్బా, పశ్చిమ మిద్నపూర్, కోల్‌కతా, హౌరా, హుగ్లీ, నార్త్, సౌత్ 24 పరగణాలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం వుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) పేర్కొంది. తుపాను ప్రభావంతో ఇప్పటికే ఒడిశా, బెంగాల్‌ల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.


ఈ నేపథ్యంలో దాదాపు 10లక్షలమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్టు ఒడిశా రెవిన్యూ, విపత్తు నిర్వహణా శాఖ మంత్రి సురేష్ పూజారి చెప్పారు. 2వేల మంది సిబ్బందిని, 182 బృందాలను ఒడిశా మోహరించింది. పరిస్థితి తీవ్రతను దృష్టిలో వుంచుకుని చేపల వేటకు వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. తుపాను దృష్ట్యా తూర్పు, ఆగ్నేయ రైల్వేలు పెద్ద సంఖ్యలో రైళ్లను రద్దు చేశాయి. కోల్‌కతా ఎయిర్‌పోర్ట్‌లో గురువారం సాయంత్రం ఆరు గంటల నుంచి 15గంటల పాటు విమాన రాకపోకలను నిలిపివేశారు. బెంగాల్ రాజ్‌భవన్‌లో టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని పల్లపు ప్రాంతాల్లోని మూడున్నర లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెలిపారు.

అవ సరమైన సమాచారం అందించేందుకు 24గంటలు పనిచేసే హెల్ప్ లైన్ నెంబరు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తుపాను పరిస్థితులను ఎదుర్కొనడానికి ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమాయత్తమయ్యారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు భారత నావికా దళం రెండు నౌకలను సిద్ధం చేసింది.

స్కామర్ల గుట్టు రట్టు

ఓస్వాల్ సైబర్ ఫ్రాడ్ కేసులో పురోగతి

- కూపీ లాగిన లూథియానా పోలీసులు
- సూత్రధారి అసోంలో ఉన్నట్టు గుర్తింపు
- 15 మంది అనుమానితుల అరెస్ట్ వారి నుంచి రూ.4 కోట్లు రికవరీ
- సీబీఐ ఏజెంట్లమంటూ ఓస్వాల్ నుంచి రూ.7 కోట్లు లాగిన నిందితులు



న్యూఢిల్లీ : స్కామర్ల చేతిలో మోసపోయి, వారికి రూ. 7 కోట్లు సమర్పించుకున్న వస్త్రవ్యాపారి ఎస్.పి ఓస్వాల్ కేసులో పురోగతి కనిపించింది. పంజాబ్‌లోని లూథియానా పోలీసులు స్కామర్ల గుట్టును రట్టు చేశారు. ఇందులో సూత్రధారి అసోంలో ఉన్నట్టు కనుగొన్నారు. అలాగే, 15 మంది అనుమానితులను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ. 4 కోట్లు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు చెప్పారు. అసోం, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో ఉన్న స్కామర్ల నెట్‌వర్క్‌ను కనుగొన్నట్టు వివరించారు. బ్యాంకింగ్ స్కాం అసోంలో ఉన్నదనీ, ఆపరేషన్లు ఢిల్లీ-ఎన్‌సీఆర్ నుంచి జరుగుతున్నట్టు ఈ కేసు విచారణలో భాగమైన పోలీసు ఉన్నతాధికారి ఒకరు ఈ విషయాన్ని చెప్పారు.

వర్ధమాన్ గ్రూపు ఛైర్మెన్‌గా, మేనేజింగ్ డైరెక్టర్‌గా 82 ఏండ్ల ఓస్వాల్ వ్యవహరిస్తున్నారు. ఆయనను స్కామర్లు ఈ ఏడాది ఆగస్టులో మోసం చేశారు. స్కైప్ ద్వారా ఫేక్ సుప్రీంకోర్టు విచారణను జరిపారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) డి.వై చంద్రచూడ్‌గా నిందితులు నటించారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) నుంచి అంటూ నిందితులు ఫోన్ కాల్ చేసి, ఆ తర్వాత సీబీఐ అధికారినంటూ మరొక వ్యక్తి కాల్ చేశాడనీ, తాను మనీలాండరింగ్ కేసులో అనుమానితుడిగా ఉన్నట్టు వివరించాడని ఆ సమయంలో జరిగిన తతంగాన్ని ఓస్వాల్ మీడియాకు వివరించారు. అయితే, ఈ కేసులో అసోంలోని బ్యాంకు అధికారులు పోషించిన పాత్ర పైనా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. సూత్రధారికి వారేమైనా సాయం చేశారన్న కోణంలో విచారిస్తున్నారు. స్కాం బ్యాంకింగ్ కోణాన్ని ప్లాన్ చేసి, అమలు చేసిన 'సూత్రధారి'గా రుమి కలిటా (35)ను పోలీసులు గుర్తించినట్టు కొన్ని మీడియా కథనాలు చెప్తున్నాయి. అయితే, ఇందులో కలిటా కీలక నేరస్తులను కలిసిందనీ, వారు ఆమెకు తెలుసని తాము ధ్రువీకరించినా.. ఆమె సూత్రధారి అని కానీ, కీలక నేరస్థులతో సంబంధం ఉన్నదని కానీ తాము చెప్పలేదని పంజాబ్ పోలీసు వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్‌లో గువహతిలోని ఆమె ఇంటిలో సోదాలు జరగటానికి ముందే ఆమె తప్పించు కున్నదని వివరించాయి. అదేనెల 29న అనుమానితులుగా గువహతికి చెందిన అటను చౌదరీ, ఆనంద్ చౌదరీలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత అటను బ్యాంకు ఖాతా నుంచి రూ.9 కోట్లను సీజ్ చేయగా.. అందులో రూ.4 కోట్లు ఓస్వాల్ నుంచి వచ్చినవి కావటం గమనార్హం. అటను ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్నాడనీ, దీంతో ఆనంద్ ఆయనకు స్కాం గురించి పరిచయం చేశాడని పోలీసు వర్గాలు తెలిపాయి. బెంగళూరు, హైదరాబాద్, ముంబయిలలో ఇలాంటి మోసాలకు పాల్పడి లాక్కొన్న సొమ్మును అటను బ్యాంకు ఖాతా నుంచి సీజ్ చేశామని వివరించాయి. ఈ బ్యాంకు ఖాతాపై ఆ ప్రాంతాల్లో సైబర్ క్రైమ్ రిపోర్ట్‌లు దాఖలయ్యాయని లూథియానా పోలీస్ సైబర్‌క్రైమ్ ఎస్‌హెచ్‌ఓ జతిందర్ సింగ్ చెప్పారు. ఈ కేసులో మొత్తం 15 మంది నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు.. వారిలో అందరి పేర్లను మాత్రం వెల్లడించలేదు.

ప్రయివేట్ టెలికం కంపెనీల దోపిడీని ప్రశ్నించలేరా ?

- ఏకపక్షంగా టారిఫ్‌లు పెంచేస్తున్నాయి
- ఏటా లక్ష కోట్ల లాభాలు దండుకుంటున్నాయి
- ఎలన్ మస్క్‌కు అనుకూలంగా స్పెక్ట్రమ్ కేటాయింపు విధానం : ట్రాయ్‌కి కేంద్ర మాజీ కార్యదర్శి శర్మ బహిరంగ లేఖ



న్యూఢిల్లీ : ప్రయివేటు టెలికం కంపెనీలు ఏకపక్షంగా టారిఫ్‌ను పెంచుతున్నప్పటికీ టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఎందుకు మౌనం వహిస్తోందని భారత ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఏఎస్ శర్మ నిలదీశారు. దీనిపై టెలికం శాఖ కూడా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ మేరకు ఆయన ట్రాయ్ ఛైర్మెన్ ఏకే లహోటీకి ఓ బహిరంగ లేఖ రాశారు. రెండు ప్రముఖ టెలికం కంపెనీలు భారీగా టారిఫ్‌లను పెంచాయంటూ తాను జులై 10వ తేదీన కూడా ట్రాయ్, టెలికం శాఖ దృష్టికి తీసికెళ్లానని ఆయన అందులో గుర్తు చేశారు. ప్రయివేటు టెలికం కంపెనీలు నిస్సహాయులైన లక్షలాది మంది వినియోగదారుల నుంచి టారిఫ్‌ల రూపంలో వేల కోట్ల రూపాయలు దండుకుంటున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాకు చెందిన వ్యాపారవేత్త ఎలన్ మస్క్‌కు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం స్పెక్ట్రమ్ కేటాయింపు విధానాన్ని మార్చేసిందని ఈ నెల 22న రాసిన లేఖలో శర్మ ఆందోళన వ్యక్తం చేశారు. '2జీ స్పెక్ట్రమ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోకుండా ఎలన్ మస్క్ డిమాండ్‌కు సంబంధిత కేంద్రమంత్రి అంగీకారం తెలిపారు. ఉపగ్రహ స్పెక్ట్రమ్‌కు పాలనా సంబంధమైన కేటాయింపులు జరపాలని మస్క్ డిమాండ్ చేశారు' అని తెలిపారు. డిజిటల్ మౌలిక సదుపాయాలను మరింత పెంచేందుకు వీలుగా మరోసారి టారిఫ్ పెంపుదలకు అనుమతించాలంటూ ఎయిర్‌టెల్ అధిపతి సునీల్ భారతి మిట్టల్ ఇటీవల చేసిన ప్రకటనను శర్మ ప్రస్తావించారు. ట్రాయ్, టెలికం శాఖ ఏవైనా అక్రమాలకు పాల్పడి ఉంటే వాటిని బయటికి తీసేందుకు స్వతంత్ర విచారణకు ఆదేశించాలని తాను క్యాబినెట్ కార్యదర్శికి లేఖ రాశానని శర్మ తెలిపారు. ఒకవేళ అక్రమాలు జరిగి ఉంటే వాటిపై పార్లమెంట్, ప్రజలు చర్చించే అవకాశం లభిస్తుందని అన్నారు. ఏటా లక్ష కోట్ల రూపాయల అదనపు లాభాలు ఆర్జించడానికి టెలికం కంపెనీలు ఏకపక్షంగా టారిఫ్‌లు పెంచితే దానిపై ట్రాయ్ గళం విప్పాల్సిన అవసరం లేదా అని శర్మ తన లేఖలో ప్రశ్నించారు.

ఉపాధ్యాయ ఖాళీల జాబితాలో తప్పిదాలు..!



కొత్త టీచర్లకు పోస్టుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం

- డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లపై కొనసాగుతున్న విచారణ
- రెండ్రోజుల్లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు నివేదిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

డీఎస్సీ-2024 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ సమయంలో పాఠశాలల వారీగా టీచర్ల ఖాళీల జాబితా సరిగ్గా ఇవ్వనందున హైదరాబాద్ జిల్లాలోని కొందరు డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లపై విచారణ కొనసాగుతోంది. ఇటీవల జరిగిన డీఎస్సీ ఉపాధ్యాయ అభ్యర్థుల భర్తీ సమయంలో.. హైదరాబాద్‌లోని 691 బడుల్లో టీచర్ వేకెన్సీ అవసరం ఉన్న పాఠశాలల జాబితా తయారు చేసి ఇవ్వాలని డీఈవో రోహిణీ డిప్యూటీ ఈవోలు, డిప్యూటీ ఐవోఎస్‌లను ఆదేశించిన విషయం తెలిసిందే. మండల విద్యాధికారులు పాఠశాలల వారీగా జాబితా సమర్పించడంతో పాటు 584 టీచర్లకు పోస్టింగులన్నీ పూర్తయ్యాయి. అయితే, ఉపాధ్యాయుల అలాట్‌మెంట్ సరిగ్గా జరగలేదని ఉపాధ్యాయ సంఘాల నుంచి ఆరోపణలు వచ్చాయి. అవసరం ఉన్న పాఠశాలలను వదిలేసి, టీచర్లు ఉన్న స్కూళ్లలో మళ్లీ భర్తీ చేశారని ఆరోపించారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘం నేతలు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి ఫిర్యాదు చేశారు. స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్(స్పెషల్ అడిషనల్ కలెక్టర్) జ్యోతిని విచారణ అధికారిగా కలెక్టర్ నియమించి.. ఈ విషయంపై విచారణ చేయాలని ఆదేశించారు.

ఇవ్వాలో.. రేపో.. కలెక్టర్‌కు నివేదిక

ఈ అంశంపై స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ జ్యోతి బుధవారం నుంచి విచారణ ప్రారంభించారు. డీఈవో రోహిణీతో పాటు ఖైరతాబాద్, అమీర్‌పేట్ డిప్యూటీ ఈవోలు, ముషీరాబాద్, గోల్కొండ, బండ్లగూడ, బహదూర్‌పురా, ఆసిఫ్‌నగర్ డిప్యూటీ ఐవోఎస్‌లను గన్‌ఫ్రాండీలోని డీఈవో కార్యాలయంలో విచారించారు. సంబంధిత అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఇందులో కొందరు అధికారులు గ్రూప్-1 పరీక్షల డ్యూటీలో ఉండటం కారణంగా విచారణకు హాజరు కాలేకపోయారని అధికారులు తెలిపారు. వారిని గురువారం, శుక్రవారం విచారించి, రిపోర్టును జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి అందించనున్నారు. కలెక్టర్ ఆదేశానుసారం.. పాఠశాలల్లో టీచర్ల వేకెన్సీ లిస్ట్‌ను ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోనున్నారు.

అయితే, విచారణలో కొందరు డిప్యూటేషన్ మీద వచ్చిన టీచర్ల వివరాలను పరిగణనలోకి తీసుకోకుండా ఉపాధ్యాయుల జాబితా రెడీ చేశారని, మరికొందరు ఇటీవల బదిలీలు కాగా.. ఆయా స్కూళ్లలో టీచర్లు బదిలీ అయినప్పటికీ.. ఇంకా పోస్టింగులు తీసుకోలేదు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకోకుండా పాఠశాలల జాబితా తయారు చేశారని తెలిసిందని సమాచారం. ముఖ్యంగా ఒకరిద్దరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపణలొస్తున్నాయి.

ఐఏఎస్ అమోయ్ కుమార్‌ను రెండో రోజు విచారించిన ఈడీ

- అబ్దుల్లాపూర్‌మెట్ భూవివాదాలపై ప్రశ్నించిన అధికారులు
- నేడూ కొనసాగనున్న విచారణ

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

భూముల కేటాయింపులు జరిగిన భారీ అక్రమాలకు సంబంధించి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మాజీ కలెక్టర్, ప్రస్తుత పశు సంవర్థక శాఖ జాయింట్ సెక్రెటరీ అమోయ్ కుమార్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు గురువారం రెండో రోజు కూడా విచారించారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్‌గా ఉన్న సమయంలో ప్రభుత్వ భూముల కేటాయింపులకు సంబంధించి అమోయ్ కుమార్.. స్వార్థ లాభాపేక్షతో వ్యవహారం నడిపించారని ఆరోపణలున్నాయి. దీనిపై మొదటి రోజు విచారణ పూర్తి చేసిన ఈడీ అధికారులు.. రెండో రోజు కూడా అమోయ్‌ను సుదీర్ఘంగా ప్రశ్నించారని తెలిసింది. ముఖ్యంగా, అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సర్వే నెంబర్.17కు చెందిన భూములకు సంబంధించి తమను బెదిరించి మరీ భూములను లాక్కొన్నారని బాధితులతో పాటు రెవెన్యూ అధికారులు కూడా ఈడీకి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యాన్ని పరిగణలోకి తీసుకొని తమ వద్ద ఉన్న కొన్ని ఆధారాలనుబట్టి ఈడీ అధికారులు అమోయ్‌కుమార్‌పై ప్రశ్నల వర్షం కురిపించినట్టు సమాచారం. మొదటి రోజు కొంత వివరాలు సేకరించిన అధికారులు.. రెండో రోజు విచారణలో సైతం మరికొంత సమాచారాన్ని అక్రమాలకు సంబంధించి సేకరించినట్టు తెలిసింది. కాగా, ఇంకా విచారణ పూర్తి కానందున శుక్రవారం మూడో రోజు కూడా తమ ఎదుట హాజరు కావాలని అమోయ్‌కుమార్‌ను ఈడీ అధికారులు ఆదేశించినట్టు సమాచారం.

ప్రతి పోలీసు సబ్‌డివిజన్‌లో షీ-టీమ్‌లను ఏర్పాటు చేస్తున్నాం

- రాష్ట్ర మహిళా భద్రతా విభాగం డీజీపీ షికా గోయెల్ వెల్లడి

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

రాష్ట్రంలోని ప్రతి పోలీసు సబ్‌డివిజన్‌లో షీటీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు సీఐడీ డీజీపీ, మహిళా భద్రతా విభాగం ఇంచార్జీ కూడా అయిన షికా గోయెల్ వెల్లడించారు. రాష్ట్రంలో షీటీమ్‌ల ఏర్పాటు జరిగి గురువారం నాటికి పదేండ్లు గడిచిన సందర్భంగా ఆమె ఈ విభాగం అధికారులు, సిబ్బందిని అభినందించారు. 2014, అక్టోబర్ 24న రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా షీటీమ్‌లను ఏర్పాటు చేశామనీ, అది దినదినం తన విధులను పెంచుకుంటూ రాష్ట్రంలో మహిళల భద్రత పట్ల మరింత విశ్వాసాన్ని పెంపొందించే రీతిలో కార్యకలాపాలను సాగించి, ప్రతిష్టను గడించిందని షికా గోయెల్ అన్నారు. ఈ పదేండ్లలో రోడ్లు మొదలుకొని కాలేజీలు, కాలనీలు, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రయివేటు ఫ్యాక్టరీలల్లో మహిళలను వేధించేవారి పట్ల కఠిన చర్యలు తీసుకున్నామనీ, ఈ విధంగా ఈ పదేండ్లలో 13వేలకు పైగా పోకిరీలు, ఈవ్‌టీజర్లపై చర్యలను తీసుకోవటం జరిగిందని ఆమె చెప్పారు. అలాగే, మహిళలను ఆన్‌లైన్లలో వేధించేవారికి సంబంధించి దాదాపు 16వేలకు పైగా కేసులను నమోదు చేయటమేగాక, ఎఫ్ఐఆర్‌ను కూడా రిజిస్టర్ చేసి నిందితులపై చట్టపరంగా చర్యలు తీసుకోవటం జరిగిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 30 పోలీసు స్టేషన్ల పరిధిలో 328 మంది షీటీమ్ అధికారులు పని చేస్తున్నారని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ప్రతి పోలీసు సబ్‌డివిజన్‌తో పాటు పెద్ద పోలీసు స్టేషన్లలో షీటీమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు డీజీపీ అన్నారు. ఇందుకోసం అవసరమైన సిబ్బందిని వచ్చే నవంబర్ నెలలో శిక్షణ పూర్తి చేసుకొని వస్తున్న పోలీసు ఎస్సైలు, కానిస్టేబుళ్ల నుంచి నియమించుకోబోతున్నామని ఆమె చెప్పారు. షీటీమ్‌ల ఏర్పాటుతో బాలికలు, యువతులు, విద్యార్థినులు, మహిళల్లో తాము ఎక్కడికి వెళ్లినా షీటీమ్‌ల కారణంగా చక్కటి సెక్యూరిటీ లభిస్తున్నదనే భావనను, భరోసాను పెంపొందించగలిగామని షికా గోయెల్ అన్నారు. ఇకముందు కూడా మంచి ఫలితాలను షీటీమ్‌లు సాధించగలవనే ఆశాభావాన్ని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

కాశ్మీర్‌లో సైనిక వాహనంపై ఉగ్రదాడి

- ఇద్దరు జవాన్లు సహా నలుగురు మృతి



శ్రీనగర్: జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు తెగబడ్డారు. బారాముల్లాలో సైనిక వాహనంపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఇద్దరు సైనికులు, మరో ఇద్దరు స్థానికులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గాయపడినట్టు సమాచారం. గుల్మార్గ్‌లోని బోటీపత్రిలో ఈ ఘటన చోటుచేసుకుంది. 18 రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన వాహనంపై ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు.

జమ్మూకాశ్మీర్‌లో గురువారం సాయంత్రం జరిగిన కాల్పుల్లో ఓ కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. అతడిని ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ప్రీతమ్ సింగ్‌గా గుర్తించారు. ఈ ఘటన చోటుచేసుకున్న కొన్ని గంటలకే ఆర్మీ వాహనంపై దాడి జరిగింది. జమ్మూ కాశ్మీర్‌లో గడిచిన 72 గంటల్లో సైనిక వాహనంపై రెండోసారి కాల్పులకు తెగబడినట్టు అధికారవర్గాలు తెలిపాయి.

బెయిల్ ఇవ్వండి

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టుకు తిరుపతన్న
- రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ మేకల తిరుపతన్న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆరోపణలను ఎదుర్కొంటూ రిమాండ్‌లో ఉన్న తనకు బెయిల్ మంజూరు చేయాలని ఈనెల 20న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. తిరుపతన్న తరపు న్యాయవాది పి. మోహిత్ రావు ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లు విచారించారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరపున మోహిత్ రావు వాదనలు వినిపిస్తూ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబి అదనపు ఎస్పీ తిరుపతన్న, భూపాలపల్లి అదనపు ఎస్పీ భుజంగరావులు ఈ ఏడాది మార్చి 23న అరెస్టయ్యారని కోర్టుకు నివేదించారు. అనంతరం కోర్టు వీరికి రిమాండ్ విధించింది. అప్పటి నుంచి దాదాపు 211 రోజులుగా తిరుపత్న జైలులోనే ఉన్నారని మోహిత్‌రావు తెలిపారు. ఆయన దాదాపు తొమ్మిది లక్షల పేజీల చార్జిషీట్(ఎఫ్ఎస్ఎల్)ను దాఖలు చేశారని, ఇది దాఖలు చేసి కూడా మూడు నెలలు కావొస్తుందని వివరించారు. చట్ట ప్రకారం ట్రయల్ కోర్టు, రాష్ట్ర హైకోర్టులను ఆశ్రయించగా, బెయిలు పిటిషన్లను కొట్టివేసిందని తెలిపారు. ఈ వాదనలపై జోక్యం చేసుకున్న ధర్మాసనం 211 రోజులుగా తిరుపతన్న జైలులో ఎందుకు ఉన్నారని, ఆయన చేసిన నేరం ఏంటని తిరుపతన్న తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. ఇందుకు మోహిత్ రావు సమాధానం ఇస్తూ "ఎస్ఐబి వింగ్ అనేది నా కంట్రోల్‌లో నడుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ చేయడం, ప్రొఫైల్ తయారు చేయడం, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియజేయడం అధికారిగా తన పని' అని తిరుపతన్న గురంచి ధర్మాసనానికి తెలిపారు. ఈ వాదనలపై మరోసారి కోర్టు జోక్యం చేసుకొని, "మాకు దీనిలో ఆఫెన్స్(నేరం) ఏంటీ అనేది అర్థం కావడం లేదు' అని అభిప్రాయపడింది. అయితే ప్రభుత్వ వాదనలు సైతం వినాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. అలాగే ప్రభుత్వ తరపు స్టాండింగ్ కౌన్సిల్‌కు పిటిషన్ కాపీని అందజేయాలని పిటిషనర్‌కు సూచిస్తూ, తదుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది.



సమాజం అంటే సంపద కాదు..సంస్కృతి

అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలి : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

సూర్యాపేట కలెక్టరేట్‌లో అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో ముఖాముఖి

నవతెలంగాణ- సూర్యాపేట కలెక్టరేట్

సమాజం అంటే సంపద కాదని, సమాజం అంటే సంస్కృతి అని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేందుకు, తద్వారా మెరుగైన జీవితాలు పొందేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖిలో గవర్నర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ వివరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమని, ఇందుకు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలను పూర్తి వివరాలతో సమర్పిస్తే రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 475 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమని, స్వచ్ఛభారత్ అనేది ఒక కార్యక్రమం కాదని, ఇదొక ఉద్యమమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల కార్యక్రమాలు బాగున్నాయని, భవిష్యత్ అభివృద్ధి మహిళా సాధికారతపై ఆధారపడి ఉందని చెప్పారు. విద్యార్థులకు విద్యతోపాటు, చిన్న చిన్న చేతివృత్తులకు సంబంధించిన వస్తువుల తయారీ, పరికరాల తయారీ వంటివి తెలియజేయాలని అన్నారు.నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేకించి ఐటీ, ఫార్మా, సైన్స్ రంగాల్లో తెలంగాణ దేశంలోనే కాకుండా, ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నదని అన్నారు. ప్రతి ఏడాదీ ఆరు లక్షల ఎకరాల నూతన ఆయకట్టును సృష్టించి వచ్చే ఐదేండ్లలో 30 లక్షల ఎకరాల నూతన ఆయకట్టు కల్పించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవార్డులను సాధించిన పలువురు ప్రముఖులు, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు వారి వారి రంగాల్లో చేసిన కృషిని రాష్ట్ర గవర్నర్‌తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం, జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్, జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో గీత కార్మికుడు మృతి

నవతెలంగాణ-అశ్వారావుపేట



గుండె పోటుతో గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో గురువారం జరిగింది. మృతుని కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వారావుపేట మండలం గౌడ బజారుకు చెందిన ఆరేపల్లి బాబూరావు (44) వృత్తి రీత్యా కల్లు గీత కార్మికుడు. కల్లు గీత సంఘానికి అధ్యక్షునిగానూ వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక ముస్లిమ్ బజార్‌లోని ఓ తాటి చెట్టు ఎక్కేందుకు సిద్ధమవుతుండగా ఉన్న పళంగా గుండెపోటు రావటంతో చెట్టు వద్దనే కుప్పకూలాడు. గమనించిన స్థానికులు, తోటి గీత కార్మికులు.. స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్య సిబ్బంది తెలిపారు.



మా భర్తలతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు

రోడ్డెక్కిన పోలీస్‌కానిస్టేబుల్ కుటుంబీకులు

పోలీస్ ఉద్యోగమంటే.. గడ్డితీయడం, రాళ్లు ఎత్తడమేనా..?

'ఏక్ స్టేట్-ఏక్ పోలీస్' వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ నిరసన

నిజామాబాద్‌లో నిరసన తెలుపుతున్న వారితో ముచ్చటించిన కేటీఆర్

అసెంబ్లీలో మాట్లాడుతానంటూ హామీ

వతెలంగాణ-డిచ్‌పల్లి/హాజీపూర్/సిరిసిల్లటౌన్

పోలీసు ఉద్యోగమంటే గడ్డి తీయడం.. రాళ్లు ఎత్తడమేనా అని పోలీస్ కానిస్టేబుల్ కుటుంబీకులు ప్రశ్నిస్తున్నారు. తమ భర్తలను కూలీలుగా మార్చి వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆరోపిస్తూ నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల జిల్లాల్లో పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు గురువారం రోడ్డెక్కారు. 'ఏక్ స్టేట్-ఏక్ పోలీస్' వ్యవస్థను ఏర్పాటు చేయాలంటూ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబీకులు ప్లకార్డులు చేతపట్టుకొని నిరసన చేపట్టారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండల కేంద్రంలోని 44వ జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న ఏడో బెటాలియన్ మెయిన్ గేట్ వద్ద 7వ బెటాలియన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబీకులు ప్లకార్డులు చేతపట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు టీజీఎస్పీ కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబీకులు మాట్లాడుతూ.. 8 గంటలకు మించి పని చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇదే సమయంలో ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తున్న కేటీఆర్.. 44వ జాతీయ రహదారిపై పోలీస్ కుటుంబ సభ్యులు ధర్నా నిర్వహిస్తున్న విషయం తెలుసుకొని వారితో మాట్లాడారు. బెటాలియాన్ పోలీసుల సమస్యలపై తాను అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

మంచిర్యాల జిల్లా గుడిపేట్ 13వ బెటాలియన్ ఎదుట కానిస్టేబుళ్ల భార్యలు పిల్లలతో కలిసి ధర్నాకు దిగారు. టీజీఎస్పీ డౌన్ డౌన్, ఏక్ పోలీస్ వ్యవస్థ అమలు చేయాలంటూ నినాదాలు చేశారు. తమ భర్తలకు పోలీస్ విధులు కాకుండా రోజుల తరబడి ఇతర ప్రాంతాల్లో విధులు కేటాయించడంతో కుటుంబానికి దూరంగా ఉండాల్సి వస్తోందన్నారు. ఉదయం 5గంటలకే రోల్ కాల్ ఇవ్వడంతో దూరప్రాంతాల నుంచి వచ్చే వారు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ విధులకు బదులు బెటాలియన్‌లో పైస్థాయి అధికారులకు సేవలు చేయడం, గడ్డి చెక్కడం, నాలాలు శుభ్రం చేయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నా సమాచారం అందుకున్న ఎస్ఐ గోపతి సురేష్ వారితో మాట్లాడి రహదారి పై నుంచి ధర్నాను విరమింపజేశారు. తర్వాత బెటాలియన్ మెయిన్ గేటు ఎదుట కూర్చోగా కమాండెంట్ రాములు వారికి నచ్చజెప్పి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 17వ బెటాలియన్ పోలీసు కానిస్టేబుళ్ల భార్యలు పిల్లలతో కలిసి రోడ్డెక్కారు. నిరసన కార్యక్రమంపై ముందస్తు సమాచారం ఉండటంతో 8గంటలకే పోలీసు బలగాలు అక్కడకు చేరుకున్నాయి. అయినప్పటికీ ఆందోళన చేశారు. ప్రభుత్వ ఉద్యోగమని వివాహం చేసుకుంటే.. వారితో ఎనలేని డ్యూటీలు వేసి కుటుంబంతో గడపకుండా చేస్తున్నారని ఆరోపించారు. తమ భర్తలను రక్షకభటులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి నచ్చజెప్పినా వినకపోవడంతో ధర్నా చేస్తున్న మహిళలను అదుపులోకి తీసుకొని 17వ బెటాలియన్‌కు తరలించారు.

పవర్‌లూమ్స్ పై మళ్లీ విజిలెన్స్ దాడులు

గర్శకుర్తిలో స్తంభించిన వస్త్ర పరిశ్రమ ఆందోళనలో నేతన్నలు

నవతెలంగాణ - గంగాధర



పనులు లేక పవర్‌లూమ్స్ వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉండగా, ఉన్న ఉపాధిని దెబ్బతీసేలా చేనేత జౌళిశాఖ విజిలెన్స్ అధికారులు చేపట్టిన దాడులు కార్మికులను కలవరపెడుతున్నాయి. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం పవర్‌లూమ్స్ వస్త్ర పరిశ్రమకు నిలయంగా కార్మిక క్షేత్రంగా భాసిల్లుతోంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తర్వాత స్థానంలో వేళ్లూనుకుని ఉన్న పవర్‌లూమ్స్‌లో 11 నెలలుగా వస్త్రోత్పత్తులు నిలిచిపోయి యజమానులు, ఆసాములు, కార్మికులు ఆవేదనలో మునిగారు. పనులు లేక పస్తులుండలేక నెలరోజులుగా కలర్ చీరల ఉత్పత్తిని ప్రారంభించారు. ప్రస్తుతం ఉత్పత్తి చేసే చీరలకు మార్కెట్‌లో డిమాండ్ లేకున్నా ఒడిదుడుకుల మధ్య అమ్మకాలు చేస్తూ పవర్‌లూమ్స్ కార్మికులు పొట్టపోసుకునే ప్రయత్నం ముమ్మరం చేశారు. ఈ తరుణంలోనే చేనేత జౌళిశాఖ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులకు దిగారు. మంగళవారం జిల్లా చేనేత జౌళిశాఖ అధికారులతో కలిసి వచ్చిన చెన్నైకి చెందిన విజిలెన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గర్శకుర్తి గ్రామంలోని సాంచెలపై దాడులు చేశారు. గ్రామానికి చెందిన వావిలాల లక్ష్మణ్, శ్రీశైలం అనే ఆసాముల ఇండ్లలో ఉన్న సాంచెలపై కలర్ చీరలు నడుస్తున్నాయంటూ నడిచే సాంచెలను ఆపేసి చీరలను కోసేశారు. నేతన్న కుటుంబం ఎంత బతిమిలాడినా పట్టించుకోని అధికారులు సంబంధిత నేతకార్మికుడు వావిలాల శ్రీశైలంపై కేసు నమోదు చేశారు. దాంతో భయాందోళనకు గురైన పవర్‌లూమ్స్ యజమానులు, ఆసాములు, కార్మికులు ఊరిలో ఉన్న సాంచెలను నడపడం బంద్ చేశారు. ఓ వైపు బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిచిపోయి ఆవేదనలో మునిగి ఉంటే.. మరో వైపు విజిలెన్స్ అధికారులు దాడులకు దిగడంతో భయాందోళన చెందుతున్నారు. ఇదేంటని అడిగేందుకు అందుబాటులో సంబంధిత అధికారులు లేకపోగా, దాడులు, కేసుల భయంతో చేసేది లేక కార్మికులు సాంచెలను నిలిపివేశారు. చేనేత జౌళిశాఖ రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ టి.మనోహరన్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.మంజునాథ్‌తోపాటు జిల్లా జౌళిశాఖ అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం గుడ్డ ఉత్పత్తికి ఆర్డర్లు కల్పించకపోగా, తాము ఉత్పత్తి చేసే కలర్ చీరల తయారీపై విజిలెన్స్ అధికారులు దాడులకు దిగడం వల్ల బతుకుదెరువు దెబ్బతిని పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని వస్త్ర వ్యాపారులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బతుకు దెరువు కోసం కలర్ చీరలను నెల రోజులుగా సాంచలపై నడిపిస్తుంటే ఇదేదో చేయరాని తప్పంటూ చేనేత జౌళిశాఖ అధికారులు పవర్‌లూమ్స్‌పై దాడులు చేస్తూ నేతల్లో భయోత్పాతం సృష్టించడం ఎంత వరకు సబబని నేతన్నలు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో నూటికి 95 శాతం మంది వస్త్ర వ్యాపారం, వస్త్రోత్పత్తిపై ఆధారపడి జీవించే చేనేత, పవర్‌లూమ్స్ కుటుంబాలే అధికంగా ఉన్నాయి.

మూడు దశాబ్దాల క్రితం జీవో.. నేటికీ అమలా?

మూడు దశాబ్దాల క్రితం దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో చేనేత మగ్గాలు విరివిగా ఉండేవి. వీటిపైనే అనేక రకాల రంగురంగుల చీరలు, వస్త్రోత్పత్తులు జరిగేవి. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆనాటి ఎంపీ ప్రగడ కోటయ్య అనే నేత పార్లమెంట్‌లో పవర్‌లూమ్స్‌పై తయారు చేసే పలు రకాల రంగుల అద్దకం చీరల ఉత్పత్తులపై నిషేధం విధించాలని డిమాండ్ చేయగా, కేంద్రం జీవో జారీ చేసింది. ఈ తతంగమంతా మూడు దశాబ్దాల క్రితం జరగగా, నేటికి ఆ జీవోతో చేనేత జౌళి శాఖ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులకు తెగబడుతూ పవర్‌లూమ్స్ వస్త్ర వ్యాపారులను బెంబేలెత్తిస్తున్నారు. కాలక్రమేణా చేనేత మగ్గాలు ఉనికిని కోల్పోయి అరకొరగా మారగా, పవర్‌లూమ్స్ యుగం మొదలైంది. అయినా ఆ కాలానికి అనుగుణంగా తీసిన ఆ జీవోకు చేనేత, జౌళిశాఖ విజిలెన్స్ అధికారులు జీవం పోస్తూ ఇప్పుడు కూడా అమలు చేస్తూ జూలు విదిలిస్తున్నారు. దాంతో భయాందోళనకు గురైన పవర్‌లూమ్స్ వస్త్ర వ్యాపారులు, కార్మికులు ఉపాధిని కోల్పోయి ఆందోళనకు దిగడంతో కాలం చెల్లిన ఆ జీవో వ్యవహారం తెరపైకి చేరి అన్ని వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

విజిలెన్స్ దాడులు అన్యాయం



విజిలెన్స్ అధికారులు సాంచెలపై దాడులు నిర్వహించి నేతకార్మికులపై కేసులు పెట్టడం అన్యాయం. పని చేసుకుని బతికే కార్మికులపై చేనేత జౌళిశాఖ అధికారులు కేసులు పెట్టడం వల్ల నేతన్న కుటుంబాలు వీధిన పడతాయి. సాంచెలనే నమ్ముకుని బతికే నేతకార్మికులకు ప్రభుత్వం వెంటనే ఆర్డర్లు ఇస్తే కలర్ చీరలను ఎందుకు నడుపుతరు. విజిలెన్స్ దాడులను ఆపకపోతే పస్తులతో వేగలేక ఆందోళనకు దిగాల్సి వస్తది.

- గడ్డం నారాయణ, కార్మిక సంఘం అధ్యక్షుడు, గర్శకుర్తి

ప్రత్యామ్నాయం కల్పించండి



విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తూ సాంచెలు నడువకుండా చేస్తే ఆకలి చావులు, ఆత్మహత్యలే శరణ్యం అవుతది. పొద్దంతా సాంచెలు నడిపితేనే నా కుటుంబం బతికేది. ఓ వ్యాపారి వద్ద బీములు తెచ్చి వారం నుండే నడుపుతున్నం. ఆరు నెలల నుంచి పనులు లేక ఇబ్బంది పడుతున్నం. మా గోడు పట్టించుకునేటోళ్లు లేరు. కాని మా సాంచెలపై దాడులు చేసి మా తమ్ముడు శ్రీశైలంపై కేసు వేశారు. మేం చేసిన తప్పేం లేదు. కలర్ చీరలు నడపడమే తప్పయితే ప్రత్యామ్నాయం కల్పిస్తే చీరలు బంజేస్త.

- వావిలాల లక్ష్మణ్, పవర్‌లూమ్స్ కార్మికుడు, గర్శకుర్తి

పెండింగ్ డీఏలు, బిల్లులు చెల్లించాలి



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించుకోవాలి : టీఎస్ యూటీఎఫ్

నవతెలంగాణ-తొర్రూరు/దంతాలపల్లి

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, బిల్లులను వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల, అలాగే దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఐదు విడుతల డీఏలను చెల్లించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన జీపీఎఫ్, టీజీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్, సరండర్ లీవ్, సప్లిమెంటరీ బిల్లులో చేసిన శాలరీలు వంటి బిల్లులు నెలల తరబడి ఈ-కుబేర్లలో పెండింగ్ ఉన్న వాటిని వెంటనే చెల్లించాలని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు 'మినిమమ్ బేసిక్' పే వర్తింపజేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు ప్రతేడాది 10 శాతం చొప్పున జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా గుర్తిస్తూ వేతనాలు చెల్లించాలని తెలిపారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ నవంబర్ 6 వరకు ఉంటుందని అన్నారు. అదే నెల 23న తుది జాబితా ప్రకటిస్తారని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే డిసెంబర్ 9వరకు తెలియజేయాలని, పూర్తి జాబితా డిసెంబర్ 30న విడుదల చేస్తారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జనవరి లేదా ఫిబ్రవరి మొదటి వారంలో ఉండే అవకాశం ఉందన్నారు. అంతకుముందు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో, విద్యారంగ అభివృద్ధిలో ఖమ్మం, నల్లగొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎంతో కృషి చేశారని, మరోసారి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన వెంట జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య, మండల బాధ్యులు యాకయ్య, చైతన్య, దంతాలపల్లి ఎంఈఓ శ్రీదేవి, జెడ్పీహెచ్ఎస్ పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీదేవి, జిల్లా కోశాధికారి కే. నాగ మల్లయ్య, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు కొండ యాకయ్య, ప్రధాన కార్యదర్శి కె. వంశీకృష్ణ, ఇ. రమేష్, ఏ. చిరంజీవి, సాదిక్ ఆలీ, రవి, చైతన్య, భవాని, కళ్యాణి తదితరులు ఉన్నారు.

నమ్ముకున్న పార్టీ అగౌరవపరుస్తోంది

నా భవిష్యత్తుకు మార్గదర్శకం చేయండి

రాహుల్ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తుంది

ఫిరాయింపుల చట్టానికి కాంగ్రెస్ తూట్లు

పోచారంను చేర్చుకోవడం ఆశ్చర్యం : ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గేకు జీవన్‌రెడ్డి లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



'నేను నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ నన్ను అగౌరవంగా, అవమానంగా చూస్తోంది. నా భవిష్యత్తు కార్యాచరణ పార్టీనే మార్గదర్శకం చేయాలి. కేసీఆర్‌లాగే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు' అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అనుచరుడిగా భావించే సంతోష్ కాంగ్రెస్ నేత గంగారెడ్డిని హత్య చేశారని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆలోచనలకు భిన్నంగా పార్టీ నడుస్తోందని పేర్కొన్నారు. పార్టీ ఫిరాయించిన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడుతుందనే అభిప్రాయాన్ని కల్గించే విధంగా పార్టీ వ్యవహారం ఉన్నట్లు తెలిపారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలతో పోచారం ఇంట్లో సమావేశం నిర్వహించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. కాంగ్రెస్‌లో తనకు జరుగుతున్న అన్యాయం, పరిణామాలను వివరిస్తూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు ఆయన గురువారం బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీలతోపాటు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు లేఖలు రాశారు. అనంతరం జీవన్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ పదేండ్లు అనేక దౌర్జన్యాలను ఎదుర్కొన్నామనీ, కాంగ్రెస్ ముసుగు కప్పుకొని మళ్ళీ దౌర్జన్యాలు చేస్తామంటే ఎలా భరించాలని నిలదీశారు. పార్టీని కన్నతల్లి అనుకున్నాననీ, పార్టీ తనకు అనేక అవకాశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌పై పోటీ చేయమంటే చేశానన్నారు. 'నన్ను ప్రతిపక్షాలు ఏకాకిని చేసి హేళన చేసినా తట్టుకొని నిలబడ్డాను. అధిష్టానం నా గౌరవాన్ని కాపాడతానని నోటిమాటగా చెప్పింది. పార్టీ ఫిరాయింపులకు ముఠా నాయకుడు ఉన్నాడు. ఆయన పోచారం శ్రీనివాస్ రెడ్డి. పది మంది ఎమ్మెల్యేలు లేకపోతే ప్రభుత్వం కొనసాగాదా? రాహుల్ ఏం చెప్తున్నాడు. మనం ఏం చేస్తున్నాం. మా పార్టీ నాయకుడు గంగారెడ్డిని చంపిన వ్యక్తి బీఆర్ఎస్ తరపున ఎన్నికల్లో డబ్బులు పంచారు. గంగారెడ్డిని చంపిన సంతోష్‌పై అనేక క్రిమినల్ కేసులు ఉన్నాయి. గంగారెడ్డిని మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నేను ప్రపోజ్ చేశాను. ఎవరి అండదండలు చూసుకుని సంతోష్ మా నాయకుడిని చంపాడు' అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చొక్కారావు మనవడిని అని చెప్పుకుంటున్నారనీ, ఇందిరాగాంధీ కష్టకాలంలో ఉన్నప్పుడు చొక్కారావు జనతా పార్టీలో చేరారని తెలిపారు. సంజయ్ టీఆర్ఎస్‌లో ఎన్నడూ లేడనీ, అక్కడి ఉద్యమ నాయకుల మధ్య సమన్వయ లోపం వల్ల సంజయ్ తెరపైకి వచ్చారని చెప్పారు. ఆనాడు ప్రతిపక్ష నేత భట్టి హోదా పోవడానికి కారణం పోచారం శ్రీనివాసరెడ్డి అని అన్నారు. అలాంటి వారిని పార్టీలో చేర్చుకోవడం ఏంటి? అని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయించి ముసుగేసుకొని దౌర్జన్యం చేయడం బ్లాక్ మెయిల్ కాదా? అని ప్రశ్నించారు. తన మానసిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని లేఖలో కోరారు.

త్వరలో ఐదు క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటు

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

టెక్నాలజీతో పోటీపడాలి : మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-మెదక్



రాష్ట్రంలో త్వరలో ఐదు క్యాన్సర్ కేంద్రాల ఏర్పాటే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మెదక్ పట్టణంలోని పిల్లి కొట్యాల్‌లో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం తరగతులను మంత్రి కొండాసురేఖ, ఎంపీ రఘునందన్‌రావుతో కలిసి రాజనర్సింహ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క పౌరునికి ఉచితంగా నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. డయాబెటిస్, క్యాన్సర్, బీపీ, గుండె సంబంధిత వ్యాధుల సమస్యలపై గ్రామీణ ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. త్వరలో మొబైల్ స్క్రీనింగ్ సెంటర్ల యూనిట్ ఏర్పాటుకు కృషిచేస్తున్నట్టు తెలిపారు. హైవే ప్రమాదాల్లో గాయపడిన వారికి తక్షణ వైద్య సేవల కోసం 74 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. 90 శాతం వైద్యం స్థానిక ప్రాంతాల్లో జరగాలని, నగరాలకు వైద్యం కోసం రోగులు వెళ్లకుండా శ్రద్ధ వహించాలన్నారు. 220 పడకల ఆస్పత్రి భవన నిర్మాణం, నర్సింగ్ కళాశాల, పారామెడికల్ కళాశాల, అన్ని రకాల మౌలిక వసతులను వచ్చే విద్యా సంవత్సరం వరకు ప్రారంభించుకోవాలన్నారు.మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. విద్యార్థులు వైద్య వృత్తికి న్యాయం చేయాలని, చదువుతూనే టెక్నాలజీతో పోటీపడాలని సూచించారు. వైద్య సేవలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఫ్రెండ్లీ డాక్టర్‌గా ఉంటూ రోగులకు ఉత్తమ సేవలు అందించినప్పుడే వృత్తికి న్యాయం చేసినవారవుతారని అన్నారు. ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి తల్లిదండ్రులు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. పేద ప్రజలకు న్యాయం చేసి మంచి వైద్యం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక మెడికల్ కళాశాలలను మంజూరు చేసిందని, దాంతో దేశవ్యాప్తంగా ఒక లక్షా ఏడు వేల ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని, 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే మదనపల్లి రోహిత్ రావ్, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వైద్య కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



దుష్ప్రచారం వెనుక కేటీఆర్

దుబాయ్, సింగపూర్ నుంచి సోషల్ మీడియా పోస్టులు

ట్రేస్ చేయలేకపోతున్న పోలీసులు

అదేదారిలో బీజేపీ అసత్యాల ప్రచారం

తిప్పికొట్టడంలో కాంగ్రెస్ వెనుకబడుతోంది : ఇష్టాగోష్టిలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజాపాలనపై బీఆర్ఎస్ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నదని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ విమర్శించారు. దానికి వెనుక మాజీ మంత్రి కేటీఆర్ హస్తం ఉందని ఆరోపించారు.దుబాయ్, సింగపూర్ దేశాల నుంచి సోషల్‌మీడియాలో వస్తున్న పోస్టులు వస్తున్నాయని చెప్పారు. ఆ పోస్టులను పోలీసులు కూడా ట్రేస్ చేయలేకపోతున్నారని అన్నారు. ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్టు ప్రచారం చేయడంలో బీఆర్ఎస్ అందెవేసిన చేయి అనీ, బీజేపీ నేతలు కూడా అదేదారిలో నడుస్తూ మూసీ ప్రక్షాళనపై అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కాంగ్రెస్ వెనుకబడిందని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు చెప్పేందుకు కాంగ్రెస్ సోషల్‌మీడియా టీమ్‌ను సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఇష్టాగోష్టిగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో అపకీర్తి తీసుకొచ్చేందుకు కేటీఆర్ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు బీఆర్ఎస్, ఇంకో వైపు బీజేపీ అడ్డగోలుగా అబద్దాలు మాట్లాడుతూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను అనైతికంగా ఉపయోగించుకుని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను కాంగ్రెస్ పార్టీ నైతికంగా ఉపయోగిస్తున్నదని స్పష్టం చేశారు. పదేండ్లలో కేసీఆర్ ఎనిమిది లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. రాష్ట్రం ఆర్థిక నిర్బంధంలో ఉన్నా కూడా పాలన సాగిస్తున్నామని చెప్పారు.హైదరాబాద్ బాగోగులు కోరుకునే వారు మూసీనది ప్రక్షాళనకు సహకరించాలని కోరారు. డీపీఆర్‌కు ఇచ్చిన రూ. 140 కోట్లు తప్పా ఒక్క రూపాయి కూడా అదనంగా మూసీకి కేటాయించలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేండ్లలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చిందనీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పదినెలల్లో 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల ప్రోద్బలంతో కాంగ్రెస్‌నేత గంగారెడ్డి హత్య జరిగిందంటూ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భావిస్తున్నారనీ, అది వ్యక్తి గత కక్షలతో జరిగిందని తాము భావిస్తున్నట్టు తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను పార్టీలో చేర్చుకున్నప్పుడు జీవన్‌రెడ్డి ఒప్పుకోలేదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దశలో ఆ ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్న ం జరిగిందనీ, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. కొంత మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో కొంత మంది కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకుల నుంచి స్థానికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను చక్కదిద్దేందుకు మంత్రి శ్రీధర్‌బాబుకు బాధ్యత అప్పగించి నట్టు తెలిపారు. ఆయన ఇచ్చే నివేదిక ప్రకారం పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. మూసీ ప్రక్షాళన విషయంలో నల్లగండ జిల్లా ఎమ్మెల్యేలు త్వరలో సమావేశమ వుతున్నారనీ, అందుకు మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా మద్దతు తెలిపారని వివరించారు. రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి దీపావళి వరకు పొలిటికల్ బాంబు పేలుతుందంటూ చేసిన వ్యాఖ్యలపై ప్రశ్నించగా ఆ బాంబు కోసం తాము ఎదురు చేస్తున్నట్టు తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం రెడ్ బుక్ ఓపెన్ చేస్తున్నదని ప్రకటించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

ఆశ్రమంలో పాండురంగారావు వర్ధంతి



నవతెలంగాణ - చంపాపేట్

సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత ఎస్.పాండురంగరావు 23వ వర్ధంతి వేడుకలను గురువారం రాజన్నబావి సమీపంలోని రెయిన్‌బో అనాథ బాలికల ఆశ్రమంలో ఆయన కుమారుడు, మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హాస్టల్ బాలికలకు స్టీల్ గ్లాసులు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సాయి షిండే, వి.యజత్, అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ు పాల్గొన్నారు.

'నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు'





నవతెలంగాణ-నాగోల్

వాహనదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు అని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ ఏ. సూర్య నాయక్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్కీ రెస్టారెంట్ సమీపంలో నాగోల్ పోలీస్ స్టేషన్ బృందం వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తనిఖీలలో భాగంగా వాహనాలను నిలిపి..వాటికి సంబంధించిన ఇన్సూరెన్స్, ఆర్‌సీ తదితర ధ్రువపత్రాలను పరిశీలించినట్టు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా అదే విధంగా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో నాగోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐలు శివ నాగ ప్రసాద్, వి. రమేష్, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





ఉచిత సదుపాయం కల్పించాలని వినతి

నవతెలంగాణ-హయత్‌నగర్

ప్రభుత్వం పార్కింగ్ టెండర్ల పేరుతో పార్కింగ్ రుసుము వసూలు చేస్తుందని ఆటోనగర్ ఇసుక లారీల అడ్డా నిర్వాహకులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎలాంటి టెండర్ లేకుండా ఉచితంగా సదుపాయాలు కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఈ లారీల పార్కింగ్ అడ్డా ఆటోనగర్ ప్రధాన రహదారిపై ఉండడం వలన అట్టి చుట్టుపక్కల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. అప్పటి తెలంగాణ రాష్ట్ర మంత్రి కేటీఆర్‌కి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి మరొక్కచోట అనువైన స్థలం కేటాయించాలని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఆటోనగర్ లోపల ఒక విశాలమైన స్థలం ఉచితంగా కేటాయించగా.. ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్కింగ్ టెండర్ పేరిట ప్రతి ఒక్క లారీల దగ్గర డబ్బులు వసూలు చేయడానికి నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మేము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు కట్టకుండా ఉచితంగా లారీలు పార్కింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ పార్కింగ్ స్థలంలో మీరే స్వంతంగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. మీకు మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు టంగుటూరి నాగరాజు, ఇసుక లారీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుర్వీ యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షులు ఎండీ సలీం, ఆటోనగర్ న్యూ ఇసుక లారీల అడ్డా అసోసియేషన్ అధ్యక్షులు జగదీష్ యాదవ్, జనరల్ సెక్రటరీ సందీప్ రెడ్డి, దామోదర్ గౌడ్, కొత్తపేట అధ్యక్షులు మర్రి వెంకన్న, ఆటోనగర్ ఇసుక లారీ అడ్డా ఉపాధ్యక్షులు మీసం యాదగిరి, పలువురు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'ట్రావెల్స్ సేవలు వినియోగించుకోవాలి'





నవతెలంగాణ- నాగోల్

ట్రావెల్స్ సేవలను అందరూ వినియోగించుకోవాలని నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీరారెడ్డి అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అన్నపూర్ణ కాంప్లెక్స్‌లో కృష్ణ మోహన్, ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్మాత్రిన్ ట్రావెల్స్ బ్రాంచ్ కార్యాలయాన్ని గురువారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తతో కలిసి రఘువీరారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రావెల్ రంగాల్లో రాణించాలని, ప్రయాణికులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. వ్యాపార రంగంలో రాణించాలని, మరెన్నో బ్రాంచీలు ప్రారంభించాలని సూచించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాండురంగారెడ్డి, ఆలపాటి ప్రవీణ్, హండ కార్తీక్, దివ్య, రామరావు, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల స్థలాన్ని కాపాడాలని విద్యార్థుల నిరసన



నవతెలంగాణ-నాగోల్

కబ్జాదారుల నుండి తమ పాఠశాల స్థలాన్ని కాపాడాలని బండ్లగూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గురువారం ప్ల కార్డులను ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి ఏటా పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉన్న గదులు సరిపోవడం లేదని, దీంతో ఇరుకుగా ఉండడం పట్ల విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో భవన నిర్మాణాలు చేపట్టి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో చేపట్టిన నిర్మాణాలను ఆ స్థలం తమదే అంటూ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు కూల్చి వేశారని..దీంతో కూల్చివేతలపై స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కూల్చివేతలపై చర్యలు చేపట్టి.. ప్రభుత్వం కేటాయించిన స్థలంలోనే బండ్లగూడలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రాథమిక పాఠశాల నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

బాణసంచా విక్రయ దుకాణాలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి

నవతెలంగాణ-సిటీబ్యూరో

బాణాసంచా (పటాకుల షాపులు) విక్రయ దుకాణదారులు తప్పనిసరిగా జీహెచ్ఎంసీ నుంచి తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ లేకుండా షాప్ పెట్టుకోవడానికి అనుమతి ఇవ్వబడదని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజు రిటైల్ షాపులకు రూ.11వేలు, హోల్ సేల్ షాపులకు రూ.66 వేలుగా నిర్ణయించినట్లు తెలిపారు. బాణాసంచా దుకాణాల నిర్వాహకులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్స్ పొంది నిబంధనల మేరకు దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే వారంతా నిర్ణీత ఫీజును చెల్లించి జీహెచ్ఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందాల్సి ఉంటుందని తెలిపారు. తాత్కాలిక ట్రేడ్ ఐడెంటిఫికేషన్ నెంబర్ కోసం సిటిజన్ సర్వీస్ సెంటర్/ జీహెచ్ఎంసీ వెబ్సైట్/ జీహెచ్ఎంసీ. జీఓటీ. ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిమాండ్ డ్రాఫ్ట్, డెబిట్ / క్రెడిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ ద్వారా ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించవచ్చన్నారు. అదేవిధంగా తమ గుర్తింపు రుజువుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు కాపీ ఇవ్వాలన్నారు. బాణాసంచా షాపులను ఫుట్ పాత్‌లు, జనావాసాల మధ్య ఏర్పాటు చేయరాదని తెలిపారు. కాలనీ, బస్తీలకు దూరంగా ఓపెన్ గ్రౌండ్‌లో/ పెద్ద హాల్లో తగిన ఫైర్ సేఫ్టీ తో షాపులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలని సూచించారు.

సమిష్టి కృషితోనే ఆర్టీసీ అభివృద్ధి



డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత

నవతెలంగాణ-హయత్‌నగర్

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అభివృద్ధి జరగాలంటే సమిష్టి కృషితోనే సాధ్యం అని హయత్ నగర్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత అన్నారు. హయత్‌నగర్ 1 డిపోలో గురువారం ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో సమాజంలో ప్రతి ఒక్కటీ కలుషితం అవుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ నాణ్యమైన ఆహారం తీసుకొని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యధిక ఆదాయం తెచ్చిన కండక్టర్‌లకు, ఇందనం పొదుపు చేసిన డ్రైవర్‌లకు నగదు పురస్కారాలు అందజేసి.. అందులో భాగంగా ఉత్తమ ప్రతిభ కనపర్చిన లక్ష్మి ఉదయశ్రీ, నాగేంద్ర, అలివేలు, మల్లేష్, యాదయ్య, నర్సింగ్‌రావులను నగదు పురస్కారాలతో అభినందించినట్టు పేర్కొన్నారు. అంతేగాక దసరా, రాఖీ పౌర్ణమి సందర్భంగా డిపోలోని ఉద్యోగులంతా కలిసి కట్టుగా పని చేసి అధిక ఆదాయం సంపాదించినందుగాను ప్రతి ఒక్కరికీ సంస్థ తరఫున ప్రోత్సాహకంగా వాటర్ బాటిల్స్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ విజయ్, డిపో సహాయ మేనేజర్లు విజయ కుమారి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-హయత్‌నగర్

ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ హయత్ నగర్‌లో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు 'ఐక్యరాజ్యసమితి-సమకాలీన పరిస్థితులు... ప్రపంచ శాంతి' అనే అంశంపై పోస్టర్ మేకింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోత్స్న ప్రభ హాజరై మాట్లాడారు. ప్రపంచ శాంతిని స్థాపించడంలో ఐక్యరాజ్యసమితి గణనీయమైన పాత్ర పోషించిందన్నారు. అదేవిధంగా ప్రపంచ మానవాళిని, అభివృద్ధికి ఐక్యరాజ్యసమితి దాని అనుబంధ సంస్థల ద్వారా విశేషమైన కృషి చేస్తున్నదని చెప్పారు. తదనంతరం విద్యార్థులు పోస్టల్ మేకింగ్ ప్రదర్శించి తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ డి. శ్రీపతి నాయుడు, అధ్యాపకులు డాక్టర్ వి. నాగరాజు, డాక్టర్ ఈ. యాదగిరిరెడ్డి, డాక్టర్ ఇందిరా, డాక్టర్ నరసింహ, డాక్టర్ ఎస్. గంగాధర్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ గీత నాయక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీని గ్రామాల్లో బలోపేతం చేయండి



నవతెలంగాణ-హయత్‌నగర్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు అధ్యక్షతన మన్సూరాబాద్‌లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి గ్యార జగన్, ఈసీ మెంబర్ అబ్రహం లింకన్‌లు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని కోరారు. అనంతరం నియోజకవర్గ నూతన కమిటీని ప్రకటించి.. నూతన కమిటీకి నియామక పత్రం అందజేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బీఎస్పీ అధ్యక్షులుగా వంగాల కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా గుండె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మచ్చ మహేందర్, కార్యదర్శిగా గోరేటి కుమార్, కోశాధికారిగా బంగారు గల్లా మహేందర్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి దొడ్డి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కాటపాక రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, ధార యాదగిరి, కొండ్రు రఘుపతి, నల్ల పరమేష్, మేతరి కుమార్, పట్నం రమేష్, చెరుకూరి కరుణాకర్ సమూయేలు, నల్ల శివకుమార్, ఈశ్వర్, జంగయ్య, అశోక్, బిక్షపతి, శ్రీను, రాజు, నరసింహ బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్.ఆర్.డీ.పీ పెండింగ్ పనులను పరిశీలించిన జీహెచ్ఎంసీ కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్.ఆర్.డీ.పీ ద్వారా చేపట్టిన పనులను పూర్తి చేయుటకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలాంబర్తి ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా హెచ్.ఎం.డీ.ఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌తో కలిసి గురువారం ఆయన పలు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఫలక్‌నూమా ఆర్ఓబీ పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఫలక్ నూమా ఆర్.ఓ.బి, నల్గొండ ఎక్స్ రోడ్ ఫ్లైఓవర్, ఉప్పల్ ఫ్లై ఓవర్ పనుల ప్రగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రైల్వే శాఖ చేపట్టాల్సిన ఫలక్‌నూమా ఆర్.ఓ.బీ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నల్గొండ ఎక్స్ రోడ్ ఫ్లైఓవర్, ఉప్పల్ ఫ్లై ఓవర్ భూసేకరణ పెండింగ్‌లో ఉన్నట్లు ప్రాజెక్టు ఇంజనీరింగ్ సీఈ దేవానంద్ కమిషనర్‌కు వివరించడంతో భూసేకరణ వెంటనే పూర్తి చేసి, ఫ్లై ఓవర్ల నిర్మాణాలు పూర్తయ్యేలా చొరవ చూపాలని సంబంధిత అధికారులను కమిషనర్ ఆదేశించారు. కమిషనర్‌తోపాటు ప్రాజెక్టు సీఇ దేవానంద్, ఎల్బీనగర్, చార్మినార్ జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, వెంకన్న, ఎల్బీనగర్ జోన్ ప్రాజెక్టు ఇ.ఇ రోహిణి, ఫలక్ నూమా, సంతోష్ నగర్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్లు అరుణ కుమారి, శైలజా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు, అభివృద్ధికి సహకరించండి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులకు ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కోరారు. సచివాలయంలోని మంత్రుల క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గురువారం మేయర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అల్మాస్‌గూడ నుండి గుర్రంగూడ గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి విస్తరణకు సుమారు రూ.5కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. గతంలో కోట్లాది రూపాయల నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. వినతి అందజేసిన వారిలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నాయకులు దిండు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చలో సీడీఎంఏ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయండి

- సీఐటీయూ



నవతెలంగాణ - మీర్‌పేట్

పారిశుద్ధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న ఛలో సీడీఎంఏ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సీఐటీయూ బాలాపూర్ మండల కన్వీనర్ వి. శేఖర్ యాదవ్ బాబు పిలుపునిచ్చారు. గురువారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ (ఆర్వో) చంద్రశేఖర్ రెడ్డికి పారిశుద్ధ కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనాలు, కనీస సౌకర్యాలు, ఈఎస్ఐ, పీఎఫ్, ఆరోగ్య భీమా తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న ఛలో సీడీఎంఏ కార్యాలయ ముట్టడిని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ముట్టడిలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు యాదగిరి, నర్సింహ, బాబమ్మ భారతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడారంగంలో అందరూ రాణించాలి

- ఉప్పల శ్రీనివాస్ గుప్త





నవతెలంగాణ - నాగోల్

వయసుతో నిమిత్తం లేకుండా క్రీడలలో పాల్గొని క్రీడారంగంలో అందరు రాణించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. రామోజీ ఫిల్మ్ సిటీ నుండి భద్రాచలం వరకు బ్యాక్ స్కేటింగ్‌లో కలకోట రాజేష్ గుప్త మరియు ఉమేష్ గుప్తలు 300 కిలోమీటర్లు మరియు మల్టీ టాస్క్ 300 మార్లు రూబిక్స్ క్యూబ్, 40 ట్యూబ్ లైట్ బ్లాస్టింగ్ నాన్ స్టాప్ రియల్టీ రోడ్స్ కటింగ్ వరల్డ్ రికార్డ్‌లో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడల్లో అన్ని విధాలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ శరత్, తండ్రి నవీన్ కుమార్, గిన్నిస్ బుక్ రికార్డ్ సభ్యులు నాగేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లిలోని జ్యోతి నగర్ కాలనీలో 250 మీటర్ల సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ స్థానిక నాయకులు కాలనీ వాసులతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి , చర్లపల్లి డివిజన్ జనరల్ సెక్రెటరీ బుడిగ ప్రభు గౌడ్, బత్తుల శ్రీకాంత్ యాదవ్, రాజుగౌడ్, చెన్నమనేని గోపి,మురళి గౌడ్, వెంకట్ రెడ్డి,రంజాన్ ,శ్రీను, సాయి, తదితరులు పాల్గొన్నారు.

పంటసాగులో మేలకువలు పాటించాలి



నవ తెలంగాణ-శామీర్ పేట

అధికారుల సలహాలు, సూచనలతో పంటసాగులో మేలకువలు పాటించి అధిక దిగుబడులు సాధించి ఆర్థిక పరిపుష్టి పొందాలని ఇక్రిశాట్ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్తు రైతులకు సూచించారు. గురువారం ఇక్రిశాట్ , లారస్ ల్యాబ్స్ ఛారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మూఢుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. భూసార పరీక్షల కోసం గతంలో కొల్తూరు రైతుల పొలాల్లో సేకరించిన మట్టి నమూనాల ఫలితాల పత్రాలతోపాటు హెల్త్ కార్డ్స్ రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్తు ఏ భూమిలో ఎలాంటి పంటలు సాగు చేయాలో రైతులకు సూచించారు. మేనేజర్ సి. విజయ రంగనాథ్ ,చేతన నింజ్, లావణ్య, కుసుమ, లక్ష్మణ్ రెడ్డి, మహేంద్ర, సుగుణ, నవీన్ , మేడ్చల్ జిల్లా ఏ.డి.ఏ వెంకట్రాంరెడ్డి , మూఢుచింతలపల్లి మండల ఏ.ఓ.రవి కుమార్ , మాజీ సర్పంచ్ నల్ల శిల్పాయాదగిరి పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థుల చదువుకు బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే



- మల్లాపూర్ డివిజన్‌కు చెందిన ముగ్గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కాప్రా

మల్లాపూర్ డివిజన్ అశోక్ నగర్‌కు చెందిన కావ్య పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ చదువుతున్నది. అలాగే న్యూ భవాని నగర్ కి చెందిన అఖిల, ఆలేటి విశ్వ రేతన్ రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ యాదద్రి భువనగిరి, వరంగల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. అయితే వారు ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్‌కయ్యే ఫీజు ఇద్దరు విద్యార్థినీలకు మొత్తం రూ. 60 వేల చెక్కులను వారి ఇంటికి వెళ్లి అందజేశారు. మరో విద్యార్థికి రూ. 29 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తాననితెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కటార్ల భాస్కర్ , నరేష్ ,శ్రీశైలం యాదవ్, దయాకర్ రెడ్డి, వాసు , ధర్మారెడ్డి , ఉస్మాన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'ఎందరో నాయకులను తయారు చేసిన ఎన్‌వీ భాస్కరరావు'



నవతెలంగాణ-కాప్రా

కామ్రేడ్ ఎన్‌వీ భాస్కరరావు గొప్ప నాయకుడని, ఉద్యమంలో తన నిర్మాణ పటిష్టతతో ఎందరో నాయకులను తయారు చేశారని ప్రముఖ రచయిత పి బీ చారి అన్నారు. పార్టీ మొట్టమొదటి హైదరాబాద్ జిల్లా కార్యదర్శి, ట్రేడ్ యూనియన్ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ ఎన్ వి భాస్కరరావు 40వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎన్ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు జంపాల శ్రీమన్నారాయణ ఎన్ వి భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీబీ చారి మాట్లాడుతూ భాస్కరరావు స్వతహాగా లాయర్ అయిన ప్పటికీ పార్టీ ఉద్యమాన్ని, ప్రజాతంత్ర ఉద్యమాన్ని తన భుజాన వేసుకొని హైదరాబాద్‌లో నలుమూలల పార్టీ విస్తరించేందుకు కృషి చేశారని చెప్పారు. కార్యకర్తలను తయారు చేయడంలోనూ, వారితో నిరంతరం సంబంధాలు కలిగి ఉండటంలోను వారికి వారే సాటి అన్నారు. ఆయన చేసిన కృషితో పాత నగరం జియాగూడ నుండి మెదక్ జిల్లా పటాన్‌చెరు వరకు విస్తరించడం అమోఘం అని చెప్పారు. ప్రజాశక్తి పేపర్‌ను ఆయనే స్వయంగా చాలాచోట్ల అందించే వారని చెప్పారు. పార్టీ దినపత్రికగా ప్రజాశక్తి ఏర్పడినప్పుడు విజయవాడ నుండి హైదరాబాద్‌కు వచ్చే సందర్భంలో హైదరాబాద్‌లో అందరికీ చేరవేసే దాంట్లో ఆయనే ప్రధాన భూమిక నిర్వహించారని చెప్పారు. కామ్రేడ్ ఎన్‌వీ భాస్కర్ రావు చేసిన కృషి ఫలితంగా హైదరాబాదులో పార్టీ, ట్రేడ్ యూనియన్ నిలతొక్కుకోగలిగాయని చెప్పారు. అధ్యక్షులు యాదగిరిరావు మాట్లాడుతూ ఆనాడు పార్టీ చీలిన తర్వాత సీపీఐ బలంగా ఉండేదని అయితే భాస్కరరావు హైదరాబాద్ బాధ్యత తీసుకున్నప్పుడు సీపీఐ వారు సీపీఐ(ఎం) జెండా ఎక్కడ పెడతావని ప్రశ్నించారన్నారు. అప్పుడు ఆయన హైదరాబాద్ ప్రజల గుండెల్లో, కార్మికుల చేతుల్లో పోరాట పటిమలో నిలుపుతానని చెప్పారని అన్నారు, అలాగే ఆచరణలో చేసి చూపించారన్నారు. అనంతరం హాజరైన సభ్యులు.. భాస్కర రావు చిత్రపటానికి పూలను వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీనివాసరావు, జి శ్రీనివాస్, జయరాజ్, జయప్రకాష్, ఎం శ్రీనివాస్, గౌసియా, శారద, శోభ, ఉన్ని కృష్ణన్ పాల్గొన్నారు.


ప్రతి వార్డునూ పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్‌లోని ప్రతి వార్డునూ పారిశుధ్య కార్మికులు పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగ యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మున్సిపల్ మున్సిపల్ కార్మికుల విధుల పట్టిక ను, అదేవిధంగా ప్రధాన రహదారిపై తెల్లవారుజామున పారిశుధ్య కార్మికులు చేస్తున్న పనులను ఆమె పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ లో భాగంగా పారిశుధ్య కార్మికులు మునిసిపాలిటీలోని ప్రతి వాడ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, అదేవిధంగా ప్రధాన రహదారిపై చెత్త ఉండకుండా చూస్తూ దుకాణదారులు కూడా రోడ్డు పై చెత్త వేయకుండా చూడాలని తెలిపారు. ప్రజలకు సైతం స్వచ్ఛ సర్వేక్షన్ పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలు కూడా పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తు చేసుకొని చెత్తను చెత్త బుట్టలో వేసుకొని చెత్త సేకరణ వాహనం వచ్చిన తర్వాత వాహనంలో వేయాలని కోరారు. పారిశుధ్య కార్మికులు.. పది మందిలో వారి వత్తి పట్ల ఉన్న చిన్న చూపును లెక్కచేయరు... ఎవరేమనుకున్నా ఫర్వాలేదు... కర్తవ్యమే పరమావధిగా నిత్యం రహదారులు, నగర వీధులను శుభ్రపరచటంలో నిమగ్నమవుతుంటారని చెప్పారు. ఒక్కపూట నగరంలో పారిశుధ్య సేవలు నిలిస్తే మాత్రం పరిస్థితి దుర్భరం అని.. మరీ ముఖ్యంగా కరోనా విలయతాండవం చేసిన సమయంలో సఫాయి కార్మికుల సేవలు చిరస్మరణీయని తెలిపారు ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్‌లు శ్రీను రాజేష్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఐద్వా రాష్ట్ర కమిటీలో మల్కాజిగిరి జిల్లా నేతలు




నవతెలంగాణ-బోడుప్పల్

భద్రాద్రి కొత్తగూడెం లో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) రాష్ట్ర మహాసభల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నేతలకు రాష్ట్ర కమిటీ లో చోటు దక్కింది. మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉన్న నన్నపనేని సృజన రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా, ఎం.వినోద రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైనారు.జిల్లా నుండి పి మంగ,ఆర్ లక్ష్మీదేవిలను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం సాధికారత కోసం ఐద్వా నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.భవిష్యత్తులో జిల్లాలో మరింతగా ఐద్వా బలోపేతం కోసం పని చేస్తామని అన్నారు.

నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా మద్దెల వినోద, కమిటీ సభ్యులుగా నన్నపనేని సజన, పి మంగ,ఆర్ లక్ష్మీదేవిలను ఇటీవల ముగిసిన ఐద్వా రాష్ట్ర మహాసభల్లో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐద్వా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో సభ్యత్వం పెంచాలని, మహిళల సమస్యలు పరిష్కరించేదాకా నిరంతరం పోరాటం చేస్తామని, మహిళలకు అండగా ఉంటూ హక్కుల సాధనకై గల విప్పాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక మహిళల పైన దాడులు,హింసలు పెరిగాయని,నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని,యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. కేరళ రాష్ట్ర ప్రభుత్వంలాగ మన రాష్ట్రంలో కూడ రేషన్ షాపుల ద్వారా 14 రకాల సరుకులు ఇవ్వాలని అన్నారు. ఉపాధి హామీ పథకం పటిష్టంగా అమలు చెయలని, కార్పోరేట్ స్థాయిలో విద్య వైద్యం ప్రజలందరికీ అందుబాటులో వుండాలని అన్నారు. 33 శాతం శాతం రిజర్వేషన్ తక్షణమే అమల చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయాలని,అర్హులైన పేదలకు ఇండ్ల స్థలలు,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు,ఇందిరమ్మ పథకం కింద డబ్బులు ఇవ్వాలన్నారు. ఈ దశగా తమ ఉద్యమాలు వుంటాయి అని చెప్పారు. మహాసభలకు జిల్లా నుండి 25 మంది డెలిగేషన్ సభ్యులు వెళ్లారు. ఐద్వా జిల్లా కోశాధికారి సఫియ సుల్తానా, జిల్లా నాయకులు ఎస్ పద్మ, ఎస్ నాగమణి, ఎం శైలజ, సిహెచ్ అరుణ, జి నాగమణి, ఎస్ రాజ్యలక్ష్మి, నూర్జహాన్ తదితరులు మహాసభలను జయప్రదం చేశారు.

లక్ష్మాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-శామీర్‌పేట

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవల కోసం ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలని మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో మెడిసిటీ హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్ , కంటి తదితర పరీక్షలు చేసి మందులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి శోభారాణి ,కారోబార్ నర్సింహ, వైద్యులు అభిషేక్ , వరుణ్ ,సౌరబ్ ,నిశాంత్, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, సాయి సుకేష్ , కల్పన తదితరులు పాల్గొన్నారు.



కులగణన చేపట్టాలని ఉద్యమించాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్

నవతెలంగాణ-కాప్రా

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తు దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్ ప్రజలకు పిలుపు నిచ్చారు. కాప్రా సీపీఐ ఆఫీసులో కె.ప్రమీల అధ్యక్షతన 3వ జిల్లా మహాసభ జరిగింది. బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 3వ మహాసభలో ఎన్. బాలమల్లేష్ పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే దేశ జనగణలో బీసీ కుల గణనన చేపట్టాలని డిమాండ్ చేశారు బీహార్, తమిళనాడు, తెలంగాణ తదితర రాష్టాల చట్ట సభలలో కులగణన చేపట్టాలని తీర్మాణానం చేయడంతో దేశమంతటా కులాల జనాభా గణనను చేపట్టాలనే డిమాండ్ బలపడుతుందని అన్నారు. గత సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ తో పాటు అనేక ప్రాంతీయ పార్టీలు ఆ అంశాన్ని తమ తమ మ్యానిఫెస్టోలో చేర్చడంతో బీజేపీ పై ఒత్తిడి తీవ్రమైందని ఎపేర్కొన్నారు. కొన్ని అధిపత్యా వర్గాల చేతుల్లో కేంద్రీకతమై అధికారం ఈ డిమాండును కొన్ని దశాబ్దాలుగా పక్కన పెట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు జరిపించాలని డిమాండ్ చేశారు. సభలో సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి డిజి. సాయిలు గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శి ఉమా మహేష్, తదితరులు ప్రసంగించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.ఎచ్ దశరథ్, రొయ్యల కష్ణమూర్తి,టీ. శంకర్. జే. లక్ష్మి, రచ్చ కిషన్, తదితరులు పాల్గొన్నారు,

జిల్లా బీసీ హక్కుల సాధన సమితి నూతన కమిటీ ఎన్నిక,

అధ్యక్షులుగా: సి.ఎచ్ దశరథ్,వర్కింగ్ అధ్యక్షులుగా: బాపు రాజు, కె.ప్రమీల,ఉపాధ్యక్షులుగా: జి. కష్ణ, బొడ్డు పల్లి కష్ణ, సత్య ప్రసాద్, జే. లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా: రొయ్యల కష్ణమూర్తి, ఆర్గనైజేయింగ్ కార్యదర్శిగాకాసోజు మహాలక్ష్మి, సహాయ కార్యదర్సులుగాశ్రీనివాస్, డిజి. నరేంద్ర ప్రసాద్ గౌడ్, డి. జంగయ్య, ప్రవీణ్, సూర వెంకటయ్య, నరేంద్ర చారీ, కోశాధికారిగా రొయ్యల గిరిజ, 43 మందితో జిల్లా నూతన కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నారు.

విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని వినతి



నవతెలంగాణ-శామీర్ పేట

తూంకుంట మునిసిపాలిటీ రాజీవ్ రహదారి నుంచి శామీర్ పేట - బాబాగూడ రోడ్డు మార్గంలో కొండయ్య బావి మూలమలుపు మజీద్ వద్ద ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభం తొలగించాలని బాబాగూడ గ్రామస్తులు శామీర్ పేట విద్యుత్తు ఏడీ కార్యాలయంలో అధికారులకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు సింగిరెడ్డి వెంకటరెడ్డిలు మాట్లాడుతూ విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉందని, వాహనదారులు ఈ స్తంభానికి ఢీకొని మృత్యువాత పడ్డారని తెలిపారు. గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇప్పటివరకు స్తంభాన్ని తొలగించలేదని, విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, బలవంత రెడ్డి, స్వామి, అంజిరెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, సంతోష్ రెడ్డి, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలతో పశువుల్లో ఆరోగ్యం

శామిర్ పేట పశు వైద్యాధికారి బిక్యా నాయక్



నవతెలంగాణ-శామీర్‌పేట

పాడి పశువుల ఆరోగ్యంగా ఉండడానికి గాలికుంటు వ్యాధి టీకాలు ఉపయోగపడతాయని శామిర్ పేట వైద్యాధికారి బిక్యా నాయక్ అన్నారు. గురువారం మండలంలోని శామీర్ పేట బాబాగూడ, మజీద్ పూర్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న టీకాలను పశువులకు వేయించాలని పాడి రైతులకు సూచించారు. ప్రతి గ్రామంలో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేసి జియో ట్యాగింగ్ తోపాటు ఆన్ లైన్ చేస్తున్నామని తెలిపారు. ఈనెల 15 నుంచి వచ్చే నవంబర్ 25 వరకు ఈ టీకాలు వేస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మూడు గ్రామాల్లో కలిపి 1303 పశువులకు గాలికుంటు టీకాలు వేశామని చెప్పారు. ఈ టీకాలు పశువుల గిట్టలకు పుండ్లు రాకుండా, సొల్లు కారకుండా నివారిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు ఎస్ భాస్కర్, ఎన్. బస్వరాజ్ , ఖాజ మొహినుద్దీన్, జగదీశ్వరి, రైతులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో బీఓసీ హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్ మెట్ డివిజన్, ఆర్ కే పురం హరిజం బస్తీ లో గురువారం బీఓసి హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో సీఎస్‌సీ హెల్త్ కేర్ డయాగ్నస్టిక్ ల్యాబ్ టెక్నీషియన్వెకట్ ,నగరాజు, అఖిల సమక్షంలో 9 రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ లేబర్ గుర్తింపు కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కార్మికునికి సీఎస్సి హెల్త్ కేర్ డయాగ్నెట్ సెంటర్ హెల్త్ చెకప్ చేయడం జరుగుతుందని, ఈ హెల్త్ చెకప్ క్యాంపును భవన నిర్మాణ కార్మికులందరూ సద్వినియోగం చేసుకోగలరన్నారు. భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తున్న అడ్డా కూలీలు, అసంఘటిత రంగా కార్మికులందరూ బీఓసి వెల్ఫేర్ బోర్డు నందు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడం వల్ల కార్మికులు, కార్మిక కుటుంబాలకు హెల్త్ క్యాంపులు నిర్వహించి వారికి అవసరమైన చికిత్స అందించి, ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐటీయూ నాయకులు సుమిత్ర తోపాటు దీప, వైష్ణవి, అమ్ములు, రాణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఎలక్ట్రానిక్స్ రంగం

అభివృద్ధికి కారణం డాక్టర్ ఏఎస్ రావు

- ప్రముఖ విజ్ఞాన వేత్త, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి.రమేష్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

డాక్టర్ ఏఎస్ రావు అత్యంత పేదరికంలో పుట్టినప్పటికీ చదువు కోసం నాన అగచాట్లు పడి, చదివే లక్ష్యంగా, ఆయన చేసిన తపన ఎంతోమందికి ఆదర్శంగా నిలిచిందని, విదేశాల్లో చదివినప్పటికీ భారతదేశానికి రావడం ఎలక్ట్రానిక్స్ రంగంలో అభివృద్ధి అవ్వడానికి ఎంతో దోహదపడిందని ప్రముఖ విజ్ఞాన వేత్త విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ అన్నారు. డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు, డాక్టర్ యేసురావు విజ్ఞాన వేదిక, విజ్ఞాన దర్శిని ఆధ్వర్యంలో మౌలాలి మహాత్మా గాంధీ నగర్ సెంటర్ లో బుధవారం రాత్రి విజ్ఞాన కార్యక్రమాలు, డాక్టర్ ఏఎస్ రావు బయోపిక్ సినిమాను ప్రదర్శించారు. స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్ష వహించగా, ముఖ్యఅతిథిగా ప్రముఖ విజ్ఞాన వేత్త విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ పాల్గొని మాట్లాడారు. ఏఎస్ రావు జీవిత విశేషాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలు నడుచుకోవాల్సిన తీరును వివరించారు. మన ప్రాంతంలో ఈసీఐఎల్ నిర్మాణం జరగటం దాని ఫలితంగానే చుట్టుపక్కల అనేక పారిశ్రామిక ప్రాంతాలు ఏర్పడి ఈ ఏరియా పూర్తిగా ఈసీఐఎల్ అనే విధంగా రూపొంది హైదరాబాద్‌కు తలమానికంగా నిలిచిందన్నారు.

పిల్లల నుండి పెద్దవాళ్ల వరకు అందరూ ఎంతో దీక్షగా సినిమాను చూశారన్నారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చల్లా లీలావతి మాట్లాడుతూ ఈ ప్రదర్శన ఎంతో గొప్పగా ఉందని అటువంటి గొప్ప మహనీయుని అడుగుజాడలు మన ప్రాంతంలో నడయాడటం మనకెంతో గర్వకారణం అని చెప్పారు. గొడుగు ప్రవీణ మాట్లాడుతూ ఎస్ రావు ఏర్పరిచిన డీఏఈ స్కూల్లో తాను చదివానని అంతేకాకుండా తన బిడ్డ అదే స్కూల్లో చదవటం తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. శ్రీమన్నారాయణ, శోభ, విజయ, శ్రీనివాస్, ప్రవీణ్, పౌజియా, సిద్దులు, సుధాకర్ రెడ్డి, రెహమాన్, ఖయ్యూం, నరసింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తెగిపడిన చేతిని అతికించిన యశోద ఆస్పత్రి వైద్య బృందం



నవతెలంగాణ-మేడ్చల్

తెగిపడిన చేతిని నగరంలోని యశోద ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స చేసి అతికించినట్టు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. గురువారం మేడ్చల్ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ా వారు మాట్లాడుతూ రామ్ సేవక్ అనే 21 ఏండ్ల యువకుడు గత నెల సెప్టెంబర్ 24నాడు శామీర్ పేట మండలం తుర్కపల్లిలోని ఓ పరిశ్రమలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు చేతి మణికట్టు వద్ద పూర్తిగా తెగిపడిపోయిందన్నారు. కాగా ఆ యువకుడిని గంటలోపు సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారన్నారు. చేరిన వెంటనే వైద్యులు అత్యవసర సేవలు అందించి తెగిపడిన చేతును ప్లాస్టిక్ కవర్‌లో వేసి ఫ్రిజ్‌లో నిల్వ చేశారని తెలిపారు. ఆ తర్వాత వెంటనే అవసరమైన రక్త పరీక్షలు,ఎక్స్ రేలు తీసి తర్వాత రోగి కుటుంబ సభ్యుల అనుమతి తీసుకొని వైద్య బృందం ప్లాస్టిక్ అండ్ కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ జమ్ముల ఎస్.శ్రీనివాస్,ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ బ్రిజేష్ కిడియూర్,డాక్టర్ పి.ప్రకాశ్,అనస్థీషియా నిపుణులు డాక్టర్ ప్రతీక్,అత్యవసర వైద్యుడు డాక్టర్ అలీమ్,నర్సింగ్ సిబ్బంది జ్యోత్స్న,వరలక్ష్మి,జ్యోత్స్న అలీలతో కలసి రాత్రి 8గంటల నుండి 12గంటల పాటు శస్త్ర చికిత్స చేసి తెగిపడిన చేతిని విజయవంతంగా అతికించినట్టు తెలిపారు.ఈ శస్త్రచికిత్సలో 8సెం.మీల లోపలుగా ఎముకను చీరి,ప్లేటింగ్ చేసి,రెండు ధమనులు,రెండు ఉపరితల శిరాలు,రెండు లోతైన శిరాలు,రెండు నరాలు, 24వరకు కండరాలను వెండి పునర్ నిర్మించినట్లు చెప్పారు. రోగి సమయానుకూలంగా ఆస్పత్రికి చేరుకోవడం,మూడు గంటల్లో శస్త్రచికిత్స ప్రారంభించి 8గంటల్లో రక్తప్రసరణ పునరుద్ధరించడం వల్లే ఈ శస్త్రచికిత్స విజయవంతమైందని పేర్కొన్నారు. యశోదా ఆస్పత్రి వంటి పూర్తి స్థాయి వైద్యసౌకర్యాలు ఉన్న ప్రదేశాల్లో మాత్రమే ఇలాంటి శస్త్ర చికిత్స సాధ్యమవుతుందని వివరించారు.

సీపీఐ(ఎం) మల్కాజిగిరి మహాసభలను జయప్రదం చేయండి


- పార్టీ మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం కృపా సాగర్



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ నేరేడ్ మెట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో ఈ నెల 28న జరిగే సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల మూడవ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ మల్కాజిగిరి మండల కార్యదర్శి ఎం కృపాసాగర్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి చౌరస్తాలోని గాంధీ పార్క్ వద్దనున్న పార్టీ మల్కాజిగిరి మండల కార్యాలయంలో గురువారం పార్టీ ఎండల కమిటీ సభ్యులు మహాసభల వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృపా సాగర్ మాట్లాడుతూ మమాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, డీజీ నరసింహారావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి సత్యం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు కోమటి రవి లు పాల్గొననున్నారాని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందాయని, ప్రధానంగా నిరుద్యోగ సమస్య, పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని, గార్ల పెరుగుదల వల్ల నిరుపేద మధ్యతరగతి కుటుంబాల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, విద్యా వైద్యం కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం వల్ల, విద్యా వైద్య సదుపాయాలు పేదలకు అందని ద్రాక్షలకు తయారైందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడి, ఉపాధి ఉద్యోగ అవకాశాలు దెబ్బతిన్నాయని అన్నారు. ఇలాంటి సమస్యలపై అనేక రకాలుగా ఉద్యమాలు చేస్తూ, అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి పార్టీ ద్వారా తీసుకెళ్తూనే, భవిష్యత్తులో ఉద్యమాలను మరింత పెద్ద ఎత్తున నిర్వహించడానికి, సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకోవడం కోసం ఈ మహాసభలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు గుంటి లక్ష్మణ్, కొండల్, విజయ్ కుమార్, సూర్య కుమార్, ప్రదీప్ దాస్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి : ప్రవీణ్ కుమార్ గుప్తా



నవతెలంగాణ-శామీర్‌పేట

అందరి సహకారంతో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కి కృషి చేస్తానని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన ఉపాధ్యక్షుడు గూడాల ప్రవీణ్ గుప్తా అన్నారు. గురువారం ఆయన నవ తెలంగాణ తో మాట్లాడారు...ఈ నెల 20న కిసరలోని ఓ ఫంక్షన్ హాల్లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడుగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని గూడాల ప్రవీణ్ కుమార్ గుప్తా తెలిపారు. నాపై నమ్మకంతో ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు నూతన అధ్యక్షుడు రమేష్ గుప్తా కు తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపడుతామని అదేవిధంగా పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.




రానున్న దీపావళి, ఆల్ సోల్స్ డే సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో లక్ష్మీనగర్ కాలనీ హిందూ, క్రైస్తవ స్మశానవాటికలలో మున్సిపల్ సిబ్బంది సహాయంతో స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ శుభ్రం చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ కుటుంబ సభ్యులందరూ వారి పూర్వీకులను స్మరించు కుంటూ కుటుంబ సభ్యులను సమాధి చేసిన ప్రదేశంలో దీపాలు వెలిగించి పూలతో సమాధులను అలంకరిస్తారని, పండుగ రోజు కుటుంబ సభ్యులంతా సాయంత్రం అక్కడే గడుపుతారని అన్నారు. అదే విధంగా క్రైస్తవ సోదరులు కూడా వారి కుటుంబంలో చనిపోయిన వారి గౌరవార్థం, జ్ఞాపకార్థం వారిని స్మరించుకుంటు ఆల్ సోల్స్ డేని జరుపుకుంటారని కావున స్మశాన వాటికలు శుభ్రం చేయిస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సిబ్బందితోపాటు జవాన్ యాదగిరి, ఎస్ఎస్‌సీ గోవర్ధన్ రెడ్డి, వెంకట చారి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కాప్రా

నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఆర్యాస్ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డా.ఏ.ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి , బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



రైతుల సమస్యలు తెలుసుకున్న మాజీ ఎంపీపీ



నవతెలంగాణ - ఘట్కేసర్ రూరల్

ఘట్కేసర్ మండలం ఎదులాబాద్,మాదారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గురువారం కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంట కొనుగోళ్ల విషయంలో జరుగుతున్న అలసత్వంపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులుగా జి.కృష్ణ



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధన సమితి, సీపీఐ పార్టీ (అనుబంధం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా 3వ జిల్లా మహాసభ నీలం రాజశేఖర్ రెడ్డి భవన్, సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బీసీ హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా సర్వసభ్య సమావేశానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఇన్‌చార్జి, ముఖ్య అతిథిగా ఎస్.బాలమల్లేష్ హాజరైయ్యారు. ఈ మేరకు వారి ఆధ్వర్యంలో.. జరిగిన 3వ జిల్లా మహాసభలో మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులుగా జి.కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో పలువురు స్థానిక నాయకులు అభినందనలు తెలిపారు.

26న మేడ్చల్ ప్రభుత్వ ఐటీఐలో జాబ్ మేళా

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి ఎం.రాధిక

నవతెలంగాన-సిటీబ్యూరో

జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 11 గం॥ నుంచి మధ్యాహ్నం 2 వరకు జిల్లాలోని మేడ్చల్ సెషన్ కోర్ట్ ప్రక్కన ఉన్న మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ఆ శాఖ జిల్లా అధికారిణి ఎం.రాధిక తెలిపారు. ఈ జాబ్ మేళాలో, స్టాఫింగ్ ట్రైటాన్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపనీ లో (మల్టీపుల్ జాబ్ రోల్స్) కంపెనీ పనులలో వివిధ రకాల సామర్థ్యం పై ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. అభ్యర్థులు ఎస్.ఎస్.సి, ఐ.టీ.ఐ, ఇంటర్, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. వేతనం సామర్థ్యం పై ఆధారపడి ఉంటుందన్నారు. అర్హత, ఆసక్తి గల యువతి యువకులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎన్‌ఐసి. జీవోవి.ఇన్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకొని ఇంటర్వ్యూకు హాజర్ కావాల్సి ఉంటుంది. అదనపు సమాచారం కోసం 9866465024, 7386809422 నెంబర్లను సంప్రదించవచ్చని ఆమె పేర్కొన్నారు.

మెట్రో స్టేషన్ అడ్డాగా వ్యభిచారం..

- 31 మంది మహిళలు, నలుగురు ట్రాన్స్ జెండర్స్ అరెస్టు
- లా అండ్ ఆర్డర్ పోలీసులు, యంటి హ్యూమన్ ట్రాఫికింగ్, షీ టీమ్స్ మొత్తం 49 మంది పోలీసులు నాలుగు బృందాలుగా ఆకస్మిక దాడులు





నవతెలంగాణ- కూకట్‌పల్లి

వీధి వ్యభిచారం నిరోధించడంపై పోలీసులు దృష్టి సారించారు. సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి ఆదేశాల మేరకు.. బాలానగర్ జోన్ డీసీపీ కె.సురేష్ కుమార్ పర్యవేక్షణలో.. కూకట్‌పల్లి డివిజన్ ఏసీపీ, కె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో.. కూకట్‌పల్లి ఇన్‌స్పెక్టర్ ముత్తు, కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (ఏహెచ్‌టీయూ), షీ టీమ్స్, లా ఆండ్ ఆర్డర్ పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస రావు పత్రిక ప్రకటన విడుదల చేసి వివరాలు వెల్లడించారు.

కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి వీధి వ్యభిచారాన్ని నిరోధించడంలో భాగంగా.. కూకట్‌పల్లి భాగ్యనగర్ కాలని బస్టాప్ వద్ద, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ పరిధిలో మొత్తం 49 మంది పోలీసులు, నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడ్డాయి. ఈ బృందాల్లో స్వయంగా ఏసీపీ, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, ఏడుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు, 36 మంది పోలీస్ కానిస్టేబుళ్ల, మొత్తం 49 మంది సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఆపరేషన్ ఫలితంగా.. వీధి వ్యభిచారంలో 31 మంది మహిళలతో పాటు.. నలుగురు లింగమార్పిడి వ్యక్తులు పట్టుబడ్డారని పేర్కొన్నారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నాలుగు కేసులు, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు అనైతిక ట్రాఫిక్ (నివారణ) చట్టం, 1956 కింద కేసు నమోదు చేయడం జరిగింది.

పట్టుబడిన వ్యక్తులను కూకట్‌పల్లి మండలం తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేసి, సత్ప్రవర్తన అలవర్చుకునేలా బైండ్-ఓవర్ ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత.. వారు బీఎన్ఎస్ఎస్ చట్టంలోని సెక్షన్ 35 కింద జారీ చేయబడిన నోటీసులతో విడుదల చేయబడతారని తెలిపారు. ఈ నెల ప్రారంభంలో, అదే ప్రత్యేక బృందాలతో ఇలాంటి ఆపరేషన్ నిర్వహించినట్టు చెప్పారు.. ఆ ఆపరేషన్‌లో 22 మంది పట్టుబడ్డారన్నారు. కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో నాలుగు కేసులు, కేపీహెచ్ బీ పోలీస్‌స్టేషన్‌లో 2 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ వ్యక్తులు సత్ప్రవర్తన కోసం కూకట్‌పల్లి మండల రెవెన్యూ అధికారి, తరువాత బీఎన్ఎస్ఎస్ చట్టంలోని సెక్షన్ 35 కింద నోటీసులతో విడుదల చేయడం జరిగిందని అన్నారు.

అనుమానాస్పదంగా ఉంటే సమాచారమివ్వండి..

వ్యభిచార సంబంధిత కార్యకలాపాలపై కఠినం గా వ్యవహరించడం జరుగుతుందని ఏసీపీ శ్రీనివాస రావు అన్నారు. మా అధికార పరిధిలో ఏ విధమైన వ్యభిచార కార్యకలాపాలు ప్రోత్సహించబడదని.. అటువంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలను నివారించడా నికి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు ప్రజల దృష్టికి వస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ఆయన తెలిపారు. సురక్షితమైన అలాగే చట్టాన్ని గౌరవించే సంఘం ఉండాలనిఆయన తెలిపారు.

-కూకట్ పల్లి ఏసీపీ శ్రీనివాస రావు.

భాస్కరరావు సేవలు మరువలేనివి..





- సీపీఐ(ఎం) బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

నవతెలంగాణ-బాలానగర్

భాస్కరరావు సేవలు మరువలేనివని సీపీఐ(ఎం) బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పారిశ్రామిక ప్రాం తంలోని బాలానగర్ మండలంలోని శ్రీ శ్రీ నగర్ భాస్కర్ రావు భవనంలో భాస్కరరావుకు పలువురు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జి.వీరయ్య పాల్గొని భాస్కరరావు చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆర్.సాంబశివ రావు, సీపీఐ(ఎం) బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్‌లు మాట్లాడుతూ పార్టీ సభ్యుల కుటుంబాలతో క్యాడర్లకు సైదాంతికంగా మెల కువలు తెలిసేలా తయారు చేసిన మహనీయుడు భాస్కర్‌రావు అన్నారు. బాలానగర్ పారిశ్రా మిక ప్రాంతంలోని ప్రభుత్వ రంగ సంస్థలలో ట్రేడ్ యూనియన్ సీఐటీయూ ఏర్పడటానికి కీలమైన నాయ కులు భాస్కర్ రావు హెచ్ఎంటీ, హెచ్ఏఎల్, బీహెచ్ఈ ఎల్ఆర్ అండ్ డి, ప్రాగా టూల్స్ తదితర ప్రభుత్వ సంస్థలలో సీఐటీయూ యూనియన్ల ఏర్పాట్లు చేశారని తెలిపారు. పేదలు అణిచి వేయబడిన ప్రజలకు అండగా పోరాటం చేసిన వ్యక్తి 1978లో అమీర్ పేట నియోజ వర్గం నుంచి సీపీఐ(ఎం) పోటీ చేసి 1500 ఓట్ల తేడాతో ఓడిపోయారని.. సీఐటీయూ అనేక పరిశ్రమలలో అధ్యక్షులుగా గెలుపొందారని తెలిపారు.అదేవిధంగా ఎర్రగడ్డలోని మీటర్ ఫ్యాక్టరీ, బీహెచ్ఈఎల్ఆర్ అండ్ డిలో పి.జనార్దన్ రెడ్డిని వరుసగా ఓడించిన ఘనత కార్మిక నాయకుడు కామ్రేడ్ ఎన్వీ భాస్కర్ రావు కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండ ల కార్యదర్శి ఎం.శంకర్, సత్తయ్య, బాలానగర్ మండల కమిటీ సభ్యులు ఎ.విజయ, యాదగిరి పాల్గొన్నారు.

పరిశ్రమల్లో యూనియన్ ఏర్పాటు పై ఎన్వి భాస్కరరావు కృషి అమోఘం..

కేపీహెచ్‌బీ : భారీ పరిశ్రమలలో చిన్న మధ్యతర పరిశ్రమల్లో యూనియన్‌లో ఏర్పాటు చేయడానికి కార్మిక నాయకుడు ఎన్వి భాస్కరరావు కృషిఎంతో అమోఘమని సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్ అన్నారు. హైదరాబాద్ సీపీఐ(ఎం) మొట్టమొదటి ఉద్యమ నిర్మాత కార్మిక నాయకుడు ఎన్వి భాస్కరరావు 40వ వర్ధంతి సందర్భంగా.. సీపీఐ(ఎం) కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో.. గురువారం సమతా నగర్ హెచ్ఎంటి హిల్స్ వి.శివప్రసాద్ ఇంటి వద్ద ఎన్ వి.భాస్కర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమానికి ఆయన, మండల నాయకులు వి శివప్రసాద్, ధర్మారావు, యుగంధర్‌లు పాల్గొని మాట్లా డుతూ ఎన్ వి భాస్కర్ రావు హైదరాబాద్ నగరంలో పార్టీ నిర్మించడంలో కార్మిక రంగంలో కృషి చేయడంలో అగ్రభాగాన ఉండి పని చేశారన్నారు. కార్మిక కుటుంబాల తో పార్టీ సభ్యులకు కుటుంబాలతో మమేకమై నిరంతరం వాళ్లను అంటిపెట్టుకొని పరిచయాలను పెంచుకుంటూ.. వారికి రాజకీయ చైతన్యం కల్పిస్తూ ఎంతోమందిని పార్టీ సభ్యులుగా తయారు చేశారని అన్నారు. కార్మిక వాడలలో వెళ్లి కార్మికుల సమస్యలను అధ్యయనం చేసి వారికి అండదండగా ఉంటూ వారి పోరాటాలకు సంఘీభావం తెలిపారన్నారు. హైదరాబాద్ నగరంలో సీపీఐ(ఎం) పార్టీని విస్తరించడానికి సీఐటీయూ బలోపేతం చేయ డానికి ఆయన పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఆయన ఆశయాలను నేటితరం కార్మికులు యువతీ యువకులు పార్టీ సభ్యులు అందరం ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్‌లపై వర్క్ షాప్



నవతెలంగాణ-మేడ్చల్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఈసీఈ విభాగం డేటా పాయింట్ సౌజన్యంతో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్‌ల రూపకల్పనలపై వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా.. ఈ సందర్భంగా ఈసీఈ విభాగాధిపతి ప్రొ.డా పురుషోత్తమ ప్రసాద్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాలకు పిసిబిలు వెన్నెముక వంటిదన్నారు. స్మార్ట్‌ఫోన్ల నుంచి పారిశ్రామిక రంగాలలోని సంక్లిష్టమైన యంత్రాల వరకు, పిసిబిలు ఎలక్ట్రానిక్ భాగాలను కనెక్ట్ చేయడానికి అవసరమైన ఫ్రేమ్ వర్క్ను అందిస్తాయని తెలిపారు. అవి పరస్పర అనుసంధానానికి ఒక సాధనం మాత్రమే కాకుండాబీ ఎలక్ట్రానిక్ సిస్టమ్ల పనితీరు, విశ్వసనీయత, కాంపాక్ట్నెస్, అవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ రంగంలో ఎవరికైనా పిసిబిలను అర్థం చేసుకోవడం చాలా కీలకమని, సాంకేతికత అభివృద్ధి చెందుతున్నప్పుడు.. చిన్న, మరింత సమర్థవంతమైన శక్తివంతమైన పరికరాలకు గిరాకి పెరుగుతుందన్నారు. ఇక్కడే పిసిబి రూపకల్పనలు వాటి తయారీలు పురోగమిస్తాయని డేటా పాయింట్ ప్రతినిధి పిసిబిల ప్రాముఖ్యతను వివరించారు. ఈ పర్యశాప్‌లో విద్యార్థులు పిసిబిల రూపకల్పన, వాటి తయారీ విధానం అందుకు వినియోగించే లోహాల ఎంపిక, వాటి నాణ్యతను పరీక్షించడం వంటి ఎన్నో అంశాలను స్వయంగా నేర్చుకోగలిగారు. ఇలాంటి వర్కషాప్స్ మరిన్ని జరగాలని తద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను మరింత వృద్ధి చేసుకోగలరని కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్ లోకనాథం అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ప్రొ.పవిత్ర పాల్గొని ఓట్ ఆఫ్ థాంక్స్‌తో ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి జె. త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి , డైరెక్టర్ డా.ఏమోహన్ బాబు, ప్రిన్సిపాల్ డా. ఆర్. లోకనాథం,విభాగాధిపతి ప్రొ.డా.పురుషోత్తం ప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌లకు చెందిన దాదాపు 15 మంది కుటుంబాలకు చెందిన లబ్ధిదారులకు రూ.5లక్షల 90 వేల విలువైన, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను.. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ చేతుల మీదుగా.. లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, కూకట్‌పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, విద్యాకల్పన, సుజాత, నాగమణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి రమేష్‌కు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఆర్.లక్ష్మి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం టౌన్‌లో జరిగాయి. ఈ మహాసభల్లో కుత్బుల్లా పూర్ మండలం షాపూర్ నగర్‌లోని సంజయ్ గాంధీ నగర్ కు సంబంధించిన ఆర్ లక్ష్మీ ఐద్వా తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా తిరిగి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలోకి తీసుకున్న రాష్ట్ర కమిటీ నాయకత్వానికి, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న కాలంలో మహిళా సంఘం బలోపేతానికి కృషి చేస్తూ.. మహిళల సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై కొట్లాడి, మహిళా సమస్యలు పరిష్కారం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటాలు నిర్వహిస్తానని.. ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాల నిర్వహిస్తానని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై చిన్నారుల పై జరుగుతున్న దాడులకు అరాచకాలకు వ్యతిరేకంగా మహిళలందరూ ఉద్యమాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించాలని కోరారు. మహిళలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ధరలు తగ్గించి మహిళలకు ఉపాధి పెంచేందుకు ప్రభుత్వాలు పూనుకోవాలని, మహిళా శక్తికి తగిన విధంగా అవకాశాలు కల్పించే ఆర్థిక, సామాజిక విధానాలను రూపొందించాలని కోరారు. మహిళలు లేకుండా అభివృద్ధి లేదని, సమానత్వం, సాధికారత లేదని, అందుకు ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి భవిష్యత్‌లో సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

దుండిగల్ పీఎస్‌లో సీపీ అకస్మిక తనిఖీ



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం సైబరాబాద్ సి.పి.అవినాష్ మహంతి సందర్శించారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను తనిఖీచేశారు. పోలీస్ స్టేషన్‌లో ప్రాంగణంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా మొక్కలు నాటారు. అనంతరం అయన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా వారితో మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. శాంతి భద్రతల పట్ల పోలీసుల తీరు, వారి సేవలు పరిశీలించారు.అలాగే ఇటీవల బౌరంపేట్‌లోని సంఘటన కేసు పట్ల వివరిస్తూ.. ముఖ్యంగా అత్యాచారం సంఘటనల పట్ల ఉపేక్షించేదిలేదని బాధితులకు న్యాయం జరిగి నిందితుల పట్ల చట్టప్రకారం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కేసు ఫోక్స్ పరిధిలో వస్తుందని.. అందుకే వెంటనే అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లోమేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ సీఐ పి.సతీష్ ఎస్ఐలు శంకర్, రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలివ్వాలి..

- పీఏసీ చైర్మెన్, శేరిలింగం పల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం కూకట్ పల్లి జోన్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ని పీఏసీ చైర్మెన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ కలిశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి (పార్ట్), వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్‌లలో నెలకొన్న పలు సమస్యలు, పలు అభివృద్ధి పనుల పై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి (పార్ట్), వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌తో చర్చించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరి తగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. అభివృద్ధి పను లకు నిధులు మంజూరు చేయాలన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తాన న్నారు. పనులలో వేగం పెంచాలన్నారు. వర్షాకాలంలో దెబ్బ తిన్న రోడ్లను వెంటనే పునరుద్ధరించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. చెరువుల సుందరీ కరణ, పార్కులు, స్మశాన వాటికలను అభివృద్ధి చేపట్టి, రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదు అని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలన్నారు. ప్రగతి నగర్ నుంచి జేఎన్టీయూ వరకు ఫ్లై ఓవర్ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుందన్నారు. దీని పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించారు.

భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

భారత రాజ్యాంగాన్ని 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠ్యాంశంగా చేర్చాలని జరుగుతున్న నిత్య పూలమాల కార్యక్రమం గురువారనికి 70వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి దళిత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు తలారి చైతన్య, లక్ష్మణ్ చేతులమీదుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంచింటి అంజన్న పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తలారి చైతన్య, లక్ష్మణ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని అది పల్లె పల్లెకు నినాదంతో ప్రతి గుండె - గుండెకు చేరాలన్నారు. అది మహా ఉద్యమంగా మారి భారత రాజ్యాంగాన్ని పాఠ్యాంశంగా చేర్చాలని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారి డిమాండ్ చేశారు.

ఘనంగా గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు పిడికిటి గోపాల్ చౌదరి జన్మదిన వేడుకలు గురువారం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో.. ఎస్ఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డితో పాటు పలువురు నాయకులు అయనను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఫణీంద్ర, సీనియర్ నాయకులు మేకల మైకేల్, సంజీవరావు, మగ్దూం, బి బ్లాక్ అధ్యక్షరాలు రేష్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అన్నసమారాధన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో, గురువారం సందర్భంగా కార్పొరేటర్ హారతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం నాగేష్ గౌడ్, భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో.. నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమాన్ని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ప్రారంభించి.. భక్తులకు అన్న ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసుదేవరావు, కార్తిక్, వినీత్, భారత్ గౌడ్, నరసింహులు, నటరాజ్, నవీన్, ముకేశ్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డినగర్ ఏడీఈగా సతీష్ కుమార్ ఏఈగా సిహెచ్.రాములు బాధ్యతల స్వీకరణ





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

రంగారెడ్డినగర్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడీఈ (సహాయక డివిజనల్ ఇంజనీర్)గా సతీష్ కుమార్ సికింద్రాబాద్ సర్కిల్ కన్స్ట్రక్షన్ విభాగం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. అదేవిధంగా రంగారెడ్డినగర్ విద్యుత్ సబ్ స్టేషన్(ప్రాగ టూల్స్) సెక్షన్ ఏఈ.(సహాయక ఇంజనీర్)గా సిహెచ్. రాములు మెదక్ సర్కిల్, చేగుంట సెక్షన్ నుండి బదిలీపై ఇక్కడికి బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన అధికారుల తరహా తాము కూడా వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందిస్తూ అన్ని విధాలుగా అందుబాటులో ఉంటామని తెలిపారు. వినియోగదారులు కూడా తమకు, సిబ్బందికి అన్ని విధాలుగా సహకరించాలని సికింద్రాబాద్ 327 సర్కిల్ కార్యదర్శి, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ కోరారు.ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన అధికారులకు సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.

సూరారం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసులో తనిఖీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోమవారం ఉన్నతాధికారుల ఆకస్మిక తనిఖీల పర్వం కొనసాగింది. వక్ఫ్ బోర్డు భూములు ఉన్నాయని నేపంతో కుత్బుల్లాపూర్ లోని ఆగస్టు నెల నుంచి సర్వేనెంబరు 55 - 226 (171 సర్వే నంబర్లలో) రిజిస్ట్రేషన్ నిలిపివేశారు. దీంతో భూ లావాదేవీలు జరిగాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా.. ప్రభుత్వ ఆదాయానికి భారీ ఎత్తున గండి ఏర్పడింది. ఈ విషయమై రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డి ఐ జి మధుసూదన్ రెడ్డి , జిల్లా రిజిస్టర్ అశోక్ తో కలిసి సూరారంలోని కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వివరాలు సేకరిస్తున్నారు.

నవతెలంగాణ
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | అక్టోబర్ 25, 2024 | www.navatelangana.com

భారత నౌకాదళ మహిళా అధికారిగా ఎంపికైన నిచిత



నవతెలంగాణ-ఓయూ

ఓయూ పరిధిలోని సైఫాబాద్ సైన్స్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్ దండెబోయిన నిచిత భారత నౌకాదళ మహిళా అధికారిగా ఎంపికై అనేకమంది విద్యార్థినులకు ఆదర్శంగా నిలిచారు. సైఫాబాద్ కళాశాలలో ఎన్‌సీసీలో చేరి మూడు సంవత్సరాలు శిక్షణ తీసుకుని ఇటీవల జరిగిన భారత నౌకాదళ ఎస్‌ఎస్‌ఆర్ ఎంపిక పరీక్షలో నెగ్గి ఓయూ మహిళా శక్తి ని చాటారు.గర్ల్ క్యాడేట్స్ అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోవడం సహజం కానీ త్రివిధ దళాల్లో అధికారులుగా చేరడానికి ముందుకు రావడం గొప్ప సాహసోపేత నిర్ణయం. ఎన్‌సీసీ ద్వారా నేర్చుకున్న మానసిక సంసిద్ధత, శారీరక దారుఢ్యం, దేశం పట్ల అంకితభావం, క్రమశిక్షణ అనేవి ఈ ఎంపిక సంబంధించి మూల స్తంభాలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ పల్నాటి నరేష్, ప్రత్యేకంగా నిచితను అభినందించారు. వారు మాట్లాడుతూ ఉస్మానియా పరిధిలో చదివే విద్యార్థినీలు ఎన్‌సీసీలో చేరి రానున్న రోజుల్లో దేశ రక్షణలో ముందు వరుసలో ఉండడానికి తమ వంతుగా ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

'అమోయ్ కుమార్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరం'



నవతెలంగాణ-ఓయూ

ఈడీ పేరుతో బలహీన వర్గాలకు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవైనా బడుగు బలహీన వర్గాలకు చెందిన ఐఏఎస్,ఐపీఎస్ అధికారులపైనే ఆరోపణలు చేస్తూ టార్గెట్ చేస్తున్నాయని గురువారం ఒక ప్రకటన లో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ,ఈ పార్టీ అనే తేడా లేకుండా బీసీలనే వేధింపులకు గురి చేస్తున్నాయన్నారు. నీతి,నిజాయితి, నిబద్ధత గల సీనియర్ అధికారిపై ఆరోపణలకు గురిచేస్తూ ఈవిధంగా వేధిస్తు వారి మనో ధైర్యాన్ని దెబ్బ తీయడం భావ్యం కాదన్నారు. అంతేగాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పోస్టింగుల విషయంలో కూడా కుల వివక్ష కొనసాగుతున్నదని, వెనుకబడిన వర్గాల వారికి కేటాయింపుల్లో ప్రాధాన్యత లేని లూప్ లైన్ పోస్టుల్లో ఉంచుతున్నారన్నారు. కేవలం రెండు,మూడు కులాలకే ప్రాధాన్యతనిస్తూ మిగితా కులాలను చిన్న చూపు చూడడం సరికాదన్నారు. సామాజిక న్యాయం పాటించి బీసీలకు ప్రాధాన్యత గల పోస్టులు కేటాయించాలని లింగంగౌడ్ కోరారు.



ఆధునిక సాంకేతికతతోనే సుస్థిర అభివృద్ధి

- ఓయు వీసీ ప్రో.కుమార్

నవతెలంగాణ-ఓయూ

ఆధునిక సాంకేతికతతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా విద్యార్థులు, యువత ముందడుగు వేయాలని ఓయూ వీసీ ప్రో. కుమార్ మొలుగారం పిలుపునిచ్చారు. 79వ ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓయూలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ లైబ్రరీ "సుస్థిర అభివద్ధిలో యువత - డిజిటల్ మార్గాలు" అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమస్యలున్న చోటే సామర్థ్యం పెంచుకునే అవకాశం ఉంటుందని, యువత శక్తిమంతం అయ్యేందుకు, సవాళ్లను అధిగమించేందుకు, సమగ్ర పరిష్కారాల సాధనకు డిజిటల్ వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. లైబ్రరీని విజ్ఞాన దేవాలయంగా పోల్చిన ఆయన.. విజ్ఞాన దేవాలయాన్ని వినియోగించుకుని పరిశోధనలు,ఆవిష్కరణల ద్వారా విద్యార్థులు ఓయూకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఓయూ లైబ్రరీ యూఎన్, దాని కార్యకలాపాల గురించి జ్ఞానాన్ని వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఓయూ లైబ్రరీని డిజిటల్ లైబ్రరీగా ఆధునీకరించేందుకు అవసరమైన సమగ్ర ప్రతిపాదన సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంతకు ముందు ఓయూ లైబ్రరీలో కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో యూజీసీ డీన్ ప్రొ. జి. మల్లేశం కీలకో పన్యాసం చేశారు. విద్యార్థులు తమ కెరీర్‌ను తీర్చిదిద్దుకోవటానికి డిజిటల్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఆయా దేశాల్లో అందుబాటులో ఉన్న సాంకేతికత, డిజిటల్ సాధనాలు, వాటి ప్రయోజనాలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా వ్యవహరించిన లైబ్రేరియన్ డాక్టర్ అచల మునిగల్, సుస్థిర అభివద్ధిలో డిజిటల్ టెక్నాలజీ సామర్థ్యం - ఆవశ్యకతపై చర్చించారు. సదస్సుకు ప్రొఫెసర్ ఎస్ యాదగిరి, ప్రొఫెసర్ ఎ. చక్రవర్తి సమన్వయకర్తలుగా వ్యవహరించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమర్థుడా..? సామాజిక కూర్పా..?

ఓయూ రిజిస్ట్రార్ ఎవరు ?

- వర్సిటీలో జోరుగా చర్చ
- ఓయూలో సీనియర్స్ కరువు ?
- పరిపాలనా అనుభవం, దక్షతతో పాటుగా సానుకూలంగా ఉండేవారికే ఇవ్వాలని డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం వీసీగా ప్రో.ఎం. కుమార్ ఇటివలే పదవీ బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. దీనితో ప్రస్తుత వీసీకి పలువురు ప్రొపెసర్స్, ఉద్యోగులు ,విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు పనిలో పనిగా తమ తమ సమస్యలు, యూనివర్సిటీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఓయూ రిజిస్ట్రార్ ఎవరు ?

యూనివర్సిటీలో వీసీ తరువాత అంత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న పోస్ట్ రిజిస్ట్రార్. పరిపాలన పరమైన అనుభవం ,దక్షిత వర్సిటీ, యూజీసీ నియమనిబంధనలపై స్పష్టమైన అవగాహన, సర్వీస్ మ్యాటర్స్ అవగాహన కలిగి ఉండాల్సి ఉంది. ఓయూ ఉత్తర్వులు మొత్తం వారి పేరు మీదనే వెలువడతాయి. వారు తీసుకునే నిర్ణయలు, వర్సిటీ భవిష్యత్ ను నిర్దేశిస్థాయి. ఆర్థిక పరమైన క్రమశిక్షణ గాడిలో పెట్టాల్సిన బాధ్యత రిజిస్ట్రార్ భుజస్కంధాలపై ఉంటుంది. వర్సిటీ ఆస్తుల పరిరక్షణ, లీజులు, కేసులపై దూరదృష్టి కలిగి ఉండాలి. ప్రొఫెసర్స్, ఉద్యోగుల, విద్యార్థుల సమస్యల పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉంటు వారిని కన్విన్స్ చేయాల్సి వస్తుంది. సంస్కరణలు రూపొందించాలి. అమలు చేయాలన్న ఉబలాటం కన్నా ఉన్న బిజినెస్ రూల్స్ పట్ల అందరికి అవగాహనతో పాటుగా తాను అవగాహన కలిగి ఉండాల్సి ఉంటుంది. పరిపాలనా పదవుల్లోకి వచ్చే ఆచార్యులకు విద్యా పరమైన అంశాల పట్ల ఎమర పాటు లేకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించి దృష్టి పెట్టాల్సి ఉంటుంది. రిజిస్ట్రార్ ఒక అడ్మినిస్ట్రేటర్‌గా కాకుండా అకాడమీక్ అడ్మినిస్టేషన్‌గా ఉండాలి ఇలా ఉన్నప్పుడే సీనియర్ ప్రొఫెసర్స్ , విద్యార్థులు, ఉద్యోగులు, రిజిస్ట్రార్ పట్ల గౌరవం గా ఉంటూ వారి మాటలకు గౌరవిస్తారు. న్యాయ పరమైన అంశాలపై, ఆర్టీఐ ,లాంటి చిక్కులు సమీక్షించుకుంటు సర్దుకొని పోయే అవగాహన తో పాటుగా ఓపిక సహనం ప్రదర్శించాల్సి ఉంటుంది. ఇవ్వన్ని లేకపోతే ఓయూ కింది స్థాయి ఉద్యోగుల కింద కీలు బొమ్మగా మారే అవకాశం లేక పోలేదు. రిజిస్ట్రార్ ఆఫీస్ నిర్వహించుకునే తీరును బట్టే వర్సిటీ పాలన అంచనా వేయవచ్చు. రిజిస్ట్రార్ ఉత్తర ప్రత్యుత్తరాలు చేయడం, అవసరమైనప్పుడు ప్రభుత్వ ఉత్తర్వులు జీఓ రూపంలో తెచ్చుకోవడం, నిధులు సమికరించుకోవడం, మిగులు నిధులను సక్రమంగా నిర్వహణ ఇలాంటి అన్ని లక్షణాలు ఉన్న వారినే రిజిస్ట్రార్ గా నియమించాలని విద్యార్థులు కోరుకుంటున్నారు.

మాములుగా వీసీకి అత్యంత నమ్మకాస్తులను , ఒకే భావజాలం కలిగిన, వీసీ కి అనుకువగా ఉండే వారినే వారు రిజిస్ట్రార్ గా ఎంపిక చేసుకుంటున్నారు.ఒక రకంగా చెప్పాలంటే ఇది ఓయూకు, ఓయూ పరిపాలన కు గుండెకాయ లాంటి పోస్టు అనే చెప్పాలి.

సీనియర్లు కరువు..?

ప్రస్తుతం ఓయూ లోసీనియర్ ప్రొఫెసర్ల కొరత తీవ్రంగా ఉంది. కొంతమంది ప్రొఫెసర్స్ కు 2 నుంచి 4 పోస్టులు కొనసాగుతున్న దుస్థితి ఉంది. వాస్తవానికి రిజిస్ట్రార్ పదవీ లో సీనియర్ ప్రొఫెసర్లకు అవకాశం ఇస్తే కింది వారికి సర్ది చెప్పగల,ఒప్పించ,మెప్పించ గల శక్తి సామర్థ్యాలను కలిగి ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేసే చొరవతో పాటుగా లౌక్యం కలిగి ఉండాలి. కొన్ని కొన్ని సందర్భాల్లో వీసీ అందుబాటులో లేనప్పుడు ఈయనే ఇన్ చార్జి వీసీగా బాధ్యతలు స్వీకరిస్తారు. వీసీ అందుబాటులో లేనప్పుడు ఆయనే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.

సామాజిక కూర్పు..

ఇక సామాజిక కూర్పు పరంగా చూస్తే ప్రస్తుతం ఓయూ వీసీ ఎస్సీ (మాదిగ), సామాజిక వర్గానికి చెందిన వారు కాబట్టి రిజిస్ట్రార్ పదవి మాత్రం ఈ మారు ఎక్కువ శాతం ఓసీలకు ఎక్కువగా అవకాశం ఉండగా , ఎస్టీ , బీసీ ఈ వర్గాలకు కూడా నియమించినా ఆశ్చర్యం పోవాల్సిన అవసరం లేదు. అయినా ప్రస్తుతం ఓయూలో మాత్రం ఈ పదవీ ఈ మారు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికే వరిస్తుంది అన్న ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఒక వేళ రిజిస్ట్రార్ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి వరిస్తే ఓఎస్డీ పదవీ బీసీకి లేదా ఎస్టీ వర్గానికి చెందిన వారికి ఇవ్వాల్సి వస్తుంది

హాట్ కేకులు ఈ పోస్టులు

ఇక వీసీ , రిజిస్ట్రార్ తరువాత యూనివర్సిటీలో కంట్రోలర్ , అకాడమీక్ ఆడిట్ సెల్ డైరెక్టర్, యూజీసీ డీన్ , దూరవిద్య కేంద్ర డైరెక్టర్ లాంటివి ఆదరణ ఉన్న పోస్టులు. వీటికి పోటీ తీవ్రంగా ఉంటుంది.

ఒత్తిడికి తెస్తున్నారా..?

రిజిస్ట్రార్ పోస్టు కోసం పలువురు ఓయూ ప్రొఫెసర్స్ ఓయూ వీసీ ని కలిసి అవకాశం ఇవ్వాలని కోరినట్టు సమాచారం.? కొందరు రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు , బ్యూరో క్రటిక్స్‌తో లాబీయింగ్ చేస్తున్నట్టు వర్సిటీలో చర్చ సాగుతోంది.

భంగపడ్డ వారికి అవకాశం ఇస్తారా ?

ఇక ఈ మారు వివిధ యూనివర్సిటీ లకు వీసీ పదవులు ఆశించి భంగపడ్డ పలువురు ప్రొఫెసర్లకు రిజిస్ట్రార్ పోస్ట్ ఇస్తూ వారిని బ్యాలెన్స్ చేయడం కోసం సుముఖంగా ఉన్నవారికి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే రాష్ట్ర ప్రభుత్వ పెద్దలే రిజిస్ట్రార్ పేర్ల లను యూనివర్సిటీల వీసీ లకు సిఫార్స్ చేసినా ఆశ్చర్య పొన్నక్కలేదు..

న్యాయమూర్తి హెూదాలో కేసు విచారించిన సీపీ

- హాజరైన ఎమ్మెల్యే మొహమ్మద్ మాజీద్ హుస్సేయిన్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

అదనపు జిల్లా మెజిస్ట్రేట్ హెూదాలో నగర సీపీ సీవీ ఆనంద్ కేసులను విచారించారు. గురువారం బంజారా హిల్స్‌లోని 'టీజీఐసీసీసీ'లో న్యాయమూర్తి (ఎగ్జిక్యూటీవ్) హెూదాలో కార్యనిర్వాహక న్యాయస్థానాన్ని నిర్వహించారు. నాంపల్లి ఎంఐఎం ఎమ్మెల్యే మొహమ్మద్ మాజీద్ హుస్సేయిన్, కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ మధ్య నాంపల్లిలో ఆధిపత్యపోరు కొనసాగుతోంది. ఇదిలావుండగా ఎమ్మెల్యే మొహమ్మద్ మాజీద్ హుస్సేయిన్ ఈ నెల 7న హుమాయూన్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫిరోజ్‌గాంధీ నగరంలో సీసీ రోడ్డు పనులను తన అనుచరులతో కలిసి పరిశీలించారు. అదే సమయంలో కాంగ్రెస్ కంటెస్టెండ్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్ అదే సీసీ రోడ్డు పనులను పరిశీలించేందుకు తన అనుచరులతో కలిసి అక్కడికి వచ్చారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇరువర్గాలు తోపులాటలతో ఘర్షణ వాతావరణంతో స్థానికంగా భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న హుమాయూన్‌నగర్ పోలీసులు ఇరువర్గాల కార్యకర్తలను చెదరగొట్టారు. ఇరువర్గాలపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. కేసును తాత్కాలికంగా విచారించిన హుమాయూన్‌నగర్ ఎస్‌హెచ్‌వో ఇరువర్గాల మధ్య విభేదాలున్నాయని, ఎప్పుడేం జరుగుతుందోనని సీపీ సీవీ ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో సీపీ మెజిస్ట్రేట్ హెూదాలో కార్యనిర్వాహక న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసి ఇరువర్గాలను పిలిపించారు. అన్ని కోణాల్లో కేసును పరిశీలించిన సీపీ ఇరు వర్గాల వాదనలను విన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. రెచ్చగొట్టే ప్రసంగాలకు దూరంగా ఉండాలని ఆదేశించారు. కేసు తదుపరి విచారణను సీపీ వాయిదా వేశారు.



అత్యాధునిక సాంకేతికతతో 'కార్నివాల్ లిమౌసిన్''

- భారతీయ కస్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా ఆవిష్కరించిన కియా

నవతెలంగాణ - బంజారా హిల్స్

అత్యాధునిక సాంకేతికతతో "కార్నివాల్ లిమౌసిన్"ను' భారతీయ కస్టమర్ల అవసరాలకు తగ్గట్టుగా రూపొందించడం అద్భుతమని స్టార్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ నీలం రమణా రెడ్డి అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ షోరూమ్‌లో కియా సరికొత్త వాహనం కార్నివాల్ లిమౌసిన్‌ను కియా కారు జనరల్ మేనేజర్ సంతోష్ చంద్‌లో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేటి ఆటోమోటివ్ మార్కెట్‌లో ఆవిష్కరణ,నాణ్యత ప్రాముఖ్యతపై వివరించారు.భారతీయ కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఉన్నతమైన ఉత్పత్తులను అందించడానికి కియా లక్ష్యం ప్రతిధ్వనిస్తుందని తెలిపారు. కార్నివాల్ లిమౌసిన్ బ్రాండ్ శ్రేష్ఠతకు నిదర్శనమని ఆయన ప్రశంసించారు. కియా కారు జీఎం మాట్లాడుతూ.. కార్నివాల్ లిమోసిన్ కస్టమర్ అంచనాలను అధిగమించడానికి తమ అంకితభావాన్ని సూచిస్తుందన్నారు. తమ కస్టమర్ల అభివద్ధి చెందుతున్న డిమాండ్‌లతో ప్రతిధ్వనించే వినూత్న విలాసవంతమైన మొబిలిటీ సొల్యూషన్‌లను తీసుకురావడానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు. ఈ ప్రయోగంతో, తాము సౌకర్యాన్ని పునర్నిర్వచించడమే కాదు, రహదారిపై చిరస్మరణీయ అనుభవాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

హమాలి యూనియన్ ఆధ్వర్యంలో ఎన్‌వీ భాస్కర్ రావు వర్ధంతి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీనగర్ కాలనీలోని మార్బుల్ హమాలి యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎస్ వి భాస్కరరావు 40వ వర్ధంతిని స్థానిక సీఐటీయూ నాయకులతో కలిసి నిర్వహించారు. సీఐటీయూ సీనియర్ నాయకులు చంద్రశేఖర రావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ నగర మొదటి కార్యదర్శి సీఐటీయూ రాష్ట్ర నాయకులు ఎస్ వి భాస్కరరావు తన జీవితకాలం మొత్తం కార్మికుల హక్కుల కోసం పోరాడారని తెలిపారు. ఎస్‌వీ భాస్కర రావు లాయర్ వత్తి వదిలేసి కార్మికుల కోసం, కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసిన మొదటి తరం నాయకుల్లో ఒకరని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను చిన్నచూపు చూస్తూ యజమానుల కోసమే పని చేస్తున్నాయన్నారు. కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ మనందరం కలిసి పోరాటం చేసి, నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. హక్కుల కోసం పోరాటం చేయడమే భాస్కర్ రావుకు నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేశవులు, రాజు, లాలు, కుర్మయ్య, పాపారావు, జితిన్, వై యాదగిరి, పద్మారావు, ఆర్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూలో దిష్టిబొమ్మలు దహనం





నవతెలంగాణ-ఓయూ

సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కిషోర్ , భూపాల్ రెడ్డి, లింగయ్యల దిష్టిబొమ్మను గురు వారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎన్ఎస్‌యూఐ నాయకులు మెడ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన, సీఎం రేవంత్ రెడ్డిపై, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్న గాదరి కిషోర్ ,కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్యల తీరు సరికాదని హెచ్చరించారు. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి 2018 జులై 19 భూసేకరణకు అనుమతులు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ఆ సమయంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భూసేకరణకు పూర్తి సహకరించాడని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్ల పరిపాలనలో నల్లగొండ జిల్లాలోని ప్రాజెక్టులను పట్టించుకోకుండా జిల్లాను ఆగం చేసిందన్నారు. దొర కుటుంబానికి వత్తాసు పలికి తుంగతుర్తి నియోజకవర్గం ప్రజల రక్తాన్ని తాగి ఇసుక మాఫియా నడిపి, ఎంతోమంది దళిత, సామాజిక ఉద్యమకారుల మీద హత్యాయత్నం చేయించి, దాడులు చేయించిన నీచమైన చరిత్ర హీనుడివన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నల్లగొండ అభివద్ధిని చూసి ఓర్వలేక మాట్లాడుతున్న కంచర్ల భూపాల్ రెడ్డి నల్లగొండ అభివృద్ధిపై చర్చకు సిద్ధామా అని సవాల్ విసిరారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై అసత్య ప్రచారాలు చేస్తే నమ్మే స్థితిలో ప్రజలు లేరని గుర్తు చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారాలు చేసి, ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని చూస్తే జగదీశ్ రెడ్డితో సహ మీరందరు దానికి తగిన మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు. విద్యార్థి నాయకులు, వలిగొండ నరసింహ,కొమ్మనబోయిన సైదులు యాదవ్, పల్లపు చందు, నోముల శేష్, బోనాల నగేష్ విద్యార్థులు అభి, శంకర్, ప్రవీణ్, శివ శంకర్, దిలీప్ , మహేశ్, అశోక్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో

ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి వ్యతిరేకులు జగదీష్ రెడ్డి, కిషోర్ ,భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య అని ఓయూ కాంగ్రెస్ నేతలు అన్నారు. గురువారం ఓయూ లో కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో గాదరి కిషోర్ ,కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్యల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు, వలిగొండ నరసింహ, కొమ్మనబోయిన సైదులు యాదవ్, పల్లపు చందు,నోముల శేష్,బోనాల నగేష్ విద్యార్థులు అభి, శంకర్, ప్రవీణ్, శివ శంకర్, దిలీప్ , మహేశ్, అశోక్ పాల్గొన్నారు.

జార్జి, జంపాల స్ఫూర్తితో
ఫాసిజానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం



- శాస్త్రవేత్త, కవి గౌహర్ రజా
- ఘనంగా పి.డి.ఎస్.యూ. అర్థ శతాబ్దోత్సవ సభ

నవతెలంగాణ-ఓయూ

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఆవిర్భవించి 50 ఏండ్లు అవుతున్న సందర్భంగా గురువారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో అర్థ శతాబ్దోత్సవ సభను పీ.డీ.ఎస్.యు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కళాశాల నుంచి ఠాగూర్ ఆడిటోరియం వరకు సాంస్కృతిక కార్యక్రమాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంస్థ చిహ్నమైన బిగిపిడికిలి జెండాను మొదటి అధ్యక్షులు గురువారెడ్డి ఎగురవేశారు. ఈ సభకు ప్రధాన వక్తగా హాజరైన శాస్త్రవేత్త, కవి గౌహర్ రజా మాట్లాడుతూ. భారత దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నదన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో ఫాసిజం నాట్యం చేస్తున్నదని ,ఈ ఆలోచనల సంఘర్షణలు అనేకచోట్ల కనపడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేసిన దాడుల్లో భాగమే సీఏఏ అన్నారు. నియంతత్వంతో రైతు నల్ల చట్టాలు తెస్తే, రైతాంగమంతాఉద్యమించి మోడీ తల వంచారని గుర్తు చేశారు. అలాగే విప్లవ విద్యార్థులైన పి.డి.ఎస్.యూ వారు దేశంలోని విద్యార్థులను, ప్రజలను చైతన్య పరిచి బీజేపి అనుసరిస్తున్న ఫాసిస్టు విధానాలపై పోరాడేలా చేయాలని పిలుపునిచ్చారు. ప్రొ.హరగోపాల్, ప్రొ. లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేశ ప్రజలను విభజించి విద్వేష రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు.నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి పాఠ్యాంశాల్లోకి మత చాందస భావజాలాన్ని ఎక్కిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రయోగాలకు నిధులు కేటాయించకుండా దేవుళ్లకూ, గుళ్లకూ ఇస్తూ, దేశాన్ని వెనక్కి తీసుకెళుతున్నారని, విద్యనూ, విద్యాలయాలనూ కేంద్రీకత, కాశాయికరణ దిశగా నడిపించడానికి సిలబస్‌ను అబద్ధాలతో నింపుతున్నారని, యూనివర్సిటీల్లో ఏబీవీపీ భావజాలం ఉన్న వారిని ఛాన్సలర్స్ గా నియమిస్తూ తమ ఉనికిని పెంచుకుంటున్నారని తెలిపారు. ప్రగతిశీల శక్తులు ఏకమై సమాజాన్ని విడదీస్తున్న మతతత్వ శక్తులను ఎండగట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రదీప్, ఓయూ ప్రొఫెసర్ కాసిం, ఎస్.వెంకటేశ్వర రావు పి.ప్రసాద్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎం.శ్రీనివాస్, డాక్టర్ ఈ ఉపేందర్, గోపికష్ణ, డాక్టర్ దుబ్బ రంజిత్, అనురాధ, తెలంగాణ,ఏపీ రాష్ట్రాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, మధు, భూషణం, రాజశేఖర్, శ్రీకాంత్, నాగరాజు, భాస్కర్,వినోద్ కుమార్ , వివిధ రాష్ట్రాల విద్యార్థి నాయకులు అమన్ దీప్ సింగ్, రోహిత్ సోలంకి తదితరులు ప్రసంగించారు.



మాదిగ విద్యార్థుల సదస్సుకు తరలిన ఓయూ విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర యూనివర్సిటీల మాదిగ విద్యార్థుల సదస్సుకు ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పల్లెర్ల సుధాకర్ మాదిగ , ఓయూ ప్రెసిడెంట్ మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ బృందం ఓయూ నుంచి బయలు దేరింది. ఈ కార్యక్రమానికి యూజీసీ డీన్ ప్రొ. గడ్డం మల్లేశం, ఆంగ్ల విభాగం ప్రొ. కొండ నాగేశ్వర్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఊపి బస్సును ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ అతి త్వరగా జరగాలని ఆకాంక్షించారు. విశిష్ట అతిథిగా వచ్చిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తక్షణమే వర్గీకరణ చేస్తానని చెప్పిన మాట కట్టుబడి ఉండాలని, కమిషన్లు కమిటీలతో కాలయాపన చేయకుండా విద్యా ఉద్యోగ రంగాలలో తక్షణమే రిజర్వేషన్ వర్గీకరణ విద్యా ఉద్యోగ రంగాలలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేయూకు బయలుదేరిన వారిలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చెడిపల్లి రఘువరన్ మాదిగ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జనపాల మహేష్ మాదిగ, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిత్య మాదిగ, యూనివర్సిటీ అధ్యక్షుడు మంద రాజు మాదిగ, రాష్ట్ర నాయకులు ఎడెల్లి అజయ్ మాదిగ , పరశురాం మాదిగ, మంద అనిల్ మాదిగ తదితరులు ఉన్నారు.

చెరువులను తలపిస్తున్న మహమ్మద్‌గుడా : మేకల సారంగపాణి

నవతెలంగాణ-ఓయూ



సీతాఫల్ మండి డివిజన్ మహమ్మద్‌గుడాలో అస్తవస్తమైన డ్రయినేజీ వ్యవస్థతో వరదలై పారుతున్న మురుగునీరు చెరువులను తలపిస్తున్నాయని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి అన్నారు. సంబంధిత ఎమ్మెల్యే గాని అధికారులు కానీ పట్టించుకునే నాథుడే లేడన్నారు. అధికారులకు ఫోన్ చేస్తే కాలయాపన చేస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడం లేదని తెలిపారు. మురికి నీరు మంచినీటి పైపులైన్లలో కలవడం వల్ల అనేకమంది అనారోగ్య పాలవుతున్నారని మండిపడ్డారు. వాటర్ వర్క్స్ ఎండీకి ఫోన్ చేసి సమస్య చెప్పడం వల్ల అధికారులు వచ్చారని, సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించామని చెప్పారు. తాత్కాలికంగా సమస్యను పరిష్కరించకుండా పూర్తిస్థాయిలో డ్రయినేజీ వ్యవస్థను మెరుగుపరచాలని మేకల సారంగపాణి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు దేవుడు కుమార్, ఈఎల్ ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

టపాసుల దుకాణం ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

- ఎల్‌బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్



నవతెలంగాణ-హయత్‌నగర్

తాత్కాలిక టపాసుల దుకాణం ఏర్పాటు కోసం నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు పొందాలని ఎల్‌బీనగర్ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్ సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా టాపాకుల దుకాణం వ్యాపారం నిర్వహించే వారు అవసరమైన పత్రాలతో ఆఫ్ లైన్ లో తాత్కాలిక అనుమతి కోసం ఈనెల 26న చివరి తేదీ వరకు దరఖాస్తు చేసుకోవలన్నారు.

'సంస్కృత ఆంధ్ర భాషా సాహిత్యాలలో ఉద్దండుడు శేషేంద్ర '

నవతెలంగాణ-కల్చరల్



శేషేంద్ర శర్మ సంస్కృత ఆంధ్ర భాషా సాహిత్యాలలో ఉద్దండ పండితులు అని తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి గౌరీ శంకర్ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా మహా కవి గుంటూరు శేషేంద్ర శర్మ యాది లో పేరిట సంస్మరణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య గౌరీ శంకర్ మాట్లాడుతూ శేషేంద్ర కవిత్యం గ్రాంధికం అనిపించినప్పటికీ అయన ప్రగతి శీల సామ్య వాద శీలి అని చెప్పారు ఇందుకు ఉదాహరణ రక్త రేఖ, మండే సూర్యుడు నా దేశం నా ప్రజలు సుదీర్ఘ కవితా కావ్యాలు అని వివరించారు. శేషేంద్ర ఎవరికీ తలవంచనీ కవి అయన కు బిరుదులు పురస్కారాలు అందుకే దక్కలేదేమో అన్నారు. సముద్రం వొకరి కాళ్ల ముందు నిలబడి మొరగదు అనే కవిత శేషేంద్ర వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో కళాభిమాని వి వెంకట రావు గాన సభ సంయుక్త కార్యదర్శి చక్ర పాణి పాల్గొన్నారు

సాగునీటి ప్రాజెక్టుల గేట్లను ఎప్పటికపుడు గమనించాలి



- నిర్వహణ లేకపోతే డ్యామ్‌లో నీళ్లు ఉండగానే గేట్లు కొట్టుకుపోయే ప్రమాదం
- ఇఎస్‌సీఐ వర్క్ షాప్‌లో ప్రముఖ ఇంజినీర్ కన్నయ్య నాయుడు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సాగునీటి ప్రాజెక్టుల గేట్లను ఎప్పటికప్పుడు గమనించాలని ప్రముఖ ఇంజినీర్ కన్నయ్య నాయుడు తెలిపారు. గురువారం గచ్చిబౌలీలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా గురువారం ఏర్పాటు చేసిన "సాగునీటి ప్రాజెక్టుల గేట్లు ఫెయిల్యూర్ అయినపుడు తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై" నిర్వహించిన వర్క్ షాప్‌లో కన్నయ్య నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడారు. సాగునీటి ద్వారా పంటలను పండించడానికి, బీడు పడిన నేలలను సస్యశ్యామలం చేయడానికి నీటిపారుదల ప్రాజెక్టులు సహాయపడుతాయని అభిప్రాయపడ్డారు. ఈ ఆశయంతో భారతదేశంలో నిర్మించిన అనేక భారీ సాగునీటి ప్రాజెక్టులతో పాటుగా మధ్యతరహా, చిన్న తరహా ప్రాజెక్టులతో కోట్లాది ఎకరాల భూములు సస్యశ్యామలం అవుతున్నా ఆనకట్ట ఎత్తు కంటే నీటి స్థాయి పెరిగినప్పుడు వరదలు సంభవిస్తాయన్నారు. ఇలాంటి ప్రమాదాలను ఎదుర్కోవడానికి ప్రతి డ్యామ్‌కు స్పిల్‌వే గేట్లను బిగించడం జరుగుతుందన్నారు. నీటి మట్టాలను నియంత్రించడంలో ఈ గేట్లు ఉపయోగపడతాయని సుప్రసిద్ధ రిటైర్డ్ ఇంజినీర్, పలు ఇంజినీరింగ్ సంబంధిత సంస్థలకు సాంకేతిక సలహాదారుడుగా వున్న నాగినేని కన్నయ్యనాయుడు అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఇంజనీరింగ్ అధికారుల సందేహాలు తీర్చారు. గేట్లకు ఎప్పటికపుడు మరమ్మత్తులు అవసరమని, భారీవర్షాలతో వరదలు వచ్చినపుడు, గేట్లు ఒక్కసారిగా తెరుచుకోవాలంటే కొన్నిసార్లు తెరుచుకోవన్నారు. మరికొన్ని సార్లు వరదలకు గేట్లు కొట్టుకుపోవడం జరుగుతుంటుందని, ఇటీవల తుంగభద్ర గేటు కొట్టుకుపోవడం అందరినీ ఆందోళనకు గురిచేసిందన్నారు. డ్యామ్‌లో నీళ్ల ఉండగానే కొట్టుకుపోయిన గేట్ స్థానంలో మరొక నూతన గేట్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇంజినీరింగ్ పరిజ్ఞానాన్ని ఉపయో గిస్తే నష్టాలను అధిగమించవచ్చని అన్నారు. గేట్లు ఫెయిల్యూర్ అయిన సమయంలో తీసుకోవాల్సిన సాంకేతిక జాగ్రత్తలపై కన్నయ్య నాయుడు పలువురు ఇంజినీరింగ్ అధికారులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో తమిళనాడులోని కావేరి ప్రాజెక్టు ఇంజినీరింగ్ అధికారులు, తిరువనంతపురం చీఫ్ ఇంజినీరింగ్ అధికారులు, కర్ణాటక, చండీగఢ్‌ల కు చెందిన వివిధ నీటి పారుదల శాఖకు చెందిన ఇంజనీరిం గ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు, వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్ అధికారులు డాక్టర్ ఆదినారాయణ నరేష్, కవిత తదితరులు కన్నయ్య నాయుడును ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.



సొంత కూతురిని వ్యభిచార రొంపిలోకి..!

- నిందితురాలికి యావజ్జీవ కారాగారా శిక్ష



నిందితురాలు సంధ్య

నవతెలంగాణ-హయత్‌నగర్

ఖమ్మం పట్టణంలోని సభ్య సమాజం తలదించుకునే విధంగా సొంత కూతురిని వ్యభిచారంలోకి దింపింది ఓ కన్నతల్లి. ఈ మేరకు పొక్సో కేసులో నిందితురాలికి జీవిత ఖైదు విధించినట్టు హాయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు..పూర్తి వివరాల్లోకెళ్తే.. ఖమ్మం పట్టణం పాత బస్టాండ్ సమీపంలో నివాసం ఉండే సంధ్య అనే మహిళ ఏ2 మూడేండ్ల క్రితం తన 14 ఏండ్ల కూతురిని కుక్కల ఆశ ఏ1కు అమ్మింది. వీళ్ళు కొన్ని సంవత్సరాలు నుండి వేశ్య వృత్తిలో కొనసాగుతుంటే అక్కడ ఉండే వ్యక్తులు 2022లో హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యా దు చేశారు. విచారణ అధికారులు వెంకటేశ్వర్లు, పురుషోత్తం కోర్టులో ఉపయోగపత్రం దాఖలు చేశారు. కేసును పూర్తిగా పరిశీలించిన టువంటి న్యాయమూర్తి 9వ అడిషనల్ డిస్టిక్ అండ్ స్టేషన్స్ జడ్జి హరిశ..బోడిగడ్డ సంధ్యకు యావజ్జీవా కారాగారా శిక్ష విధించారు. అలాగే 2, 96, 000/- జరిమానా విధించారు. బాధితురాలికి 12 లక్షల రూపా యలు నష్టపరిహారం కింద చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. ఏ1 నిందితు రాలి పరారీలో ఉందని తెలిసింది. కార్యక్రమంలో విచారణ అధికారులు వెంకటేశ్వర్లు, పురుషోత్తం, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కోమలత నరేష్ కుమార్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ప్రవీణ్ సతీష్ పాల్గొన్నారు.

కాలం అభ్యుదయ పథం వైపు అడుగులు వేస్తోంది

- తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య నిత్యానంద రావు



నవతెలంగాణ-కల్చరల్

గత కాలం లో వున్న వివక్షత నేడు అంతగా లేదనీ అట్టి బాధలను ఆ కాలం లో అనుభవిస్తో తన సాహిత్య ప్రతిభతో పద్మభూషణ్ స్థాయికి బోయి భీమన్న ఎదిగారని తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య నిత్యానంద రావు అన్నారు. నేడు కాలం అంతరాలను అధిగమిస్తూ అభ్యుదయ పథం వైపు అడుగులు వేస్తోందనీ ఈ పరిణామం అందరూ స్వాగతించాలని చెప్పారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై భీమన్న సాహితీ నిధి కళా పీఠం సాంస్కృతిక సంస్థ నిర్వ హణ లో మహా కవి పద్మ భూషణ్ బోయి భీమన్న జయంతి సందర్భంగా ప్రఖ్యాత సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశంకు భీమన్న పురస్కార ప్రదానం సభ జరిగింది ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య నిత్యానంద రావు పురస్కారం బహుకరించి మాట్లాడారు. భీమన్న సాహిత్య ప్రక్రియలు అన్నీ సృజించారనీ తొలి నాళ్లలో పాత్రికేయ వృత్తిలో కూడా ఉన్నారని గుర్తు చేశారు ప్రసార మాధ్యమంలో శిఖర సమానులు వోలేటిపార్వతీశం , గాళ సంపన్నులు అని ప్రశంసించారు అధ్యక్షత వహించిన తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి గౌరీ శంకర్ మాట్లాడుతూ తొలి తరం దళిత సాహితీ ఉద్యమం లో జాషువా, కుసుమ ధర్మన్న తో సమం గా రచనలు చేసిన వారు భీమన్న అని చెప్పారు అయన రాసిన పాలేరు నాటకం నాడు సంచలనం అని వివ రించారు. పురస్కారం ను పరిచయం చేసిన ట్రస్ట్ స్థాపకురాలు హైమవతి భీమన్న గత 18 ఏండ్లుగా పురస్కారం ప్రముఖ సాహితీవేత్త లకు అందిస్తున్నామని పాతిక వేల నగదు ప్రశంసా పత్రాన్ని జ్ఞాపిక ను బహుకరిస్తున్నమని తెలిపారు .రచయిత్రి గురజాడ శోభా పేరిందేవి ప్రశంస పత్రం చదివారు. కళా భిమని సుంకర సత్యనారాయణ పాల్గొన్న సభలో సురేందర్ స్వాగతం పలికారు తొలుత పేరిణి సందీప్ శిష్య బృందం పేరిణి తాండవం ముగ్ధులను చేశారు

'సినీ పాటకు సాహిత్య గౌరవం తెచ్చిన కవి మైలవరపు గోపి'

నవతెలంగాణ-కల్చరల్



గాంధీ పుట్టిన దేశం రఘురాముడు ఏలిన రాజ్యం, పజలకు శాంతీ సౌఖ్యం కల్గించిన దేశమే దేశం.... ఇటువంటి ఉన్నత విలువలు కల గీతాలు రాసి సినీ పాటకు సాహిత్య గౌరవం కల్పించిన వారు మైలవరపు గోపి అని ఏపీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ నివాళులు అర్పించారు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వంశీ ఇంటర్నేషనల్, ప్రముఖ గాయని శారద అకునూరి(అమెరికా) సంయుక్తంగా అలనాటి గీత రచయిత మైలవరపు గోపి కి స్వర నీరాజనం గా మనసా కవ్వించకే శీర్షిక న శారద సహ గాయకులు రమణ,రాము వేణు శ్రీరంగం రామా రావు లతో కలసి పలు పాటలు హృద్యంగా ఆలపించారు . అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బుధ ప్రసాద్ శారద ను సత్కరించి మాట్లాడారు ఎందరో సాహిత్య కారుల చరిత్ర లభిస్తున్నా మరుగున పడ్డ గొప్ప గీత కర్త గోపి అన్నారు. ఆయన పాటలు వినిపిస్తూ ఉన్నా గోపి రాశారని తెలియదన్నారు. తెలుగు సినీ పాట కు అంతర్జాతీయ స్థాయి గౌరవం కూడా చంద్ర బోస్ వల్ల దక్కిందని గుర్తు చేశారు. ఘంటసాల వల్ల నాటి పద్యాలు పాటలు సంగీత సాహిత్య సమ్మేళనం గా వెలుగు లీనాయని చెప్పారు. స్వాగతం పలికిన వంశీ రామరాజు 53 ఏండ్ల క్రితం స్థాపించిన వంశీ సంస్థ సినీ పరిశ్రమ కు ప్రజకు వారధి గా నిలిచింది అన్నారు అమెరికా లో నివసిస్తున్న శారద గీత రచయిత మైలవరపు గోపి సినీ గీతాల తెలుసుకొనీ కార్యక్రమం నిర్వహించటం విశేషం అన్నారు. వేదిక పై నృత్య దర్శకులు సుచిత్ర చంద్ర బోస్ అనంత మల్ల వరపు , మైలవరపు గోపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

మహిళా హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

నవతెలంగాణ- అబ్దుల్లాపూర్ మెట్

గుర్తుతెలియని మహిళా హత్య కేసులోఓ వ్యక్తికీ జీవిత ఖైదు, రూ. 10వేల జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీష తీర్పును గురువారం వెల్లడించారు.కేసు వివరాలు అబ్దుల్లాపూర్ మెట్ మండలం పెద్దంబర్ పేట ఓఆర్ఆర్ ప్రక్కన గండి చెరువు గ్రామానికి వెళ్లే మార్గం లో నీటి సంపులో మహిళా శవం పడి ఉందంటూ చెట్లకు ట్యాంకర్ ద్వారా నీటిని సప్లై చేసే డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ అధికారి వీ. స్వామి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. నిందితుడు సూర్యాపేట జిల్లా, మట్టంపల్లి మండలం, చౌటు పల్లి కి చెందిన షేక్ బడే మియా అలియాస్ రఫీక్‌గా గుర్తించి అరెస్టు చేసి సాక్షాలను సేకరించి జ్యు డిషియల్ కష్టడికి తరలించారు. దర్యాప్తు పూర్తి అయినా తర్వాత చార్జ్ షీట్ దాఖలు చేశారు. నిందితునికి రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి హరీష తీర్పు వెల్లడించారు. నిందితుని పై నల్లగొండ జిల్లా, చింతపల్లి పోలీసు స్టేషన్‌లో హత్య నేరం కేసులు ఉన్నాయి. హత్యకు గురైన మహిళ వివరాలు తెలియరాలేదు. విచారణ అధికారి సీ ఐ. స్వామి, అదనపు పీపీలు డి.రఘు, శోభారాణి లు,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీశైలం,సమన్లు సైదులు పాల్గొన్నారు. దోషికి శిక్ష పడే విధంగా కృషి చేసినందుకు పోలీస్ అధికారులకు రాచకొండ సీపీ, డీసీపీ, ఏసీపీ అభినందించినట్లు అబ్దుల్లాపూర్‌మెట్ సీ ఐ అంజిరెడ్డి తెలిపారు.

CHANGE OF NAME

I, **Pandu Goud Kotha S/o. Chandraiah Kotha,** aged about 75 years, Occupation Business, R/o. H.No.3-2, Boduppal Muncipal Corporation, Medipally Mandal, Medchal Dist. 500092,
I submit that, as per my Passport (K0664488) my name is mentioned as **Kotha Pandu,** and as per my Aadhaar Card (5744 8599 6191) and Pan Card (AOZPK2925F)
I submit that I have change of Name from **Kotha Pandu To Pandu Goud Kotha** is one and same person's name only who is myself.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE: R.R.DISTRICT AT: AMANGAL
O.S.No.237 of 2023

Between:
Smt.Shareefa Noor & others ...Plaintiffs
And
Mohammed Basheeruddin & another ...Defendants
To
1.Mohammed Basheeruddin S/o.late Mohammed Yousufuddin, aged 59yrs Occ: Business R/o.H.No.2-2-647/80/1/A C.E. Colony, Bagh Amberpet Hyd
Take notice that, the plaintiffs filed the above suit seeking perpetual injunction in respect of the plots bearing No.49, 50 and 55/B, in Sy. No.63/AA, admeasuring 500 Sq. Yards which is equivalent to 420 Sq.Mtrs., situated in "BISMILLAH COLONY PHASE-I" at Govindai pally karkalpahad Village, Amangal Mandal, R.R.District and bounded by: East: Plot No.51 & 54, West: Plot No.48 & 55/A, North Plot No.55/A and 25' Wide Road and South: 25' wide road. The above suit is posted to 04-11-2024 30-For your appearance personally or through your counsel on 04-11-2024 at 10-30 AM ,failing which the matter will be decided on merits. in respect of the claims made by plaintiffs.
//BY ORDER OF THE COURT //
MOHD MAHABOOB ALI
Advocate & Associates
H.No.17-1-375/A/4/1, Khalender Nagar, Santhoshnagar, Colony Saidabad Post, Hyderabad-39

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD.
O.S.NO. 4800 OF 2024

BETWEEN:
Surjeet Kaur. ...Plaintiff
And
The Mandal Revenue Officer/ Tahisildar Musheerabad and another ... Defendants
Please take notice that the plaintiffs herein have filed the above suit vide O.S.No. 4800 of 2024 for Declaration of Status to Declare the plaintiffs are legal Heirs of Late Narender Pal Singh Arora on the file of Hon'ble X Junior Civil Judge, City Civil Court at Hyderabad, and the same stands posted on **14.11.2024** for objections. If any one has objections to grant legal heir status in favor of plaintiffs are required to appear on the said date either in person or through your counsel at 10.30 a.m. before the above said Hon'ble Court. In case of fail to appear on the above said date, the matter will be decided ex-parte in absence
(BY ORDER OF THE COURT).
M/s Vinod Singh Advocates.
Office: FLAT NO.001, 3-4-841, Castle Homes, Barkatpura, Hyderabad-27
Ph.No.9291300606

IN THE COURT OF THE HO'N-BLE PRL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No. 775 of 2024

Between:
Mekala Vijaylakshmi ....Plaintiffs
AND
The Thasildar Haythanagar Mandal & another ....Defendants
To,
All concerned.
Please take notice that the above mentioned case vide O.S.No. 775 of 2024 filed by the plaintiffs against you for seeking declaration declaring the plaintiffs as legal heirs of late M. Dasaratha who is the husband of plaintiff no.1 and father of plaintiffs no. 2 to 4 and the matter is posted for your appearance on 29-10-2024 at 10:30 A.M. before the above said court. Therefore you are directed to appear on the said date and time either in person or through authorized advocate else the matter will be decided on merits.
SCHEDULE OF PROPERTY
All that the residential house bearing no. A-237, in syno's 201 admeasuring 50.0 Sqmeters equivalent to 60.0 Sq.yards situated at Sahebnagar Kalan Village, Hayathanagar Mandal, Ranga Reddy District and bounded by
North: 9-00 meters wide road
South: House No. A-222
East: House No. A-238
West: House No. A-236
(BY ORDER OF COURT)
Y. Saikiran Reddy (Advocate)
Plot No.3, Sriram Nagar Turkayamjal, R.R.Dist
Cell: 9182827352

PUBLIC NOTICE

It is informed to the general public that my clients **Sri. Karengala Suresh S/o. Late. K. Ramulu** who is absolute owner of the below mentioned scheduled property, propose to create mortgage over the property more particularly described hereunder in favor of JM Financial Home Loans Ltd to secure the re-payment of loan being availed of by them from JMFHLL. If any person/s has any claim/interest/dispute over the said property, the same may be intimated to the undersigned within 7 days from the date of this publication, failing which no further claims/ objections will be entertained and my clients will proceed with the mortgage of the scheduled property in favour of JMFHLL and complete the transaction.
SCHEDULE OF PROPERTY
All that the Part of Residential House bearing No.38-15/7/A/1, (PTIN No.1170912302), admeasuring area 80.00 Square Yards or 66.88 Square Meters, with a Plinth area of 1200.00 Square Feet., RCC Roof (Ground Floor 600 Square Feet + First Floor 600 Square Feet), Situated at Vinobha Nagar Colony, Neredmet, Under GHMC of Malkajgiri Circle and Mandal, Medchal-Malkajgiri District and bounded by: Boundaries
NORTH : Neighbour's House No.38-15/11.**SOUTH** : Neighbour's House No.38-15/7/A & Common Passage. **EAST** : 5'-0" Wide Lane & House No.38-22/16/6
WEST : Part of House No.38-15/7/A/1
P. Santosh Kumar, Advocate
#1-8-506/2/A/1, Adnan Chambers, Prakashnagar, Begumpet, Secunderabad,--500016.
Ph:09440067560

IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE-CUM-IIIADDL. METRO-POLITAN MAGISTRATE, , MEDCHAL-MALKAJGIRI DISTRICT.AT: MALKAJGIRI
O.S.NO. 681 OF 2022

BETWEEN:
M/s. South Indian Bank Ltd. .....Plaintiff
AND
Mr.P.Krishna ....Defendant
To,
Mr.P.Krishna (Defendant) S/o P.Ratnakar, aged 35 Years, Occ; Self Employed and R/o H.No.3-5-109, Krishna Nagar, Road No. 2, K.P.H.B. Colony, Moulali,Medchal-Malkajgiri District Telangana State-500 040
Whereas the above-named Plaintiff has filed the above suit for Recovery of Rs.3,64,830.70 Ps/- against you and you are hereby directed to appear either in person or through an advocate duly instructed on 27-11-2024 before the above court at 10.30 A.M in the forenoon to show cause against the above suit, failing which the said suit will be heard and determined in your absence.
//BY ORDER OF THE COURT//
M.SUNIL KUMAR Advocate
Off :#52,52,SMR SAR TAJ PLAZA ,Jupiter Colony,Sikh Road, Secunderabad-500009
Mobile:9246504190
Email:sunilkumar68@yahoo.co.in

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: L.B. NAGAR
O.S. No. 570 OF 2024

Between:
Smt. Daruri Sucharitha and others ...PLAINTIFFS
Vs
Sri Daruri Venu Gopal And Another ...DEFENDANTS
NOTICE
To whomsoever it may concern, the above named Plaintiffs filed the above Suit to declare them as absolute owner and possessor of suit schedule property and also to declare them as legal heirs of deceased Smt. Chivikula Parwathi who died on **21-08-2023.** The above said suit stands posted to **18- 11-2024** for objections if any.
In case anybody has got any objection in the above matter, they may appear at 10.30 A.M on **18-11-2024** in the above mentioned Court either in person or through an authorized representative or an Advocate with their objections if any.
(BY ORDER OF THE COURT)
SRINIVAS CHERUFKU Advocate
1st Floor, Satyapratap Nilayam H.No.1-7-59, Plot. No.82, Ch Satyapratap Nilayam, Chaitanyapuri, Dilshuknagar, Hyd-60,
Counsel for Plaintiffs

IN THE COURT OF THE HON'BLE VII ADDL JUNIOR CIVIL JUDGE, R.R DISTRICT, AT: HAYATHNAGAR
I.A.No.723 of 2020
In
O.S No.405 of 2020

Between:
Modugu Narsimha Reddy, S/o M.Parama Reddy Aged about 51yrs, Occ: Business, R/o H.No 1-58, Ghattupal, Nalgonda District ....Petitioner/Plaintiff
And
E.Yadaiah, S/o Yettaiah, Aged about 67yrs, Occ: Business, R/o H.No 3-36, Kuntloor Village, Abdullapurmet Revenue Mandal, Hayathnagar Revenue Mandal (Old), R.R.District ...Respondent/Defendant
Please do take notice that the above I.A No 723 of 2020 in O.S No.405 of 2020 is posted to 05/11/2024, for your appearance i.e., Respondent/Defendant herein, hence you are hereby directed to appear before above said Hon'ble Court on 05/11/2024 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided in your absence, on merits.
//BY ORDER OF THE COURT//
Sd/-
M/s.L.HARISH ADVOCATE
Plot No.2, MIG, H.No. 2-2-1109, Nandanavanam Colony, Bagh Amberpet, Hyd-500013
Cell:9948323614

IN THE COURT OF THE HON'BLE VI ADDL.DISTRICT AND SESSIONS JUDGE- CUM-VI ADDL.MSJ-CUM-FAMILY COURT, RANGA REDDY DISTRICT AT: KUKATPALLY.
O.S.NO.147 of 2024

Between:
Smt.Kotha Madhavi, W/o Kotha Hari Prasad, aged 61yrs, Hindu, Occ: Housewife, R/o Villa-91, Hill, Ridge Villas, Gachibowli, Serilingampally Mandal, Rangareddy District-500032 ...Plaintiff
And
1.The Tahsildar, Serilingampally, Ranga Reddy District.
2.All Concerned ...Defendants
Public notice
Please take notice that the Plaintiff filed the above suit to declare her as legal heir of Late Sri Kotha Abhiram, her younger son, who died on 20th January, 2013 in a car accident near Gachibowli, R R District.
Therefore, the plaintiff hereby call upon the general public for filing any objections if any concerning the above prayer.
The suit is posted to 11th November, 2024 before the Hon'ble VI Addl. District and Sessions Judge, Ranga Reddy District at Kukatpally, and that the persons having any objections may file their respective objections by 10.30 A M on or before the above said date failing which the matter will be heard and decided according to law.
(By order of the Honourable Court)
Sd/-
RODDA RAJA MOHAN ADVOCATE
1-10-250/1&2, Kalyan Abodes Ashoknagar, Hyderabad-500 020.
Cell: 9849334767

CHANGE OF NAME

I, నేను అనగా పబ్బల రవీంద్రనాథ్ s/o పబ్బల మల్లేష్ ఇంటి నెంబర్ 3-71 గోధుమకుంట గ్రామం కీసర మండల నివాసిని నా పేరు ఆధార్ కార్డు లో తప్పుగా నమోదు చేయబడింది. నా అస్సలు పేరు పబ్బాతి రవీంద్రనాథ్ s/o పబ్బాతి రాజయ్య గా పేరును మార్చుకుంటున్నాను

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT:: AT KUKATPALLY
I.A.No. 96 OF 2023
IN
O.S. NO.57 OF 2018

Between:
Naseeruddin Khan Petitioner/Defendant No.2
AND
Mrs. Archana D Shah & 3 others ..Respondents
To:
4. Mrs. Archana D Shah, W/o. Dilip M Sha, Aged about 62 yrs, Occ: Household R/o 1-8-506/55/A/20 Begumpet, Hyderabad,
5. MD. Rafiuddin Khan, S/o Late NawabRasheed Nawaz Jung Bahadur, Aged about 50 yrs, Occ: Business, R/o.16-5-266/A, Begumpet, Hyderabad
6. Mohd Akber, S/o. Not known Aged about 30 yrs, Occ: Business, R/o.16-5-266, Begumpet, Hyd.
Please take notice that the above mentioned Petitioner has field the above I.A. NO 96 OF 2023INO.S. NO.57 OF 2018before THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT KUKATPALLY to aside the exparty Order dated 25-03-2019 for Perpetual Injunctionpassed against the Petitioner. The Hon'ble Court was pleased to Order service of Notice to Respondents No. 1,3 and 4 (addressed above) by way of paper publication and posted to **25-11-2024** for your appearance. You are hereby directed to appear before this Hon'ble Court in person or through an Advocate on **25-11-2024** at 10.30 A.M., failing which the matter will be heard and decided you set exparte.
BY THE ORDER OF THE HON'BLE COURT.
M/s. HARI HARA KUMAR V. LAXMI NARSIMHA RAO Y.A.BHARADWAJ Advocates
H.No.1-9-319/1/A, Vidyanagar, Hyderabad-44.

IN THE COURT OF THE HON'BLE X ADDL. DISTRICT JUDGE, R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A.NO.588 OF 2024
IN
O.S.NO.751 OF 2009

Between:
Pandiah and others ...Petitioners/Plaintiffs
AND
Anegeni Ahmed Mazharuddin (Died per Lrs) and others ...Respondents/Defendants
Md.Zafaruddin Abhilash Munugala ...Proposed Defendant/ Respondent No.25 & 26
To,
1.Md.Zafaruddin S/o.Md.Zaheer uddin Aged about 35yrs, Occ: business, R/o.3-62/2/A, Adityanagar, near Railway Station, New Hafeezpet, Tirumalgiri, Hyderabad-500049.
(Proposed Respondent No. 25)
2.Abhilash Munugala S/o. M.Krishna rao, Aged about 36 yrs, Occ: business, R/o.Plot No. 92, Abhudaya nagar, Behind Vishnu Theater, Vanasthalipuram, Hayathnagar, Ranga Reddy Dist
(Proposed Respondent No.26)
Please TAKE NOTICE THAT Petitioners/Plaintiffs have filed the above suit for the relief of Declaration of title. The Petitioners have filed IA No. 588 of 2024 to implead proposed Respondent No. 25 & 26 as Defendant No.25 & 26 in the above suit. The Hon'ble X Addl. District Judge, Ranga Reddy District at L B Nagar was pleased to order service of notices in the above I.A.No.588 of 2024 to Proposed Respondent No. 25 & 26 and posted the above IA and main suit to 30.10.2024 for your appearance. You both are hereby directed to appear before this Hon'ble Court in person or through an Advocate on 30.10.2024 at 10.30 am, failing which the matter will be set exparte against you both.
//BY ORDER OF THE COURT//
M/s.HARI HARA KUMAR B.BHASKER REDDY Advocates
H.NO.1-9-319/1/A, Near Ramnagar Gundu Bus Stop Vidyanagar, Hyderabad-44
Ph: +91 9246285475

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT:JANGAON.
I.A.No. 456 of 2023
IN
O.S.NO.36 OF 2020

BETWEEN:
Smt. Anugu Sugandhini ...Petitioner/Plaintiff.
AND
Gopagani Sethamma & Others ...Respondent/Defendants
To,
1.Godugu Anurag (Respondent No.2)
2.Kaira Sada Laxmi (Respondent No.3)
3.Ravula Kanaka Laxmi (Respondent No.4)
Whereas the above mentioned petitioner/plaintiff filed Interlocutory Application No.456/2023 in O.S.No.36/2020 to set-aside the dismissal order dated.8-6-2023 passed in O.S.NO.36/2020 for non-depositing of the process against the respondent no.2 to 4. That the above said Interlocutory Application stands posted on 29/11/2024, Respondent No.2 to 4 of you are hereby order by the above said Hon'ble Court to appear either in person or through counsel on **29/11/2024**, at 10.30 A.M., before the above said Court in case of any objection. In case of default to appear in person or through counsel on 29/11/2024 at 10.30 AM, the said Interlocutory Application No.456/2023 in O.S.No.36/2020, will be heard and determined in your absence by the above said Honble Court.
// BY THE ORDER OF THE COURT//
Y.SHASHIDHAR REDDY M.BHAVANI & VINAY ADVOCATES
0/0.12-13-367/B, Opp: Vinodam Nirupam Apartments, Street No.19, Taranaka, Secunderabad Hyderabad.500017.
Cell No.9392029160.

THE COURT OF MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM HON'BLE CHIEF JUDGE COURT CITI CIVIL COURT AT:HYDERABAB
O.P.NO.2406 OF 2023

BETWEEN:
Md Abdul Qayyum and Others. ...Petitioner
AND
Syed Amjad and Others, ...Respondent.
To,
1.Syed Amjad,S/o.Syed Hyder Ali Occ:Owner of Crime vehicle R/o.H.No.19-4-340/7/5, Kondareddy guda, Bahadurpura Hyderabad ...R1
2.Syed Yunus,S/o.Syed Hasan Ali,Occ:Driver of Crime Vehicle, R/o.Syed Galli ,Basavakalyan TQ Bidar,Karnataka ...R3
Please Take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on 25-11-2024 at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF COURT)
Krishna Kumar, Advocate
Malakpet,Hyderabad

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT & SESSIONS JUDGE AT: MEDCHAL
M.V O.P No. 13 OF 2022

Between:-
Sri. Chirla Ganesh ...Petitioner
Sri. Ande Nagi Reddy & 2 others ....Respondents
AND
To,
Sri. Ande Nagi Reddy, S/o Malla Reddy R/o H. No 1-2, Kasanpally village, Chegunta Mandal, Medak District ....Respondent No.1
Whereas the above-named Petitioner has filed the above Petition M.V O.P No 13 of 2022 for grant of Compensation for the death of herd of 2 sheep in the Road accident at Thurkapally village on 11-12-2015 against you and others. You are hereby summoned to appear in the above Court in person or by an Advocate duly instructed on the 04th day of November, 2024 at 10.30 A.M.
Take Notice that in default of your appearance on **04th day of November, 2024** at 10.30 A.M it will be heard and determined in your absence.
(By Order of the Court)
M/S S.V. VIDYA SAGAR, G. PRABHAKAR REDDY ADVOCATES
98, DOVETON ROAD, BOLARUM, SCUNDERABAD,
M. No 93910 09019

'బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలిగా అవకాశం కల్పించండి'



నవతెలంగాణ-ముషీరాబాద్

రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా అవకాశం కల్పించాలని రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డికి ఆ పార్టీ మహిళా విభాగం ప్రస్తుత ప్రధాన కార్యదర్శి సోంత్ కల్పన కోరారు. ఈ మేరకు ఆమె గురువారం రాంనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి తన బయోడేడాతో కూడిన వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తాను బీఆర్ఎస్‌లో చేరి 8 సంవత్సరాలు అవుతుందని, పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. పార్టీ కోసం పని చేస్తున్న కార్యకర్తగా, కార్యదర్శిగా, నా సేవలను గుర్తించి రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆమె మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. ఈ వినతి పత్రం అందచేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు సాలమ్మ, రేఖ, తిరుమల, మేరి, రేణుక, షబానా, అనురాధ, సుద, వెంకటేశ్వరమ్మ, రేషం మల్లేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం నోటికి ఎంతోస్తే అంత మాట్లాడటం సరికాదు'



నవతెలంగాణ-ధూల్ పేట్

సీఎం రేవంత్ రెడ్డి నోటికి ఎంతోస్తే అంత మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవికి ఉన్నటువంటి ప్రాముఖ్యతను తగ్గిస్తున్నారని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆర్‌వీ.మహేందర్, నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు జి.యాదగిరిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖ బాధ్యతగల పదవిలో ఉన్నారని తెలియకుండా మాట్లాడుతున్నార న్నారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉద్దేశిస్తూ అక్కినేని నాగేశ్వరరావు కుటుంబంతో ముడిపెట్టి దూషిస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఈ విషయంపై మాజీ మంత్రు లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు ఆశిష్ యాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొని ఖండించారన్నారు.

వచన కవిత అధ్యయన శిబిరం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నవంబర్ 24 ఆదివారం వచన కవిత్వ అధ్యయన శిబిరం జరుగుతుంది. ఇప్పటికే కవిత్వ రంగంలో కొంత కృషి చేసిన వారికి వస్తు, శిల్ప పరమైన శిక్షణ ఇవ్వడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కవులు ఇప్పటివరకు వెలువరించిన కవితల వివరాలు తెలియజేస్తూ మచ్చుకు ఒక కవితను 9603727234 వా ట్సాప్ నెంబర్‌లో పంపుతూ నమోదు చేసుకోవాలని సూచించారు. సీనియర్ కవులు, విమర్శకులు ఈ శిబిరంలో కవిత్వ నిర్మాణ పద్ధతుల గురించి, కవిత్వంలో ఉండాల్సిన ప్రామాణిక అంశాల గురించి వివరిస్తారని ఆయన తెలిపారు.

మల్టీటౌన్ ఎయిర్‌హారన్‌లపై స్పెషల్ డ్రైవ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌స్పెక్టర్ ఎన్. రాంబాబు పర్యవేక్షణలో గురువారం ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్, ఎస్.శ్రీనివాస్‌లు వాహనాలకు అత్యవసర సమయాల్లో ఉపయోగించే మల్టీటోన్ హారన్, ఎయిర్ హారన్, సైరన్‌లను దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగత వాహనాలకు ఉపయోగిస్తూ శబ్ద కాలుష్యం సృష్టిస్తున్న వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్పెషల్ డ్రైవ్‌లో ఫోర్ వీలర్ వాహనాన్ని, హారన్ మోగిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుమీద వెళ్తున్నప్పుడు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా హారన్ వినియోగిస్తే చట్టమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ విధంగా సైరన్‌లను మల్టీ టౌన్ ఎయిర్ హారన్‌ను వాహనాలకు ఉపయోగిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'సన్నబియ్యం అందించాలి'

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాష్ట్రంలోని వైట్ రేషన్ కార్డుదారులందరికీ రేషన్ షాపుల ద్వారా ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం అందించాలని సామాజిక కార్యకర్త తెలంగాణ శేఖర్ చారి అన్నారు. గురువారం అబిడ్స్‌లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత 10నెలల క్రితం నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని వైట్ రేషన్ కార్డుదారులందరికీ రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తామని హామీ ఇచ్చారని, అట్టి హామీని నేటివరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దొడ్డురకం నాసిరకం బియ్యాన్ని తినడం లేదని, మెజార్టీ లబ్ధిదారులు బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో కిలో రూ.10 నుండి రూ.15మేర మధ్య దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైట్ రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం అందించాలని డిమాండ్ చేశారు.

కచ్చా మోరీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

బోలక్ పూర్ డివిజన్‌లో పద్మశాలి కాలనీలో నూతన కచ్చా మోరి పైప్ లైన్ పనులను స్థానిక కార్పొరేటర్ గౌస్ ఉద్దీన్‌తో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాస్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకృతి ప్రభాకర్, అధికారులు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఠా జై సింహా జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ యువ నాయకుడు ముఠా జై సింహ జన్మదిన వేడుకలను నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు బోలాక్ పూర్ డివిజన్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాస్ ఆధ్వర్యంలో జై సింహను పల్లకిపై ఊరేగించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబరాలకు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

గాంధీనగర్ డివిజన్ వివేక్ నగర్‌లో



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ వివేక్ నగర్ హనుమాన్ టెంపుల్‌లో యువ నాయకుడు ముఠా జై సింహ జన్మదిన సందర్భంగా దేవాల యంలో కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, సాయి చాణిక్య రెడ్డి, కేశవ పురం అరుణ్, వల్లాల శ్రీనివాస్ యాదవ్, దీన్ దయాల్ రెడ్డి, బల్ల ప్రశాంత్, కరికే కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సీపీఐ(ఎం) నిర్మాణంలో భాస్కరరావుది ప్రముఖ పాత్ర

సీపీఐ(ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.వి.భాస్కరరావుకు నివాళి



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగరంలో సీపీఐ(ఎం) పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ ఎస్.వి భాస్కర రావు ప్రముఖ పాత్ర పోషించారని సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కొనియాడింది. ఎస్.వి. భాస్కరరావు వర్ధంతి సందర్భంగా గురువారం ఆపార్టీ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో గోల్కొండ క్రాస్ రోడ్డులోని కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస రావు, ఎం.వెంకటేష్, ఎం.మహేందర్, ఎం. దశరథ్, నగర కమిటీ సభ్యులు ఎస్. మారన్న, జె.కుమార స్వామి, వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు ఎం.వి. రమణ, నరసయ్య, సనత్ నగర్ సీపీఐ(ఎం) కన్వీనర్ జి. నరేష్, పి.మల్లేష్, కళ్యాణ్ తదితరులు పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో సీపీఐ(ఎం) నిర్మాణంలో ఎస్.వి.భాస్కరరావు పాత్ర ప్రముఖమైనదని, ఆయన జీవితం ప్రస్తుత కార్యకర్తలందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఎస్.వి.భాస్కర్ రావు త్యాగం, నిస్వార్థ, జీవితం, ఆయన నెలకొల్పిన ఉన్నత విలువలను అనుసరించడానికి మనమంతా కృషి చేయాలన్నారు. నగరంలో కార్మిక ఉద్యమాన్ని ప్రజా ఉద్యమాన్ని విస్తరింప చేయడంలో పార్టీని, కార్యకర్తలను సైద్ధాంతికంగా తీర్చిదిద్దటంలో ఆయన ముఖ్య పాత్ర వహించారన్నారు. హైదరా బాద్ నగర 23వ మహాసభలను నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీలలో జూబ్లీహిల్స్ జోన్‌లో నిర్వహించుకుంటున్నామని, ఆ మహాసభలను జయప్రదం చేసేందుకు కార్యకర్తలు అంతా కృషి చేయాలన్నారు. రాజకీయాలను వ్యాపారంగా మారు స్తున్న బూర్జువా పార్టీలకు ప్రత్యామ్నాయంగా సీపీఐ(ఎం) ఆదర్శ రాజకీయాలను నెలకొల్పుతున్నద ని, కామ్రేడ్ భాస్కరరావు స్ఫూర్తితో ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు.

పారదర్శకంగానే ఈఓల పదోన్నతులు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

దేవాదాయ ధర్మాదాయ శాఖలో ఈఓల పదోన్నతులు పారదర్శకంగా జరగలేదని ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈఓల సంఘం, తెలంగాణ దేవాదాయ అర్చక ఉద్యోగుల జేఏసీలు తీవ్రంగా ఖండించాయి. గురువారం బొగ్గులకుంటలోని దేవాదాయ ధర్మదాయ శాఖ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీజీ ఈఓస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, రాజేష్ కుమార్, అర్చక ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు కాండూరి రవీంద్రచారి, జేఏసీ కన్వీనర్ పరశురామ్ రవీంద్రచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర శర్మలు మాట్లాడారు. దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి పదోన్నతుల విషయమై గురువారం ఓ ప్రముఖ వార్త పత్రికలో దేవాలయ ఉద్యోగులను ప్రయివేటు ఉద్యోగులు అని రాయడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 150 మంది మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులని 500 మంది ఆలయాల్లో పని చేస్తున్నారు.. ఉద్యోగులు ప్రయివేటు ఉద్యోగులు అనడం తమ మనోభావాలు దెబ్బతినేవిధంగా ఉన్నాయన్నారు. 262 జీఓ ప్రకారం కార్యనిర్వహణ అధికారులుగా పదోన్నతులు పొందడం చట్టం కల్పించిన హక్కు అన్నారు. తాము గ్రాంటిన్ ఎయిడ్ ద్వారా వేతనాలు తీసుకుంటున్నాము కనుకే తాము ప్రభుత్వ ఉద్యోగులమేనన్నారు. ఓ పత్రిక అవగాహన రహితంగా వార్తను రాయడం సరైనది కాదన్నారు. అర్హత ఉన్నవారికి మాత్రమే ప్రభుత్వం నిస్వార్థంగా ఈఓలుగా పదోన్నతులు కల్పించిందని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈఓల సంఘం నాయకులు ఎం.శ్రీనివాస్ రెడ్డి, అంజనారెడ్డిలతో పాటు జేఏసీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ యాదవ్‌కు ఘన సన్మానం..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం, హైదరా బాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి.కృష్ణ యాదవ్‌ను కోఠిలోని వైద్య ఆరోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాల యంలో ఆయనను ఘనంగా సన్మానించిన అధ్యక్షులు కే. శ్రీనివాసులు, పి.విజయ నిర్మల, తెలంగాణ ప్రధాన ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గడ్డం మోహన్ రెడ్డి, దేవి సింగ్ తదితరులు

మూసీ నిర్వాసితులను పరామర్శించిన రామచంద్రారెడ్డి

నవతెలంగాణ-ధూల్‌పేట్

మూసీ నిర్వాసితులను తెలంగాణ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి సందర్శించి పరామర్శించారు. చార్మినార్ నియోజకవర్గం, పురానాపూల్, పేట బుర్జ్ కాలనీ మూసీ నది ఒడ్డున సుందరీకరణ ప్రాజెక్టుల పేరుతో ఇండ్లు కోల్పోతున్న బాధితులను పరామర్శించి వారికి అండగా బీజేపీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఫ్లోర్‌లీడర్ శంకర్ యాదవ్, గోల్కొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీ.పాండుయాదవ్, బీజేపీ నాయకులు తదితరులున్నారు.

'ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన'

ప్రారంభించిన జిల్లా గవర్నర్ లయన్ వి.కృష్ణ ప్రసాద్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కమలానగర్ స్పందన ఆధ్వర్యంలో బుధవారం 'ఉచిత మెగా హెల్త్ క్యాంప్'ను జిల్లా గవర్నర్ లయన్ వి.కృష్ణ ప్రసాద్ ప్రారంభించారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌కు విశేష స్పందన లభించింది. కమలానగర్‌లోని ప్రజలు ఈ హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని పలు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రథమ వైస్-గవర్నర్ ఇన్నా రెడ్డి, రెండో వైస్-గవర్నర్ కృష్ణారెడ్డి, కేబినెట్ కార్యదర్శి శేఖర్ రెడ్డి, పీఎస్టీ ఫోరం నాయకులు మంద సురేష్ కుమార్, మెగా హెల్త్ క్యాంపు జిల్లా చైర్ పర్సన్ డి.కిషన్ రావు, జోన్ చైర్ పర్సన్ మల్కా రమాదేవి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కమలా నగర్ స్పందన అధ్యక్షురాలు కృష్ణవేణి, కోశాధికారి చారి, క్లబ్ సభ్యులు రాఘవ రెడ్డి, నాగన్న, దత్తు, దశరథ్, శంకర్ రెడ్డి, కవిత, సౌత్ కమలానగర్ కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు, సియోన్ క్యాన్సర్ క్లినిక్, మ్యాక్సీ విజన్ ఐ హాస్పిటల్, విజయ డయాగ్నోస్టిక్ సెం టర్, సన్ సీడ్ హాస్పిటల్స్, క్లోవ్ డెంటల్ క్లినిక్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

పాండురంగ రావుకు ఘన నివాళి



నవతెలంగాణ-ధూల్‌పేట్

సీనియర్ కాంగ్రెస్ నేత దివంగత ఎస్.పాండురంగ రావు 23వ వర్ధంతి సందర్భంగా గురువారం రాజన్న బావి సమీపంలోని రెయిన్‌బో అనాథ బాలికల ఆశ్రమంలో ఆయన కుమారుడు, మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్.పాండురంగ రావు చిత్ర పటానికి హాస్టల్ బాలికలతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హాస్టల్ బాలికలకు స్టీల్ గ్లాసులు, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సాయి షిండే, వి.యజత్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులను సాధించుకోవడానికి ఉద్యమించాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

రాజ్యాంగ అధికారాన్ని హక్కులను సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుండి ఉద్యమించాలని సమాజ్ వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి పిలుపునిచ్చారు. గురువారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమాజ్ వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి, సమాజ్వాది పార్టీ అడ్వకేట్ ఫోరం జాతీయ అధ్యక్షులు కిషన్ కన్నయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొ. సింహాద్రి మాట్లాడుతూ గ్లోబలైజేషన్‌లో కొన్ని కులాలు మాత్రమే లబ్దిపొందుతున్నాయని కొన్ని కులాలకు ఇందులో స్థానం లేకుండా పోయిందన్నారు. అన్ని రంగాలలో కూడా రెండు మూడు కులాలు మాత్రమే శాసిస్తున్నా యని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు పెద్ద కులాల వారికి మాత్రమే రక్షణగా ఉందని రాజ్యాంగ అధికారాన్ని హక్కులను సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలన్నారు. జాతీయ స్థాయిలో అరాచక పాలనకు అడ్డువేయకపోతే బ్రతకడం కష్టంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు, సమాజ్ వాదీ పార్టీ ప్రధాన కార్య దర్శులు అక్కల బాలరాజ్, శ్రీహరి ముదిరాజ్, డాక్టర్ నిమ్మతోట వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ తాటి కొండ వెంకట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం కృషి

- తెలంగాణ గెజిటెడ్ అధికారుల నగర అధ్యక్షులు ఎంబి.కృష్ణ యాదవ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణ ఉద్యోగుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల నగర అధ్యక్షులుఎం బి.కృష్ణ యాదవ్ అన్నారు. గురువారం ఇటీవల అధికారుల సంఘం, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఇటివల ఎంపికైన యం.బి.కృష్ణ యాదవ్‌ను హైదరాబాద్ కోఠిలో హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం, రాష్ట్ర గౌరవాధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసిన ప్రతినిధుల బృందం శాలునా కప్పి ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు హైదరాబాద్ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులుగా ఎంపికైన ఎం.బి కృష్ణ యాదవ్ ఉద్యోగుల సమస్యల సాధన పట్ల అవిశ్రాంత పోరాటం చేసిన యోధుడని, ఉద్యో గుల పక్షపాతి అయిన కృష్ణయాదవ్, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన చూపిన చొరవ చేసిన సేవలను కొనియాడారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో నూతనకంటూ ప్రత్యేక పాత్ర పోషించిన పోరాట యోధు డని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహద్దూరుపుర డివిజన్ జిల్లా ఉప విద్యాధికారి పోమ్యా నాయక్, హైదరా బాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గెజిటెడ్ అధికారుల సంఘం, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్.పి.విజయ నిర్మల, పారా మెడికల్ అధికారి దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

- బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీలంతా ఏకమై ఉద్యమాన్ని ఉధృతం చేయాలని బీసీ జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ అరుణ్ కుమార్‌ను కలిసి బీసీ ఉద్యమా కార్యచరణకై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం, రాగ్య అరుణ్ కుమార్, కృష్ణ యాదవ్ లు మాట్లాడుతూ నిరంతరం బీసీల పక్షాన పోరాడాలని రెండు తెలుగు రాష్ట్రాల కమిటీలు వేసి బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని అరుణ్ కుమార్ సూచన మేరకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కమిటీల నిర్మాణంపై విస్తృతంగా పని చేస్తున్నామని కమిటీలు పూర్తయిన వెంటనే బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాలలో చైతన్య సదస్సును నిర్వహించి రాజ్యాధికారమే లక్ష్యంగా హైదరాబాదులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణు, కిషోర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-డీ నుండి 'బీసీ-ఏ'లోకి మార్చాలి



- తెలంగాణ బీసీ కమిషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్‌కు వినతి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు బీసీ-డీ నుండి 'బీసీ-ఏ'లోకి మార్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్తుల సమస్యలను పరిష్కరించి, వారి అభ్యున్నతి కోసం చొరవ తీసుకోవాలని కోరుతూ తెలంగాణ బీసీ కమీషన్ చైర్మెన్ గోపిశెట్టి నిరంజన్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం హైదర్‌గూడలోని మహాసభ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల సామాజిక, ఆర్థిక, స్థితిగతులను అర్థం చేసుకుని 2009లో అప్పటి సీఎం దివంగత వైయస్.రాజశేఖర్ రెడ్డి ముదిరాజ్ లను బీసీ-డీ నుండి 'బీసీ-ఏ' లోకి మార్చుతూ జీవో నెం. 15ను విడుదల చేయగా కొన్ని బీసీ కులాలు కోర్టుకు వెళ్లడం తో ఆ జీవోను నిలిపివేయడం జరిగిందన్నారు. ఆరు అంశాలను హైకోర్టు, సుప్రీంకోర్టు ఏకీభవించగా ఒక అంశంపై మాత్రం బీసీ కమీషన్ నివేదికను కోరాయని తెలిపారు. అందుకే ఈ విషయంపై బీసీ కమిషన్ చైర్మెన్‌ను కలిసి పలు అంశాలపై చర్చించి ముదిరాజ్‌లకు తగిన న్యా యం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ముదిరాజ్, ముదిరాసీ, తెనుగు, బంటూ, కోలీ, కావలి వంటి వర్గాలను ముదిరాజ్ కులస్తులుగా పరిగణించాలని కోరారు. బీసీ కులగణనలో పొరపాట్లు జరిగితే అందుకు అధికారులు, సిబ్బందిని బాధ్యులుగా చేసే విధంగా స్పష్ట మైన ఆదేశాలు ఇవ్వాలని బీసీ కమిషన్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు అందె బాలయ్య, వి.కె.మహేష్, ఈటెల భద్రయ్య, వెంకట్, సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సలేంద్ర శివయ్య, మద్దెల సంతోష్, నేతలు నిజ్జన రమేష్, రాంబానేష్, సంపత్, బి.ఆర్.బిందుశ్రీ, సిద్దేశ్వర్, దండు రాజు, బాలరాం, కేశవులు, యుద్ధవీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువులకు డబ్బులు లేవు కానీ..

మూసీ సుందరీకరణకు కోట్లు ఎక్కడివి.. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-అంబర్‌పేట

12 లక్షల మంది విద్యార్థుల ఫీజులు చెల్లించడానికి రూ.4వేల కోట్లు ఇవ్వడం లేదు కానీ, మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్ల నిధులు ఎక్కడి నుంచి తెస్తారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన గురువారం కాచిగూడలో జరిగిన సమావేశంలో పలువురు బీసీ నేతలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భం గా పి.ధనుంజయ్‌ని బీసీ జేఏసీ నల్గొండ జిల్లా చైర్మెన్‌గా నియమిస్తూ నియామక పత్రాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అందజేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయంబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులో కమిషన్లు దండుకోవడానికి ఉన్న శ్రద్ధ, పిల్లల చదువుపై సంక్షేమానికి ఖర్చు చేయడంలో ఈ ప్రభుత్వానికి శ్రద్ధ లేదన్నారు. నవంబర్ మొదటి వారంలో బీసీ శ్రేణులను జాగృతం చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రను చేపట్టను న్నామని తెలిపారు. హాస్టల్లలో గురుకులాల అద్దెబకాయిలు చెల్లించకపోవడంతో తాళాలు వేస్తున్నారని, ఇంతదారుణమైన అధ్వాన్న స్థితికి ఎప్పుడు దిగజారలేదన్నారు. ప్రభుత్వం విద్యపై పూర్తి నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ నీలం వెంకటేష్, నందగోపాల్, అనంతయ్య, ఉదయ్, నరేందర్, వనమాల రమేష్, చాపల యాదయ్య, విజయ్ యాదవ్, గంజి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా వేడుకలు..



నవతెలంగాణ-ధూల్‌పేట్

దూద్ బౌలి శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయం కమిటీ ప్రతినిధి, కాంగ్రెస్ నాయకులు కానుకుంట శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం పాతబస్తీలో ఘనంగా నిర్వహించారు. పార్టీలకు అతీతంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయన 50వ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనను శాలువ, గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మజ్లీస్ పార్టీ సీనియర్ నాయకులు బోటి రాజ్ కుమార్, బీజేపీ నాయకులు వెంకటాచలం ముదిరాజ్, సైదాబాద్ ముత్యాలమ్మ దేవాలయ చైర్మెన్ అమరేశ్వర్, దూద్ బౌలి పనీర్ ముత్యాలమ్మ దేవాలయ ప్రతినిధులు కట్ట అనిల్ కుమార్ ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మెన్ నరసింహారావు, ప్రతినిధులు బండారు నరసింహ, సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ కుమార్, విజయ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పై పార్టీలను చూడకుండా వెంటనే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేస్తారని పలువురు గుర్తు చేశారు.

సాంకేతికతలో దూసుకుపోదాం..

మహిళలు సాంకేతిక నైపుణ్యాలను కలిగి ఉంటే సామాజిక అడ్డంకులను ఛేదించగలరు. స్వాతంత్ర్యం పొందగలరు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో తమ గొంతులను నొక్కి చెప్పగలరు అని దృఢంగా నమ్మిన బురాగోహైన్ ఫెమినిస్ట్ అప్రోచ్ టు టెక్నాలజీ అనే సంస్థను స్థాపించారు. ముఖ్యంగా అట్టడుగు యువతకు ప్రాధాన్యం ఇస్తున్నారు. దీని ఆధ్వర్యంలో బాలికలు, మహిళలకు సాంకేతికతను ఉపయోగించుకొని జీవితంలో ఎలా స్థిరపడాలో శిక్షణ ఇస్తున్నారు. వారిలో నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేస్తున్న ఆ సంస్థ గురించి మరిన్ని విశేషాలు...



బీహార్‌లోని బక్సర్ జిల్లాలోని ఓరప్ గ్రామానికి చెందిన 23 ఏండ్ల పూనమ్ కుమారి తన కమ్యూనిటీలో చదువు పూర్తి చేసిన మొదటి వ్యక్తిగా నిలిచింది. చదువు కోసం పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేసింది. చదువు మానేసి పెండ్లి చేసుకొమ్మని కుటుంబం ఆమెను ఒత్తిడి చేసేది. దాంతో ఆమె 2018లో 10వ తరగతిలో ఫెయిల్ అయ్యింది. ఆ సమయంలోనే గ్రామంలోని ఫెమినిస్ట్ అప్రోచ్ టు టెక్నాలజీ ద్వారా నిర్వహించబడుతున్న స్థానిక సాంకేతిక కేంద్రంలో ఫెలోగా చేరింది. లింగ అంతరాన్ని తగ్గించి, విద్య, శిక్షణల ద్వారా అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలు, బాలికలకు సాధికారతను అందించే లాభాపేక్ష రహిత సంస్థ ఇది. అందులో ఏడాది శిక్షణ పొందిన తర్వాత కుమారి తన పాఠశాల విద్యను కొనసాగించింది. ఈ రోజు ఆమె ఆ సంస్థలో కమ్యూనిటీ లీడర్‌గా కూడా ఎదిగింది. యువతులకు, మహిళలకు ప్రాథమిక కంప్యూటర్ నైపుణ్యాలు, లింగ వివక్షపై అవగాహన కల్పిస్తూ, వారు వారి స్థానాన్ని తిరిగి పొందడంలో ఈ సంస్థ సహాయపడుతుంది.

సాధికారత సాధనంగా

ఫెమినిస్ట్ అప్రోచ్ టు టెక్నాలజీని లింగ సమానత్వం కోసం నిత్యం తపించే న్యాయవాది గాయత్రి బురగోహైన్ 2007లో స్థాపించారు. మహిళల జీవితాలను రూపొందించడంలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని ఆమె గుర్తించారు. సాంకేతిక రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను ఆమె ప్రత్యక్షంగా అనుభవించారు. అస్సాంలో ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసిన తర్వాత కొన్నేండ్లు ఆమె ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్‌గా పనిచేశారు. ఈ పురుషాధిక్య సమాజంలో మహిళలు ఎదగడానికి, నేర్చుకోవడానికి ఎన్ని అడ్డంకులు ఉన్నాయో ఆమెకు అప్పుడే అర్థమైంది. అందుకే స్త్రీలు, బాలికలు, ముఖ్యంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దుర్భరమైన పరిస్థితుల నుండి వచ్చిన వారికి సాంకేతికతను అందుబాటులో వుంచాలని ఆమె నిర్ణయించుకున్నారు. ఆ ఆలోచనతోనే ఫెమినిస్ట్ అప్రోచ్ టు టెక్నాలజీని ప్రారంభించారు.



హక్కులపై అవగాహన

మహిళలు సాంకేతిక నైపుణ్యాలను కలిగి ఉంటే సామాజిక అడ్డంకులను ఛేదించగలరు, స్వాతంత్ర్యం పొందగలరు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో తమ గొంతులను నొక్కి చెప్పగలరు అని దృఢంగా నమ్మిన బురాగోహైన్ ఈ సంస్థను స్థాపించారు. ఏండ్లుగా ఇది మూడు ప్రధాన విషయాలపై పని చేస్తుంది. ఒకటి యంగ్ ఉమెన్స్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్. ఇది 14 నుండి 19 ఏండ్ల వయసు గల బాలికలకు వారి హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు, 21వ శతాబ్దపు సాంకేతిక నైపుణ్యాలు కలిగిన బాలికల్లో సైన్స్, టెక్నాలజీని ప్రోత్సహిస్తుంది. వెనుకబడిన, అట్టడుగు స్థాయిల యువతకు మొదటి ప్రాధాన్యం ఇస్తుంది. జార్ఖండ్‌లోని గిరిడి, పాట్నా, బీహార్‌లోని ఇతర ప్రాంతాల్లో ఈ సంస్థ కృషి చేస్తోంది.



పరిజ్ఞానం పెంచుకొని

'ఫెమినిస్ట్ అప్రోచ్ టు టెక్నాలజీలో జట్టులో భాగమయ్యే వరకు మేము సమస్యలు ఎదుర్కొంటున్నామని కూడా గుర్తించలేకపోయాము. ఎందుకంటే ఇలాంటి సమస్యలు కమ్యూనిటీలో సర్వసాధారణం. అమ్మాయిలు యుక్తవయసుకు వచ్చిన వెంటనే వివాహం చేసుకోవడం అనివాయితీగా భావిస్తారు. పాఠశాల, ఆర్థిక స్వాతంత్ర్యం, ఉద్యోగాల వంటి విషయాల గురించి ఎప్పుడూ ఆలోచించకూడదు' అని కుమారి అంటుంది. అటువంటి జీవితాలు అనుభవిస్తున్న కుమారి లాంటి మహిళలు ఫెమినిస్ట్ అప్రోచ్ టు టెక్నాలజీ వద్ద శిక్షణ పొంది దేశవ్యాప్తంగా మహిళలు టెక్నాలజీ, ఇంజనీరింగ్‌లో ఎలా గొప్ప విజయాలు సాధిస్తున్నారో నిరూపిస్తున్నారు. 'ఇక్కడ తీసుకున్న శిక్షణా పరిజ్ఞానం నేను కాలేజీని పూర్తి చేయబోతున్నానని నా కుటుంబాన్ని ఒప్పించటానికి నాకు సహాయపడింది' అని ఆమె అంటోంది. ఇప్పుడు ఆమె సంస్థలో స్టైఫండ్‌తో పని చేస్తోంది. ఇంటికి డబ్బు తీసుకెళుతోంది. ఒక్క కుమారి మాత్రమే కాదు ఫెమినిస్ట్ అప్రోచ్ టు టెక్నాలజీని నడుపుతున్న పది మంది యువతుల బృందం వారి పరిసరాల్లోని అట్టడుగు సంఘం నాయకులుగా ఎదిగారు.

ప్రభావం-పెరుగుదల

మొదటి సారి ఢిల్లీలో బాలికలు ఈ రంగంలోకి ప్రవేశించకుండా నిరోధించే అడ్డంకులను విచ్ఛిన్నం చేయడం లక్ష్యంగా చిన్న వర్క్‌షాప్‌లతో సంస్థ తన పని ప్రారంభించింది. ఈ వర్క్‌షాప్‌లలో బాలికలు టాలీ, ఎక్సెల్, పవర్ పాయింట్, వర్డ్, గూగుల్ ట్రాన్స్‌లేట్, ఇమెయిల్ వంటి ప్రాథమిక విషయాలు నేర్చుకున్నారు. ఇది వారికి ఉద్యోగాలు వెదుక్కోవడంలో, సొంతంగా చిన్న సంస్థలు పెట్టుకోవడంలో సహాయపడింది. కాలక్రమేణా ఈ వర్క్‌షాప్‌లు బాలికలకు నిరంతర మద్దతు, మార్గదర్శకత్వం, సాంకేతిక నైపుణ్యాలను అందించే దీర్ఘకాలిక ప్రోగ్రామ్‌లుగా పరిణామం చెందాయి. సంస్థ పని ఢిల్లీ దాటి బీహార్, పూణే, జార్ఖండ్‌లకు కూడా విస్తరించింది. బాలికల కోసం టెక్ సెంటర్, నైపుణ్యం-నిర్మాణం, సృజనాత్మక వ్యక్తీకరణ, అన్వేషణకు కేంద్రంగా పనిచేస్తుంది.

అదనంగా ఎన్నో ప్రాజెక్టులు

ప్రస్తుతం సంస్థ అనేక డిజిటల్ అక్షరాస్యత ప్రచారాలకు నాయకత్వం వహిస్తుంది. ఇది సురక్షితమైన, సమ్మిళిత ఇంటర్నెట్ వినియోగంపై దృష్టి సారించింది. ముఖ్యంగా వెనుకబడిన కమ్యూనిటీలలో కృషి చేస్తోంది. ఇంట్లో చిన్న చిన్న విద్యుత్ లోపాలను సరిచేయడం నుండి నీటి సంరక్షణపై ఉద్రిక్త నిర్మాణాలు, పాఠశాల ప్రాజెక్టులను నిర్మించడం వరకు అనేక కార్యక్రమాలు చేస్తోంది. అలాగే డిజిటల్ భద్రత, డిజిటల్ గోప్యత, వేగంగా డిజిటలైజ్ అవుతున్న ప్రపంచంలో మహిళల పాత్ర గురించి అవగాహన పెంచడానికి ప్రచారాలను కూడా నిర్వహిస్తోంది. ■





ఈ టిప్స్ ఫాలో అయితే

స్కిన్ కేర్ అనేది ప్రతి ఒక్కరికి వేర్వేరుగా ఉంటుంది. మీరు ఏ వయసు వారైన స్కిన్ కేర్ అవసరం. వృద్ధాప్యం సహజ ప్రక్రియ. దీనిని మనం ఆపలేం. కానీ, సరైన స్కిన్ కేర్‌తో వృద్ధాప్య లక్షణాలను దూరం చేసుకోవచ్చు. మరి ఆ టిప్స్ ఏంటో తెలుసుకోండి.

సీరమ్..

ముప్పైలలో స్కిన్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడం ముఖ్యం. ఇది మృతకణాలను తొలగించి చర్మాన్ని పునరుద్ధరించడంలో సాయపడుతుంది. చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మార్చడంలో సాయపడుతుంది. వారానికి ఓసారి ఇలా చేయడం మంచిది. దీనికోసం ఓట్స్, బియ్యంపిండి, శనగపిండితో ఎక్స్‌ఫోలియేట్ చేయెుచ్చు.

మాయిశ్చరైజర్..

మాయిశ్చరైజర్ చర్మానికి చాలా ముఖ్యం.. దీనిని ఎప్పుడూ స్కిప్ చేయొద్దు. వయసు పెరిగే కొద్దీ స్కిన్ డ్రై అవుతుంది. కాబట్టి, దీనిని తగ్గించేందుకు మాయిశ్చరైజర్ రాయాలి. ఉదయం, సాయంత్రం రాయాలి. గ్లిజరిన్ ఉన్న మాయిశ్చరైజర్ మంచిది. కలబంద, కొబ్బరి నూనె కూడా మంచిది.

సన్‌స్క్రీన్..

ఏ వయసు వారైనా సన్‌స్క్రీన్ చాలా ముఖ్యమైంది. దానిని అస్సలు మర్చిపోవద్దు. ఇది సూర్య కిరణాల నుండి స్కిన్‌ని కాపాడుతుంది.

నీరు తాగడం..

అన్ని వయసుల వారు నీరు తాగడం మంచిది. జుట్టు, చర్మానికి చాలా అవసరం. బ్యాలెన్స్‌డ్ డైట్‌తో పాటు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. హైడ్రేటెడ్ స్కిన్ కోసం రోజుకి 7 నుంచి 8 గ్లాసు నీరు తాగాలి. షుగర్ డ్రింక్స్ తగ్గించాలి. ■

వినోద రంగంపై పైరసీ పంజా

2023లో రూ.22,400 కోట్ల నష్టం : రాబ్ రిపోర్ట్ వెల్లడి



న్యూఢిల్లీ : భారత్‌లోని వినోద రంగానికి అతిపెద్ద సమస్య పైరసీ. దీని కారణంగా ఈ రంగం తీవ్రంగా నష్టపోతున్నదని విశ్లేషకులు, నిపుణుల మాట. పైరసీ కారణంగా 2023లో భారత ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీ ఆర్థికంగా పెద్ద ఎదురుదెబ్బను చూసింది. రూ.22 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఈవై, ఇంటర్నెట్ అండ్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఐఏఎంఏఐ) విడుదల చేసిన రాబ్ రిపోర్ట్ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ నివేదిక సమాచారం ప్రకారం.. పైరసీ ప్రభావంతో భారత సినిమా పరిశ్రమ అక్షరాల రూ.22,400 కోట్లను నష్టపోయింది. ఈ మొత్తంలో రూ.13,700 కోట్లు సినిమా థియేటర్ల నుంచి పైరసీ చేసిన కంటెంట్ నుంచి రాగా, రూ.8700 కోట్లు ఓటీటీ ప్లాట్‌ఫామ్ కంటెంట్ నుంచి వచ్చింది. జీఎస్టీ నష్టం రూ.4,300 కోట్లుగా అంచనా. భారత్‌లోని 51 శాతం మంది పైరసీ కంటెంట్‌ను పొందుతున్నారు. ఇందులో స్ట్రీమింగ్ సర్వీసుల వాటా గణనీయంగా 63 శాతం ఉన్నది. దేశంలో పైరసీని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని నివేదిక ఎత్తి చూపింది. 19 నుంచి 34 ఏండ్ల మధ్య ఉన్న యువ ప్రేక్షకులలో పైరసీ ఎక్కువగా ఉన్నది. ఇక మహిళలు ఓటీటీ షోలను ఇష్టపడుతున్నారనీ, పురుషులు క్లాసిక్ చిత్రాల వైపు మొగ్గు చూపుతున్నారని నివేదిక వివరించింది. దాదాపు 70 శాతం మంది పైరేటెడ్ కంటెంట్ వినియోగదారులు తాము ఎలాంటి ఓటీటీ సబ్‌స్క్రిప్షన్‌లను కొనుగోలు చేయదలుచుకోలేదని తెలిపారు.

చర్యలు అవసరం

పైరసీ ప్రమాదంపై ఐఏఎంఏఐకి చెందిన డిజిటల్ ఎంటర్‌టైన్మెంట్ కమిటీ చైర్మెన్ రోహిత్ జైన్ స్పందించారు. దీనిపై సమిష్టి చర్య అవసరమని తెలిపారు. "భారత్‌లో డిజిటల్ ఎంటర్‌టైన్మెంట్ వేగవంతమైన వృద్ధి కాదనలేనిది. చిత్రీకరించబడిన సినిమాలు 2026 నాటికి రూ.14,600 కోట్లకు చేరుతాయని అంచనా. అయితే, ఇప్పటికే తీవ్రంగా పాకిన పైరసీ కారణంగా దీనికి తీవ్ర ముప్పు పొంచి ఉన్నది. ఈ సమస్యపై పోరాడటం కోసం ప్రభుత్వ సంస్థలు, ఇండస్ట్రీ, వినియోగదారులు ఏకం కావటం అత్యవసరం" అని ఆయన అన్నారు.

మీడియా వాచ్

(మొదటిపేజీ తరువాయి)

నుండే ప్రవహిస్తుంది. అంటే దాన్ని అదానీ సాబ్ కబ్జా చేసేస్తాడా? అపుడు ఇదే ప్రధాన వనరైన ఆ ప్రాంత ప్రజల సాగు నీటి గోసేంటి? దీన్ని ప్రజల దృష్టికి తీసికెళ్లడం మీడియా బాధ్యత కదా? పైగా రోజూ 174 భారీ వాహనాలు ఆ రోడ్లో తిరుగుతాయట! గతంలో బళ్ళారి నుండి కృష్ణపట్నం పోర్టుకు ఐరన్ ఓర్ ఎగుమతుల సందర్భంగా అనేక గ్రామాల్లో ప్రమాదాల బారిన పడకుండా బళ్ళు మానిపించి పిల్లల్ని ఇళ్లలోనే ఉంచేసుకున్న ప్రజల బాధలు చూశాం. ఆ పరిస్థితి ఇక్కడ పునరావృతం కారాదు. ఐక్యంగా నడిచే ఉద్యమాన్ని పక్కదారి పట్టించి అదానీ సేవకోసమేనా ఈ కిరాయి రాతలు? సూర్యుని ఎండ నీకు ఎంత చుర్రుమనిపించినా, ఎంత కోపమొచ్చినా సూర్యునిపై ఉమ్మేస్తే ఏమవుతుందో వేరే చెప్పనక్కర్లేదు!

జమ్మూకాశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరించండి

(మొదటిపేజీ తరువాయి)

ఒమర్ అబ్దుల్లా గురువారం ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించాలని సీఎం ఒమర్ అబుల్లా ప్రధానిని కోరారు. ఇటీవల రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. తాజా భేటీలో ఆ తీర్మానాన్ని ప్రధానికి అందించినట్టు సమాచారం. ప్రధాని మోడీని కలుసుకోవడానికి ముందు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో ఒమర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. జమ్మూకాశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హెూదా పునరుద్ధరణ అంశంపై వీరిద్దరూ చర్చించినట్టు తెలిసింది. ఈ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించే యోచనలో కేంద్రం ఉందని, ఈ మేరకు హామీ లభించిందని కథనాలూ వెలువడ్డాయి. జమ్మూకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది.

డీఏలపై నేడే నిర్ణయం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కరువు భత్యం (డీఏ)పై శుక్రవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఉద్యోగులకు ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో రెండు లేదా మూడు డీఏలను ప్రభుత్వం ప్రకటించే అవకాశమున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం కోసం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. చైర్మెన్‌గా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సభ్యులుగా మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌తోపాటు ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు ఉంటారు. దీపావళి పండుగ తర్వాత మంత్రివర్గ ఉపసంఘం మొదటి సమావేశాన్ని నిర్వహిస్తారు. శాఖల వారీగా సమావేశాలను నిర్వహించి ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తారు. ఆర్థికపరమైన వాటిని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత అంటే మార్చి తర్వాత పరిష్కరిస్తారు. 317 జీవో బాధితుల సమస్యలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ సంఘం నివేదికను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అందించిన విషయం తెలిసిందే. ఆ నివేదికపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారితో తెలంగాణ ఉద్యోగ జేఏసీ నాయకులు సమావేశ మవుతారు. ఆ నివేదికలోని సిఫారసులపై చర్చించి నిర్ణయం తీసుకుంటారు. గురువారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో తెలంగాణ ఉద్యోగ జేఏసీ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సలహాదారులు కె కేశవరావు, సీఎస్ శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ జేఏసీ ఈనెల 22న కార్యాచరణను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే సీఎం ఈ సమావేశాన్ని నిర్వహించినట్టు సమాచారం.'ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. సమస్యల పరిష్కారా నికి ఈ సమావేశం తొలి మెట్టు. డీఏల విషయంలో శుక్రవారం సాయంత్రంలోగా నిర్ణయం ప్రకటిస్తాం. 317 జీవోపై వేసిన కమిటీ నివేదికను సమర్పించిన నేపథ్యంలో క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు. ప్రభుత్వానికి ఉద్యోగులు సహకరించాలి. ఆర్థికేతర సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.'ఉద్యోగుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. 51 డిమాండ్లపై సీఎంతో చర్చించాం. ప్రభుత్వంపై మాకు నమ్మకముంది. ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఉద్యోగులకు రావాల్సిన సౌకర్యాలన్నీ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మంత్రివర్గ ఉపసంఘానికి మా సమస్యలన్నీ తెలియజేస్తాం. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని చూసి సమస్యలను పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఉద్యోగుల బదిలీలు, సర్వీసు అంశాలను పరిష్కరిస్తామన్నారు.'అని ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్ చెప్పారు.

'11 ఏండ్ల తర్వాత ముఖ్యమంత్రితో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. డీఏ, హెల్త్‌కార్డులు, పీఆర్సీ అమలు, సీపీఎస్ రద్దుపై చర్చించాం. 317 జీవోపై మంత్రివర్గ సమావేశంలో చర్చించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. దీపావళి తర్వాత మంత్రివర్గ ఉపసంఘం సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారం కోసం నిర్ణయం తీసుకుంటాం.'అని ఉద్యోగ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ అడిషనల్ సెక్రెటరీ జనరల్ పి శ్రీపాల్‌రెడ్డి, కో చైర్మెన్లు చావ రవి, జి సదానందంగౌడ్, వంగా రవీందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, పి మధుసూదన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, పి నాగిరెడ్డి, ఎం మణిపాల్‌రెడ్డి, టి లింగారెడ్డి, కె లక్ష్మయ్య, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, జి స్థితప్రజ్ఞ, వైస్ చైర్మెన్లు అంజిరెడ్డి, పర్వతి సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శి కె వెంకటేశ్వర్లు, నాయకులు పి కృష్ణమూర్తి, కె కృష్ణుడు, గంగాధర్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ జేఏసీతో సీఎం చర్చించిన అంశాలు

1. డీఏలపై ఆర్థికమంత్రి భట్టి విక్రమార్కతో చర్చించి శుక్రవారం ప్రకటన
2. దశలవారీగా పెండింగ్ బిల్లుల విడుదల
3. శుక్రవారం సీఎస్ సమక్షంలో 317 జీవో నివేదిక ప్రతులను ఉద్యోగ సంఘాలకు అందజేస్తారు. వాటి సూచనల మేరకు మంత్రివర్గంలో చర్చించి ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుంది.
4. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు. ప్రతిరోజూ రెండు శాఖలపై చర్చించి వీలైనంత త్వరగా నివేదికను రూపొందిస్తుంది.
5. సీపీఎస్ రద్దు అంశాన్ని సమీక్షించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. డీఎస్సీ-2003 వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 754,755ను అమలు చేస్తూ వెంటనే ఓపీఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరిస్తుంది.
6. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఎంటీఎస్ అమలు చేయడానికి నివేదికను తెప్పించుకుని ప్రభుత్వ సానుకూల నిర్ణయం తీసుకుంటుంది.
7. అన్ని గురుకులాలను ఒకే డైరెక్టరేట్ పరిధిలోకి తెచ్చే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నది. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 317 జీవో అమలు, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు కింద వేతనాలు ఇవ్వడానికి సానుకూలమని ప్రకటించింది.
8. పదివేల పీఎస్‌హెచ్‌ఎం పోస్టుల మంజూరుకు తక్షణమే నివేదిక రూపొందించి పదోన్నతులను పూర్తి చేసేందుకు సీఎం సానుకూలంగా స్పందించారు.

పీఏసీ విచారణకు సెబీ చీఫ్ డుమ్మా..

(మొదటిపేజీ తరువాయి)

కారణంగా హాజరు కాలేకపోతున్నానని పేర్కొన్నారు. దీంతో సమావేశాన్ని వాయిదా వేయాలని నిర్ణయించామని పీఏసీ చైర్మెన్ కెసి వేణుగోపాల్ తెలిపారు. ఓ మహిళా అధికారి విజ్ఞాపన చేసినందున సమావేశాన్ని మరో రోజుకు మార్చాలని తాము భావించామని మీడియాతో తెలిపారు.

పీఏసీ ఎదుట హాజరు కాకుండా తనకు మినహాయింపు ఇవ్వాలంటూ మాధబి గతంలోనే అభ్యర్థన పంపారు. అయితే దానిని పీఏసీ తోసిపుచ్చింది. ఆ తర్వాత కమిటీ ఎదుట తాను, తన అధికారులు హాజరవుతారని ఆమె సమాచారం ఇచ్చారు. గౌతం అదానీకి చెందిన విదేశీ పెట్టుబడి సంస్థలతో మాధబి అంటకాగుతున్నారని అమెరికన్ సంస్థ హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం తెలిసిందే. అదే విధంగా మాధబి సెబీలో చేరినప్పటికీ ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి ఆదాయాలు పొందుతున్నారని.. తన భర్త ధావల్ బచ్‌కు చెందిన అడ్వైజరీ కన్సల్టెన్సీ సంస్థతో కార్పొరేట్ సంస్థలతో పరస్పర ప్రయోజనాలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పలు సార్లు విమర్శలు చేసింది. మాధబిపై వెల్లువల వచ్చిన విమర్శలపై విచారణకు హాజరు కావాలని పీఏసీ నోటీసులు పంపించగా.. ఆమె గైర్హజరు కావడం గమనార్హం.

అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మీదుగా కొత్త రైల్వే లైన్‌కు కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. దీనిని రూ.2,245 కోట్లతో ఐదేండ్లలో పూర్తి చేయనున్నారు. గురువారం ప్రధాని మోడీ అధ్యక్షతన కేంద్ర మంత్రి వర్గ సమావేశం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కేంద్ర మంత్రి వర్గ సమావేశాల నిర్ణయాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రుపాలెం-నంబూరు మధ్య అమరావతి మీదుగా 57 కిలో మీటర్ల మేర కొత్త లైన్ నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. కొత్త రైలు మార్గం ప్రాజెక్ట్ ఎర్రుపాలెం-అమరావతి-నంబూరు ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్‌టిఆర్ విజయవాడ, గుంటూరు జిల్లాలు, తెలంగాణలోని ఖమ్మం జిల్లాల మీదుగా ప్రయాణిస్తుందన్నారు. కృష్ణా నదిపై 3.2 కిలోమీటర్ల పొడవైన బ్రిడ్జిని నిర్మిస్తామని తెలిపారు. ఈ కొత్త లైన్ ప్రతిపాదన ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదిత రాజధాని "అమరావతి"కి ప్రత్యక్ష కనెక్టివిటీని అందిస్తుందని అన్నారు.

ఈ రైల్వే ప్రాజెక్టులతో మూడు రాష్ట్రాల్లో రైల్వే లైన్‌పెంపు

రైల్వే మంత్రిత్వ శాఖ అంచనా వ్యయం రూ.6,798 కోట్లతో రెండు రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనలకు ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఈఏ) ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులతో మూడు రాష్ట్రాల్లోని ఎనిమిది జిల్లాలు అంటే, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్‌లను కవర్ చేస్తూ దాదాపు 313 కిలోమీటర్ల మేర రైల్వే లైన్‌ను పెంచనున్నట్టు చెప్పారు. ఇందులో ఏపీకి 57 కిలో మీటర్ల లైను కాగా, బీహార్‌కి ఏకంగా 256 కిలోమీటర్ల లైన్ వేయనున్నారు. ఇన్ స్పేస్ ఆధ్వర్యంలో అంతరిక్ష రంగానికి రూ.1,000 కోట్ల వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు.

'హైడ్రా'తో పేదల ఇండ్లు కూల్చితే ఊరుకోం

(మొదటిపేజీ తరువాయి)

తొలగించడం సమంజసం కాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. బలవంతపు ఇండ్ల తొలగింపుతో 15 వేల కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గురువారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని మోటాపురం గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) 9వ మండల మహాసభకు తమ్మినేని హాజరై మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం కులమతాల మధ్య ఉద్రేకాలు సృష్టిస్తూ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తోందన్నారు. రాజ్యాంగాన్ని ఎత్తేసి మత రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. బీజేపీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని అమలు చేయకుండా మతం పేరుతో దుర్మార్గపు పాలను కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీని అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేవలం రూ. 18 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. సాంకేతిక కారణాల పేరుతో రుణమాఫీ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చేస్తుందని ఆరోపించారు. ఇక రైతు భరోసా ఊసే లేదన్నారు. భవిష్యత్తులో పథకాన్ని ఎత్తేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. రాబోయే కాలంలో ఎర్రజెండా పార్టీలన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు పార్టీలకు చెందిన 150 ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక పేరుతో ముందుకు సాగుతామన్నారు. ఇప్పటికే 15 పార్టీల్లో ఆరు పార్టీలతో చర్చించినట్టు తెలిపారు. ఈ మహాసభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, గుడవర్తి నాగేశ్వరరావు, షేక్ బషీరుద్దీన్, బండి పద్మ, చింతలచెరువు కోటేశ్వరరావు, కొమ్ము శ్రీను, నేలకొండపల్లి, కూసుమంచి మండల కార్యదర్శులు కేవీ రామిరెడ్డి, ఎడవల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత్, కివీస్ టెస్టు సమరం బెంగళూర్ నుంచి పుణెకు చేరుకుంది. పిచ్‌పై పేస్, అదనపు బౌన్స్ స్థానంలో స్పిన్నర్లకు టర్న్ లభించగా..టీమ్ ఇండియా యువ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఏడు వికెట్ల మాయజాలంతో మ్యాజిక్ చేశాడు. వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్వన్ సైతం మూడు వికెట్లతో మాయ చేయగా పుణెలో న్యూజిలాండ్ బ్యాటర్లకు ముకుతాడు పడింది. తొలి ఇన్నింగ్స్‌లో కివీస్ 259 పరుగులకే కుప్పకూలింది.



వాషింగ్టన్ మాయ

- ఏడు వికెట్లతో సుందర్ మాయజాలం
- న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ 259 ఆలౌట్
- రచిన్ రవీంద్ర, కాన్వే అర్థ సెంచరీలు

భారత్,న్యూజిలాండ్ రెండో టెస్టు తొలి రోజు

నవతెలంగాణ-పుణె

పుణెలో ఆఫ్ స్పిన్నర్లు అదరగొట్టారు. యువ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ (7/59), రవిచంద్రన్ అశ్విన్ (3/64) న్యూజిలాండ్ బ్యాటర్లను మాయలో పడేశారు. ఇద్దరు ఆఫ్ స్పిన్నర్లు పది వికెట్లు పంచుకోవటంతో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 259 పరుగులకు కుప్పకూలింది. డెవాన్ కాన్వే (76, 141 బంతుల్లో 11 ఫోర్లు), రచిన్ రవీంద్ర (65, 105 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) స్పిన్ మ్యాజిక్‌ను ఎదుర్కొని అర్థ సెంచరీలు సాధించారు. న్యూజిలాండ్‌కు మంచి స్కోరు అందించారు. తొలి రోజు ఆట ఆఖర్లో కెప్టెన్ రోహిత్ శర్మ (0) వికెట్ కోల్పోయిన టీమ్ ఇండియా.. తొలి ఇన్నింగ్స్‌లో 16/1తో పోరాడుతోంది. యశస్వి జైస్వాల్ (6 బ్యాటింగ్), శుభ్‌మన్ గిల్ (10 బ్యాటింగ్) అజేయంగా ఆడుతున్నారు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో మరో 243 పరుగుల వెనుకంజలో నిలిచింది.



మెరిసిన కాన్వే రచిన్

స్పిన్ పిచ్‌పై టాస్ నెగ్గిన న్యూజిలాండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఉదయం సెషన్లో పేసర్లు బుమ్రా, ఆకాశ్ దీప్‌లపై కివీస్ ఓపెనర్లు అలవోకగా పరుగులు పిండుకున్నారు. ఆరంభంలోనే బంతి అందుకున్న అశ్విన్.. భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కెప్టెన్ టామ్ లేథమ్ (15)ను ఎల్బీగా అవుట్ చేశాడు. కానీ మరో ఓపెనర్ డెవాన్ కాన్వే (76), విల్ యంగ్ (18) భాగస్వామ్యం నిర్మించారు. లంచ్ విరామానికి ముందు యంగ్ సైతం నిష్క్రమించినా.. న్యూజిలాండ్ మంచి పొజిషన్‌లోనే నిలిచింది. లంచ్ తర్వాత సెషన్లో కివీస్ మూడు వికెట్లు చేజార్చుకున్నా విలువైన పరుగులు చేసింది. ఆరు ఫోర్లతో 109 బంతుల్లో డెవాన్ కాన్వే అర్థ సెంచరీ సాధించాడు. తొలి టెస్టులో చెలరేగిన రచిన్ రవీంద్ర ఇక్కడా జోరు చూపించాడు. మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 93 బంతుల్లోనే ఫిఫ్టీ మార్క్ చేరుకున్నాడు. ఈ జోడీ మెరుపులతో న్యూజిలాండ్ భారీ స్కోరు దిశగా సాగింది. లోయర్ ఆర్డర్‌లో మిచెల్ శాంట్నర్ (33, 51 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులు) విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. రెండు సిక్సర్లు, మూడు ఫోర్లు బాదిన శాంట్నర్ కివీస్‌కు 250 ప్లస్ పరుగులు అందించాడు.

సుందర్ మాయజాలం

కివీస్‌తో సిరీస్‌కు భారత జట్టులోనే లేని వాషింగ్టన్ సుందర్.. రెండో టెస్టు తొలి రోజు కెరీర్ అత్యుత్తమ గణాంకాలు నమోదు చేశాడు. పిచ్ లభించిన టర్న్‌ను సద్వినియోగం చేసుకున్న వాషింగ్టన్ సుందర్ వికెట్ల జాతర సాగించాడు. తొలి అశ్విన్ మూడు వికెట్లతో మెరువగా.. వాషింగ్టన్ సుందర్ న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌ను శాసించాడు. రచిన్ రవీంద్ర, డార్లీ మిచెల్, టామ్ బ్లండెల్, గ్లెన్ ఫిలిప్స్, మిచెల్ శాంట్నర్, టిమ్ సౌథీ, అజాజ్ పటేల్‌లను పెవిలియన్‌కు చేర్చాడు. న్యూజిలాండ్‌ను 79.1 ఓవర్లలో 259 పరుగులకే పరిమితం చేశాడు.

మూడు మార్పులు

భారత జట్టులో మూడు మార్పులు చేశారు. బ్యాటింగ్ లైనప్‌లో కెఎల్ రాహుల్ స్థానంలో సర్ఫరాజ్ ఖాన్ చోటు సాధించాడు. బౌలింగ్ విభాగంలో రెండు మార్పులు చోటుచేసు కున్నాయి. పేస్ విభాగంలో మహ్మద్ సిరాజ్‌ను కాదని ఆకాశ్ దీప్‌ను ఎంచుకోగా.. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ నేరుగా తుది జట్టులోకి వచ్చాడు.

స్కోరు వివరాలు :

న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ : టామ్ లేథమ్ (ఎల్బీ) అశ్విన్ 15, డెవాన్ కాన్వే (సి) పంత్ (బి) అశ్విన్ 76, విల్ యంగ్ (సి) పంత్ (బి) అశ్విన్ 18, రచిన్ రవీంద్ర (బి) వాషింగ్టన్ 65, డార్లీ మిచెల్ (ఎల్బీ) వాషింగ్టన్ 18, టామ్ బ్లండెల్ (ఎల్బీ) వాషింగ్టన్ 3, గ్లెన్ ఫిలిప్స్ (బి) వాషింగ్టన్ 9, మిచెల్ శాంట్నర్ (బి) వాషింగ్టన్ 33, టిమ్ సౌథీ (బి) వాషింగ్టన్ 5, అజాజ్ పటేల్ (బి) వాషింగ్టన్ 4, విలియం ఓరౌర్క్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 13, **మొత్తం :** (79.1 ఓవర్లలో ఆలౌట్) 259.

వికెట్ల పతనం : 1-32, 2-76, 3-138, 4-197, 5-201, 6-204, 7-236, 8-242, 9-252, 10-259.

బౌలింగ్ : జస్‌ప్రీత్ బుమ్రా 8-2-32-0, ఆకాశ్ దీప్ 6-0-41-0, రవిచంద్రన్ అశ్విన్ 24-2-64-3, వాషింగ్టన్ సుందర్ 23.1-4-59-7, రవీంద్ర జడేజా 18-0-53-0.

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ నాటౌట్ 6, రోహిత్ శర్మ (బి) టిమ్ సౌథీ 0, శుభ్‌మన్ గిల్ నాటౌట్ 10, ఎక్స్‌ట్రాలు : 0, **మొత్తం :** (11 ఓవర్లలో వికెట్ నష్టానికి) 16.

వికెట్ల పతనం : 1-1.

బౌలింగ్ : టిమ్ సౌథీ 3-1-4-1, విలియం ఓరౌర్క్ 3-2-5-0, అజాజ్ పటేల్ 3-1-5-0, మిచెల్ శాంట్నర్ 2-0-2-0.

బాక్సింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తా

భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్



హైదరాబాద్ : 2024 పారిస్ సమ్మర్ ఒలింపిక్స్‌లో పతకం సాధించలేకపోవటం తీవ్ర నిరుత్సాహానికి గురి చేసిందని భారత స్టార్ బాక్సర్, ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్ చెప్పింది. ఒలింపిక్స్‌లో పతకం సాధించాలనే స్వప్నం సాకారం కోసం ఎంతగానో కష్టపడ్డాను. కానీ, పారిస్ గేమ్స్‌లో సీడింగ్ లభించకపోవడం, ప్రతికూల డ్రాలో ఆడటం తీవ్ర ప్రభావం చూపిందని చెప్పింది. పతకం లేకుండా వెనుదిరగడం చాలా బాధించింది. పారిస్ బాధను మరిచిపోయి బలంగా పుంజుకుంటానని రానున్న కామన్వెల్త్, ఆసియా గేమ్స్‌పై దృష్టి పెడతానని నిఖత్ తెలిపింది. రెండు సార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన ఘనతను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి డీఎస్పీగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి నిఖత్ కృతజ్ఞతలు తెలిపింది. ' ప్రభుత్వం నాకు డిప్యూటీ కలెక్టర్ స్థాయి ఉద్యోగం ఆఫర్ చేసినా చిన్నప్పటి నుంచి పోలీస్ కావాలని అనుకున్నాను. కాబట్టి డీఎస్పీ పోస్టునే అడిగా. ఈ ఉద్యోగం నాపై బాధ్యతను మరింత పెంచింది. అందరితోపాటు ట్రైనింగ్ కూడా తీసుకుంటా. ఉద్యోగం, వ్యక్తిగత పనుల నేపథ్యంలో పర్సనల్ కోచ్‌ను కేటాయిస్తే హైదరాబాద్‌లోనే ప్రాక్టీస్ చేసుకుంటా. భారత కోచ్‌ను ఇవ్వాలని బాక్సింగ్ ఫెడరేషన్‌ను కోరాను. హైదరాబాద్‌లో సరైన ఇండోర్ బాక్సింగ్ అకాడమీ, సదుపాయాలు లేవు. కాబట్టి గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీ మాదిరిగా సిటీలో అత్యుత్తమ బాక్సింగ్ అకాడమీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం అకాడమీ కోసం స్థలం ఇవ్వాలని కోరాను. ఈ అకాడమీలో నాలాంటి బాక్సర్లు, ఎంతో మంది యంగ్‌స్టర్స్ కోచింగ్ తీసుకోవచ్చు' అని నిఖత్ తెలిపింది.

బెంగాల్ వారియర్స్ బోణీ

యూపీ యోధాస్‌పై 32-29తో గెలుపు
ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్



హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో బెంగాల్ వారియర్స్ బోణీ కొట్టింది. హ్యాట్రిక్ విజయంపై కన్నేసి బరిలోకి దిగిన యూపీ యోధాస్‌పై బెంగాల్ వారియర్స్ మెరుపు విజయం నమోదు చేసింది. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్‌స్టేడియంలో గురువారం జరిగిన తొలి మ్యాచ్‌లో యూపీ యోధాస్‌పై బెంగాల్ వారియర్స్ 32-29తో గెలుపొందింది. ఉత్కంఠ మ్యాచ్‌లో మూడు పాయింట్ల తేడాతో విజయం సాధించిన బెంగాల్ వారియర్స్.. యూపీ యోధాస్‌కు సీజన్లో తొలి ఓటమి రుచి చూపించింది. బెంగాల్ వారియర్స్ సమిష్టి ప్రదర్శనతో రాణించింది. రెయిడర్లు మణిందర్ సింగ్ (8), నితిన్ (7), సుశీల్ (7) అదరగొట్టారు. యూపీ యోధాస్ ఆల్‌రౌండర్ భరత్ (13) సూపర్ టెన్‌తో షో చేసినా.. ఫలితం దక్కలేదు. ప్రథమార్థంలో 12-11తో ఆధిక్యం సాధించిన బెంగాల్ వారియర్స్.. ద్వితీయార్థంలో రెట్టించిన ఉత్సాహంతో పాయింట్లు సాధించింది.

కివీస్‌పై భారత్ గెలుపు

59 పరుగులతో తొలి వన్డేలో విజయం



అహ్మదాబాద్ : టీ20 ప్రపంచకప్ ఓటమికి టీమ్ ఇండియా ప్రతీకారం తీర్చుకుంది. మహిళల పొట్టి ప్రపంచకప్ విజేత న్యూజిలాండ్‌పై అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన తొలి వన్డేలో 59 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా అమ్మాయిలు 44.3 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తేజల్ (42), దీప్తి (41), షెఫాలీ వర్మ (33),జెమీమా రొడ్రిగస్ (35), యస్తికా భాటియా (37) రాణించారు. ఛేదనలో న్యూజిలాండ్ అమ్మాయిలు చతికిల పడ్డారు. రాధ యాదవ్ (3/35), సైమ (2/26)లు మెరవటంతో న్యూజిలాండ్ 40.4 ఓవర్లలో 168 పరుగులకే కుప్పకూలింది. మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యం సాధించింది.

నవంబర్ 4 నుంచి బ్లైండ్ క్రికెట్ టోర్నీ



హైదరాబాద్ : వచ్చే నెల 4 నుంచి 7 వరకు తెలంగాణ బ్లైండ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్టు ది తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం (టీడీసీఏ) అధ్యక్షుడు అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణ వ్యాప్తంగా ఆరు జట్లు పోటీపడుతున్న బ్లైండ్ చాలెంజర్ కప్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర డిజిపి జితేందర్ హాజరు కానున్నారు. ఈ మేరకు టీడీసీఏ అధ్యక్షుడు అల్లీపురంతో కలిసి బ్లైండ్ క్రికెట్ సంఘం ప్రతినిధులు గురువారం డిజిపిని ఆయన కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు.

పుష్ప 2.. సరికొత్త రికార్డులు ఖాయం



నవీన్ యెర్నేని, రవిశంకర్

డిసెంబర్ 6వ తేదీన విడుదల చేయాల్సిన 'పుష్ప 2' చిత్రాన్ని ఒక్క రోజు ముందుగానే అంటే డిసెంబర్ 5వ తేదీన విడుదల చేయ బోతున్నారు.

అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కలయికలో రాబోతున్న చిత్రం 'పుష్ప -2'. ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎదురుచూస్తున్న ఈ చిత్రం ఒకరోజు ముందుగానే అంటే డిసెంబరు 5న విడుదల కానుంది. మైత్రీమూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్‌తో నిర్మాణం జరుపుకుంటున్న ఈ చిత్రానికి నవీన్ యెర్నేని. వై.రవిశంకర్ నిర్మాతలు. ఈ చిత్ర విడుదల తేదీని తెలియ జేయడానికి గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈ చిత్రాన్ని ఇండియా వైడ్ పంపిణీ చేస్తున్న పంపిణీదారులు కూడా పాల్గొన్నారు.

నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, 'మేము ఇంతకు ముందు చెప్పిన దాని కన్నా ఒక రోజు ముందుగా, అంటే డిసెంబర్ 5 న ప్రేక్షకుల ముందుకు వస్తున్నాం. కచ్చితంగా ఒక పెద్ద సినిమాగా మారింది. రిలీజ్ కూడా ఘనంగా ప్లాన్ చేస్తున్నాం. ఈ సినిమా అందరి అంచనాలకి మించి ఉండబోతుంది' అని అన్నారు.

'ఈ సినిమా పెద్ద హిట్ అవుతుంది అని మా అందరికీ నమ్మకం ఉంది. మా తోటి డిస్ట్రిబ్యూటర్లందరికీ అభినందనలు. మా అందరి ముందు పెద్ద గోల్స్ ఉన్నాయి. డిసెంబర్ 5న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. వైజాగ్ నుంచి బళ్లారి సాయి, సతీష్, ఈస్ట్ నుంచి రాయుడు, కృష్ణ బన్నీ వాస్, ధీరజ్, వెస్ట్ ఎల్వీఆర్, గుంటూరు యువీ వంశీ, నెల్లూరు భాస్కర్ రెడ్డి, సీడెడ్ అభిషేక్ రెడ్డి మా టీమ్. మేమందరం ఈ సినిమాతో పెద్ద హిట్ కొట్టాలని కోరుకుంటూ మీ ఆశీర్వాదం కోరుతున్నాం. సినిమా వర్క్ అంతా బాగా జరుగుతుంది' అని మరో నిర్మాత రవిశంకర్ చెప్పారు.

మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశి మాట్లాడుతూ, 'నైజంలో మేం ఈ సినిమా విడుదల చేస్తున్నాం. ఈ ఏరియాలో సినిమా పెద్ద నెంబర్‌ని ఎచీవ్ చేస్తుంది' అని తెలిపారు. తమిళంకి సంబంధించి ఏజీఎస్ డిస్ట్రిబ్యూటర్ మాలి మాట్లాడుతూ, 'పుష్ప ఒక బ్రాండ్‌గా మారింది. తమిళ్‌లో ఈ సినిమాకి పెద్ద రిలీజ్ ఇచ్చాం. ఈ సినిమాకి డబుల్ డిజిట్ ఓపెనింగ్ ఉంటుంది అని మేము విశ్వసిస్తున్నాం. మేము ఇటీవలే 806 స్క్రీన్స్‌లో విజయ్ 'గోట్' సినిమా విడుదల చేసాం. పుష్ప2ని కూడా అన్ని స్క్రీన్స్‌లో రిలీజ్ చేస్తున్నాం' అని చెప్పారు.

మెప్పించే గ్యాంగ్‌స్టర్



చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్


చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో, హీరోయిన్లుగా నటించిన సినిమా 'గ్యాంగ్‌స్టర్'.

వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహ సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా నేడు (శుక్రవారం) ప్రపంచ వ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ కానుంది.

ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో హీరో ఆకాష్ పూరి అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ట్రైలర్, ఇతర కంటెంట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ప్రేక్షకులు తప్పకుండా ఈ మూవీకి కనెక్ట్ అవుతారు. టెక్నికల్‌గా క్వాలిటీగా మూవీ చేశారు. ఫైట్స్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, రచన, నిర్మాత దర్శకత్వం..ఇవన్నీ ఒక్కరే చేయడం ఈజీ కాదు. చంద్రశేఖర్ రాథోడ్ అమేజింగ్ వర్క్ చేశారు. సినిమా మంచి హిట్ కావాలని కోరుకుంటున్నా' అని అన్నారు.

సినిమా మీద ప్యాషన్‌తో ఈ సినిమాను రూపొందించాను. సినిమా తెరకెక్కించడం, హీరోగా నటించడం నా కల. ఈ చిత్రంతో ఆ డ్రీమ్ నిజమైంది. అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా మంచి కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించాను. మా మూవీ థియేటర్స్‌లోకి వస్తోంది. మీరంతా సినిమా చూసి ఎలా ఉందో మీ రెస్పాన్స్ తెలియజేస్తారని కోరుకుంటున్నా' అని హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ చెప్పారు. ఈ చిత్రానికి కెమెరామెన్ - జీఎల్ బాబు, ఫైట్స్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, రచన, నిర్మాత దర్శకత్వం- చంద్రశేఖర్ రాథోడ్.



వరుణ్ తేజ్

తస్సాదియ్యా.. సందడి షురూ

వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'మట్కా' నవంబర్ 14న థియేటర్లలోకి రానుంది. కరుణ కుమార్ దర్శకత్వంలో వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి నిర్మిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ఫస్ట్ సింగిల్ ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.

జీవీ ప్రకాష్ కుమార్ అందిస్తున్న మ్యూజిక్ ఈ సినిమాకి వన్ ఆఫ్ ది మేజర్ హైలెట్. తాజాగా విడుదల చేసిన సెకండ్ సింగిల్- తస్సాదియ్యా దీనికి నిదర్శనం. ఇప్పటికే ఫస్ట్ సింగిల్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. రెట్రో బీట్స్, పవర్ ఫుల్ కంపోజిషన్‌తో వచ్చిన సెకండ్ సింగిల్ తస్సాదియ్యా ఇన్‌స్టంట్ హిట్‌గా అలరించింది. భాస్కరభట్ల రాసిన లిరిక్స్ వింటేజ్ టైమ్స్‌లో లైఫ్ ఎసెన్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. మనో లైవ్లీ వోకల్స్ పదాలకు జీవం పోశాయి. వరుణ్ తేజ్ ఈ పాటలో ఎనర్జిటిక్‌గా కనిపించారు, స్పాట్-ఆన్ స్టైలింగ్‌తో అదరగొట్టారు. వరుణ్ తేజ్ డ్యాన్స్ మూమెంట్స్ కన్నులవిందుగా ఉన్నాయి. నోస్టాల్జియా అండ్ రిఫ్రెష్ వైబ్‌తో పాట అదిరిపోయింది అని చిత్ర యూనిట్ తెలిపింది. 'ఇప్పటివరకు వరుణ్‌తేజ్ చేసిన చిత్రాలతో పోలిస్తే ఈ సినిమా చాలా వైవిధ్యంగా ఉంటుంది. అలాగే ఆయన పోషించిన పాత్రలతోనూ ఈ సినిమాలోని పాత్ర చాలా వినూత్నంగా ఉంటుంది. నాలుగు భిన్న గెటప్స్‌తో ఆయన అలరించనున్నారు. ఓ సరికొత్త బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా అటు ప్రేక్షకులను, ఇటు వరుణ్‌తేజ్ అభిమానులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశపర్చదనే నమ్మకాన్ని మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు.

ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహీ హీరోయిన్లుగా నటిస్తున్నారు. నవీన్ చంద్ర, అజయ్ ఘోష్, కన్నడ కిషోర్, రవీంద్ర విజయ్, పి రవి శంకర్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్, నిర్మాతలు: డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, సంగీతం: జివి ప్రకాష్ కుమార్, డీవోపీ: ఎ కిషోర్ కుమార్, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్ ఆర్, సీఈఓ: ఈవీవీ సతీష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఆర్కే జానా, ప్రశాంత్ మండవ, సాగర్.

నవచిత్రం

కంగువ.. అద్భుతమైన సినిమా : హీరో సూర్య



శివ, సూర్య, జ్ఞానవేల్ రాజా

హీరో సూర్య నటిస్తున్న భారీ చిత్రం 'కంగువ'. ఈ చిత్రాన్ని పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా నవంబర్ 14న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో దర్శకుడు శివ మాట్లాడుతూ, 'వెయ్యేళ్ల కిందట ఆదిమానవుల టైమ్ నుంచి ఐదు తెగల మధ్య జరిగే పోరాటాన్ని నేపథ్యంగా ఎంచుకుని స్క్రిప్ట్ తయారు చేశాం. ట్రైలర్ చూసినప్పుడు ఎలాంటి గొప్ప ఫీలింగ్ కలిగిందో థియేటర్‌లోనూ అలాంటి అనుభూతికి లోనవుతారు' అని తెలిపారు.

'అభిమానులు నాపై చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతగా వారికి గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే 'కంగువ' లాంటి గొప్ప సినిమా చేశాను. ఇది ఇప్పటివరకు స్క్రీన్ మీద మీరు చూడని ఒక అరుదైన అద్భుతమైన సినిమా. దర్శకుడు శివ వల్లే ఇది సాధ్యమైంది. ఇలాంటి సినిమాలు చేసేందుకు దర్శకుడు రాజమౌళి స్ఫూర్తినిచ్చారు' అని హీరో సూర్య అన్నారు.

బాలు పాడిన చివరి పాట చిరుప్రాయం.. విడుదల



పీఎస్ బలరామ్, మోహన్‌లాల్

పీఎస్ బీ సినిమాస్ బ్యానర్ పై తెరకెక్కుతున్న యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ 'డియర్ కృష్ణ'. పీఎస్ బలరామ్ రచయితగా, నిర్మాతగా ఈ సినిమా ద్వారా పరిచయం అవుతున్నారు.

ఈ కథకి దినేష్ బాబు డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించారు. అక్షయ్ హీరోగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో 'ప్రేమలు' చిత్రం ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా కనిపించనున్నారు. వీరితో పాటు ఐశ్వర్య కూడా హీరోయిన్‌గా నటిస్తున్నారు.

రియల్ ఇన్సిడెంట్స్‌ను ప్రేరణగా తీసుకొని పీఎస్ బలరామ్ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రాసుకున్నారు. హృదయాన్ని బరువెక్కించే ఓ విషాద సంఘటన, శ్రీకృష్ణున్నే భక్తులు ఆ భారం అంతా ఆయనపై వేశారు. డాక్టర్లే ఏం చేయలేమన్న పరిస్థితుల్లో ఓ మిరాకిల్ జరిగింది. ఇలాంటి అద్భుతమైన కథ ఇతివృత్తమే ఈ సినిమా సబ్జెక్ట్.

నమ్మలేని నిజాలు కాదు ఎవరూ ఊహించలేని స్క్రీన్ ప్లే రాసిన ఆ భగవంతుడు శ్రీ కృష్ణుని దయతోనే ఈ సినిమా నిర్మించినట్లు నిర్మాత పీఎస్ బలరామ్ పేర్కొన్నారు. కాగా ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ సింగిల్ 'చిరుప్రాయం' పాటను మోహన్ లాల్ చేతుల మీదుగా విడుదల చేశారు. ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం పాడిన చివరి పాట ఇది కావడం విశేషం. ఈ సందర్భంగా మోహన్ లాల్ మాట్లాడుతూ, 'శ్రీకృష్ణుడు చేసిన ఒక మిరాకిల్ పాయింట్ ఆధారంగా తీస్తున్న ఈ సినిమాలోని పాటలన్నీ అద్భుతంగా ఉంటాయి. ముఖ్యంగా ఇప్పుడు నేను రిలీజ్ చేసిన ఫస్ట్ సాంగ్ నా మనసును హత్తుకుంది. లెజెండ్రీ సింగర్ ఎస్పీ బాలు పాడిన ఈ పాట మీ హృదయాలను కూడా హత్తుకుంటుంది. ఈ పాటలాగే సినిమా కూడా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

అమ్మ మెడికల్ షాప్‌పై దాడి

- రూ.2.22 లక్షల మందులు సీజ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా అమన్‌గల్ మండలం, అమన్‌గల్ గ్రామంలోని అమ్మ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్‌పై విశ్వసనీయ సమాచారం మేరకు డ్రగ్ కంట్రోల్ అధికారులు దాడులు నిర్వహించారు. డ్రగ్ లైసెన్స్ లేకుండా చట్టవిరుద్ధంగా నడిపిస్తూ మెడికల్ షాపులో నిల్వ ఉంచిన రూ.2.22 లక్షల విలువైన మందులను స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకులు జె.భాగ్యలక్ష్మి, జె.నర్సింహ ఈ మెడికల్ షాపును నడిపిస్తున్నట్టు తెలిపారు. 75 రకాల ఔషధాలను గుర్తించగా అందులో యాంటీ బయాటిక్స్, యాంటీ ఫంగల్, యాంటీ అల్సర్ తదితర మందులున్నాయి. డ్రగ్ లైసెన్స్ లేకుండా మందుల విక్రయాలు, నిల్వలు ఉంచే వారిని ఎవరినీ వదిలేది లేదని డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఔషధాలకు సంబంధించి ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై తమ టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-6969కి పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు.

సంగారెడ్డి మెడికల్ కాలేజీలో డిప్లొమో ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంగారెడ్డి గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను రెండేండ్ల డిప్లొమో ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్సును ప్రారంభించినట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 30 సీట్లు ఉండగా, డిప్లొమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్సులోనూ 30 సీట్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో ప్రవేశాల కొరకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఏదైనా సందేహాలుంటే ఫోన్ నెంబర్ 73829 44897లో ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంప్రదించాలని సూచించారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి సహాయనిధికి బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.కోటి విరాళం ప్రకటించింది. గురువారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి బ్యాంక్ ఆఫ్ బరోడా జనరల్ మేనేజర్ రితేష్ కుమార్, డీజీఎం ఎంవీఎస్ సుధాకర్ చెక్‌ను అందజేశారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ ఇప్పించండి

- రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి : మంత్రి డాక్టర్ సీతక్కకు సీఐటీయూ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధి హామీ చట్టంలో భాగంగా పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ వర్తింపజేయాలని తెలంగాణ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్(సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క)కు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూపాల్, ఎం.నారాయణగౌడ్ వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో 2006 నుంచి ఏడు వేల మంది ఫీల్డు అసిస్టెంట్లు పనిచేస్తున్నారని తెలిపారు. కనీస వేతనం అడిగితే ఉద్యోగాల్లో నుంచి గత ప్రభుత్వం తీసేసిందనీ, ఎన్నికల ముందు మళ్లీ విధుల్లోకి తీసుకున్నదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచుతామనీ, ఉద్యోగ భద్రత కల్పిస్తామని మేనిఫెస్టోలో హామీనిచ్చిందని గుర్తుచేశారు. పైస్థాయి ఉద్యోగులకు పేస్కేలు ప్రకటించి ఫీల్డు అసిస్టెంట్లకు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. సర్క్యులర్ 4779ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాలను రూ.26వేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నుంచి ఇచ్చే రూ.8 వేల అలవెన్సులను ఫీల్డ్ అసిస్టెంట్లకు వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

కేరళలో ఎల్‌డిఎఫ్ అభ్యర్థుల నామినేషన్లు

- నామినేషన్ దాఖలు చేస్తున్న సిపిఎం అభ్యర్థి ప్రదీప్

కొచ్చి: కేరళలోని చెలక్కర అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సిపిఎం అభ్యర్థిగా యుఆర్ ప్రదీప్, పలక్కాడ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎల్‌డిఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా డాక్టర్ పి.సరైన్ గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థులకు మద్దతుగా వేలాదిమంది ర్యాలీల్లో పాల్గొన్నారు.

జస్టిస్ సంజీవ్ ఖన్నా నేపథ్యం

న్యూఢిల్లీ : సుప్రీంకోర్టు 51వ ప్రధానన్యాయమూర్తిగా నియమితులలైన జస్టిస్ సంజీవ్ ఖాన్నా 1960 మే 14న జన్మించారు. 1983లో ఢిల్లీ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేయించుకున్నారు. తొలుత ఆయన ఢిల్లీలోని తీస్‌హజారీ జిల్లా కోర్టులోనూ, ఆ తర్వాత ఢిల్లీ హైకోర్టులోను, ట్రిబ్యునళ్లలోనూ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. రాజ్యాంగ చట్టాలు, ఆదాయ పన్ను, ప్రత్యక్ష పన్నులు, ఆర్బిట్రేషన్, కమర్షియల్ చట్టాలు, కంపెనీ చట్టాలు, భూ చట్టాలు, పర్యావరణ చట్టాలు, వైద్య నిర్లక్ష్యానికి సంబంధిన అంశాలు ఇలా విభిన్నమైన రంగాలు, విభిన్నమైన కేసుల్లో ఆయన వాదనలు వినిపించారు. ఆదాయపన్ను శాఖకు సుదీర్ఘకాలం సీనియర్ స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. దేశ రాజధాని ప్రాంతం ఢిల్లీ (ఎన్‌సిటిడి)లో సివిల్ వ్యవహారాలకు సంబంధించి స్టాండింగ్ కౌన్సిల్‌గా 2004లో ఆయన నిమితులయ్యారు. అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గానూ, అమికస్ క్యూరీగానూ ఆయన అనేక క్రిమినల్ కేసుల్లో సైతం ఢిల్లీ హైకోర్టులో వాదనలు వినిపించారు. 2005లో ఢిల్లీ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ సంజీవ్ ఖన్నా..ఆ తర్వాత 2006లో అదే కోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉంటూనే ఢిల్లీ జ్యుడిషియల్ అకాడమీ ఛైర్మన్‌గాను, ఢిల్లీలోని అంతర్జాతీయ అర్బిట్రేషన్ కేంద్రానికి, జిల్లా కోర్టు మధ్యవర్తిత్వ కేంద్రాలకు ఇన్ ఛార్జి జడ్జీగా బాధ్యతలు నిర్వహించారు. 2019 జనవరి 18న ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2023 జూన్ 17 నుంచి 2023 డిసెంబర్ 25వరకు ఆయన సుప్రీంకోర్టు లీగల్ సర్వీస్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన నేషనల్ లీగల్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గాను, భోపాల్‌లోని నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ పాలక మండలి సభ్యునిగా సేవలందిస్తున్నారు. 2025 మే 13న ఆయన పదవీ విరమణ పొందనున్నారు.

సమస్యలపై నిలదీస్తారని డైవర్షన్ రాజకీయాలు

- వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- గుర్లలో డయేరియా బాధితులకు పరామర్శ
- మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున సాయం

విజయనగరం: టీడీపీ కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలో వైఫల్యాలపైనా, అపరిష్కృతంగా పేరుకుపోతున్న సమస్యలపైనా ప్రజలు నిలదీస్తారన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగడుగునా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. అటువంటి రాజకీయాలను ఆపి డయేరియా బాధితులకు సాయం చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లా గుర్లలో డయేరియాతో మృతి చెందిన వారి కుటుంబాలను ఆయన గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు వైసిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జగన్ మీడియాతో మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు గ్రామ సచివాలయంలో పంచాయతీరాజ్, విద్యా శాఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, అగ్రికల్చర్, సర్వే, పశు సంవర్థకశాఖ, విలేజ్ క్లినిక్‌లలో వైద్యులు, ఎఎన్‌ఎంలు, గ్రామాల్లో ఆశా వర్కర్లు ఎంతో సమన్వయంతో పని చేసేవారని తెలిపారు. నేడు ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉల్లి రైతుకు సున్నం!

సీజన్‌లోనూ గతేడాది కన్నా తక్కువ ధర



కర్నూలు: రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దక్షిణ భారతదేశంలో అత్యధికంగా ఉల్లిని పండించే కర్నూలు జిల్లా రైతులు మార్కెట్ మాయాజాలం ఉచ్చులో చిక్కుకున్నారు. ఉల్లికి డిమాండ్ బాగున్నా రైతుకు మాత్రం న్యాయమైన ధర దక్కడం లేదు. బహిరంగ మార్కెట్లో ఉల్లి కిలో రూ.60పైనే ఉంది. రైతుకు మాత్రం కిలోకు రూ.25 నుంచి రూ.35 మధ్య మాత్రమే ధర లభిస్తోంది. బహిరంగ మార్కెట్లో వినియోగదారులు అధిక ధరకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. దళారులు లాభాలు మూటగట్టు కుంటున్నారు. వ్యాపారులు సిండికేటై రైతులకు ధర దక్కనీయకుండా చేస్తున్నారు. గతేడాది సీజన్ కంటే ఈ ఏడాది సీజన్లో రైతులకు ఇచ్చే ధరను తగ్గించేశారు. మాన్యువల్ విధానంలో ఉల్లి కొనుగోలులో వ్యాపారులు సిండికేటై రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నారు. కర్నూలు మార్కెట్లో 220 మంది కమిషన్ ఏజెంట్లు ఉన్నారు. ఈ నామ్ విధానంలో అయితే వారు ధరను ఆన్‌లైన్ నమోదు చేయాల్సి ఉంటుంది. మరో వ్యక్తికి ధర తెలిసే అవకాశం ఉండదు. ఈ నామ్ కాకుండా ఆఫ్‌లైన్ విధానంలో కొంటుండడంతో కమీషన్ ఏజెంట్లు అందరూ మాట్లాడుకుని రైతు పంటకు ధరను నిర్ణయిస్తున్నారు. గతేడాది అక్టోబర్‌లో క్వింటాలు ఉల్లికి గరిష్ఠంగా రూ.5,598 దక్కింది. ఈ ఏడాది మాత్రం రూ.4,500 దాటలేదు. ఖరీఫ్‌లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు ఆరు లక్షల ఎకరాలు కాగా, ఈ ఏడాది 5.8 లక్షల ఎకరాల్లో వేశారు. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగుకు రూ.80 వేల వరకూ పెట్టుబడి అవుతోంది. విత్తనాలకు రూ.10 వేలు, రసాయనిక ఎరువులకు రూ.17 వేలు, సేద్యానికి రూ.4 వేలు, కలుపు తీయడానికి రూ.15 వేలు, క్రిమిసంహారక మందులకు రూ.20 వేలు, కోతలకు రూ.10 వేల వరకూ ఖర్చవుతోంది. ఇటీవల వర్షాలు కురిసి ప్రస్తుతం తెరపి ఇవ్వడంతో మళ్లీ వర్షాలు కురిస్తే ఉల్లి కుళ్లిపోతుందన్న భయంతో రైతులు ఉల్లి కోతలపై దష్టి పెట్టారు. రైతులు ఒకేసారి ఉల్లి కోసి మార్కెట్‌కు తీసుకొస్తుండడంతో రికార్డు స్థాయిలో సరుకు వస్తోంది. గతేడాది అక్టోబర్‌లో అత్యధికంగా ఒకే రోజు 8,380 క్వింటాళ్ల ఉల్లి కర్నూలు మార్కెట్‌కు వచ్చింది. ఈ ఏడాది ఈ రికార్డు బ్రేక్ అయింది. బుధవారం (ఈ నెల 23న) ఒక్క రోజే 19,870 క్వింటాళ్ల ఉల్లి మార్కెట్‌కు వచ్చింది. దీంతో, మార్కెట్‌లోని షెడ్లన్నీ ఉల్లితో నిండిపోయాయి. ఈ నెల 5న 11,150 క్వింటాళ్లు, 9న 10,968 క్వింటాళ్లు, 21న 13,070 క్వింటాళ్ల ఉల్లి వచ్చింది. ప్రస్తుతం క్వింటాలు ఉల్లి కనిష్ఠంగా రూ.444, మధ్యస్తంగా రూ.3,589, గరిష్ఠంగా రూ.4,581 పలికింది.

మార్కెట్‌కు వస్తున్న ఉల్లిలో అత్యధికం మొత్తానికి క్వింటాలుకు రూ.2500 నుంచి రూ.3500 మధ్య మాత్రమే ధర లభిస్తోంది. బహిరంగ మార్కెట్లో ఉన్న ధరలో సగం మాత్రమే రైతుకు వస్తోంది. వ్యాపారులు రైతు నుంచి తక్కువకు కొని మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ప్రస్తుతం ఈ నామ్ విధానం పని చేయకపోవడం వల్ల ధరల ఖరారు, తూకాలు, బిల్లుల చెల్లింపులోనూ తీవ్ర జాప్యం జరుగుతోంది. మరోవైపు ఉల్లితో మార్కెట్ నిండిపోవడంతో ఇతర ఉత్పత్తులు ఏపీ మార్కెట్‌కు తీసుకురావద్దంటూ మార్కెట్ అధికారులు ప్రకటించారు.

మాట్లాడుకుని తక్కువ ధర ఇచ్చారు...

ఎకరా విస్తీర్ణంలో ఉల్లి సాగు చేశాను. మళ్లీ వర్షం వస్తుందనే భయంతో ఉల్లి కోసి మార్కెట్‌కు తెచ్చాం. 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ నామ్ విధానం పనిచేయలేదని చెబుతున్నారు. కమీషన్ ఏజెంట్లు వచ్చి ఉల్లిని చూసి వెళ్లి క్వింటాలు రూ.3,200 చొప్పున కొనుగోలు చేశారు. వారందరూ ముందే మాట్లాడుకొని ఆ ధరకు కొన్నారు.

- చంద్రయ్య, గూడూరు.

రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రైతు బజార్లలో ఉల్లి విక్రయించేందుకు ప్రభుత్వం కర్నూలు మార్కెట్ నుంచే కొనుగోలు చేస్తోంది. ఇప్పటి వరకూ 111 టన్నుల ఉల్లిని కొనుగోలు చేసింది. తాడేపల్లిగూడెం వంటి ఇతర మార్కెట్లలో లభిస్తున్న ధరే కర్నూలు మార్కెట్‌లోనూ వస్తుండడంతో రైతులందరూ ఉల్లిని కర్నూలుకు తీసుకొస్తున్నారు. ఉల్లి విక్రయాలపై రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తున్నాం. రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

- ఆర్.జయలక్ష్మి, కర్నూలు మార్కెట్ యార్డు కార్యదర్శి.

పారామెడికల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ, ప్రయివేటు పారామెడికల్ కాలేజీల్లో సీట్ల భర్తీకి పారామెడికల్ బోర్డు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 30వ తేదీ లోపల పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు కాపీలను సంబంధిత జిల్లా డీఎంహెచ్‌వో ఆఫీసులో అందజేయాలని ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. జిల్లాల వారీగా నవంబర్ 11వ తేదీ లోపల కౌన్సెలింగ్ పూర్తి చేసి, అదే నెల 20వ తేదీ లోపల సెలక్షన్ లిస్టును విడుదల చేస్తామని తెలిపారు. అదే నెల 25వ తేదీ నుంచి క్లాసులు మొదలవుతాయని పేర్కొన్నారు. పారామెడికల్ కోర్సులకు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, సీట్ల కేటాయింపులో బైపీసీ చదివిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తారు. ఒకవేళ బైపీసీ చదివిన విద్యార్థులు లేకపోతే, ఎంపీసీ చదివిన విద్యార్థులకు సీట్లను కేటాయిస్తారు. బైపీసీ, ఎంపీసీ విద్యార్థులు లేకపోతే, మిగిలిన కోర్సులు చదివిన విద్యార్థులకు సీట్లను అలాట్ చేస్తారు. దరఖాస్తు ఫార్మ్‌లను బోర్డు వెబ్‌సైట్ (https://tgpmb.telangana.gov.in) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలు, కాలేజీలు, కోర్సుల వారీగా సీట్ల వివరాలను సైతం వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

అందుబాటులోకి 28 కాలేజీలు

రాష్ట్రంలో 206 ప్రయివేటు పారామెడికల్ కాలేజీలుండగా, 40 ప్రభుత్వ పారామెడికల్ కాలేజీలు ఉన్నాయి. ఇందులో 28 కాలేజీలు ఈ ఏడాదే నుంచే అందుబాటులోకి వచ్చాయి. ఒక్కో కాలేజీలో రెండు కోర్సులను ప్రారంభించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఈ కాలేజీలను ఏర్పాటు చేశారు. ప్రతి కోర్సుకు 30 సీట్లు కేటాయించారు. దీంతో మొత్తంగా 28 కాలేజీల్లో కలిపి 1,680 సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. వీటితో కలిపి ప్రభుత్వ పారామెడికల్ కాలేజీల్లో సీట్ల సంఖ్య 3,122కు పెరిగింది. ప్రయివేటు పారామెడికల్ కాలేజీలు నాసిరకంగా తయారు కావడంతో, స్కిల్ ఉన్న పారామెడికల్ సిబ్బంది దొరకడం లేదు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు అనుగుణంగా ఉండే కాలేజీల్లో చదివే విద్యార్థులకు, థియరీతో పాటుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ కోసం హాస్పిటల్స్‌లో మొదట్నుంచే ట్రెనింగ్ ఇప్పిస్తారు. దీనివల్ల విద్యార్థులకు స్కిల్ ఇంప్రూవ్ కావడంతో పాటు, కాలేజీలకు అనుబంధంగా ఉన్న టీచింగ్ హాస్పిటల్స్‌లో పారామెడికల్ విద్యార్థుల సేవలు వినియోగించుకునే వెసులుబాటు కలుగుతుంది.

ప్రతి వికలాంగుడికీ లబ్ది చేకూరేలా ప్రణాళికలు

- వారి సంక్షేమమే ధ్యేయంగా కార్పొరేషన్ పని
- బోర్డు సమావేశంలో పలు తీర్మానాలు : వికలాంగుల కార్పోరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రతి వికలాంగునికీ లబ్దిచేకూరేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య తెలిపారు. వికలాంగుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసేందుకు కార్పేరేషన్‌లో పలు మార్పులు తీసుకొచ్చినట్టు తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ వీరయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇక నుంచి ప్రతి నెల బోర్డు సమావేశాన్ని నిర్వహించి, వికలాంగుల సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించాలని నిర్ణయించినట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో వికలాంగుల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పందేండ్ల కాలంలో రెండు సార్లు మాత్రమే బోర్డు సమావేశాన్ని నిర్వహించారంటేనే..వారి సంక్షేమం పట్ల బీఆర్ఎస్ చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ కాలంలో వికలాంగుల పరికరాలకు రూ. 64కోట్లు కేటాయిస్తే రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వంలో ఇప్పటికే రూ.50కోట్లు కేటాయించినట్టు వెల్లడించారు. వికలాంగుల కోసం ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన అన్ని అంశాలను అమలు చేస్తామని తెలిపారు. వికలాంగుల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలను విడుదల చేశారు. పైలట్ ప్రాజెక్టులుగా 15 నియోజక వర్గాలను ఎంచుకుని వాటిలో వికలాంగుల స్థితి గతులపై పూర్తి స్థాయి అధ్యయనం చెసి అవసరమైన ఉపకరణాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

వికలాంగుల సమస్యలకు పరిష్కార మార్గం చూపేలా వికలాంగుల సంక్షేమ భవన్‌లో నెలలో రెండు సార్లు పిజికల్ గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఆన్‌లైన్ పద్ధతిలో లబ్దిదారుని గుర్తించి వారికి సహాయ ఉపకరణాలు అందించేలా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుకు కృషి చేయనున్నట్టు తెలిపారు. కార్పొరేషన్‌లో పనీ చేసే వికలాంగ ఉద్యోగులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ప్రయోజనాలను అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. బోర్డు సమావేశంలో కార్పోరేషన్ జేఎండీ శైలజ, జనరల్ మేనేజర్ ప్రభంజన్ రావ్ పాల్గొన్నారు.

నుస్రత్ శరణార్థి శిబిరంపై దాడి

- ఐదుగురు చిన్నారులతో సహా 17మంది మృతి
- 20వ రోజుకు చేరిన ఉత్తర గాజా దిగ్బంధనం
- ఆక్రమణలను అడ్డుకుంటాం : హమాస్
- బీరుట్‌పై వరుస దాడులు
- హిజ్బుల్లా ఆయుధ ఫ్యాక్టరీలే లక్ష్యమన్న ఇజ్రాయిల్



గాజా, బీరుట్ : గాజాలోని నుస్రత్ శరణార్థ శిబిరంపై ఇజ్రాయిల్ జరిపిన దాడిలో 11నెలల చిన్నారితో సహా 17మంది పాలస్తీనియన్లు మరణించారు. 32మంది గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా వుంది. నుస్రత్‌లోని పాఠశాలలన్నీ వేలాదిమంది నిర్వాసితులకు ఆవాస కేంద్రాలుగా మారిపోయాయి. మహిళలు, పిల్లా పాపలతో కిక్కిరిసిపోయిన ఆ శిబిరాలను కూడా ఇజ్రాయిల్ బలగాలు వదిలిపెట్టడం లేదు. మృతుల్లో ఐదుగురు పిల్లలు, ఇద్దరు మహిళలు వున్నారు. నిర్వాసిత కుటుంబాలు తలదాచుకున్న స్కూళ్లను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ దాడులు జరపడం ఇదే మొదటిసారి కాదు. వారికి అవసరమైన చికిత్సనందించడానికి కావాల్సిన మందులు, ఇతర వైద్య సరఫరాలు కూడా సరిగా లేవు. ఈ పరిస్థితుల్లో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశాలు వున్నాయని ఆందోళన చెందుతున్నారు. స్థానిక మార్కెట్‌కు సమీపంలో వుండే ఈ స్కూలుపై ఒక క్షిపణి కన్నా ఎక్కువే ప్రయోగించినట్లు తెలుస్తోంది.

ఇదిలావుండగా, ఉత్తర గాజా దిగ్బంధనం 20వ రోజుకు చేరింది. జాబాలియా శరణార్థ శిబింపై జరిగిన సైనిక దాడిలో ఇప్పటివరకు 770మంది పాలస్తీనియన్లు మరణించగా, వెయ్యి మందికి పైగా గాయపడ్డారని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం తెలిపింది. ఇప్పటివరకు గాజా మృతుల సంఖ్య 42,847కి చేరగా, గాయపడిన వారి సంఖ్య 1,00,544కి చేరింది.

జాతి నిర్మూలన ప్రణాళికను భగ్నం చేస్తాం : హమాస్

ఉత్తర గాజా నుండి పాలస్తీనియన్లను మొత్తంగా తుడిచిపెట్టాలన్న ఇజ్రాయిల్ జనరల్స్ ప్రణాళికలను భగ్నం చేస్తామని హమాస్ పేర్కొంది. పాలస్తీనియన్ల జాతిని నిర్మూలించేందుకు చేపట్టిన ఈ దాడులను, అందులో భాగంగా ఆక్రమణలను అమలు చేయాలన్న వారి పథకాలను అమలు కానివ్వబోమని స్పష్టం చేసింది. ఈ దిశగా ఇప్పటికే ఉధృతంగా రాజకీయ, దౌత్య ప్రచారాలను నాయకత్వం చేపట్టినట్లు హమాస్ ఒక ప్రకటనలో తెలిపింది. టర్కీ, కతార్, రష్యాల్లో తమ నాయకత్వం పర్యటిస్తోందని, ఈజిప్ట్, ఇరాన్ నాయకత్వంతో, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులతో కూడా మాట్లాడుతున్నామని పేర్కొంది. మరోవైపు గాజా కాల్పుల విరమణ కోసం తాజా ప్రయత్నాల్లో భాగంగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ కతార్ అమీర్ షేక్ తమిన్ బిన్ హమద్‌తో భేటీ అయ్యారు.

బీరుట్ శివార్లలో 17కి పైగా వరుస దాడులు

మరోవైపు బీరుట్‌లోని దక్షిణ శివార్లలో బుధవారం రాత్రంతా 17కి పైగా వరుస దాడులు జరిగాయి. ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ప్రారంభమైన ఈ దాడుల్లో ఆరు భవనాలు నేలమట్టమయ్యాయి. ఒకరు మరణించారని, ఐదుగురు గాయపడ్డారని లెబనాన్ ఆరోగ్య శాఖ వెల్లడించింది. హిజ్బుల్లాకు గట్టి పట్టు వున్న దక్షిణ బీరుట్‌లో పలు ఆయుధ ఫ్యాక్టరీలపై దాడులు చేసినట్లు ఇజ్రాయిల్ మిలటరీ గురువారం వెల్లడించింది. నిఘా వర్గాల సమాచారం మేరకే తాము ఆయుధ నిల్వల కేంద్రాలు, తయారీ కేంద్రాలపై దాడి చేశామని తెలిపింది.

లెబనాన్‌కు ఫ్రాన్స్ సాయం

లెబనాన్‌కు మద్దతుగా 10.8కోట్ల డాలర్ల సహాయ ప్యాకేజీని అందిస్తామని ఫ్రాన్స్ హామీ ఇచ్చింది. దాడుల కారణంగా అక్కడ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందని, తక్షణావసరంగా ప్రజలకు పెద్ద ఎత్తున సాయమందించాల్సి వుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్ తెలిపారు. పారిస్‌లో గురువారం లెబనాన్‌పై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఆ సదస్సులో మాక్రాన్ సాయంపై ప్రకటన చేశారు. ఇప్పటికే ఇటలీ, జర్మనీలు సాయాన్ని ప్రకటించాయి. లెబనాన్ సార్వభౌమాధికారాన్ని పునరుద్ధరించి, సంస్థలను మరింత బలోపేతానికి సాయపడాల్సిందిగా మాక్రాన్ కోరారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణం



న్యూఢిల్లీ : దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులయ్యారు. ప్రస్తుత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పదవీకాలం ఈ ఏడాది నవంబరు 10న ముగియనుంది. ఈ నేపథ్యంలో తన తర్వాత సిజెఐగా జస్టిస్ సంజీవ్ పేరును జస్టిస్ చంద్రచూడ్ ప్రతిపాదిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గురువారం ఆమోదముద్ర వేశారు. దీంతో వచ్చే నవంబరు 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రధానన్యాయమూర్తిగా పదవీ స్వీకార ప్రమాణం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రాం మేఘ్వాల్ తెలిపారు. 2025 మే 13 వరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా సిజెఐగా కొనసాగనున్నారు.

మారుతున్న ప్రపంచ వ్యవస్థకు బ్రిక్స్ ఒక ఉదాహరణ

- సదస్సులో జై శంకర్
- స్థిరీకరణ శక్తిగా బ్రిక్స్ ఎదగాలన్న జిన్‌పింగ్
- రెండు దేశాల ఏర్పాటే పరిష్కారం : పుతిన్



కజన్ : ప్రపంచ వ్యవస్థ ఎంతలా మారుతుందో చెప్పడానికి బ్రిక్స్ ఒక ఉదాహరణ అని విదేశాంగ మంత్రి జై శంకర్ వ్యాఖ్యానించారు. 16వ బ్రిక్స్ సదస్సులో ఆయన ప్రసంగిస్తూ, వలస పాలన నుండి విముక్తి పొందిన దేశాలు శీఘ్రగతిన అభివృద్ధి సాధించడంలో, సామాజిక ఆర్థిక ప్రగతిని నెలకొల్పడంలో ఎంతలా విజయాలు సాధించాయో, పాత ప్రపంచ క్రమం ఎలా మారుతుందో తెలుసుకునేందుకు బ్రిక్స్ ఒక ప్రతీకగా ఉందన్నారు. కొత్త సామర్థ్యాలు ఆవిర్భవించాయని, మరింత ప్రతిభ, నైపుణ్యాలను వినియోగించుకునే వెసులుబాటు కలిగిందని అన్నారు. ఈ ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పున్ణసమతుల్యత కారణంగా వాస్తవమైన బహుళధ్రువ ప్రపంచం గురించి మనం యోచించగలుగుతున్నామని అన్నారు. మరింత సమతూ కంతో కూడిన ప్రపంచ వ్యవస్థను సృష్టించాలంటే స్వతంత్ర వేదికలను బలోపేతం చేస్తూ, విస్తరించడం కీలకమని అన్నారు. అక్కడ నుండే బ్రిక్స్ ఉద్భవించిందన్నారు.

స్థిరీకరణ శక్తిగా బ్రిక్స్

ప్రపంచం చాలా తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటోం దని, ఈ పరిస్థితుల్లో స్థిరీకరణ శక్తిగా బ్రిక్స్ వ్యవహరించాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బ్రిక్స్ నేతలను కోరారు. ఆధునికత దిశగా ప్రపంచ పేద దేశాలు ఉమ్మడిగా అడుగు వేయడమనేది ప్రపంచ చరిత్రలోనే చాలా పెద్ద సంఘటన అని వ్యాఖ్యానించారు. శాంతి స్థాపన కోసం మనం ఒక సుస్థిర శక్తిగా వ్యవహరించాలి, అంతర్జాతీయ భద్రతా పాలనను బలోపేతం చేయాలి, సమస్యలకు మూల కారణాలను అన్వేషించి, పరిష్కారాలను కనుగొనాలని పేర్కొన్నారు. శాంతియుత అభివృద్ధికి సంబంధించి తీవ్ర సవాళ్లు ఎదురవుతున్నాయని హెచ్చరించారు.

తక్షణమే కాల్పుల విరమణ : జిన్‌పింగ్

గాజాలో కాల్పుల విరమణ జరగాలని జిన్‌పింగ్ పిలుపునిచ్చారు. లెబనాన్‌లో పరిస్థితులు మరింత పెచ్చరిల్లకుండా చూడాల్సి వుందన్నారు. పాలస్తీనా, లెబనాన్‌ల్లో రక్తపాతం, విధ్వంసం వుండరాదని అన్నారు. .

రెండు దేశాల ఏర్పాటుతోనే చారిత్రక అన్యాయం సరిదిద్దగలుగుతాం : పుతిన్

ఏడాది క్రితం గాజాలో మొదలైన సైనిక దాడులు ఇప్పుడు లెబనాన్‌కు విస్తరించాయని, వీటివల్ల ఆ ప్రాంతంలోని ఇతర దేశాలు కూడా ఇబ్బందులు పడుతున్నాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య ఘర్షణల స్థాయి రాన్రాను పెరుగుతోందని హెచ్చరించారు. గొలుసు కట్టుగా జరిగే ఈ పరిణామాలు మొత్తంగా మధ్య ప్రాచ్యాన్ని పూర్తిస్థాయి యుద్ధం వైపునకు నెట్టేస్తున్నాయని వ్యాఖ్యానించారు. స్వతంత్ర పాలస్తీనా దేశం ఏర్పడేవరకు మధ్య ప్రాచ్యంలో హింస తప్పదని అన్నారు. "పాలస్తీనా భూభాగాల్లో శాంతి, సుస్థిరతల పునరుద్ధరణ జరగాలంటే ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి, జనరల్ అసెంబ్లీ ఆమోదించిన రెండు దేశాల పరిష్కారాన్ని అమలు చేయడమొక్కటే మార్గం." అని స్పష్టం చేశారు. దీనివల్ల పాలస్తీనా ప్రజలకు జరిగిన చారిత్రక అన్యాయాన్ని సరిదిద్దడానికి వీలవుతుందని వ్యాఖ్యానించారు. కీలకమైన ఈ డిమాండ్ పరిష్కారం కానంతవరకు విషపూరితమైన ఈ హింసా చట్రాన్ని విచ్ఛిన్నం చేయడం సాధ్యం కాదని అన్నారు.

జగన్ తీరు సరికాదు

- ఆస్తుల పంపంకంపై షర్మిల



అమరావతి : ఆస్తుల పంపకం విషయంలో జగన్ అనుసరిస్తున్న తీరు సరికాదని ఆయన సోదరి, పిసిసి అధ్యక్షులు షర్మిల తెలిపారు. రెండురోజులుగా వారి వ్యక్తిగత ఆస్తులమీద మీడియాలో వార్తలు వస్తున్న నేపథ్యంలో గురువారం ఆమె స్పందించారు.

గొడవలను సామరస్యంగా నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాలని ఉందని, అన్ని సాధారణ విషయాలు అంటూనే తల్లీ చెల్లిని కోర్టుకు ఈడ్చారని తెలిపారు. 'ఇది సామాన్య విషయం కాదు జగన్‌సార్' అని స్పందించారు. మీడియా ప్రతినిధులు ప్రశ్నలు అడగ్గా సమాధానం ఇచ్చేందుకు ఇష్టపడలేదు. అయితే సరస్వతి పవర్లో వాటాలను తన తల్లి, చెల్లికి ప్రేమ పూర్వకంగా రాశామని, ఇటీవల షర్మిల ప్రవర్తిస్తున్న తీరుతో తమకు ఇబ్బంది కలిగిందని, తమ అగ్రిమెంటు రద్దు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని జగన్ ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దీనిపై రెండు రోజులుగా తీవ్ర దుమారం రేగింది. తన సోదరి తనకు వ్యతిరేకంగా తన పరువుకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తోందని, తనపై ప్రేమ లేదని తేలిపోయిందనీ పిటీషన్లో జగన్ పేర్కొన్నారు.

మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య కూడా ఇదే అంశంపై వైసిపి కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతిలో షర్మిల కీలుబొమ్మగా మారారని అన్నారు. హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలను బేఖాతరు చేస్తూ చట్ట విరద్ధంగా మోసపూరితంగా పేర్లను బదిలీ చేశారని తెలిపారు. అందువల్లే జగన్ ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించారని పేర్కొన్నారు. ఎటాచ్‌మెంట్లో ఉన్న ఆస్తుల పేర్లను ఎలా బదలాయిస్తారని ఆయన ప్రశ్నించారు. తండ్రి చనిపోయిన ఇన్నేళ్లకు షర్మిలకు ఈ వ్యవహారం ఎందుకు గుర్తుకు వచ్చిందని అన్నారు. ఈ విషయంలో చంద్రబాబుకు ఎటువంటి సంబంధమూ లేదని, అయినా టిడిపి అధికారిక ట్విటర్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు. పేర్లు మార్పు వ్యవహారం ద్వారా దాన్ని చట్టపరమైన వ్యవహారంగా మార్చి జగన్ బెయిల్ రద్దు చేయించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని పేర్కొన్నారు.